శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

(6వ అధ్యాయం)

**యోగాభ్యాసవిధిర్యోగీ చతుర్ధా యోగసాధనమ్।**
**యోగసిద్ధిః స్వయోగస్య పారమ్యం షష్ఠ ఉచ్యతే॥ 10**

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా
కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥
॥షష్ఠాధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిప్రసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।
గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యుద్గ్రన్థాననుసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥
శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేయోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥
॥శ్రీ గీతార్థసంగ్రహః॥

నను అత్ర పఞ్చార్థాస్సంగృహీతాః భాష్యే తు కథమేకః? ఇత్థమ్- స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్ (5.27) ఇత్యాదినా పఞ్చమే ప్రస్తుతో యోగాభ్యాసవిధిరేవాత్ర ప్రపఞ్చ్యత ఇతి తత్ప్రధానోऽయమధ్యాయః, తదనుబన్ధాః ప్రసఙ్గాదన్యే ప్రతిపాద్యన్త ఇతి । ఏతేనాధ్యాయాన్తరేష్వప్యనేకానుబన్ధ ఏకైకార్థః ప్రధానతమ ఇతి సూచితమ్। తద్యథా-శ్రవణాధికారీ,

**యామునమునులు(ఆళవందార్) సాయించిన**

## గీతార్థసంగ్రహం

9.ప్రతిపదార్థం:-**యోగాభ్యాసవిధిః** = (ఆత్మసాక్షాత్కారమనెడి)యోగమును అనుష్ఠించు పద్ధతియు **చతుర్ధా యోగీ** = నాలుగువిధములైన యోగులును, **యోగసాధనం** = (వెనుక చెప్పిన)యోగమునకు సాధనమైన అభ్యాసము, వైరాగ్యము మొదలైనవియు, **యోగసిద్ధిః** = (ఆరంభించిన) యోగము (మధ్యన ఆటంకపెట్టబడినను కాలక్రమములో) సిద్ధినిపొందుననియును **స్వయోగస్య పారమ్యం** = తనవిషయమైన భక్తియోగముయొక్క ఔన్నత్యమును **షష్ఠే** = ఆరవ అధ్యాయములో **ఉచ్యతే** = చెప్పబడుచున్నవి.

**శ్రీ కృష్ణస్వామిఅయ్యంగార్ తమిళములో రచించగా, దానికి శ్రీభాష్యం శ్రీనివాస రామానుజదాసునిచే తెనిగించబడిన గీతార్థవివరణము - ఆరవ అధ్యాయము**

ఆరవ అధ్యాయార్థసంగ్రహము- 1.ఆత్మసాక్షాత్కారమనే యోగాన్ని అభ్యసించే ప్రకారము, 2, ఆత్మసాక్షాత్కారం చేసే యోగులలో నాలుగురకములును,3. ఆ ఆత్మసాక్షాత్కారానికి సాధనమైయుండే అభ్యాసం(చింతనం), వైరాగ్యం మొదలైనవీ, 4.ఆరంభించిన యోగం మధ్యలో అడ్డుకొనబడినప్పటికీ సమూలంగా నశించకుండా, కాలక్రమంలోసిద్ధిపొందుతుందనిన్నీ, 5. సర్వేశ్వరుడిని విషయంగాగల భక్తియోగం వెనుకచెప్పిన ఆత్మసాక్షాత్కారమనే యోగంకంటె విశేషమైనదనిన్నీ అర్థాలుగా అయిదు అర్థాలు ఈ అధ్యాయంలో చెప్పబడుతున్నాయి. ఈ అధ్యాయంలో ఈ అయిదు అర్థాలూ చెప్పబడినా, ఒక్కొక్క అధ్యాయంలో ఒక్కొక్క

తన్మోహశమనం, కర్మయోగకర్తవ్యత్వం, తదవాన్తరభేదః, తదన్తర్గతజ్ఞానవిపాకః, యోగాభ్యాసవిధిః, ప్రతిబుద్ధప్రాధాన్యమ్, త్రివిధాధికారవేద్యోపాదేయవిభాగః, సప్రకా(రో)రకో భక్తియోగః, గుణవిభూత్యానన్త్యమ్, వైశ్వరూప్యదర్శనోపాయః, భక్త్యారోహక్రమః, విశుద్ధక్షేత్రవిజ్ఞానమ్, త్రైగుణ్యవిశోధనమ్, పురుషోత్తమవైలక్షణ్యమ్, శాస్త్రవశ్యత్వమ్, శాస్త్రీయవివేచనమ్, సారోద్ధారః ఇతి। అతోఽత్ర యోగాభ్యాసవిధ్యనుబన్ధత్వేన యోగిచాతుర్విధ్యాదిప్రదర్శనమ్। యోగీ చతుర్ధా- *సర్వభూతస్థ-మాత్మానమ్ (6.29) ఇత్యాది శ్లోకచతుష్టయోదితసమదర్శనచాతుర్విధ్యాత్। తత్ర హ్యేవం భాష్యమ్- *అథ యోగవిపాక-దశా చతుష్ప్రకారోచ్యత ఇతి। ఏవం తత్ర సమదర్శనవిపాకక్రమోఽభిప్రేతః, ఆత్మనాం జ్ఞానత్వానన్దత్వాదిభిరన్యోన్యసామ్య-దర్శనమ్, శుద్ధావస్థాయామపహతపాప్మత్వాదిభిరీశ్వరేణ సామ్యదర్శనమ్, పరిత్యక్తప్రాకృతభేదానామసంకుచిత జ్ఞానైకాకారతయా ఈశ్వరేణ తదపృథక్సిద్ధవిశేషణత్వాదిభిరన్యోన్యం చ సామ్యదర్శనమ్, ఔపాధికైః పుత్రాదిభిరసంబన్ధ-సామ్యదర్శనం చేతి । యోగసాధనమ్- అభ్యాసవైరాగ్యాదికమ్ । యోగసిద్ధిః-యోగభ్రష్టస్యాపి ప్రత్యవాయవిరహః, పుణ్యలోకాద్యవాప్తిర్విచ్ఛిన్నప్రతిసంధానాద్యనురూపవిశిష్టకులోత్పత్తిః అభిక్రమనాశాభావేన క్రమాచ్ఛేషపూరణేనాపవర్గా-వినాభావః ఇత్యేవంరూపా । స్వయోగస్య పారమ్యమ్-వక్తుర్భగవతో వాసుదేవస్య భజనరూపో యోగోఽత్ర స్వయోగః; తస్య పారమ్యం-స్వాపేక్షయోత్కృష్టరాహిత్యమ్। ఏతచ్చ మధ్యమషట్కప్రతిపాద్యమపి తత్ప్రస్తావనరూపేణ *యోగినామపి సర్వేషామితి ప్రథమషట్కాన్తిమశ్లోకేన దర్శితమ్। తథా హి తత్ర భాష్యమ్ తదేవం పరవిద్యాఙ్గభూతం ప్రజాపతివాక్యోదితం ప్రత్యగాత్మదర్శనముక్తమ్, అథ పరవిద్యాం ప్రస్తౌతీతి ॥ 10 ॥

---

అర్థం ప్రధానం అనే లెక్కలో ఈ అధ్యాయంలో యోగాభ్యాసవిధి అనే మొదటి అర్థమే ప్రధానం గనుక ఈ అధ్యాయం యోగాభ్యాసయోగం అని చెప్పబడుతున్నది అని తెలియదగును. దీనిచేతనే భాష్యకారులుకూడా మొదటిశ్లోకభాష్యంలో యోగాభ్యాసవిధినే ఈ అధ్యాయపు అర్థంగా కటాక్షించేరు. శ్రీయామునమునులచేత ప్రసాదించబడిన 2,3,4వ అర్థాలు ఈ యోగాభ్యాసానికి అంగములైనవి అనిన్నీ, భక్తియోగవైశిష్ట్యమనే చివరి అర్థం తరువాతి మధ్యమషట్కంలో చెప్పబడబోయే భక్తియోగానికి ముఖపరిచయంగా ఉన్నదని గమనించవలెను.

వెనుకటి అయిదు అధ్యాయాల్లో కర్మయోగసాధ్యమైన జ్ఞానయోగమూ, ఆత్మయాథాత్మ్యజ్ఞానమనే అంగంతోనున్న కర్మయోగమూ వివరించబడింది. ఈ అధ్యాయంలో, ఆ రెండుయోగాలవలనను వేరువేరుగా సాధించదగిన ఆత్మసాక్షాత్కారమనే యోగాన్ని అనుష్ఠించేప్రకారం ప్రధానంగా వివరించబడి, పరవిద్యకి అంగమైనదీ, ఆరంభంలో చూపబడిన ఆత్మదర్శనం పరిపూర్ణంగా వివరించబడుతున్నది.

శ్రీః
**శ్రీమతే రామానుజాయ నమః**
**అథ షష్ఠోఽధ్యాయః ॥ 6 ॥**

**శ్రీ భగవానువాచ-**

*అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః।*
*స సంన్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః॥ 1*

**భా॥ ఉక్తః కర్మయోగస్సపరికరః, ఇదానీం (జ్ఞానయోగ)కర్మయోగసాధ్యాత్మావలోకనరూప-యోగాభ్యాసవిధిరుచ్యతే । తత్ర కర్మయోగస్య నిరపేక్షయోగసాధనత్వం ద్రఢయితుం జ్ఞానాకారః కర్మయోగో యోగశిరస్కోఽనూద్యతే; కర్మఫలం-స్వర్గాదికం అనాశ్రితః, కార్యం-కర్మానుష్ఠానమేవ కార్యం, సర్వాత్మనా అస్మత్సుహృద్భూతపరమపురుషారాధనరూపతయా కర్మైవ మమ ప్రయోజనం న తత్సాధ్యం**

1.తా॥చం॥. షష్ఠాధ్యాయోపక్రమస్య పూర్వోక్తార్థానువాదరూపతాం దర్శయితుం పూర్వేణా-విచ్ఛిన్నానుసంధానార్థమధ్యాయసంగతివచనాత్పూర్వమేవ వ్యాఖ్యేయోపపాదనమ్ । వృత్తవర్తిష్యమాణాభిధాన-ముఖేన సంగతిం దర్శయతి-**ఉక్త** ఇతి। కర్మయోగ ఉక్తః, తత్సాధ్యతయోపక్షిప్తః సమాధిలక్షణో యోగ ఏవాత్ర సానుబన్ధః ప్రతిపాద్య ఇతి సంగతిః। **యోగాభ్యాసవిధిరుచ్యత** ఇతి । *యోగాభ్యాసవిధిర్యోగీ చతుర్ధా యోగసాధనమ్ । యోగసిద్ధిస్స్వయోగస్య పారమ్యం షష్ఠ ఉచ్యతే ॥ (సం.10) ఇతి సంగ్రహశ్లోకే ప్రథమం యోగాభ్యాసవిధేరుపాదానాదన్యేషాం చ తదర్థత్వాత్స ఏవాధ్యాయప్రధానార్థతయా సంగృహీత ఇతి భావః। *అనాశ్రితః ఇత్యాదీనాం *సమబుద్ధిర్విశిష్యతే ఇత్యన్తానాం నవానాం శ్లోకానాం ప్రాగుక్తానధికార్థత్వా-న్నిష్ప్రయోజనత్వమాశఙ్క్యాహ- **తత్రేతి**। అభ్యాసో హి తాత్పర్యలిఙ్గమ్, అవ్యవహితనిర్దేశశ్చ నైరపేక్ష్యం సూచయే దితి భావః । **జ్ఞానాకారో యోగశిరస్క** ఇతి పదాభ్యాం సాధనస్య ప్రాగుక్తమన్తర్గతాత్మజ్ఞానత్వాది లక్షణం పౌష్కల్యం, సాధ్యస్యాత్మావలోకనస్యావ్యవహితత్వం చాభిప్రేతమ్ । *అనాశ్రితః ఇతి శ్లోకే పూర్వార్ధేన

1.ప్రతిపదార్థం:-**కర్మఫలం** = కర్మలకు చెందినస్వర్గాది ఫలాన్ని **అనాశ్రితః** = పట్టినిలవనివాడై, ***కార్యం(ఇతి) కర్మ యః కరోతి*** = కర్మయోగానుష్ఠానమే స్వయంప్రయోజనమైనదనే భావంతో ఎవడు కర్మయోగాన్ని అనుష్ఠిస్తున్నాడో, ***సః సంన్యాసీ చ*** = అతడు జ్ఞానయోగనిష్ఠుడుగాకూడ అగుచున్నాడు ***(సః) యోగీ చ*** = (అతడు) కర్మయోగనిష్ఠుడు కూడ అగుచున్నాడు ***(సః)యోగీ చ*** = (అతడు)అగ్నికార్యమైన యజ్ఞాదికర్మలలో మగ్నుడుకానివాడు కాడు(వాటిని చేయువాడే అగును) ***(సః) న చ అక్రియః*** = (అతడు)కేవలజ్ఞాననిష్ఠుడును కాడు.

వ్యా. యోగాభ్యాసవిధిని వివరించటానికి ముందు ఆ యోగానికి కర్మయోగమే నిరపేక్షకారణం అన్నది నిశ్చయించటానికి, జ్ఞానం అందులో అంతర్భవించినదై యోగమనే ఆ ఆత్మసాక్షాత్కారంలో పూర్తి అయే కర్మయోగాన్ని మొదటి తొమ్మిది శ్లోకాలతో మరొకసారి చెప్పుతున్నాడు. అందులో మొదటి శ్లోకం పూర్వార్ధంతో జ్ఞానాకారకర్మయోగాన్ని అనువదించి, ఉత్తరార్ధంతో అది యోగానికి నిరపేక్షమైన (మరొకదాన్ని దేన్నీ ఎదురు చూడని) కారణం అని చూపుతున్నాడు. (**కర్మఫలం అనాశ్రితః**) కర్మలకు శాస్త్రములలో చెప్పబడే స్వర్గాదిఫలములను ఆశించనివాడై, కర్మఫలాన్ని ఆశ్రయించని వాడై. ఆ విధంగా ఫలంలేకపోతే, "**ప్రయోజనమనుద్దిశ్య న మన్దోఽపి ప్రవర్తతే**" (ప్రయోజనాన్ని ఉద్దేశించకుండా ఎవడూకూడా ఏపనిలోనూ మగ్నుడు కాడు) అన్న రీతిలో ఎవరూ ఈ కర్మలని అనుష్ఠించరుగదా అంటే, స్వయంప్రయోజనబుద్ధితో అనుష్ఠించవచ్చు అంటోంది తరువాత. (**కర్మ కార్యం ఇతి**) కర్మచేయటమే స్వయంప్రయోజనం అనే తలంపుతో, వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు అన్నివిధాలుగానూ మనకి సుహృత్తైన పరమపురుషుడికి ఆరాధనమై ఉన్నది గనుక ఈ కర్మయోగం చాల ప్రియమైనదై, స్వయంప్రయోజనమై యున్నందువలన, దీనికి ప్రయోజనంగా వేరు ఏదీ అవసరం లేదు అనే భావనతో. (**యః**

**కించిదితి యః కర్మ కరోతి; స సంన్యాసీ చ-జ్ఞానయోగనిష్ఠశ్చ; యోగీ చ-కర్మయోగనిష్ఠశ్చ; ఆత్మావలోకనయోగసాధనభూతోభయనిష్ఠ ఇత్యర్థః। న నిరగ్నిర్నచాక్రియః-న చోదితయజ్ఞాదికర్మ-**

జ్ఞానాకారకర్మయోగానువాదః, ఉత్తరార్ధేన నైరపేక్ష్యదృఢీకరణమ్। *భోక్తారం యజ్ఞతపసాం(5.29) ఇత్యవ్యవహిత పూర్వశ్లోకాలోచనయా సర్వాత్మనాఽస్మత్సుహృద్భూతేత్యాదికముక్తమ్ । తతశ్చ కర్మఫలమనాశ్రితిత్యుక్తే నిష్ఫలప్రవృత్తిస్స్యాదితి శఙ్కాయాం కర్మస్వరూపఫలత్వస్య వక్తుముచితత్వాత్కార్యశబ్దః ప్రయోజనవిషయ ఇతి దర్శయితుం-కర్మానుష్ఠానమేవ కార్యమితి వచనవ్యక్తిర్దర్శితా। కార్యశబ్దస్య చోదితవిషయత్వే మన్ద-ప్రయోజనత్వం స్యాదితి భావః। నను కర్మయోగనిష్ఠమనూద్య తస్యైవ జ్ఞానయోగనిష్ఠత్వం కర్మయోగనిష్ఠత్వం చ విధాతుమయుక్తమ్; ప్రథమే విరోధాత్, ద్వితీయేతూద్దేశ్యోపాదేయవిభాగాభావపౌనరుక్త్యనిష్ప్రయోజనత్వేభ్య ఇతి శఙ్కాయామాహ- **ఆత్మావలోకనే**తి । పృథక్సాధనభూతోభయసాధ్యం ఫలమనేన లబ్ధమిత్యుభయనిష్ఠత్వ ముపచారాదుచ్యతే; తతశ్చ కర్మయోగస్య నిరపేక్షసాధనత్వం వివక్షితమితి భావః । యద్వా కర్మయోగాంశభూత-జ్ఞానక్రియాభేదేన పరిహార ఇతి భావః। అగ్నిశబ్దస్యాత్రాగ్నిసంబంధికర్మలక్షకత్వవ్యఞ్జనాయ యజ్ఞాదిశబ్దః । లక్ష్యార్థానాం సంగ్రాహకం చోదితత్వమ్। *నిరగ్నిః ఇత్యనేనైవ కర్మనివృత్తేరుక్తత్వాదక్రియశబ్దః క్రియానివృత్తి-ముఖేన క్రియావ్యతిరిక్తనిష్ఠత్వలక్షకః; వ్యతిరిక్తశ్చాత్రాసన్నో జ్ఞానయోగ ఇతి దర్శయితుం- కేవలజ్ఞాననిష్ఠ

కర్మ కరోతి) ఎవడు కర్మయోగాన్ని అనుష్ఠిస్తున్నాడో. "కార్యం ఇతి యః కర్మ కరోతి" అని ఇతిశబ్దాన్ని చేర్చి ఈ విధంగా అర్థంచెప్పుకొనకుండా, "కార్యం కర్మ యః కరోతి" (చేయదగినదిగా శాస్త్రంలో విధించబడిన కర్మయోగాన్ని ఎవరు చేస్తున్నాడో) అని అర్థం చెప్పటంలో అర్థస్వారస్యం లేదు గనుక వెనుక చెప్పినట్లు అర్థం చెప్పుకోవాలి. ఇక శ్లోకంలో మూడవ పాదంచేత కర్మజ్ఞానయోగాలు రెండింటిచేతను సాధించదగిన ఆత్మసాక్షాత్కారమనే ఫలం అతడికి లభిస్తుంది గనుక, అతడు రెండుయోగాల్లోనూ నిష్ఠగలవాడౌతున్నాడని చెప్పబడుతున్నది. (స సన్యాసీ చ యోగీ చ) అతడు జ్ఞానయోగనిష్ఠుడును, కర్మయోగనిష్ఠుడును అవుతున్నాడు. వెనుకటి అధ్యాయాల్లో సన్యాస,యోగశబ్దాలను కలిపి చెప్పుతున్నప్పుడు, వరుసగా జ్ఞానయోగం, కర్మయోగమున్నూ వాటిచేత చెప్పబడ్డాయి గనుక ఇక్కడకూడా అదేవిధంగా తీసుకోవాలి. వేరువేరుగా ఆత్మసాక్షాత్కారమనే యోగసాధనమైయుండే ఈ రెండు యోగాలచేతను, సాధించబడే ప్రయోజనం ఇతడికి లభించటంచేత, ఇతడు రెండు యోగాలనీ అనుష్ఠించే వాడనే (ఉపాచరంగా) చెప్పవచ్చుని భావం. ఈ విధంగా, జ్ఞానయోగాన్ని అనుష్ఠించకనే (జ్ఞానసహిత) కర్మయోగమే ఆత్మసాక్షాత్కారాన్ని కలిగించేదని చెప్పబడింది. ఈ విధంగా చెప్పుకుంటేనే తప్ప, కర్మయోగనిష్ఠుడిని పూర్వార్ధంలో అనువదించి అతడికే జ్ఞానకర్మయోగాలు రెండింటిలోనూ నిష్ఠుడిగా చెప్పటం కుదరదు. కర్మయోగనిష్ఠుడికి జ్ఞానయోగనిష్ఠలభించదని, కర్మయోగనిష్ఠుడినే చెప్పి, అతడికి కర్మయోగనిష్ఠని విధించటం- చెప్పినదే చెప్పటం, ప్రయోజనరాహిత్యం మొదలైన దోషాలుగలది అనేవిషయం స్పష్టంగదా!. లేదా, కర్మయోగపు అంశమైన జ్ఞానాంశం "సన్యాసీ" అనే పదంచేతనూ, కర్మాంశం "యోగీ" అనే పదంచేతనూ భావించబడటంచేత విరోధంలేదని నిర్వహించ వచ్చు. కర్మజ్ఞానయోగాలు రెండింటినీగలవాడు అని పూర్వపాదంలో చెప్పబడటం చూచి, కర్మయోగాన్నిసాధనంగా తీసికొని, జ్ఞానయోగాన్ని పొందినవాడు అనిభావించవద్దు అనటానికి, ఇతడు కర్మయోగనిష్ఠుడే అని స్థిరపరుస్తున్నది చివరిపాదం. (న నిరగ్నిః) శాస్త్రాల్లో విధించబడిన యజ్ఞాదికర్మలలో అభినివేశం లేనివాడుకాడు ఇతడు. అగ్నిశబ్దం ఇక్కడ అగ్నితోబాటు సంబంధమున్న యజ్ఞాదికర్మలకి ఉపలక్షణమై, శాస్త్రాల్లో విధించబడిన అన్ని కర్మలనీ చెప్తున్నది. (న చాక్రియః) కేవలజ్ఞానయోగనిష్ఠుడున్నూకాడు. "నిరగ్నిః" అన్నపదంలోనే కర్మనివృత్తి చెప్పబడటంవలన 'అక్రియః' అన్నది క్రియలో కూడా వేరైనదిగా ఈ ప్రకరణంలో మాటిమాటికీ చెప్పబడే జ్ఞానంలో నిష్ఠగలవాడని చెప్పినట్లైంది. 'నచాక్రియః' అనటంచేత ఇతడు కేవలజ్ఞానయోగనిష్ఠుడూ కాడన్నమాట. లేదా, 'న నిరగ్నిః' అని శ్రుతిలో విధించబడిన శ్రౌతకర్మలని చేసేవాడనిన్నీ, 'న చాక్రియః' అని స్మృతుల్లో విధించబడిన స్మార్తకర్మలని చేసేవాడని చూపుతున్నదని చెప్పవచ్చు. ఈ అర్థంలోకూడా ఇతడు జ్ఞానకర్మలు రెండింటినీ గల కర్మయోగనిష్ఠుడే

స్వప్రవృత్తః, న చ కేవలజ్ఞాననిష్ఠః, తస్య హి జ్ఞాననిష్ఠైవ, కర్మయోగనిష్ఠస్య తూభయమస్తీత్యభిప్రాయః॥ 1॥

భా॥ ఉక్తలక్షణకర్మయోగే జ్ఞానమప్యస్తీత్యాహ-

*యం సంన్యాసం ఇతి ప్రాహుర్యోగం తం విద్ధి పాణ్డవ ।*
*న హ్యసంన్యస్తసఙ్కల్పో యోగీ భవతి కశ్చన ॥* **2**

**భా॥ యం సంన్యాసం ఇతి-జ్ఞానయోగ ఇతి ఆత్మయాథాత్మ్యజ్ఞానమితి ప్రాహుః తం కర్మయోగమేవ విద్ధి। తదుపపాదయతి-న హ్యసంన్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చనేతి। ఆత్మయాథాత్మ్య-**

ఇత్యుక్తమ్। యద్వా, న నిరగ్నిర్నచాక్రియః ఇత్యుభాభ్యాం శ్రౌతస్మార్తక్రియావిశేషనిషేధకాభ్యాం ఫలితమాహ-**నచోదితే**త్యాది । తదభిప్రేతమాహ-న కేవలజ్ఞాననిష్ఠ ఇతి। అనగ్నిరనికేతస్స్యాత్, త్యక్త్వా ద్రవ్యాగ్నిసాధ్యాని కర్మాణి (మను.6.25.43) ఇత్యాది ప్రతిపాదితసంన్యాసాశ్రమవ్యవచ్ఛేద ఇహాసఙ్గత ఇతి భావః ॥ 1 ॥

2.తా॥చం॥ సంన్యాసమనూద్య యోగత్వే విధీయమానే జ్ఞానయోగే కర్మయోగసద్భావప్రతిపాదన భ్రమస్స్యాత్, తచ్చ న హ్యసంన్యస్త ఇత్యుపపాదనవిరుద్ధమ్, అత్రానుపయుక్తం చేత్యభిప్రాయేణాహ-ఉక్తలక్షణేతి। యోగోద్దేశేన సంన్యాసత్వవిధిపరం వాక్యమిత్యర్థః। సంన్యాసశబ్దమిత్యభిప్రేతం వక్తుం ప్రాకరణికం వాచ్యం తావదాహ-**జ్ఞానయోగ** ఇతి। అత్ర తదభిప్రేతమాహ-**ఆత్మయాథాత్మ్యజ్ఞాన**మితి । సముదాయవాచకశబ్దస్తదంశేऽపి ప్రయుజ్యత ఇతి భావః । **తం కర్మయోగమేవ విద్ధీతి**-కర్మయోగాన్తర్గతమేవ విద్ధీత్యర్థః। **ఆత్మయాథాత్మ్యే**త్యాదేరయమభిప్రాయః- సఙ్కల్పశబ్దో న తావదత్ర కుర్యామితి సఙ్కల్పవిషయః, తదభావే

తప్ప జ్ఞాననిష్ఠ ఒక్కదానినే గలవాడు కాడు అని సిద్ధించింది. "అనగ్నిరనికేతః స్యాత్" (మను. 6. 25. 43) (అగ్నికార్యములు లేనివాడనీ, ఒక స్థిరమైన వాసస్థానంలేనివాడుగానూ ఉండవలసిన వాడు సన్యాసి) "త్యక్త్వా ద్రవ్యాగ్ని సాధ్యాని కర్మాణి" (ద్రవ్యంచేతనూ, అగ్నిచేతనూ సాధించదగిన కర్మలను వదలి (జీవించవలసినవాడు సన్యాసి)) అని చెప్పినట్లు అగ్నిద్రవ్యసాధ్యకర్మలు లేని సన్యాసి కాడీతడు అని అర్థం చెప్పుకోకూడదా? అంటే, "ప్రసక్తస్య హి ప్రతిషేధః" (దేనిగురించి ప్రసంగం వచ్చిందో, దాన్నే అడ్డుకొనవలెను) అనే న్యాయానుసారం ఇక్కడ ప్రసక్తమైన జ్ఞానయోగనిష్ఠుడిని ప్రక్కకి పెట్టవలసినదేతప్ప, ఇక్కడ ప్రసంగమేరాని సన్యాసిని కాదనటం సరికాదు అని గమనించదగును. ఈ విధంగా జ్ఞానాకారకర్మయోగమే ఆత్మసాక్షాత్కారానికి నిరపేక్షమైన కారణం అని చెప్పినట్లు అయినది. 1

2. ప్రతిపదార్థం:-**పాణ్డవ** = పాండుపుత్రా! **యం** =దేనినైతే, **సంన్యాసః ఇతి** = జ్ఞానమని **ప్రాహుః** = (జ్ఞానులు) చెప్పుచున్నారో **తం**= దానిని **యోగంవిద్ధి** = కర్మయోగమనియే తెలిసికొనుము (కర్మయోగంలో అమరి యున్నదని తెలిసికొనుము అన్నమాట) **అసంన్యస్తసఙ్కల్పః కశ్చన** = (ఆత్మకాని ప్రకృతిలో ఆత్మఅనే)అభిమానమును వదలనివాడు ఎవడును **యోగీ** = కర్మయోగమును అనుష్ఠించువాడు **న భవతి హి** = కాలేడు గదా!

వ్యాఖ్యానం:- వెనుక చెప్పిన కర్మయోగంలో జ్ఞానయోగం ఉన్నదని అంటున్నది. (**యం సంన్యాస ఇతి ప్రాహుః తం యోగం విద్ధి**) సన్యాసయోగశబ్దాలు వెనుకటివలెనే వరుసగా జ్ఞానకర్మయోగాలను చెప్తున్నాయి గనుక, "దేనిని జ్ఞానయోగం అంటారో దానిని కర్మయోగం అని తెలిసికొనుము" అని జ్ఞానయోగాన్ని ఎత్తుకొని దానికి కర్మయోగమైయుండే లక్షణాన్ని విధిస్తున్నట్లుగా కనబడినా, ఈవిధంగా అర్థంచెప్పటంలో ప్రయోజనం లేదుగనుకనూ, ఉత్తరార్ధంలోనున్న వివరణానికి కుదరదు గనుకనూ, ఈ పదసముచ్చయానికి తాత్పర్యార్థం వేరువిధంగా చెప్పాలి. సంన్యాసశబ్దం జ్ఞానయోగాన్ని చెప్పటంద్వారా దానిలోని భాగమైన ఆత్మయాథాత్మ్యజ్ఞానాన్ని ఇక్కడ చెప్తున్నది. "ఆత్మయాథాత్మ్యజ్ఞానాన్ని కర్మయోగంలో ఇమిడియున్నదిగా తెలిసికొనుము" అని అర్థం చెప్పుకోవాలి. ఈవిధంగా, కర్మయోగంలో జ్ఞానంకూడా ఉన్నది అని చెప్పినట్లైంది. దీన్ని ఉత్తరార్థం వివరిస్తున్నది. (**అసంన్యస్తసఙ్కల్పః కశ్చన యోగీ న భవతి**) దేహంలో ఆత్మసంకల్పాన్ని వదలనివాడెవడూకూడా కర్మయోగి కాలేడుగదా! కనుక, కర్మయోగంలో ఆత్మజ్ఞానం ఉండేతీరుతుంది అని భావం. "**కశ్చన**" శబ్దం వెనుక చెప్పిన

**నుసన్ధానేన అనాత్మని ప్రకృతావాత్మసఙ్కల్పః సంన్యస్తః- పరిత్యక్తో యేన స సంన్యస్తసంకల్పః, అనేవంభూతః అసంన్యస్తసఙ్కల్పః। న హ్యుక్తేషు కర్మయోగిష్వనేవంభూతః కశ్చన కర్మయోగీ భవతి; యస్య సర్వే సమారమ్భాః కామసఙ్కల్పవర్జితాః (4.19) ఇతి హ్యుక్తమ్ ॥2 ॥**

**భా॥ కర్మయోగ ఏవాప్రమాదేన యోగం సాధయతీత్యాహ-**

**ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।**

---

కర్మకరణస్యైవ అశక్యత్వాత్। నాపి ఫలాభిసన్ధివిషయః, తథాత్వేఽపి కర్మయోగేఽజ్ఞానయోగాన్తర్భావప్రతిజ్ఞాయా ఉపపాదకత్వాసిద్ధేః। అత ఏవ *సఙ్కల్పమూలఃకామో వై హి యజ్ఞాస్సఙ్కల్పసంభవాః'మను.2.3) ఇత్యాదిస్మృతి పఠితః కామస్య కర్మణాం చ హేతుస్సఙ్కల్పోఽత్ర న వివక్షితః । తస్మాదేకీకృత్య కల్పోఽత్ర సఙ్కల్పః । సచాత్ర దేహాత్మగోచరః। తత్పరిత్యాగశ్చ తత్త్వజ్ఞానాత్। ఏవం సత్యేవ నహీత్యాదేరుక్తోపపాదకత్వముపపద్యత ఇతి। *కశ్చనేతి నిర్దేశః ప్రాగుక్తకర్మయోగనిష్ఠవైవిధ్యసూచక ఇత్యభిప్రాయేణ **ఉక్తేషు కర్మయోగిష్వి**త్యుక్తమ్। సిద్ధో హ్యత్రోపపాదకో భవతి। తత్సిద్ధిరత్ర కుత ఇత్యాకాంక్షాయాం హిశబ్దాభిప్రేతమాహ-**యస్యే**తి॥ 2 ॥

3.తా॥చం॥. *ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ఇత్యత్ర విశేషవిధిశ్శేషనిషేధపర ఇత్యభిప్రాయేణాహ- **కర్మయోగ ఏవే**తి । కర్మయోగమాత్ర సాధ్యో హి యోగో న పరమాత్మావలోకన మిత్యభిప్రాయేణాహ- **ఆత్మావలోకనమి**తి। ఆమోక్షాద్యత్కిఞ్చిత్కర్మ కర్తవ్యమిత్యభిప్రాయేణాహ- **ముముక్షో**

---

కర్మయోగులు చాలా రకాలైనవారనిన్నీ, వారందరికీ ఆ ఆత్మజ్ఞానం ఆవశ్యకమనీ చూపుతున్నది. ఈ అర్థం "యస్య సర్వే సమారంభాః కామసఙ్కల్పవర్జితాః"(4-19) (ఏ ముముక్షువుకి అన్ని కర్మారంభాలున్నూ - ఫలసంగం, దేహమే ఆత్మ అనే అభిమానమూ, లేనివిగా ఉన్నాయో) మొదలైన స్థలాల్లో ఇదివరకే తనచేత చెప్పబడినది అని చూపుతున్నది "హి" శబ్దం. సంకల్పశబ్దం "నేను ఈ కార్యాన్ని చేయవలెను" అనే కర్మసంకల్పాన్ని చెప్పుతున్నట్లు అనకూడదా? అంటే, ఆ సంకల్పంలేకపోతే, కర్మం చెయ్యటమే ఉండదు గనుక, "కర్మయోగాన్ని అనుష్ఠించు" అనివిధించే ఈ ప్రకరణానికి అది తగదు. "ఫలంమీద కోరికని సంకల్పశబ్దం చెప్పవచ్చుకదా! అంటే అలా చెప్పినట్లైతే, కర్మయోగంలో జ్ఞానం ఇమిడియున్నది అనిచెప్పే పూర్వార్థానికి ఇది వివరణం కాలేదు. ఈ కారణంచేతనే "సంకల్పమూలః కామో హి యజ్ఞాః సంకల్పసంభవాః" (మను. 2-3) (ఫలసంకల్పం కారణంగాగలది ఆయా ఫలాలమీద కోరిక. యజ్ఞాలుకూడా ఆ సంకల్పంవలన కలిగేవే.) అని ఆరంభమైన ఫలకామానికీ, యజ్ఞాది కర్మలకీ, కారణంగా మనుస్మృతిలో చెప్పబడిన ఫలసంకల్పమును ఇక్కడ సంకల్పశబ్దంచేత చెప్పాలనుకున్నా అదీ కుదరదు. కనుక, దేహాన్నీ, ఆత్మనీ ఒకటిగా అభిమానించటమే ఇక్కడ సంకల్పమనబడుతున్నది. "సం- ఏకీకృత్య (ఒకటిగాచేసి) కల్పః(కల్పించటం) సంకల్పః". వెనకటి అర్థంలో చెప్పిన ఆత్మజ్ఞానంచేత దేహాత్మాభిమానాన్ని వదలనివాడెవడూ కర్మయోగి కాలేడు అన్నమాట. ఇలా అర్థం చెప్పుకుంటేనే శ్లోకం పూర్వార్ధానికి, ఉత్తరార్థం వివరణంగా ఉంటుంది. (పాణ్డవ) ఓ పాండుపుత్రా! దేహాత్మాభిమానాన్ని వదలి, క్షత్రియధర్మమైన కర్మయోగాన్ని అనుష్ఠించటానికి నీ తండ్రివలె నువ్వుకూడా ఉండాలి సుమా అని భావం. 2

3. ప్రతిపదార్థం:-*యోగం* = ఆత్మసాక్షాత్కారాన్ని *ఆరురుక్షోః* = పొందగోరుతున్న *మునేః* = ఆత్మానుసంధానంలో అభినివేశంగలముముక్షువుకి *కర్మ* = కర్మయోగమే *కారణం ఉచ్యతే* = (ఆ ఆత్మసాక్షాత్కారాన్ని పొందటానికి)కారణంగా చెప్పబడుతున్నది *యోగారూఢస్య తస్య ఏవ* = ఆత్మసాక్షాత్కారదశని పొందిన అతడికే *శమః* = కర్మయోగం చేయకుండా ఉండటం *కారణం* = కారణంగా *ఉచ్యతే* = చెప్పబడుతున్నది.

వ్యా. - కర్మయోగమే చేజారిపోవటానికి అవకాశంలేనివిధంగా ఆత్మసాక్షాత్కారమనే యోగాన్ని సాధిస్తున్నదని చెప్పబడుతున్నది. (యోగం ఆరురుక్షోః) ఆత్మసాక్షాత్కారమనే యోగాన్ని పొందగోరేవానికి. పరమాత్మసాక్షాత్కారం కర్మయోగాన్ని అంగంగాగల భక్తిచేతనే సాధించదగినదిగా చెప్పబడే యోగం స్వాత్మసాక్షాత్కారమేకాగలదు.

*యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥* **3**

**భా॥ యోగం- ఆత్మావలోకనం ప్రాప్తుమిచ్ఛోర్ముముక్షోః కర్మయోగ ఏవ కారణముచ్యతే। తస్యైవ యోగారూఢస్య-ప్రతిష్ఠితయోగస్యైవ, శమః-కర్మనివృత్తిః కారణముచ్యతే। యావదాత్మావలోకన-రూపమోక్షావాప్తి కర్మకార్యమిత్యర్థః॥ 3 ॥**

**భా॥ కదా ప్రతిష్ఠితయోగో భవతీత్యత్రాహ-**

*యదా హి నేన్ద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।*
*సర్వసఙ్కల్పసంన్యాసీ యోగారూఢస్తదోచ్యతే ॥* **4**

రితి। ఆత్మావలోకనస్యాత్ర మోక్షకల్పతయా(మోక్ష)ముముక్షుశబ్దోపచారః। *యోగారూఢస్యేతి యుక్తావస్థా-విషయత్వభ్రమవ్యుదాసాయ- **ప్రతిష్ఠితయోగస్యే**త్యుక్తమ్ । *కర్మకారణమిత్యుక్తకర్మప్రతియోగక-శ్శమస్తన్నివృత్తిరేవాత్ర భవితుమర్హతీత్యభిప్రాయేణ **శమః కర్మనివృత్తిరి**త్యుక్తమ్ । ఏతేన *మునిరత్ర పరివ్రాజకః, శమశ్చ పారివ్రజ్యరూపః ఇతి పరోక్తం నిరస్తమ్। నను ప్రతిష్ఠితయోగస్య కిం కారణాపేక్షయా, న హ్యన్యదస్య కార్యమస్తీతి శఙ్కాయాం *యోగారూఢస్య ఇత్యాదినా కర్మనివృత్తివిధానం తతః పూర్వమనివృత్త్యభి-ప్రాయమితి దర్శయతి-**యావది**తి ॥ 3 ॥

(**మునేః**) ఆత్మస్వరూపాన్నే మననం చేస్తూండే ముముక్షువైన ఇతడికి. (**కర్మ కారణం ఉచ్యతే**) కర్మయోగమే ఆ ఆత్మసాక్షాత్కారానికి కారణంగా చెప్పబడుతున్నది. "**విశేషవిధి శేషనిషేధపరః**" (సూచించబడి ఒకదానిని విధించటం, వేరుదానిని నిషేధించటంలో దృష్టి గలది) అనే న్యాయంచేత "కర్మయోగంకంటే వేరైన జ్ఞానయోగం చేజారి పోవటానికి అవకాశం ఇచ్చేదిగనుక, ఆత్మసాక్షాత్కారాన్ని కలిగించకపోవచ్చు. కర్మయోగం మాత్రం జారిపోవటానికి అవకాశమే లేనిదిగనుక, ఆత్మసాక్షాత్కారాన్ని నిశ్చయంగా కలిగిస్తుంది." అని భావం. ఇక "**సాధ్యాభావే మహాబాహో సాధనైః కిం ప్రయోజనమ్**" (వి.పు. 1-19-36) (సాధించటానికంటూ ఏదీ లేనినాడు సాధనంతో పని ఏమి?" అనే న్యాయంచేత ఆత్మసాక్షాత్కారం లభించిన తరువాత, కర్మయోగం అవసరంలేదు అంటున్నది ఉత్తరార్థం- (**యోగారూఢస్య తస్యైవ**) వెనుక చెప్పిన "ఆరురుక్షు"దశ తొలగి. ఆత్మసాక్షాత్కారం లభించినవానికే. ఏవకారం, అధికారి అతడే అయినా, దశాభేదంచేత కారణంలో భేదం వస్తున్నది అని చూపుతున్నది. (**శమః కారణం ఉచ్యతే**) కర్మయోగంచేత సాధించవలసిన ఆత్మసాక్షాత్కారం లభించినదిగనుక, ఆ కర్మయోగంవల్ల ప్రయోజనం లేదుగనుక. ఆ కర్మయోగంనుండి, విరమించుకొనటం అనే శమమే కారణంగా చెప్పబడుతున్నది. ఆరురుక్షువుకి కర్మం కారణమైతే, ఆరూఢుడికి కర్మకి ప్రతిగానున్న కర్మనివృత్తియే కారణం కావటం ఉచితంగనుక, ఇక్కడ శమశబ్దం కర్మనివృత్తిని చూపగలదు. కనుక, ఇక్కడ మునిశబ్దం కర్మనివృత్తిని చూపగలదనీ, శమశబ్దం సన్యాసాన్ని చెప్పేదిగానూ, కొందరు వ్యాఖ్యానించటం ప్రకరణాదులకు తగనిది అని గుర్తించదగును. అది అట్లా ఉండగా, "ఆత్మసాక్షాత్కారం చేతికి అందినవాడికి కారణమేమైనా కావాలా? ఆ కారణంచేత సాధించబడే కార్యమేదీ లేదుగదా!" అంటే, ఇక్కడ ఆత్మసాక్షాత్కారం పొందినవాడికి కర్మనివృత్తిని కారణంగా చెప్పటం ఆత్మసాక్షాత్కారమనే మోక్షం కలిగేంతవరకూ ఆరురుక్షువుకి కర్మయోగం అవశ్యమనుష్ఠేయం అనే భావం గలదిగా గనుక దోషం లేదు. కైవల్యమోక్షతుల్యం గనుక ఆత్మసాక్షాత్కారమే మోక్షం అని అనబడుతున్నది. 3.

4. ప్రతిపదార్థం:-***(అయం యోగీ)*** = ఈ కర్మయోగనిష్ఠుడు ***ఇన్ద్రియార్థేషు*** = ఇంద్రియాలచేత అనుభవించబడే శబ్దాదివిషయాల్లో ***యదా*** = ఎప్పుడు ***న అనుషజ్జతే*** = సంగము లేనివాడౌతాడో, ***కర్మసు*** = ఆ శబ్దాదివిషయానుభవ సాధనమైన కర్మలలోకూడ ***యదా*** = ఎప్పుడు ***న అనుషజ్జతే*** = సంగములేనివాడగునో ***సర్వసఙ్కల్పసంన్యాసీ*** = సమస్తమైన ప్రాకృతమనోరథాలనుకూడ వదలివేసిన అతడే ***తదా*** = ఆ దశలోనే, ***యోగారూఢః ఉచ్యతే*** = ఆత్మసాక్షాత్కారం లభించినవాడుగా చెప్పబడుతున్నాడు.

**భా॥ యదాఽయం యోగీ స్వాత్మైకానుభవస్వభావతయా ఇన్ద్రియార్థేషు- ఆత్మవ్యతిరిక్త- ప్రాకృతవిషయేషు తత్సంబంధిషు చ కర్మసు నానుషజ్జతే- న సఙ్గమర్హతి; తదా హి సర్వసఙ్కల్పసంన్యాసీ యోగారూఢ ఇత్యుచ్యతే। తస్మాదారురుక్షోర్విషయానుభవార్హతయా తదననుషఙ్గాభ్యాసరూపః కర్మయోగ**

---

4॥ తా॥చం.॥ సంగమయతి-**కదే**తి। అయం **యోగీ**తి। యావదాత్మావలోకనం కర్మయోగే వర్తమాన ఇతి భావః। అర్థసిద్ధం హేతుమాహ-**ఆత్మైకానుభవస్వభావతయే**తి । అనిత్యత్వహేయత్వాదిసూచనాయ ప్రాకృతశబ్దః । కర్మస్వితి న చోదితకర్మమాత్రవిషయమ్, తస్య స్వారసికసఙ్గాస్పదత్వాభావేన నిషేధాయోగాత్। అతో యో హి యదిచ్ఛతి, తస్య తస్మింస్తత్సాధనే వా కార్యతాబుద్ధిరితి న్యాయాదిన్ద్రియార్థేషు సఙ్గినాం తదుపాయభూతేషు విహితేషు నిషిద్ధేష్వనుభయేషు చ కర్మసు యథాసంభవం సఙ్గస్స్యాదితి తన్నిషేధ ఏవోచిత ఇత్యభిప్రాయేణ-**తత్సంబంధిషు చ కర్మస్వి**త్యుక్తమ్। సఙ్గం త్యజతి నివర్తయతీత్యాదిషు ప్రయోగేషు జాయమానస్య జఙ్గస్య బలాన్నివర్తనం ప్రతీయతే; అత్ర తు నానుషఙ్జత ఇత్యుక్తమ్ । సఙ్గస్స్వయమేవ న జాయత ఇత్యర్థః। తతః ఫలితమాహ- **న సఙ్గమర్హతీ**తి । హిశబ్దస్య వాక్యార్థాన్వయౌచిత్యాత్-**తదా హీ**త్యుక్తమ్।

---

వ్యా:- ఆత్మసాక్షాత్కారం పొందినవాడుగా ఎప్పుడు అవుతాడు అనే విషయాన్ని వివరిస్తున్నది. (**అయం యోగీ**) అనే కర్తృపదాన్ని అధ్యాహరించుకొనవలెను. (**అయం యోగీ**) ఆత్మసాక్షాత్కారం లభించేదాకా కర్మయోగాన్ని అనుష్ఠిస్తూన్నవాడు. (**ఇంద్రియార్థేషు యదా న అనుషజ్జతే**) నిత్యమై, విశేషమైన తన ఆత్మను అనుభవించటమే సహజలక్షణంగా గలవాడు గనుక, ఆ ఆత్మలోకూడా, ప్రత్యేకమైనవై ప్రాకృతమైనవిగనుక, అనిత్యములై, అల్పములైన ఇంద్రియార్థాలలో. (ఇంద్రియాలచేత అనుభవించబడే శబ్దాదివిషయాల్లో) ఎప్పుడు సంగం లేనివాడౌతాడో, (**యదా కర్మసు న అనుషజ్జతే**), ఆ విషయానుభవానికి సాధనమైన కర్మలలోకూడా ఎప్పుడు సంగం లేనివాడౌతాడో. ఇక్కడ కర్మశబ్దం స్వర్గాదిసాధనంగా శాస్త్రాల్లో విధించబడే జ్యోతిష్టోమాదులను మాత్రం చెప్పటం లేదు. వాటిలో అందరికీ సహజంగా ప్రవర్తించటం కలుగదు గనుక, వాటిని మాత్రం చెప్పి వాటిని నిషేధించటం కుదరదు. కొంతమంది వ్యాఖ్యానించినట్లు అగ్నిహోత్రాది నిత్యనైమిత్తికకర్మలను కర్మశబ్దంచేత చెప్పుతున్నట్టుగా తీసుకొనటమూ సరికాదు. వేదాన్ని ప్రమాణంగా తీసికొనేవారు ఆయుస్సున్నంతవరకూ అనుష్ఠించవలసిన వాటిలో సంగంలేకుండా ఉండటం సాధ్యంకాదు గనుక. కనుక, వెనుక చెప్పిన ఇంద్రియార్థాలలో ఎవరు దేనిని కోరితే, అతడు దానిలోనూ, దానికి సాధనమైనదానిలోనే అభినివేశం చెందుతాడు గనుక, ఆయా శబ్దాదివిషయాలకి సాధనమైన ఆయా విహితకర్మలు, నిషిద్ధకర్మలు విహితంగానూ, నిషిద్ధములుగానూ లేని కర్మలే కర్మశబ్దంచేత చెప్పబడి, వాటిలో వారివారికి కలగగల సంగమే ఇక్కడ నిషేధించబడుతున్నదని భావించాలి. (**యదా న అనుషజ్జతే**) '**యదా సంగం త్యజతి**' **యదా సంగం నివర్తయతి** అని బలాత్కారంగా సంగాన్ని వదలమని చెప్ప కుండా, '**యదా న అనుషజ్జతే**' (ఎప్పుడు సంగంలేనివాడవుతున్నాడో) అని చెప్పటంచేత, యోగారూఢదశని పొందబోయేటప్పుడు, ఇతడికి విషయాల్లోనూ, వాటికి సాధనమైన కర్మలలోనూ పట్టు తనంతట తానే వదలిపోతుంది అని తెలుపబడుతున్నది. (**తదా హి**)ఆ దశలోనే కదా! మొదటిదైన కర్మయోగానుష్ఠానదశలో అతడిని యోగారూఢుడు అనిచెప్పలేదని చెప్పుతున్నది గనుక. '**యదా హి**' అన్నప్పుడున్న **హి** శబ్దాన్ని ఇక్కడనే చేర్చి అర్థం చెప్పాలి. (**సర్వసంకల్పసంన్యాసి**) ప్రాకృతమైన పదార్థాలనే వదలటమేకాకుండా, వాటిని గురించిన మనోరథాలనికూడా వదిలేసినప్పుడే ఇతడు వాటిలో సంగంలేనివాడవుతున్నాడని భావం. "**అసన్యస్త సంకల్పః**"అన్నప్పటివలె సంకల్పశబ్దానికి ప్రసిద్ధార్థం చెప్పటంలో ప్రకరణవిరోధంలేదు గనుక, ఇక్కడ విషయాల్లో సంగంలేకపోవటాన్ని చెప్పే ప్రకరణంగనుకనూ, సంకల్పశబ్దం దేహాత్మాభిమానమనే అప్రసిద్ధార్థాన్ని చెప్పకుండా, విషయాలనిగురించిన మనోరథమనే ప్రసిద్ధార్థమునే చెప్పుతుంది. (**యోగారూఢః ఉచ్యతే**) ఈ విధంగా విషయాల్లోనూ, వాటికి సాధనమైన కర్మల్లోనూ, వాటిని గురించిన మనోరథాల్లోనూ అభినివేశం చెందని ఈ దశలోనే అతడు యోగారూఢుడు అని చెప్పబడుతున్నాడు. ఈ విధంగా, ఈ రెండు శ్లోకాలతో ఆత్మసాక్షాత్కారాన్ని పొందగోరినవాడికి విషయానుభవాలు

**ఏవ యోగనిష్పత్తికారణమ్ । అతో విషయాననుషఙ్గాభ్యాసరూపం కర్మయోగమేవారురుక్షుః కుర్యాత్॥ 4॥**

**భా॥ తదేవాహ-**

***ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్।***
***ఆత్మైవ హ్యాత్మనో బన్ధురాత్మైవ రిపురాత్మనః ॥ 5***

**భా॥ ఆత్మనా-మనసా; విషయాననుషక్తేన (మనసా) ఆత్మానముద్ధరేత్ । తద్విపరీతేన మనసా ఆత్మానం నావసాదయేత్ । ఆత్మైవ- మన ఏవ హ్యాత్మనో బన్ధుః; తదేవాత్మనో రిపుః॥ 5 ॥**

---

తదా హ్యసౌ సర్వసఙ్కల్పసంన్యాసీ యోగారూఢో భవతి; నతు సఙ్గకాల ఇతి భావః । వ్యాఖ్యాతశ్లోకద్వయ-తాత్పర్యార్థమాహ-**తస్మా**దితి । ఇష్టకారణత్వోపదేశో హి తత్ర ప్రవృత్త్యర్థ ఇతి తాత్పర్యేణాహ-**అత** ఇతి॥ 4॥

5.తా॥చం॥ శ్లోకద్వయాభిప్రేతమర్థం వివృణోతీత్యాహ-**తదేవాహే**తి। ఆత్మనా ఇత్యస్య కరణార్థత్వౌచిత్యాత్ మనసేత్యుక్తమ్। విషయానుషక్తేన తద్విపరీతేనేత్యుభయం క్రియాద్వయసామర్థ్యాత్పూర్వోత్తరానుసన్ధానాచ్చోక్తమ్। ఉద్ధరేత్-యోగారూఢతాపాదనేన సంసారసముద్రాదుత్తారయేత్; న పునరధో నయేదిత్యర్థః। ఆత్మోద్ధరణాత్మావసాదయోర్ద్వయోరపి మనసో హేతుత్వం ప్రపఞ్చ్యతే- **ఆత్మైవే**తి। అన్యే బన్ధవోపవర్గవిరోధిత్వాద్బన్ధవః। అన్యే చ రిపవ ఆత్మప్రవృత్తిమూలభూతా ఇత్యవధారణాభిప్రాయః॥ 5 ॥

---

కలగవచ్చును గనుక, వాటిలో సంగంలేకపోవటాన్ని బాగా కలిగించే కర్మయోగమే ఆత్మసాక్షాత్కారాన్ని కలిగించటానికి కారణమౌతున్నది. కనుక, విషయాల్లో సంగరాహిత్యాన్ని బాగా కలిగించే కర్మయోగాన్నే ఆరురుక్షువు (ఆత్మసాక్షాత్కారాన్ని పొందగోరేవాడు) చెయ్యవలెను అని ఉపదేశించబడింది. 4.

5. ప్రతిపదార్థం:-**ఆత్మనా** = (విషయంమీద పట్టులేని)మనసుచేత **ఆత్మానం**= తనను **ఉద్ధరేత్**= ఉద్ధరించుకొనవలెను. **ఆత్మానం** = తనను **న అవసాదయేత్** = క్రిందికి దిగజార్చుకొనకూడదు. **ఆత్మా ఏవ** = విషయసంగములేని మనసే **ఆత్మనః** = తనకు **బన్ధుః** = బన్ధువు. **ఆత్మా ఏవ** = (విషయసంగమున్న)మనసే **ఆత్మనః** = తనకు **రిపుః** = శత్రువైనది.

వ్యా.- వెనుకటి రెండు శ్లోకములలో భావించబడినదానిని ఇక రెండు శ్లోకములలో వివరించుచున్నాడు. (**ఆత్మనా ఆత్మానం ఉద్ధరేత్**) వెనుకటి శ్లోకంలో చెప్పినట్లుగా విషయాలలో సంగం లేని మనసుచేతనే తనను యోగారూఢునిగా(ఆత్మసాక్షాత్కారమును పొందినవానినిగా) చేసికొని సంసారసాగరమునుండి మీదికి ఎత్తుకొనవలెను. ఒడ్డెక్కించు సాధనముగా ఒక ఆత్మయు ఒడ్డెక్కించబడినదిగా ఒక ఆత్మయు చెప్పబడుటచేత ముందువెనుక ప్రకరణములను చూచినచో ఒడ్డెక్కించు సాధనమైన ఆత్మ మనసనియు, ఒడ్డెక్కించబడు ఆత్మ తాననియు స్పష్టమగును. ఈ శ్లోకమునకు వివరణమైన తరువాతి శ్లోకమందును ఇట్లే. (**ఆత్మనా ఆత్మానం న అవసాదయేత్**) వెనుక చెప్పినదానికి బదులుగా (విషయములలో సంగమున్న)మనసుచేత తనను ఆ సంసారసాగరంలోనే వదలివేయకూడదు. "**ఉద్ధరేత్**" (ఒడ్డెక్కించవలెను) "**న అవసాదయేత్**" (చేజార్చుకూడదు) అనే క్రియల సామర్థ్యముచేతను, ముందువెనుకల ప్రకరణముచేతను రెండు పాదములలోనూ, సమమైన పదముచేత చెప్పబడిన మనసునకు మారిన లక్షణములు చెప్పబడుచున్నది. ఈ విధముగా, ఒకమనసే రెండు ఆకారములను గలదియైనచో, విపరీతమైన కర్మలు చేయుననియే ఈ శ్లోకపు ఉత్తరార్ధము చెప్పుచున్నది. (**ఆత్మా ఏవ హి ఆత్మనః బన్ధుః**) విషయాలలో సంగంలేని మనసే గదా ఆత్మసాక్షాత్కారమోక్షాన్ని కలిగించటంద్వారా ఇతడికి హితాన్ని చేసే బంధువుగానున్నది. ఇతరబంధువులు ఈ మోక్షమునకు ఆటంకములే అయియుండుటచేత ఇతడికి విరోధులుగానున్నవారే అని ఏవకారమునకు అర్థము. (**ఆత్మా ఏవ హి ఆత్మనః రిపుః**) విషయాల్లో సంగమున్న మనసేగదా ఇతడిని సంసారసాగరమందు త్రోసివేయుటద్వారా ఇతడికి శత్రువైయున్నది. ఇతరశత్రువులు ఇతడికి సంసారంలో అసహ్యమును కలిగించి ఆత్మను పొందే ప్రయత్నంలో అభినివేశంకలిగించేవారు గనుక వారు నిజమునకు ఇతడికి బంధువులైనారని ఏవకారముయొక్క అర్థము. 5.

**బన్ధురాత్మాఽఽత్మనస్తస్య యేనాత్మైనైవాత్మనా జితః ।**
**అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥ 6**

**భా॥ యేన -పురుషేణ స్వేనైవ స్వమనో విషయేభ్యో జితమ్, తన్మనః, తస్య బన్ధుః। అనాత్మనః-అజితమనసః స్వకీయమేవ మనః స్వస్య శత్రువత్ శత్రుత్వే వర్తేత-స్వనిశ్శ్రేయసవిపరీతే వర్తేత్యర్థః । యథోక్తం భగవతా పరాశరేణాపి- మన ఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః।**

---

6.తా॥ చం॥. ఏకస్యైవైకం ప్రతి బన్ధుత్వం రిపుత్వం చ వ్యాహతమితి శఙ్కా పరిహ్రియతే- *బన్ధు-రాత్మేతిశ్లోకేన। **స్వేనైవే**తి-స్వాత్మనేత్యర్థః। మనసో విజయో నామ విషయేభ్యో వ్యావర్తన మిత్యభి-ప్రాయేణోక్తమ్-విషయేభ్యో జితమితి । బన్ధుత్వోపపాదనం హి మనసో విజయేనోక్తమ్, శత్రుత్వోపపాదన మపి హి తదభావేనేత్యభిప్రాయేణోక్తమ్- **అనాత్మనః అజితమనస** ఇతి । ఆత్మైవ ఇత్యేవకారాభిప్రేతమాహ -**స్వకీయమేవ మన** ఇతి। స్వశేషభూతమేవ హి విరోధి సంజాతమితి భావః । శత్రుశబ్దయోః పునరుక్తిభ్రమ-వ్యుదాసాయాన్వయమాహ-**శత్రువచ్ఛత్రుత్వే వర్తేతే**తి। సంప్రతిపన్నో బాహ్యశత్రురిహ దృష్టాన్తితః శత్రుకృత్య మిహ శత్రుత్వం వివక్షితమిత్యాహ-**స్వనిశ్శ్రేయసవిపరీత** ఇతి। నన్వత్రాత్మనేత్యాదీనాం మనోవిషయత్వం కథమ్? కార్యకరణసఙ్ఘాతవిషయత్వం హి పరైరుక్తమ్; ఐకరూప్యేణ సర్వేషామాత్మశబ్దానాం స్వాత్మవిషయత్వం కిం న స్యాత్? కథం చ మనసో జయాదిః విషయవ్యావర్తనాదిరూప ఇతి శఙ్కాయాం కర్మక(ర్తృత్వా)త్రాది

---

6.ప్రతిపదార్థము-**యేన** = ఎవనిచేత **ఆత్మా** = తన మనసు **ఆత్మనాఏవ** = తనచేతనే **జితః** = (విషయములపై పోకుండ)జయించబడినదో, **తస్య ఆత్మనః** = అతడికి **ఆత్మా** = ఆ మనసు **బన్ధుః** = బన్ధువగును. **అనాత్మనః తు** = జయించబడని మనసునుగల మనుష్యునికైతే, **ఆత్మా ఏవ** = తన మనసే **శత్రువత్** = తన శత్రువువలె **శత్రుత్వే** = హితమునకు ఆటంకముగా **వర్తతే** = వ్యవహరించును.

వ్యా. – వెనుకటి శ్లోకంలో తన మనసే తన ఆత్మకు బంధువుగను శత్రువుగను అగునని చెప్పుట తనను తాను విరోధించుచున్నదే అను సందేహమురాగా, మనసుయొక్క ఆకారభేదముచేత ఇది కూడునుగనుక విరోధములేదని ఈ శ్లోకములో సమాధానము చెప్పుచున్నాడు. (**యేన**) ఏ మనుష్యునిచేత (**ఆత్మా**) తన మనసు. (**ఆత్మనా ఏవ జితః**) తనదైన ఆ ఆత్మ ఆత్మగలవాడైన తనచేతనే విషయములపైకి వెళ్ళకుండ జయించబడినది. ఒక ఆత్మను జయించినదిగను, మరొక ఆత్మను జయించబడనిదిగను చెప్పుటచేత జయించబడినది మనస్సనియు, జయించినది జీవుడనియు చెప్పుటయే తగినది. మనస్సును జయించుట అనగా, దానిని విషయములలో పోకుండ వెనుకకు లాగుటయే అగును. (**తస్య ఆత్మనః ఆత్మా బన్ధుః**) ఆ ఆత్మకు జయించబడిన ఆ మనసే బంధువగును. (**అనాత్మనస్తు**) జయించబడని మనసును గలవానికిమాత్రము- పూర్వార్థంలో చెప్పబడిన అధికారికి వ్యతిరేకంగా నున్న వాడితడు అని చూపుచున్నది **తు**శబ్దము. అందుచేతను, పైగా, మనస్సును శత్రువుగా చెప్పటంచేతను, 'అనాత్మనః' అన్నది జయించబడని మనసుగలవాడికి అని అర్థం వస్తుంది. (**ఆత్మైవ**)తనకి చెందిన మనస్సే. తనకి చెందినదే తనకి శత్రువైందని ఏవకారానికి అర్థం. (**శత్రువత్**) ఇతడి హితాన్ని అడ్డుకొనటమే దానికి పని. ఆత్మని దర్శించటానికి వీలులేకుండా, చేస్తుందని అర్థం. శత్రువుయొక్క చర్య ఇక్కడ శత్రుత్వం అనబడుతున్నది. పూర్వోత్తరప్రకరణాల్లో ఆత్మశబ్దం మనస్సుని చెప్పటానికీ, జీవుడిని చెప్పటానికీ ప్రయోగించటంచేతనూ, విషయాలనుండి మనస్సుని వెనక్కి లాగటాన్ని చెప్పటంచేతనున్నూ, ఈ జయించే ఆత్మ జీవుడనిన్నీ, జయించబడేదాన్ని మనస్సు అనిన్నీ, విషయాలనుండి మనస్సుని వెనుకకు లాగటమే జయం అనిన్నీ స్పష్టం. ఈ విషయాన్ని పరాశరభగవానుడుకూడా "**మన ఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః। బంధాయ విషయాసంగి ముక్త్యై నిర్విషయం మనః॥**" (మనస్సే మనుష్యుల సంసారబంధానికీ, మోక్షానికీ కారణమైనది. విషయంలో అభినివేశంచెందే మనస్సుబంధానికీ, విషయసంగంలేనిమనస్సు మోక్షానికీ కారణమౌతున్నది) అని విష్ణుపురాణంలో చాలా స్పష్టంగా చెప్పేరు. కనుక, "ఆత్మనా" మొదలైన పదాలకి కార్యకారణసంఘాతమని శంకరులు

**బన్ధాయ విషయాసఙ్గి ముక్త్యై నిర్విషయం మనః॥ (వి.6.7.28) ఇతి ॥ 6 ॥**

**భా॥ యోగారమ్భయోగ్యాఽవస్థోచ్యతే-**

***జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః।***
***శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః॥*** **7**

**భా॥ శీతోష్ణసుఖదుఃఖేషు మానావమానయోశ్చ జితాత్మనః- జితమనసః-వికారరహిత మనసః, ప్రశాన్తస్య మనసి పరమాత్మా సమాహితః-సమ్యగాహితః। స్వరూపేణావస్థితః ప్రత్యగాత్మాఽత్ర**

భేదవ్యపదేశౌచిత్యాత్పూర్వోత్తరానుసన్ధానాచ్చ సిద్ధమేవార్థం సంవాదేన ద్రఢయతి- **యథోక్తమితి**॥6 ॥

7.తా॥చం.॥ ప్రతిష్ఠితయోగత్వావస్థా, తదారోహణోపాయశ్చోక్తా; అథ యోగప్రక్రియాం వక్తుం తదారమ్భదశా జ్ఞాప్యత ఇత్యాహ-**యోగారమ్భే**తి। *సప్తమ్యాః సమాహితః ఇత్యనేన అన్వయభ్రమవ్యుదాసా- యాన్వయం పదార్థాంశ్చ వ్యఞ్జయతి -**శీతోష్ణే**తి। ఏతేన *మానావమానయోస్సమస్య ఇతి పరోక్తాధ్యాహారో- నపేక్షిత ఇతి దర్శితమ్। శీతోష్ణాదిషు ద్వన్ద్వేష్వనుభూయమానేషు కథం మనసో విజయ ఇత్యత్రాహ-**వికార- రహితమనస** ఇతి। వికారశ్చ హర్షోద్రేకాదిరూపః ప్రాగుక్తః। *ప్రశాన్తస్య ఇత్యేతద్బాహ్యేన్ద్రియవ్యాపారనివృత్తి పరమ్, మనోవికారనివృత్తేరుక్తత్వాత్। అసన్నిహితఫలాభిసన్ధ్యాదిరాహిత్యపరం వా। సమాహితః ఇత్యస్యాకాంక్షితం ప్రకృతముచితం చాధికరణమాహ- స్వరూపేణేతి। అత్రేతి ప్రకరణౌచిత్యసూచనమ్। తదేవ దర్శయతి-**తస్యైవే**తి। ఏవకారేణ ప్రాసఙ్గికోఽపి పూర్వం పరమాత్మప్రసఙ్గ ఇతి జ్ఞాపితమ్। అవరస్య జీవస్య పరమాత్మశబ్దవిషయత్వం

---

అర్థం చెప్పటం, ఆత్మశబ్దాలన్నీ జీవపరంగానే కొంతమంది అర్థం చెప్పటం సందర్భోచితమైనవి కావని స్పష్టంగా తెలుస్తున్నది. 6.

7.ప్రతిపదార్థం:-***శీతోష్ణసుఖదుఃఖేషు*** = చల్లదనము, వేడి, సుఖం దుఃఖం అనేవాటిలోను, ***తథా*** = అదే విధంగా, ***మానావమానయోః*** = గౌరవించబడుట అవమానించబడుటలలో ***జితాత్మనః*** = వికారములు లేని మనసు గలవాడై, ***ప్రశాన్తస్య*** = బాహ్యేంద్రియములను నియమనంలో గలవానియొక్క(మనసులో) **ఆత్మా పరం** = జీవాత్మ ఒక్కడే ***సమాహితః*** = బాగుగా యుంచబడినాడు.

వ్యా.-ఇంతవరకూ ఆత్మసాక్షాత్కారం లభించినదశ, ఆదశను పొందటానికి ఉపాయమూ చెప్పబడినవి. ఇక పదవశ్లోకంనుండి అధ్యాయపు ముఖ్యార్థమైన యోగాభ్యాసవిధిని చెప్పనారంభించేముందు, దాని ఆరంభదశ ఇక్కడినుంచి మూడు శ్లోకాలతో తెలుపబడుతున్నది. (**శీతోష్ణసుఖదుఃఖేషు, తథా మానావమానయోశ్చ జితాత్మనః**) చలి, వేడి, దుఃఖం, సుఖం, గౌరవం, అవమానం అనే ద్వంద్వాల విషయంలో జయించబడిన మనసు గలవాడికి. అనుభవించబడే వీటివిషయంలో మనస్సుని జయించటమంటే ఏమిటి? అంటే, వీటిని అనుభవించేటప్పుడు మనస్సులో సుఖదుఃఖాతిశయాలైన వికారాలు లేకుండా ఉండటమే మనస్సుని జయించటమౌతుంది. శ్లోకపు ఉత్తరార్ధాన్ని పూర్వార్ధప్రారంభంలోనున్న "**జితాత్మనః**" అన్నదాంతో ఈవిధంగా అన్వయించజేసినప్పుడు పూర్వార్థంలో "**శమః**" అనే పదాన్ని అధ్యాహారం చేసి, శంకరులు అర్థం చెప్పటం ఆవశ్యకత లేనిదే. (**ప్రశాన్తస్య**) బాహ్యేంద్రియాలను జయించినవాడికి. "**జితాత్మనః**" అని మనస్సును నియమించటం చెప్పబడిందిగనుక, **ప్రశాన్తస్య** అని బాహ్యేంద్రియాలను నియమించటమే ఉచితం. లేదా, వెనుకటి అధ్యాయంలో చెప్పిన స్వర్గాది ఫలాభిసంధి మొదలైనవి లేనివాడు అని చెప్పుతున్నట్లు చెప్పవచ్చు. (**పరమాత్మా సమాహితః**) పూర్వపూర్వదశలకంటె గొప్పదైన దశలో ఉన్నట్లు పరమాత్మా అన దగిన నిష్కృష్టజీవస్వరూపం మనసులో బాగా ఉన్నది. ఇది ప్రధానంగా జీవాత్మప్రకరణంగనుక, ఇక్కడ ఈ విధంగా పరమాత్మశబ్దంచేత జీవాత్మే చెప్పబడుతున్నట్లు గ్రహించాలి. సంసారిజీవుడైనప్పుడు ఆత్మ అనీ, కర్మయోగం చేసేటప్పుడు పరాత్మ అనీ, శుద్ధదశలో పరమాత్మ అనీ చెప్పదగినది జీవస్వరూపం అని భావన. ఈ విధంగా చెప్పినా, "**పరో మా అస్మాత్ ఇతి పరమః**" (ఎవనికంటెను గొప్పవాడు లేడో అతడు పరముడు) అనే పరమశబ్దముఖ్యార్థం

**పరమాత్మేత్యుచ్యతే, తస్యైవ ప్రకృతత్వాత్। తస్యాపి పూర్వపూర్వావస్థాపేక్షయా పరమాత్మత్వాత్। ఆత్మా పరం సమాహిత ఇతి వాఽన్వయః॥ 7 ॥**

**జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః ।**
**యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాఞ్చనః ॥ 8**

**భా॥ జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా-ఆత్మస్వరూపవిషయేణ జ్ఞానేన, తస్య చ ప్రకృతివిసజాతీయాకార విషయేణ విజ్ఞానేన చ తృప్తమనాః, కూటస్థః- దేవాద్యవస్థాస్వనువర్తమానసర్వసాధారణజ్ఞానైకాకారాత్మని స్థితః, తత ఏవ విజితేన్ద్రియః; సమలోష్టాశ్మకాఞ్చనః-ప్రకృతివివిక్తస్వరూపనిష్ఠతయా ప్రాకృతవస్తు-**

---

కథమిత్యత్రాహ-**తస్యాపీ**తి। తథాపి పరమాత్మశబ్దస్య ప్రసిద్ధార్థః పరిత్యక్తస్స్యాత్, పరత్వం చ సఙ్కుచితమ్, పరమశబ్దనిర్వచనం చ న ఘటతే; పరో మా అస్మాదితి హి తత్। న చ పూర్వపూర్వావస్థాపేక్షయా పరో మా అస్మాదిత్యన్వయస్సిధ్యతీత్యరుచేరన్వయాన్తరమాహ-**ఆత్మా పరమి**తి। అత్ర చాధికం కేవలమితి వా పరశబ్దార్థః॥ 7 ॥

8.॥తా.చం॥ ఇన్ద్రియవిజయో ద్వన్ద్వసహత్వం చోక్తమ్; అథ తయోర్హేతురుచ్యతే-*జ్ఞాన ఇతి శ్లోకేన। జ్ఞానవిజ్ఞానశబ్దయోః పౌనరుక్త్యవ్యుదాసాయోపసర్గద్యోతితం విషయవిశేషం వ్యఞ్జయతి-**ఆత్మస్వరూపే**త్యాదినా। పారలౌకికసమస్తకర్మాపేక్షితదేహాదివ్యతిరిక్తత్వధీరిహ జ్ఞానమ్। మోక్షాధికారిణో విశేషతోఽపేక్షితనిత్యనిరతిశయానన్దత్వాదిధీస్తు విజ్ఞానమ్, న పునరుపాసనరూపజ్ఞానం తత్సామగ్రీపరత్వాద్వాక్యస్యేతి భావః। కూటే తిష్ఠతీతి కూటస్థః। కూటశబ్దశ్చ పరిశుద్ధాత్మన్యౌపచారికః। కూటస్య హ్యాగన్తుకవినశ్వరాయఃపిణ్డాది సంశ్లేషవిశ్లేషరూపావస్థాప్రవాహే వర్తమానేఽపి స్వస్వరూపే న శైథిల్యాదిరూపో వికారః, తద్వదత్రాపి దేవాదిశరీరసంశ్లేషవిశ్లేషరూపావస్థప్రవాహేఽపి న జాయతే మ్రియతే (గీ.2.20) ఇత్యాదినోక్తప్రకారేణ నిర్వికారత్వం

---

జీవుడికి సిద్ధించదు గనుక, అతడి పరత్వం మితమైనదే గనుకనూ, పరమాత్మశబ్దానికి నారాయణుడే ముఖ్యార్థంగనుకనూ, "**ఆత్మా పరం సమాహితః**" అని కలిపిచెప్పటం శ్రేష్ఠం. పరం-అధికం లేదా కేవలం అన్నమాట. ఆత్మ ఒక్కడే (లేక అధికంగా) అతడి మనసులో బాగా ఉన్నాడన్నమాట. 7.

8. ప్రతిపదార్థం:-**జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా** = జ్ఞానముచేతను, విశేషమైన జ్ఞానముచేతను తృప్తిచెందినమనసు గలవాడై, **కూటస్థః** = పరిశుద్ధమైన ఆత్మయందేస్థిరముగానున్నవాడై **విజితేన్ద్రియః** = ఇంద్రియములను జయించినవాడై **సమలోష్టాశ్మకాఞ్చనః** = మట్టిబెడ్డ, రాయి, బంగారము అనువాటిని సరిసమానముగా చూచువాడై **యోగీ** = కర్మయోగమును చేయుచున్నవాడు **యుక్తః ఇతి ఉచ్యతే** = ఆత్మసాక్షాత్కారరూపయోగముయొక్క అభ్యాసమునకు అర్హుడని చెప్పబడుచున్నాడు.

వ్యా. - ఆత్మదర్శనమనే యోగాభ్యాసారంభదశలో యోగియైనవాడు ఇంద్రియములను జయించినవాడుగను, చలి,వేడి, సుఖదుఃఖములు మొదలైన ద్వంద్వములను సహించుగలవానిగ వెనుకటి శ్లోకములో చెప్పబడినది. (**జ్ఞానవిజ్ఞాన తృప్తాత్మా**) ఆత్మస్వరూపమును గురించిన జ్ఞానముచేతను, ఆత్మప్రకృతికంటె వేరైనదనియు, దాని స్వభావమునుగురించిన విజ్ఞానముచేతను, తృప్తిపొందిన మనసుగలవాడు. ఆత్మశబ్దం మనస్సునిచెప్తున్నది. "మరుజన్మలోని ప్రయోజనాలన్నింటికీ సాధారణమై, (ప్రకృతికార్యమైన) దేహం, ఇంద్రియం మనస్సు మొదలైనవాటికంటె వేరైనది ఈ ఆత్మ" అనే ఆత్మస్వరూపనిరూపకధర్మాన్ని గురించిన జ్ఞానం ఇక్కడ జ్ఞానం అనబడుతున్నది. మోక్షాన్ని పొందగోరేవారికే కావలసినదై, "ఆత్మ నిత్యమైనది, అంతులేని ఆనందంగలది, అంతులేని జ్ఞానంగలది" ఇత్యాదినిరూపితస్వరూపవిశేషణాలని గురించిన జ్ఞానం ఇక్కడ విజ్ఞానం అనబడుతున్నది. కనుక, జ్ఞానవిజ్ఞానశబ్దాలమధ్య పునరుక్తి లేదు. ఉపాసనానికి అంగమైన ఆత్మదర్శనాన్ని గురించిన ప్రకరణం గనుక, ఇక్కడ విజ్ఞానశబ్దంచేత ఉపాసనని చెప్పటం కుదరదు. (**కూటస్థః**) కూటంవలె వికారంలేకుండానున్న తన పరిశుద్ధాత్మతో స్థిరంగా నున్నవాడు. "**కూటే తిష్ఠతి ఇతి కూటస్థః**" (కూటంలో స్థిరంగా నుండటం కూటస్థమౌతుంది) అని వ్యుత్పత్తి. "కమ్మరివాడు ఇతర లోహాలని కాల్చి సుత్తితో కొట్టి మార్చటానికి

**విశేషేషు భోగ్యత్వాభావాల్లోష్టాశ్మకాఞ్చనేషు సమప్రయోజనో యః కర్మయోగీ, స యుక్త ఇత్యుచ్యతే- ఆత్మావలోకనరూపయోగాభ్యాసార్హ ఇత్యుచ్యతే ॥ 8 ॥**

**భా॥ తథా చ -**

సిద్ధమితి కూటశబ్దేనోపచారో యుజ్యత ఇత్యభిప్రాయేణాహ-**దేవాదీ**తి। శిఖరపర్యాయకూటవివక్షయా వోపచారః। కూటస్థ ఇవ వా సాధారణతయానుసన్ధానాదసౌ కూటస్థ ఇత్యభిప్రాయేణాహ-**దేవాద్యవస్థాస్వి**తి । దేవశబ్దోఽత్ర భావప్రధానః। అనువర్తమానత్వాత్సర్వసాధారణత్వమిత్యపౌనరుక్త్యమ్ । యద్వా సర్వాత్మసాధారణేత్యర్థః। పూర్వశ్లోకోక్తజితేన్ద్రియత్వాదౌ హేతురయముక్త ఇత్యాహ-**తత ఏవే**తి । స్వరూపకార్యకారణాదిభిరత్యన్త విషమాణాం లోష్టాదీనాం సమత్వం కథమితి శఙ్కానిరాకరణాయ ప్రకృతీత్యాది సమప్రయోజన ఇత్యన్తముక్తమ్। లోష్టాశ్మభేదవదశ్మకాఞ్చనాదిభేదోఽపీత్యనేకదృష్టాన్తాభిప్రాయః। అత్రోద్దేశ్యోపాదేయాంశౌ విభజతే- య ఇత్యాదినా। యుక్తశబ్ద ఏవాత్ర యోగ్యపర్యాయః; ప్రకరణవశాత్తు యోగాభ్యాసవిషయత్వం సిద్ధమ్। యద్వా ప్రకృతిప్రత్యయయోరర్థభేదవివక్షయా యోగాభ్యాసార్హ ఇత్యుక్తమ్ ॥ 8 ॥

9.తా॥చం.॥ సమలోష్టాశ్మకకాఞ్చనః ఇతి అచేతనేష్వుక్త ఏవార్థశ్చేతనవిషయతయా ప్రపఞ్చ్యత

స్థానంగానున్నదీ, తాను మారకుండా ఉండేదైన ఇనపదిమ్మ కూటం (పీఠం) అనబడుతుంది". ఇక్కడ అనేకములైన దేవాదిశరీరాల చేరికనీ, విడదీయటాన్నీ గలదిగా ఉన్నప్పటికీ, "న జాయతే మ్రియతే" (2-20) (ఆత్మ దేహాల జననమరణాల ననుసరించి పుట్టటంగాని మరణించటంగాని లేదు) అని చెప్పినట్లుగా తాను జననమరణాది వికారాలేవీ లేకుండా ఉండటంచేత సుత్తిదిమ్మవలె ఉండే ఆత్మ కూటశబ్దంచేత ఔపచారికంగా చెప్పబడుతున్నది. కూటశబ్దం పర్వతశిఖరాన్ని చెప్పటంకూడా ఉన్నదిగనుక కొండశిఖరంవలె మార్పులేకుండా ఉండే పరిశుద్ధాత్మను ఔపచారికంగా చెప్తున్నది అనికూడా చెప్పవచ్చు. ఈవిధంగా, "**కూటం**" అనబడే పరిశుద్ధాత్మలో స్థిరంగానున్నవాడు అని కూటస్థశబ్దానికి అర్థం. "కూటస్థులు" అని ఒక వంశంలో అందరికీ సాధారణమైన మూలపురుషులనిచెప్పటం ఉన్నది. వంశంలోనున్న చాలామందికి కూటస్థులు సాధారణంగా అనుసంధించబడటంవలె మళ్ళీమళ్ళీవచ్చే దేవాదిసమస్తదశలలో అనుసరిస్తూవస్తున్నదిగనుక, సాధారణమై, జ్ఞానాన్నేస్వరూపంగాగల ఆత్మను ఈవిధంగా అనుసంధించటంద్వారా అందులో స్థిరంగానున్నవాడిని కూటస్థుడు అనబడతాడని చెప్పవచ్చు. (**విజితేంద్రియః**) ఇంద్రియాలను జయించినవాడు వెనుకటి రెండుపదాలచేతనూ చెప్పినట్లు ఆత్మయొక్క స్వరూపస్వభావాలను అనుసంధించటంచేతనే ఇతడి మనస్సు తృప్తిపొందటంచేతనూ, ఆత్మలోనే ఇతడు స్థిరంగానున్నందువల్లనూ, ఇతడు వెనుకటి శ్లోకంలో చెప్పినట్లుగా ఇంద్రియాలను జయించేడు అని భావం. ఇక్కడ ఇంద్రియజయం చెప్పటం ద్వంద్వసహత్వానికీ ఉపలక్షణమై, వెనుకటి శ్లోకంలో చెప్పిన ఈ రెండింటికీ ఈ శ్లోకంలో మొదటి రెండు పదాలూ కారణాన్ని చెప్తున్నాయని చూపబడింది. ఇక దీని మరొక కార్యం చూపబడుతున్నది- (**సమలోష్టాశ్మకాఞ్చనః**) మట్టిగడ్డ, రాయి, బంగారం అనే వాటిని సరిసమానమైనవిగా భావించేవాడు. స్వరూపంచేతనూ, కార్యం కారణం మొదలైనవాటిచేతనూ చాలా భిన్నమైన వీటిని సరిసమానమైనవిగా భావించటం అంటే ఏమిటి? అంటే, మొదటి రెండు పదాల్లోనూ చెప్పినట్లు ప్రకృతిసంబంధంలేని ఆత్మస్వరూపంలోనే స్థిరంగా నున్నందున ప్రాకృతపదార్థాలైన మట్టిగడ్డ, రాయి, బంగారం మొదలైనవాటిలో ఆసక్తి లేదుగనుక వాటిచేత తనకు కలిగే ప్రయోజనం ఏమీ లేదుగనుక ఇక్కడ వాటిని సరిసమానంగా భావించటం. మిగతా ప్రాకృతులు మట్టిబెడ్డని, రాయిని తక్కువవిగానూ, బంగారాన్ని గొప్పదిగానూ భావిస్తారు. ఇతడికి బంగారమూ, మట్టిబెడ్డ, రాయీ మొదలైనవాటివలన ప్రయోజనం లేదుగనుక ఇతడికి అన్నీ ఒకటే అని భావం, (**యోగీ**) ఇటువంటివాడుగా ఏ కర్మయోగి ఉన్నాడో. (**యుక్త ఇతి ఉచ్యతే**) అతడు యుక్తుడు(అర్హుడు) అనబడుతున్నాడు. ఇక్కడ ఆత్మదర్శనమనే యోగాభ్యాసానికీ అర్హతగలవాడిని చెప్తున్నది. (**యుక్తః**) యోగాభ్యాసమును చెప్పే **యుజధాతువుమీద, అర్హార్థే క్తప్రత్యయం రావటంచేత**. యోగాభ్యాసానికి తగినవాడు అంటున్నదన్నమాట. 8.

**సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబన్ధుషు ।**
**సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే ॥ 9**

**భా॥ వయోవిశేషానఙ్గీకారేణ స్వహితైషిణస్సుహృదః; సవయసో హితైషిణో మిత్రాణి, అరయో నిమిత్తతోనర్థేచ్ఛవః; ఉభయహేత్వభావాత్ ఉభయరహితా ఉదాసీనాః; జన్మత ఏవోభయరహితా**

ఇత్యభిప్రాయేణాహ-**తథాచేతి**। యద్వా సుహృదాదిషు సమబుద్ధిత్వస్య దుష్కరత్వాదత్ర *విశిష్యతే ఇత్యుక్తేశ్చ సమదర్శిత్వాతిశయోఽత్ర వివక్షితః। తథా చ- అపిచేత్యర్థః। సుహృన్మిత్రబన్ధుశబ్దానాం అరిద్వేష్యశబ్దయోరుదాసీన మధ్యస్థశబ్దయోశ్చ పౌనరుక్త్యమపాకర్తుం తత్తత్పదవ్యాఖ్యా। బన్ధుశబ్దస్తావత్పిత్రాదిషు ప్రసిద్ధః, మిత్రశబ్దశ్చ సవయస్సు, అతః పారిశేష్యాత్సుహృచ్ఛబ్దస్తదుభయవ్యతిరిక్తవిషయ ఇత్యభిప్రాయేణాహ- **వయోవిశేషానఙ్గీకారేణేతి**। సవయస ఇత్యనేన మిత్రాణాం క్రీడాదిరూపప్రియైషిత్వమప్యస్తీతి సూచితమ్। బన్ధుశబ్దాసత్తేశ్చద్వేష్య శబ్దస్తావత్సహజశత్రువిషయః ప్రాప్తః తతోఽత్రాపి పారిశేష్యాదరిశబ్దం కృత్రిమశత్రువిషయమాహ-**అరయో నిమిత్తోఽనర్థేచ్ఛవ** ఇతి । మధ్యస్థశబ్దోఽపి ద్వేష్యబన్ధుశబ్దాసత్తేశ్చైతుతో హితాహితప్రవృత్తియోగ్యేషు

9. ప్రతిపదార్థం:-**సుహృత్ మిత్ర అరి ఉదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు** = మంచిని కోరేవారు, స్నేహితులు, విరోధులు, ఎట్టిసంబంధమూ లేనివారు, మధ్యస్థులు, సహజంగా ద్వేషించేవారు, సహజంగా ప్రీతిగలవారు అయినవారి విషయంలో, **సాధుషు అపి**= సాధువులవిషయంలోనూ, **పాపేషు చ**= పాపములుచేసినవారి విషయమందును **సమబుద్ధిః** = సరిసమానమైన భావనను గలవాడు **విశిష్యతే** = (యోగాభ్యాసం చేయదగినవారిలో) శ్రేష్ఠుడు.

వ్యాఖ్యానం:- "సమలోష్టాశ్మకాఞ్చనః" (మట్టిబెడ్డ, రాయి, బంగారము అనేవాటిని సరిసమానముగా భావించువాడు) అని వెనుకటి శ్లోకంలో అచేతనపదార్థాలు వేటివలనకూడా ప్రయోజనం లేదుగనుక, వాటిని సరిసమానంగా భావించేవాడు అని చెప్పబడింది. ఈ శ్లోకంలో చేతనులలోనూ, ఎవరియందునుకూడా, ఏ ప్రయోజనమూ ఇతడికి లేనందున, వారినికూడా సరిసమానంగా భావించేవాడితడు అని చెప్పబడుతున్నది. "**ఉణ్ణుమ్ శోఱు, పరుకునీర్, తిన్నుమ్ వెఱ్ఱిలైయుమ్ ఎల్లామ్ కణ్ణన్**'- ధారకంగా తిని నిలవటానికి తినే అన్నం,దాహశాన్తికి, పోషకంగానూ త్రాగే నీరు, ప్రీతిని కలిగించి భోగ్యమైనదిగనుక అనుభవించదగిన తాంబూలం- ఈవిధంగా ధారకాదులకు ఉపకరించే ఇవన్నీ, వాసుదేవస్సర్వం అన్నట్టు కృష్ణుడే" (తి.వా.మొ.6-7-1) అనిన్నీ, "**పూవై పైఙ్గిళికళ్ పన్దు తూతై పూమ్పుట్టిల్కళ్ యావైయుమ్ తిరుమాల్ తిరునామమే**-నల్లని కోకిలలు, పచ్చని చిలుకలు బంతులు మొదలైన ఆటవస్తువులన్నింటివలన కలిగే సంతోషం కలిగేటట్లుగా శ్రియఃపతియొక్క నామోచ్చారణమే" (తి.వా.మొ.6-7-3) అనిన్నీ చేతనాచేతనములు అన్నింటిచేతను కలుగగలిగిన ప్రయోజనం ఆళ్వారికి భగవద్విషయం చేతనే కలిగినట్లుగా, ఇతడికి కూడా చేతనాచేతనములన్నింటిచేతను కలుగగలిగిన ప్రయోజనం ఆత్మచేతనే కలుగుతున్నది అని వివరించబడుతున్నది. ఈవిధంగా, చేతనాచేతనాలను చెప్పేటప్పుడు, వెనుకటి శ్లోకంలో అచేతనాలని చెప్పి, ఈ శ్లోకంలో చేతనులను చెప్పటంలో ఉన్న అర్థం ఏమిటి అంటే - విజాతీయమైన అచేతనములను సరిసమానంగా భావించటంకంటే, సజాతీయులైన చేతనులను సరిసమానమైనవారిగా భావించటం కఠినం గనుక, వెనుకటి శ్లోకంలో చెప్పబడిన దశకంటే, పక్వమైన దశలోనున్నవాడు ఇతడు అని చూపటానికి చెప్పబడుతున్నది. ఈ శ్లోకపు చివరను "విశిష్యతే" అని చెప్పటంకూడా ఇతడు యోగాభ్యాసంలో పండిపోయిన దశలో నున్నవాడు అని చూపుతున్నదిగదా! (**సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థ ద్వేష్యబన్ధుషు**) మంచిని కోరేవారు, స్నేహితులు, విరోధులు, సంబంధంలేనివారు, మధ్యస్థులు, సహజంగా ద్వేషం గలవారు, సహజంగా బంధుత్వం గలవారు అనేవారి విషయంలో. సుహృత్, మిత్రం, బన్ధు అనే శబ్దాలు మంచిని కోరేవారిని, అరిద్వేష్యపదాలు చెడుని కోరేవారిని, ఉదాసీన,మధ్యస్థ శబ్దాలు వెనుక చెప్పిన రెండుసమూహాల్లో చేరనివారిని చూపుతున్నాయి అని ప్రసిద్ధం. ఇక ఈ శబ్దాలకు పునరుక్తి లేకుండా అర్థం చెప్పే మార్గాన్ని తెలుసుకొందాం. మొదటి సమూహంలో బంధుశబ్దం తల్లి, తండ్రి మొదలైన సహజత్వాన్ని గల బంధువులను చూపుతున్నదని మిత్రశబ్దం సరిసమానమైన వయసుగల స్నేహితులని చూపుతుందని ప్రసిద్ధం.

**మధ్యస్థాః; జన్మత ఏవానిష్టేచ్ఛవో ద్వేష్యాః; జన్మత ఏవ హితైషిణో బన్ధవః; సాధవో ధర్మశీలాః; పాపాః పాపశీలాః; ఆత్మైకప్రయోజనతయా సుహృన్మిత్రాదిభిః ప్రయోజనాభావాద్విరోధాభావాచ్చ తేషు**

ప్రయోగాభావాచ్చ జన్మత ఏవోభయరహితవిషయ ఉచితః । తతః పరివేషాదౌదాసీన్యస్య ప్రవృత్తిప్రతిబన్ధక సంబన్ధికత్వేన తత్స్మారకత్వాత్కారణాగమే హితాహితప్రవృత్తియోగ్యాస్తదభావమాత్రేణ తద్రహితా ఉదాసీనా ఇత్యభిప్రాయేణాహ- **ఉభయేతి**। ఉభయం హితైషిత్వమహితైషిత్వం చ । జన్మతస్సమ్బన్ధినో బన్ధవ ఇత్యేతావన్మాత్రస్య దుర్యోధనాదిష్వతివ్యాప్తేః జన్మత ఏవ హితైషిణో బన్ధవ ఇత్యుక్తమ్। ఏవం స్వప్రతిసమ్బన్ధినః పురుషాః ఉక్తాః; అథ సాధారణ్యేన శ్లాఘ్యత్వనిన్ద్యత్వాద్యాశ్రయాః పురుషాస్సాధుపాపశబ్దాభ్యామభిధీయన్త ఇత్యభిప్రాయేణాహ-**సాధవ** ఇతి । వాక్యార్థమాహ-ఆత్మైకేతి। సుహృదాదిభిః ప్రయోజనాభావాదితరైర్విరోధాభావా చ్చేత్యర్థః। నను యుక్తం నామ సుహృదాదిషు సమబుద్ధిత్వమ్; న తు సాధుషు పాపేషు చ యోగినాం సమం ప్రయోజనమ్, సత్సఙ్గమాదేరసత్పరిత్యాగాదేశ్చ జ్ఞానవృద్ధిహేతుత్వేన తేషామవశ్యాపేక్షితత్వాత్। ఉ చ్యతే-నేదానీముపజీవకదశాపన్నో యోగీ నిర్దిశ్యతే; కిన్తు శ్రుతసకలశ్రోతవ్యః కృతసకలకర్తవ్యః సాక్షాత్కారాత్యన్త యోగ్యతశాపన్నః; తథావిధస్య చ తస్య సాధుభిః పాపైశ్చ ప్రయోజనాభావస్సమః; కేవలం యోగోపయుక్త-

కనుక, మిగిలిన "**సుహృత్**" అనే పదం వయస్సులో ఎక్కువతక్కువలను లెక్కచెయ్యక, హితాన్ని కోరేవారిని మాత్రము చూపగలదు. ఈ ముగ్గరిలో, సమానమైన వయసుగల స్నేహితులకు హితంకోరడమనే హితపరత్వంతోబాటు, క్రీడించటం మొదలైన ప్రియమును కోరే ప్రియపరత్వంకూడా ఉన్నదని గుర్తించదగును. బంధువులలోకూడా తల్లి మొదలైన కొంతమందికి ఇది ఉంటుంది. ఇక అరిద్వేష్యులైన రెండవసమూహాన్ని పరిశీలిద్దాం. సహజంగా ప్రీతిగలవారిని చెప్పే బంధుశబ్దాన్ని అనుసరించి చెప్పబడే ద్వేష్యశబ్దం సహజశత్రుత్వంగల శత్రువుని చెప్పటం తగినది అని స్పష్టమౌతున్నది. కనుక, మిగిలిన అరిశబ్దం ఒక కారణంచేత శత్రుత్వంగల శత్రువుని చెప్పుతున్నదని స్పష్టమౌతున్నది. "**మృగమీనసజ్జనానాం తృణజలసన్తోషవిహితవృత్తీనామ్। లుబ్ధకధీవరపిశునాః నిష్కారణవైరిణా జగతి॥** (గడ్డి, నీరు, తృప్తి వీటినే (వరుసగా) ఎదురుచూచి ప్రాణాలునిలుపుకొనే లేడి, చేప, సత్పురుషుడు అనే ముగ్గురికీ ఈ లోకంలో (వరుసగా) వేటగాడు, జాలరివాడు, దుర్మార్గుడు అనే ముగ్గరును కారణం లేకుండానే శత్రువులు అవుతారు అని చెప్పినట్లు ఈ లోకంలో కొంతమంది కొంతమందికి నిష్కారణంగానే శత్రువులవటం, మరికొంతమంది కారణంచేత శత్రువులుకావటం ప్రసిద్ధం గదా! ఇక, ఉదాసీన, మధ్యస్థులనబడే మూడవ సమూహాన్ని చూస్తే, ద్వేష్యబన్ధువులతోబాటు, కలిపి చెప్పబడినందున, ఒక కారణంచేత హితాన్నో, అహితాన్నో కోరేవారిని "మధ్యస్థులు" అని చెప్పటం లేదుగనుకను, మధ్యస్థులని సహజంగానే హితాన్నిగాని, అహితాన్నిగాని కోరనివారిని చెప్పుతున్నది. కనుక, మిగిలిన ఉదాసీనపదం కారణంవస్తే మంచినో, చెడునో కోరగలవారై, అది కలగలేదుగనుక, రెండింటినీ కోరనివారిని చెప్పుతున్నది. బంధుశబ్దం బంధుత్వంగలవారందరినీ చెప్పేదైనా, దుర్యోధనుడివంటి ద్వేషులైన కొంతమంది బంధుత్వకార్యమైన హితాన్ని కోరటం అనే లక్షణం లేనందున, ఇక్కడ హితాన్ని కోరే బంధువులనిమాత్రం చూపుతుంది. ఈవిధంగా, శ్లోకపూర్వార్ధంచేత తనతో సంబంధం ఉన్న పలురకములైన చేతనులు ఎత్తుకొనబడ్డారు. ఇక హితాన్నో, అహితాన్నో కోరటంలో లోకానికంతటికీ, సాధారణమైనవారిని చెప్పుతున్నది. (**సాధుష్వపి చ పాపేషు**) లోకానికంతటికీ చెడునే కోరే పాపాత్ములవిషయంలో. (**సమబుద్ధిః విశిష్యతే**) వెనుకచెప్పిన తొమ్మిదిరకములవారిలో, సరిసమానమైన భావనంగలవాడు యోగాభ్యాసం చేయదగినవారిలో శ్రేష్ఠతగలవాడు. వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు ఇతడికి ప్రయోజనమైనది ఆత్మ ఒక్కటే గనుక, మొదటి మూడవసమూహానికి చెందిన సుహృన్మిత్రాదులవలన ఏ ప్రయోజనమో, లేక రెండవది, మూడవసమూహాలకి చెందిన అరిమొదలైన వారెవరిచేతనూ ఏ విరోధమూ కలగటానికి అవకాశం లేదుగనుకనూ ఇతడు వారందరినీ ప్రయోజనశూన్యంగానే భావిస్తాడని భావం. ఇక్కడ ఈ క్రిందివిధంగా ఒక సందేహం, దానికి పరిహారమూ గుర్తించదగును. తనతో సంబంధంగల సుహృదాదులను ఇతడు తన యోగాభ్యాసానికి ఏవిధమైన ప్రయోజనమో విరోధమునో కలిగించసాధ్యంగానివారని సమానంగా భావించటం తగినదే అయినా, లోకానికంతటికీ

**సమబుద్ధిర్యోగాభ్యాసార్హత్వే విశిష్యతే ॥ 9 ॥**

**యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః।**
**ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః ॥ 10**

**భా॥ యోగీ-ఉక్తప్రకారకర్మయోగనిష్ఠః, సతతం-అహరహర్యోగకాలే, ఆత్మానం యుఞ్జీత-**

రహస్యస్థానాదేరేవోపాదేయత్వాదితి భావః। యోగాభ్యాసదశా హి ప్రాగప్యుక్తా? ఇయం తు తత్ర కాష్ఠాప్రాప్తావస్థేతి *విశిష్యతే ఇత్యస్య భావః। తదాహ-**యోగాభ్యాసార్హత్వే విశిష్యతే** ఇతి। అత్ర విముచ్యత ఇతి పరైః పఠితాత్పాఠవికల్పాదయమేవ పాఠ ఉచిత ఇతి భావః ॥ 9 ॥

10.తా॥చం.॥ అథాధ్యాయప్రధానార్థభూతయోగాభ్యాసవిధిరుచ్యతే-*యోగీ యుఞ్జీత ఇత్యాదినా। యుఞ్జీతేతి సాక్షాత్కారరూపస్య యోగస్య విధీయమానత్వాద్యోగీత్యనేన కర్మయోగనిష్ఠత్వానువాదః క్రియత ఇత్యభిప్రాయేణాహ-**ఉక్తప్రకారే**తి। సతతమ్ ఇత్యేతన్న సర్వకాలవిషయమ్, తథా యోగశాస్త్రైః అనభిహితత్వాత్, అశక్యత్వాచ్చ; అతః ప్రతిదివసం యోగయోగ్యతయా విహితసత్త్వోత్తరకాలసామస్త్యపరమిత్యభిప్రాయేణాహ-**అహరహర్యోగకాల** ఇతి । యుఞ్జీత ఇత్యత్ర వివక్షితమర్థం వక్తుం ప్రకృతిప్రత్యయార్థభేదం దర్శయతి-**యుక్తం కుర్వీతే**తి। తత్ర *యుజ సమాధౌ ఇతి ప్రకృత్యంశస్య వివక్షితం వ్యనక్తి-**స్వదర్శనే**తి। ఆత్మాऽత్ర

హితాన్ని కోరే సాధువుల సంబంధంచేత ఇతడి యోగాభ్యాసానికి శ్రేష్ఠత, లోకానికంతటికీ చెడుని కలిగించే పాపాత్ములసంబంధంచేత ఇతడి యోగాభ్యాసానికి ఆటంకమూ కలుగవచ్చుగనుక వారివిషయంలో ఇతడికి సమబుద్ధిత్వం కుదరదే అన్నది సందేహం. దీనికి పరిహారమేమంటే- ఈ శ్లోకంలో వెనుకటిశ్లోకంలోవలెనే యోగాభ్యాసం ఆరంభదశలోనున్నవాడిని చెప్పలేదు. యోగాభ్యాసాన్ని గురించి అడిగి తెలిసికొనవలసినదంతా విన్నవాడై, చెయ్యవలసినది అంతనీ చేసినవాడై ఆత్మదర్శనానికి బాగా అర్హతని పొందినవాడినే ఇక్కడ చెప్పటం జరుగుతున్నది. ఇతడికి వెనుక చెప్పిన సాధువులచేతకూడ ఏ ప్రయోజనంగాని పాపాత్ములచేతకూడ ఏ విరోధాన్నీ కలిగించటం సాధ్యం గాదుగనుక, వారిపైనకూడా, ఇతడు సమబుద్ధిగలవాడైయుంటాడన్నమాట. యోగాభ్యాసానికి ఉపకరించేదిగా తరువాతి శ్లోకాల్లో చెప్పబడబోయే రహస్యప్రదేశం, మొదలైనవితప్ప చేతనాచేతనాలలో వేరేదీ ఇతడికి అవసరంలేదు అని భావం. "విశిష్యతే- శ్రేష్ఠతని పొందినవాడు" అనటంచేత, వెనుకశ్లోకంలో చెప్పబడినవాడు ఆరంభదశలోనున్న వాడని, ఇతడు పక్వమైన దశలో నున్నవాడనిన్నీ తెలపటంచేత ఈ భావం దృఢపరచబడుతున్నది. "సమబుద్ధిర్విముచ్యతే" అని శాంకరభాష్యంలో ఒక పాఠభేదం కనబడుతున్నది. ముక్తిప్రకరణంకాదుగనుక ఆ పాఠం గ్రాహ్యం కాదు 9.

10. ప్రతిపదార్థం:-**యోగీ** = (వెనుక చెప్పిన)కర్మయోగనిష్ఠుడు, **సతతం** = ప్రతిదినము యోగకాలమందు **రహసి స్థితః** = జనములులేనిదేశంలోయుండువాడై **ఏకాకీ** = (అంతకంటెను)ఒంటరివాడై, **యతచిత్తాత్మా** = చింతనము చేయు మనసును నిగ్రహించినవాడై **నిరాశీః** = (ఆత్మకంటె వేరైన విషయములలో) ఆశలేనివాడై, **అపరిగ్రహః** = (ఆ విషయములలో) నాది అనే సంగమూ లేనివాడై, **ఆత్మానం** = తనను **యుఞ్జీత** = స్వాత్మదర్శనమునుచేయువాడు కాదగును.

వ్యా:- ఇక ఈ శ్లోకంమొదలు 28వ శ్లోకంవరకును ప్రధానార్థమైన యోగాభ్యాసవిధి వివరించబడుతున్నది. (**యోగీ**) వెను చెప్పినట్లు, కర్మయోగములో స్థిరముగానున్నవాడు. "**యుఞ్జీత**" అని ఆత్మసాక్షాత్కారరూపమైన యోగం ఈ శ్లోకంలో విధించబడుతున్నది గనుక, ఆ ఆత్మసాక్షాత్కారసాధనంగా కర్మయోగాన్ని అనుష్ఠించే కర్మయోగనిష్ఠుడే ఇక్కడ అనువదించబడుతున్నాడని స్పష్టమౌతున్నది. (**సతతం యుఞ్జీత**) యోగాభ్యాసానికి తగిన సమయాల్లో యోగాభ్యాసం చేయవలెను. "సతతమ్" (ఎల్లప్పుడును) అని ఇక్కడ చెప్పబడినప్పటికీ, ఎప్పుడూ యోగాభ్యాసం చేయాలి అని శాస్త్రాల్లో విధించబడిలేదుగనుకనూ, నిద్రించేటప్పుడు, ఆహారం తీసుకొనేటప్పుడు మొదలైన సమయాల్లో యోగాభ్యాసం చేయటం సహజంగా అలవాటులేదుగనుకనూ "ఎల్లప్పుడూ" అనేదానికి యోగాభ్యాసానికి చెందినదిగా శాస్త్రాల్లో విధించబడిన సత్త్వగుణాధిక్యతగల సర్వకాలాల్లోనూ, అనే అర్థం చెప్పుకోవాలి. (**ఆత్మానం యుఞ్జీత**) తన

**ఆత్మానం యుక్తం కుర్వీత, స్వదర్శననిష్ఠం కుర్వీతేత్యర్థః, రహసి-జనవర్జితే నిశ్శబ్దే దేశే స్థితః, ఏకాకీ-తత్రాపి న సద్వితీయః, యతచిత్తాత్మా-యతచిత్తమనస్కః, నిరాశీః-ఆత్మవ్యతిరిక్తే కృత్స్నే వస్తుని నిరపేక్షః, అపరిగ్రహః-తద్వ్యతిరిక్తే కస్మింశ్చిదపి మమతారహితః ॥ 10 ॥**

మనః, స్వాత్మా వా । జనవర్జితేపి దేశే బాహ్యదేశస్థితానాం శబ్దస్యాగమే సతి, మనస్సమాధానం న స్యాదితి తన్నివృత్త్యర్థముక్తం-**నిశ్శబ్ద** ఇతి । రహసి ఇతి విజనదేశాభిధానేఽపి పునః ఏకాకీ ఇతి పదం రహస్యార్వాత్యాసన్న శిష్యసబ్రహ్మచార్యాదిసన్నిధిపరిత్యాగార్థమిత్యభిప్రాయేణాహ-తత్రాపి న సద్వితీయ ఇతి । యద్వా రహాశ్శబ్దేన జనవర్జనద్వారా నిశ్శబ్దత్వం లక్ష్యతే । ఏకాకిశబ్దేన తు జనవర్జనమేవోచ్యత ఇతి భావః । వ్యుత్థానకాలేఽపి ఏకాకిత్వమనేనోచ్యత ఇత్యేకే । తతోప్యస్యార్థస్యాత్యన్తోపకారిత్వాదేవం యోజనా । ఏతేన *రహసి స్థితః *ఏకాకీ చ ఇతి విశేషణాత్ సంన్యాసం కృత్వేత్యర్థః ఇతి శంకరోక్తం ప్రత్యుక్తమ్। ఆత్మశబ్దేన మనసోభిధానేపి తస్యైవ చిన్తారూపవృత్త్యపేక్షయా తద్విశిష్టాపేక్షయా వా చిత్తశబ్ద ఇత్యభిప్రాయేణాహ-**యతచిత్తమనస్క** ఇతి। ఆశీశ్శబ్దస్యానేకార్థత్వాదిహ నిషేధ్యవిశేషవ్యక్త్యర్థముక్తమ్-**నిరపేక్ష** ఇతి । అపరిగ్రహశబ్దేన బుద్ధ్యా స్వీకారపర్యాయః పరిగ్రహోఽత్ర నిషిధ్యత ఇత్యభిప్రాయేణాహ- **మమతారహిత** ఇతి ॥ 10 ॥

ఆత్మని యోగాభ్యాసంలో ప్రవర్తింపవలెను. "**యుజ-సమాధౌ**" అని ధాతువు. కనుక, తన ఆత్మను సమాధి అనబడే ఆత్మదర్శనంలో ప్రవర్తింపజేస్తున్నవాడు అని అర్థం వస్తోంది. ఆత్మను అన్నది తన మనస్సును అనిగాని తనని అనిగాని రెండువిధాలుగా అర్థం చెప్పవచ్చును. (**రహసి స్థితః**) జనములు లేనిదియు, శబ్దములు లేనిదియును అగు స్థలములో నుండువాడు. జనములు లేనిస్థలమూ, బాహ్యమైన శబ్దాలు వచ్చి విచ్ఛేదాన్ని కలిగించగలవు గనుక, శబ్దంకూడా లేనటువంటి ప్రదేశములలో యోగాభ్యాసం చేయవలెను అని అర్థం. అట్లు అయినచో, మౌనవ్రతమును ప్రయత్నించి అనుష్ఠించగలవారై, అంతరంగులైన శిష్యులు మొదలైనవారు కూడ ఉండవచ్చునా? అన్నచో, (**ఏకాకీ**) ఒంటరిగనే యుండువాడు. వారిని చూచుట మొదలైనవాటిచేతగూడ యోగాభ్యాసమునకు విచ్ఛేదము కలుగవచ్చును గనుక, శిష్యులు మొదలైనవారిచేతకూడ తోడుగానుండుటను సహించనివాడై యోగాభ్యాసమును చేయవలెను అని భావము. లేదా, "**రహః**" అనే పదం జనములు లేకపోవుటను చెప్పుటద్వారా శబ్దములు లేకపోవుటను లక్షణచేత చూపునదిగను, '**ఏకాకీ**' అనే పదం జనులు లేకుండుటను ప్రత్యక్షముగా చూపునదిగను చెప్పవచ్చును. రహఃశబ్దముచేత యోగకాలమందు ఒంటరిగనే యుండుటను, ఏకాకీశబ్దముచేత యోగమునుండి లేచునప్పుడు ఒంటరిగనే యుండవలయును అనియు కొంతమంది పునరుక్తిపరిహారము చేయుదురు. దానికంటెను శబ్దరాహిత్యమును జనరాహిత్యమును రెండు పదములును వెనుక చెప్పినట్లు గ్రహించి పునరుక్తిదోషమునకు పరిహారమును చెప్పుట యోగాభ్యాసప్రకరణమునకు చాల ఉచితముగానుండును గనుక, ఇదియే అర్థముగా చెప్పవలెను. "**రహసి స్థితః ఏకాకీ చ" ఇతి విశేషణాత్ సన్న్యాసమ్ కృత్వా ఇత్యర్థః॥**"- " '**రహసి స్థితః, ఏకాకీ చ**' అనే రెండు విశేషణాలచేత సంన్యాసమును స్వీకరించినవాడు అనే అర్థం స్పష్టమౌతున్నది" అని శంకరులు వ్యాఖ్యానంలో చెప్పిన అర్థం కూడా సంన్యాసప్రకరణంకాదు గనుక అది అయుక్తమే. (**యతచిత్తాత్మా**) చిత్తరూపమైన మనసును నియంత్రించినవాడు. ఆత్మశబ్దము మనస్సుని చెప్తుంది. చింత(తలుచుకోవటం) అనే క్రియని నడిపించే మనస్సు చిత్తమ్ అనబడుతున్నది. తలుచుకోవటాన్ని చేసేటప్పుడు మనస్సుని నియంత్రించేవాడు అనిగాని, తలుచుకోవటాన్ని చేసే మనస్సుని ఎప్పుడూ నియంత్రణం చేసేవాడనిగాని రెండువిధాలుగా అర్థం చెప్పవచ్చును. (**నిరాశీః**) ఆత్మతప్ప విగతావిషయాలలో అపేక్షలేనివాడు. "**ఆశీః**" అనే పదం చాలా అర్థాలుగలదే అయినా, ఇక్కడ అపేక్ష అనే అర్థమే తగియుంటుంది. ఇదివరకే వాటిని పొందియున్నందున అపేక్షలేనివాడు అనవచ్చుగదా అంటే (అపరిగ్రహః) ఆత్మకంటె ఇతరవిషయముల మీద, 'ఇది నాది" అనే మమకారంకూడా లేనివాడు. పరిగ్రహశబ్దం బుద్ధిచేత తనదిగా భావించటమనే మమకారాన్ని చెప్తున్నది. ఈవిధంగా, రెండు పదాలచేతనూ ఆత్మకంటె భిన్నమైన విషయాలమీద తనది అనే సంగమూ లేదు, వాటిని పొందాలనే ఆశకూడా లేదని చెప్పినట్టు అన్నమాట. ఇట్లు ఈ శ్లోకంలో యోగాభ్యాసం చెయ్యవలసిన స్థలం శబ్దములు లేనిదీ, జనములు

**శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః।**
**నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥ 11**

**తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ।**
**ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగమాత్మవిశుద్ధయే ॥ 12**

**భా॥ శుచౌ దేశే-అశుచిభిః పురుషైరనధిష్ఠితే అపరిగృహీతే చ, అశుచిభిర్వస్తుభిరస్పృష్టే చ**

11.తా॥చం॥ బాహ్యోపకరణనియమమాహ-*శుచౌదేశ ఇత్యాదినా। శుచిశబ్దస్సంకోచకాభావాత్సంసర్గజం స్వాభావికం చాశుచిత్వం నివర్తయతీత్యభిప్రాయేణాహ-**అశుచిభి**రితి । అశుచయః పురుషాః పాషణ్డిపతితాదయః । **అనధిష్ఠితే అపరిగృహీతే చే**తి । అధిష్ఠానమ్- పరకీయేషు నిర్వాహకత్వాదిరూపేణ సంసర్గః; పరిగ్రహః-స్వకీయత్వాభిమానః; తదుభయవర్జితే। శుచిశబ్దః శాస్త్రాన్తరోక్తం శోధకత్వమపి లక్షయతీ-త్యభిప్రాయేణోక్తమ్-పవిత్రభూత ఇతి । చ్విప్రత్యయరహితప్రయోగాత్స్వతశ్శుద్ధిరుక్తా; నాత్యుచ్ఛ్రితం నాతినీచమిత్యాది దృష్టసౌకర్యార్థమ్। స్థిరత్వే హేతుర్దార్వాదినిర్మితత్వమ్; తస్య కఠినత్వాన్మృదుత్వార్థం చేలమ్,

లేనిదీ, అయి యుండాలనిన్నీ, చేసేవానియొక్కమనస్సు విషయాంతరములలో ఆశ, సంగమూ లేకుండా ఉండాలని చెప్పబడింది. 10.

11. ప్రతిపదార్థం: **శుచౌ దేశే** = పరిశుద్ధమైన స్థలంలో **ఆత్మనః** = తనకు **స్థిరం** = (దారువు(కఱ్ఱ) మొదలైనవాటి చేత చేయబడిన) స్థిరముగానుండేదీ, **నాత్యుచ్ఛ్రితమ్** = చాల ఎత్తులేనిదీ, **నాతి నీచమ్** = చాల క్రిందను కానిదియు, **చేలాజినకుశోత్తరమ్** = దర్భ, జింకచర్మము పట్టువస్త్రము అనేవాటిచేత ఒకదానిపైనొకటి పరుచబడిన **ఆసనం** = ఆసనమును **ప్రతిష్ఠాప్య** = స్థిరముగానుండునట్లు స్థాపించి **తత్ర ఆసనే** = ఆ ఆసనంమీద **ఉపవిశ్య** = కూర్చొని **మనః** = మనసును **ఏకాగ్రం కృత్వా** = ఏకాగ్రముచేసి **యతచిత్తేన్ద్రియక్రియః** = చిత్తక్రియలను, ఇంద్రియక్రియలను (వ్యర్థమైన వ్యాపారములపై పోకుండ) నియంత్రించి **ఆత్మవిశుద్ధయే** = సంసారబంధము తొలగుటకై **యోగం యుఞ్జ్యాత్** = ఆత్మదర్శనమును చేయవలెను.

వ్యాఖ్యా- ఈ రెండు శ్లోకాల్లోను యోగాభ్యాసం చేసేవాడి బాహ్యోపకరణాల నియమనం వివరించబడుతున్నది. (**శుచౌ దేశే**) సంసర్గముచేతను, స్వభావసిద్ధమైనదిగను కలుగగల అశుద్ధులు లేని పవిత్రమైన స్థలంలో. అశుద్ధిగల పాషండి, పతితులు మొదలైన పురుషులు కొన్ని కార్యాలను నిర్వహించటానికి ఒకచోటనున్నప్పటికిన్నీ అటువంటివారు అచ్చట లేకపోయినా, ఆస్థలానికి స్వంతదారులైయున్నప్పటికీ, అశుద్ధిగల వస్తువులు అక్కడున్నా, అక్కడికి వారి లేక వాటియొక్క సంసర్గముచేత అశుద్ధి కలగటానికి అవకాశం ఉన్నది. కొన్ని స్థలాలకు సహజంగానే కొంత అశుచి ఉంటుంది. ఇటువంటి అశుద్ధులు లేకపోవటమే కాదు, తన సంబంధంచేతనే ఇతరులను పరిశుద్ధి పొందించగలవని శాస్త్రసిద్ధమైన భగవత్సన్నిధి మొదలైన పవిత్రమైన స్థలములలో - అని భావం. (**నాత్యుచ్ఛ్రితం నాతినీచం స్థిరం ఆసనం ఆత్మనః ప్రతిష్ఠాప్య**) అత్యున్నతమూ, అతినీచమును కానిదీ, స్థిరమైన ఆసనంమీద తాను కూర్చొనటానికి తగినట్లుగా దృఢంగా స్థాపించి. చాలా ఎత్తుగా ఉన్నట్లైతే ఎక్కటమూ, దిగటమూ శ్రమసాధ్యమవుతాయి. చాలా క్రిందికి ఉంటే, నేలమీద పాకుతూండే చీమలు, మొదలైనవాటిచేత చికాకు కలుగుతుంది. స్థిరమైనది కాకపోతే, కదులుతూండటంచేత యోగాభ్యాసానికి చలనం కలుగుతుంది. కనుక, ఈ అసౌకర్యాలు కలగకుండా ఉండేటట్లు చాలా ఎత్తుగానో లేదా, చాలా క్రిందికో కాకుండా సుఖాసనంగా ఉండేటట్లు ఏ కఱ్ఱతోటో చెయ్యబడిన దృఢమైన ఆసనంమీద కూర్చోవాలని భావన. స్థిరంగా ఉండటంకొఱకని దారువు(కఱ్ఱ)తోటి, చెయ్యబడిన ఆసనం కఠినంగా ఉంటుంది గనుక, దానిమీద, చాలా కాలం కూర్చొని ఉండటం సాధ్యంకాదని ఆ ఆసనానికి పరిశుద్ధిని కలిగించటానికి దానిమీద చాపలవంటివాటిని పరుచుకోవాలని అంటున్నది తరువాతి పదసముదాయం. (**చేలాజినకుశోత్తరమ్**) పట్టుగుడ్డ, జింకతోలు, దర్భ అనేవాటిచేత ఒకదానిమీద మరొకటి పరవటంచేత ఆసనాన్ని స్థిరమైనదిగా, కాఠిన్యాన్ని

**పవిత్రభూతే దేశే, దార్వాదినిర్మితం నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమాసనం ప్రతిష్ఠాప్య, తస్మిన్ మనః ప్రసాదకరే సాపాశ్రయే ఉపవిశ్య యోగైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః-**

---

తత్రాపి నిస్తరజ్గత్వార్థం శుద్ధ్యర్థం చాజినమ్, సర్వస్యోపరిశుద్ధ్యర్థం సత్త్వోన్మేషార్థం చ కుశాః। *కుశాజినచేలోత్తరమితి కశ్చిద్భాష్యపాఠః; తథా సత్యుత్తరోత్తరమార్దవసిద్ధ్యర్థముక్తమితి మన్తవ్యమ్ । *విపరీతోఽత్రక్రమశ్చేలాదీనామితి చ శాఙ్కరమ్। కేచిత్త్వవ్యవస్థితక్రమత్వమూచుః । **ప్రతిష్ఠాప్య**-దృఢంస్థాపయిత్వా । తత్రాసన ఉపవిశ్యేత్యన్వయవ్యక్త్యర్థం **తస్మిన్నిత్యాదిక**ముక్తమ్। ఉక్తానాం శుచిదేశాదీనాం దృష్టాదృష్టద్వారా యోగోపయోగం దర్శయితుం **మనఃప్రసాదకర** ఇత్యుక్తమ్। సాపాశ్రయ ఉపవిశ్యేతి-అన్యథా పాశ్చాత్యధారణప్రయత్నస్సమాధి-విరోధీ స్యాదితి భావః । ఉపవిశ్య; న తు తిష్ఠన్ శయానో వా । తథా చ సూత్రితమ్ *ఆసీనస్సమ్భవాత్ (బ్ర.సూ.4-1-7) ఇతి। స్థానశయనయోశ్చ ఆయాసనిద్రాదిప్రసజ్గేన యోగో న సమ్భవేత్ । తత్రైకాగ్రమ్ ఇత్యన్వయభ్రమవ్యుదాసాయ- **యోగైకాగ్రమి**త్యుక్తమ్। విరుద్ధాన్వయవృత్తేరేతద్వృతిప్రధానత్వమిహైకాగ్రత్వమ్।

---

తొలగించటానికి పట్టుబట్ట మొదలైనవాటిని పరిచి, ముడుచుకుపోకుండాఉండటానికి, అన్నింటికంటే, శుద్ధికోసమని సత్త్వగుణం వృద్ధి చెందటానకీ దర్భలతో కప్పబడవలెను. "**నన్నిరున్ద యోగనీతి నణ్ణువార్కళ్**" అని తి.చం.వి63లో చెప్పినట్లు "కుశాజినచేలోత్తరమైన ఆసనమును పెట్టి" అని పెరియవాచ్చాన్పిళ్ళై వ్యాఖ్యానంనుండి తాత్పర్యచంద్రికలో చూపబడిన "కుశాజినచేలోత్తరమ్" అనే భాష్యపాఠాన్తరాన్ని పెరియవాచ్చాన్పిళ్ళై ఆదరించియున్నారని స్పష్టం. "పాఠక్రమాత్ విపరీతోత్ర క్రమః చేలాదీనామ్" అని శంకరులున్ను ఈవిధంగానే తీసుకొన్నారు. మొదట దర్భనీ, దానిమీద జింకచర్మాన్నీ, దానిమీద పట్టువస్త్రాన్నీ పరుచుకొనటం ఇంకాఇంకా మెత్తగా ఉండటానికి అని గ్రహించాలి. కొంచెమైనా కదలకుండా స్థిరంగా ఉంటేనే కాని ఇతడు మనస్సుని ఏకాగ్రం చెయ్యలేడు. (**తత్ర ఆసనే ఉపవిశ్య**) వెనుకచెప్పిన విధంగా దృష్టంలోనూ, అదృష్టంలోనూ మనసుకు స్పష్టతని కలిగించటం ద్వారా యోగానికి ఉపకారకమైయున్న ఆసనంమీద కూర్చొని. తరువాత నిలబెట్టేప్రయత్నం ఇతడికి కూడదు అని చూపటానికని '**సాపాశ్రయే**' (చక్కని ఆసనమందు) అని భాష్యంలో ఆసనానికి అధికవిశేషణం ప్రయోగించబడింది. (**ఉపవిశ్య**) కూర్చొని. నిలబడియుంటే అలసట కలుగుతుంది. పడుక్కొనియుంటే నిద్రవస్తుంది. కనుక కూర్చొనియే యోగాభ్యాసం చేయవలెను. అందులోకూడా, వెనుక చెప్పినట్లు దృష్టాదృష్టసౌకర్యాలతో కూర్చొనవలెను అని భావన. "**ఆసీనః సంభవాత్**" (బ్ర.సూ. 4-1-7) (కూర్చొనే ఉపాసనం చేయవలెను) కూర్చొని ఉంటేనే మనసు ఏకాగ్రమై ఉంటుంది గనుక) అని బ్రహ్మసూత్రంలోనూ, "**నన్నిరున్ద యోగనీతి నణ్ణువార్కళ్**- బాగుగా కూర్చొని యోగాభ్యాసమును చేయువారు" (తి.చం.వి. 63) (**ఇళైప్పినై ఇయక్కమ్ నీక్కి యిరున్ద**-అవిద్యాదిక్లేశములను రాకుండునట్లునిరోధించి మంచి ఆసనంమీద కూర్చొని యుండి" (తిరుక్కుఱు. 18) అని ఆళ్వారులచేతనూ, ఈ అర్థమే తెలుపబడింది. ఇక దేనికి ఉపయోగించేటట్లు ఇన్ని దృష్టసౌకర్యాలతో కూర్చొంటున్నాడో, ఆ మన ఏకాగ్రత విధించబడుతున్నది. (**ఏకాగ్రం మనః కృత్వా**) మనస్సును ఏకాగ్రముచేసి. ఆత్మతప్ప ఇతరవిషయాల మీదికి వెళ్ళకుండా. ఆత్మమీదికే వెళ్ళేటట్లుగాచెయ్యటమే ఇక్కడ ఏకాగ్రంగా చేయ్యటం అనబడుతున్నది. "**అవ్యాకృతం ఏకాగ్రమ్**" (ఇతరవిషయాల్లోకి చెదిరిపోకుండా ఉండటమే ఏకాగ్రత) అని కొన్ని కోశాలలో భాష్యపాఠంకనబడుతున్నదని తాత్పర్యచంద్రికలో చెప్పబడింది. యోగమనే ఆత్మదర్శనంలోనే ఆసక్తి కలిగియుండేవిధంగా మనస్సుని చెయ్యవలెను అని భావం. ఇక మనస్సును ఆత్మదర్శనంలో ఏకాగ్రపరచటానికి ఉపకరించేవిధంగా దానినీ, దాని భృత్యులైన ఇంద్రియాలనూ ఇతరవిషయాల ననుభవింపచేయకుండా నియంత్రించవలెను అంటున్నది తరువాత. (**యతచిత్తేంద్రియక్రియః**) చిత్తమనే మనసుయొక్క క్రియలను, బాహ్యేంద్రియముల క్రియలను, అన్నివిధములుగానూ నియంత్రించినవాడు. చిత్తమని మనస్సుయొక్క క్రియ అనే తలుచుకొనటాన్ని మాత్రం చెప్పుతున్నట్లు గ్రహిస్తే చిత్తాన్నీ, ఇంద్రియాలనీ నియంత్రించినవాడు అని చెప్పుకోవాలి. చిత్తమని తలుచుకొనటమనే క్రియతోనున్న మనస్సుని చెప్పుతున్నట్లయితే చిత్తక్రియలనూ, ఇంద్రియక్రియలనూ నియంత్రించటమే యోగశాస్త్రములలో యోగంతాలూకు ముఖ్యమైన అంశంగా చెప్పబడినందున, వెనుకటి శ్లోకంలో

**సర్వాత్మనోపసంహృతచిత్తేన్ద్రియక్రియః, ఆత్మవిశుద్ధయే-బన్ధనివృత్తయే, యోగం యుఞ్జ్యాత్-ఆత్మావలోకనం కుర్వీత॥ 11, 12 ॥**

**సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరమ్।**
**సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥ 13**

**ప్రశాన్తాత్మా విగతభీః బ్రహ్మచారివ్రతే స్థితః।**

*అవ్యాకులమేకాగ్రమితికేషుచిద్భాష్యకోశేషు పాఠః; ఆత్మావలోకనోన్ముఖం కృత్వేత్యర్థః। సార్వభౌమో హి చిత్తస్య వృత్తినిరోధో యోగతయా యోగశాస్త్రేభిహిత ఇత్యభిప్రాయేణ **సర్వాత్మనోపసంహృతచిత్తేన్ద్రియక్రియ** ఇత్యుక్తమ్। చిత్తమిహ చిన్తావృత్తిః, ఇన్ద్రియాణి చ బాహ్యాని, *ఏకాగ్రం మనః కృత్వేతి వచనాత్। బాహ్యవిషయేభ్య ఏవాయముపసంహారః, అన్యథాఽఽత్మావలోకనమపి న స్యాత్। ఏతేన *మనసో నిశ్శేషవృత్తివిలయో యోగః ఇతి వదన్తో నిరస్తాః । శుద్ధాన్తఃకరణస్య సాక్షాత్కారసాధ్యా (హ్య)ఆత్మవిశుద్ధిమోక్షం ఏవేత్యభిప్రాయేణ-బన్ధనివృత్తయ ఇత్యుక్తమ్ । *అశుద్ధాస్తే సమస్తాస్తు దేవాద్యాః కర్మయోనయః (వి.6-7-77) ఇతి కర్మబన్ధో హ్యాత్మనామశుద్ధిరుచ్యతే; *యోగం యుఞ్జీత ఇత్యేతత్ *ఓదనపాకం పచతి ఇతివదిత్యభిప్రాయేణ **ఆత్మావలోకనం కుర్యా**దిత్యుక్తమ్ ॥11,12 ॥

"**యతచిత్తాత్మా**" అని చెప్పటంతో తృప్తిచెందకుండా, ఇక్కడ మరొకసారి "**యతచిత్తేంద్రియక్రియః**" అని చెప్పబడుతున్నది. "**ఏకాగ్రం మనః కృత్వా**" అని మనస్సుని ఆత్మదర్శనంలో ఏకాగ్రతని కలిగియుండేటట్లు చేయవలెను అని చెప్పటంచేత ఇక్కడ చిత్తేంద్రియక్రియలను నియంత్రించటమంటే మనస్సునీ, దానికి లొంగిన ఇంద్రియాలనూ ఇతరవిషయాలమీదకి పోకుండా నియంత్రించటమే. ఆత్మవిషయంలోకూడా వెళ్ళకుండా, నియంత్రించినట్లైతే, ఆత్మదర్శనమే సిద్ధించదు. దీనిచేత "మనస్సుని ఏవిషయంమీదికీ వెళ్లకుండా నియంత్రించటమే యోగం" అని చెప్పే పక్షం నిరాకరించబడుతున్నది. ఇక ఆత్మదర్శనంతాలూకుఫలం సంసారబంధనివృత్తి అని చెప్పబడుతున్నది. - (**ఆత్మవిశుద్ధయే యుఞ్జ్యాత్**) ఆత్మయొక్క శుద్ధికొఱకుయోగమును చేయవలెను. "**అశుద్ధాస్తే సమస్తాస్తు దేవాద్యాః కర్మయోనయః**" (వి.పు.6-7-77) (కర్మకారణంగా జన్మించిన దేవమనుష్యతిర్యక్స్థావరములనే నాలుగువిధాల యోనులును పరిశుద్ధిలేనివి) అని చెప్పినట్లు కర్మబంధమూ, దానిమూలంగా కలిగే సంసారబంధమువలన గదా ఆత్మకి అశుద్ధి కలుగుతున్నది. ఆ అశుద్ధి తొలగి కైవల్యమోక్షాన్ని పొందటానికి ఆత్మదర్శనం చేయవలెను అని భావం. "**అఱ్ఱు పఱ్ఱనిల్ ఉఱ్ఱు వీడుయిర్**- ప్రాకృతవిషయసంగం తొలగిపోయినట్లైతే ఆత్మ మోక్షాన్ని పొందుతుంది" (తి.వా.మొ.1-2-5) అని చెప్పినట్లు ఇతరవిషయాల్లో సంగంతొలగిపోయి ఆత్మయందు ఆసక్తి కలిగితే కైవల్యమోక్షం సిద్ధిస్తుంది అని ఆళ్వారులు సాదించేరుగదా!. "**యోగం యుఞ్జ్యాత్**" (యోగాన్ని చేయవలెను) అన్నది "ఆహారమును వండవలెను" వంటి ప్రయోగం. ఈవిధంగా ఆత్మానుభవరూపమైన కైవల్యమోక్షాన్ని పొందటానికి మనస్సును ఇతరవిషయములమీద పడి మేయకుండా నియంత్రించి ఆత్మవిషయంలో ఏకాగ్రంచేయటానికి ఉపకరించేవిధంగా దృష్టాదృష్టసౌకర్యములతో కోర్చొని ఆత్మదర్శనమనే యోగాన్ని చేయవలెను అని చెప్పబడింది. 11,12.

13,14.ప్రతిపదార్థం:-**కాయశిరోగ్రీవంసమం** = శరీరము, శిరస్సు, మెడ,అనేవాటిని నేరుగను, **అచలం** = కదలకుండ **స్థిరం** = స్థిరముగా **ధారయన్** = ధరించి(నిలిపి)యుండుచు **దిశః చ అనవలోకయన్** = దిక్కులను చూడకుండ **స్వం నాసికాగ్రం సంప్రేక్ష్య** = తన ముక్కుచివరను చూచుచు, **ప్రశాన్తాత్మా** = చాలసంతోషమును పొందినమనసుగలవాడై, **విగతభీః** = భయములేనివాడై, **బ్రహ్మచారివ్రతే స్థితః** = బ్రహ్మచర్యవ్రతమందున్నవాడును **మనఃసంయమ్య** = మనసును నియంత్రించి **మచ్చిత్తః** = నాయందే చిత్తమును పెట్టినవాడును **యుక్తః** = మంచి అవధానము గలవాడై **మత్పరః ఆసీత** = నాయందే అభినివేశముకలిగియుండవలెను.

వ్యాఖ్యానం- వెనుకటి రెండు శ్లోకములలో పరిశుద్ధమైన దేశం, ఆసనము, మొదలైన బాహ్యముగానున్న

**మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః॥ 14**

**భా॥ కాయశిరోగ్రీవం సమమ్-అచలం-సాపాశ్రయతయా స్థిరం ధారయన్, దిశశ్చానవ-**

---

13,14.తా॥చం.॥ ఏవం శుచిదేశాసనాదిరూపం బాహ్యం యోగోపకరణం మనసశ్చైకాగ్ర్య ముక్తమ్, అథాన్తరాన్తరతమయోః కాయమనసోః క్రమాత్కర్తవ్యనియమవిశేషా ఉచ్యన్తే- "సమం" ఇత్యాది శ్లోకద్వయేన । **కాయశిరోగ్రీవం** ఇతిద్వన్ద్వైకవద్భావః; తత ఏవ నపుంసకతా। అత్ర సిద్ధాపరనామా శరీరస్య మధ్యప్రదేశః కాయశబ్దేన వివక్షితః । (మధ్యాపర) సమం, అచలం, స్థిరమ్ ఇతి ధారణక్రియావిశేషణాని; సమం ఇత్యత్రార్జవం వివక్షితమ్; అచలశబ్దేన నిష్కమ్పత్వేభిహితేపి స్థిరమిత్యేతదఙ్గకమ్పకరశ్రమహేతుభూత పశ్చాద్ధారణప్రయత్ననివృత్తిహేత్వభిప్రాయమితి దర్శయితుం సాపాశ్రయతయాస్థిరమిత్యుక్తమ్। అనేనాచలత్వస్య చిరానువర్తనయోగ్యత్వముక్తం భవతి। బాహ్యేభ్యో వ్యావర్తనం నాసికాగ్రే స్థాపనం చేత క్రమప్రదర్శనాయ

---

ఉపకరణముల కంటెను వాటిని నియమమును, వాటిచేత మనస్సుకు ఆత్మయందు ఏకాగ్రతను కలిగింపజేయుచున్నది అనే అర్థమున్నూ చెప్పబడినది. దేశం ఆసనం మొదలైన బాహ్యోపకరణాలకంటెను, అంతరంగమైన శరీరంతాలూకువీ, వాటికంటేకూడా, అంతరంగమైనమనస్సుదీ అయిన నియంత్రణలు ఈ రెండుశ్లోకాలతో క్రమంగా చెప్పబడు తున్నాయి. మనస్సుయొక్క నియంత్రణలని చెప్పే రెండవ శ్లోకంలో మనస్సుని శుభాశ్రయమైన సర్వేశ్వరుడియందు తన ఆత్మావలోకనవిరోధిభావం తొలగటానికి ఉపకరించే నడిపించటమనే చాల ముఖ్యమైన నియమనం కూడా చెప్పబడుతున్నది. ఈ నియమాన్నిగాని అనుష్ఠించకపోయినట్లైతే, ఇతడికి ఆత్మావలోకనరూపమనే కైవల్యమోక్షం సిద్ధించనే సిద్ధించదని

"కుఱుకమిక ఉణర్వత్తోడు నోక్కి ఎల్లామ్ విట్ట, ఇఱుకల్ ఇఱప్పెన్నుమ్ జ్ఞానిక్కుమ్ అప్పయన్ఇల్లైయేల్, శిఱుక నినైవతోర్ పాశముణ్డామ్. పిన్నుమ్ వీడిల్లై, మఱుకలిల్ ఈశనై ప్పౕ విడావిడిల్" (తి.వా. 4-1-10) (విషయాంతరాలలోకి వెళ్ళకుండునట్లు ఆత్మవిషయంలో దగ్గరగానున్న జ్ఞానైకనిరూపణీయమైన ఆత్మవస్తువుతో దర్శనసమానాకారంగా బాగా అనుసంధానంచేసి, ఆత్మకంటె భిన్నమైన ఇతరసమస్తపురుషార్థాలనూ వదలివేసినవాడై ఆత్మయందే పర్యవసించిన మోక్షాన్ని పురుషార్థమని భావించే జ్ఞానికికూడా, స్వయంప్రయోజనరూపమైన సర్వేశ్వరుడిని ఉపాయంగా ఆశ్రయించటం లేకపోతే, ఆత్మావలోకనవిరోధియైన సంగము- అనగా కర్మ పోవకనే నిలచియుండును. అంతేకాదు, ఆత్మప్రాప్తిరూపమైన మోక్షమూ సిద్ధించదు. కనుక, హేయప్రత్యనీకుడూ, జ్ఞానైకాకారుడూ అయిన సర్వేశ్వరుడిని అనుసంధానం చేసికొని "ఆయనతో సజాతీయమైనది" అని ఆత్మను అనుసంధించుకొనటం అనే అంతిమస్మృతి లేకపోతే మోక్షానికి ఉపాయంలేదు. ఈవిధంగా దుస్సాధ్యమవటంచేత, సాధించేటప్పుడుకూడా సర్వేశ్వరుడినే ఉపాయంగా, ప్రాప్యంగా, ఆశ్రయించే సాధించవలెనుగనుక, అధికార్యంతరములవలె ఇతర-ప్రయోజనములను వదలివేసినట్లైతే, అదే పరమపురుషార్థమగును.) అని ఆళ్వారు సాదించటం ఇక్కడ అనుసంధించ దగినది. (**కాయశిరోగ్రీవం సమం ధారయన్**) శరీరం, శిరస్సు, మెడ, అనేవాటిని తిన్నగా పెట్టుకొని. '**కాయశిరోగ్రీవం**' అన్నది ద్వంద్వసమాసమై, ప్రాణ్యంగంగనుక (ప్రాణమున్న వస్తువుయొక్క అవయవంగనుక) ఏకత్వమూ, నపుంసకలింగమూ వచ్చేయి. కాయశబ్దం- సాధారణంగా శరీరాన్నంతటినీ చెప్పేదే అయినా, ఠీవిగానున్న ఇతడికి నడుముకి క్రిందనున్న భాగాన్ని మీదనుండే భాగంతో తిన్నగా ధరించటం సాధ్యంకాదుగనుక, శిరోగ్రీవం అని తలనీ, మెడనీ వేరువేరుగా చెప్పటంచేత ఇక్కడ నడుముకి మీదనీ, మెడక్రిందనీ ఉన్నటువంటి యోగశాస్త్రాల్లో సిద్ధంఅని చెప్పబడేదైన శరీరభాగాన్ని మాత్రం చెప్తున్నది. ఈవిధంగా నడుముకి మీదనున్న శరీరభాగాలను తిన్నగా ఉంచాలి అని చెప్పటమన్నమాట. వంగి, ముడుచుకొని కూర్చోవటంచేస్తే శరీరానికి శ్రమకలిగి, ఆత్మావలోకనానికి విచ్ఛేదం కలుగుతుంది గనుక, తిన్నగా శరీరపు ఊర్ధ్వభాగాన్ని నిలబెట్టి కూర్చొనవలెను అని భావం. ఆ భాగాన్ని తిన్నగా నిలబెట్టే, పక్కలకి పడుక్కున్నా ఆత్మదర్శనవిరోధం కలుగుతుందిగనుక కదలకుండాకూడా ఉండాలని తరువాత (**కాయశిరోగ్రీవం అచలం ధారయన్**) శరీరపు ఊర్ధ్వభాగాన్ని కదలకుండా నిలబెట్టి చాలకాలం ఉండటం శరీరానికి

**లోకయన్, స్వనాసికాగ్రం సంప్రేక్ష్య, ప్రశాన్తాత్మా- అత్యన్తనిర్వృత్తమనాః, విగతభీర్బ్రహ్మచర్యయుక్తో**

దిశశ్చానవలోకయన్ స్వం **నాసికాగ్రం సంప్రేక్ష్య** ఇతి వ్యుత్క్రమేణోక్తమ్। యద్వా శత్రురత్ర హేత్వర్థత్వా-ద్దిక్ఛబ్దోపలక్షితబాహ్యసకలపదార్థావలోకననివృత్త్యర్థం యోగారమ్భక్షణే స్వనాసికాగ్రప్రేక్షణమితి భావః। భోగ్యేతరానుపయుక్తవిషయనిరీక్షణమపి నివర్తనీయమిత్యభిప్రాయేణ **దిశశ్చే**త్యుక్తమ్ । నిమీలనేనాపి బాహ్యానవలోకనసిద్ధౌ స్వనాసికాగ్రావేక్షణం నిద్రాదినివృత్త్యర్థమ్। సంప్రేక్ష్యనాసికాగ్రం ఇత్యేతావత్యభిహితే పరనాసికాగ్రప్రేక్షణమపి శఙ్క్యేతేతి తద్వ్యవచ్ఛేదార్థముక్తం **స్వమ్** ఇతి । మనస్యన్తర్ముఖే నాసాగ్రసమ్ప్రేక్షణస్యా-సమ్భవాచ్చక్షుషో దృష్టిసన్నిపాతమాత్రమిహ వివక్షితమ్ । అతః సమ్ప్రేక్ష్యేత్యత్ర ఇవశబ్దో లుప్తో ద్రష్టవ్యః ఇతి శాఙ్కరమ్ । నాయనస్య తేజసః స్వచ్ఛన్దవృత్త్యా । నాసాగ్రసన్నిపాతమాత్రమిహ వివక్షితమ్, మనః సంయమ్య

కష్టాన్ని కలిగిస్తుంది గనుక, చేరబడియుండటం అనేదానివలన ఆ శ్రమని తొలగించుకొని ఈ స్థితిలో చాలాకాలం ఉండవలసివస్తుంది అని తెలుపుతున్నది తరువాత (**కాయశిరోగ్రీవం స్థిరం ధారయన్**) శరీరంతాలూకు ఊర్ధ్వభాగాన్ని స్థిరంగా (చాలాకాలం) ధరించియుండి. '**అచలమ్**' అని కదలకుండా ఉండటాన్నీ, **స్థిరం** అని ఆదశలో చాలాకాలం ఉండటాన్నీ చెప్పుతున్నది గనుక పునరుక్తి లేదు. వెనకదన్నుసహాయంతోనే ఈ స్థితిలో చాలకాలం ఉండటం సాధ్యంగనుక వెనుకదన్నుతో స్థిరశబ్దానికి తాత్పర్యార్థంగా గ్రహించదగును. ఇక "**సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్**" (అన్ని ఇంద్రియములలో కన్ను ముఖ్యమైనది) అనినట్లు ముఖ్యమైన జ్ఞానేంద్రియమై, కాంతిద్వారా చాలాదూరంలోనున్న వస్తువులనుకూడ చూస్తుందిగనక సులువుగా విషయాల్లో మేతమేయగల కంటిని నియంత్రించటాన్ని చెప్పుతున్నది. (**దిశశ్చ అనవలోకయన్**) దిక్కులను చూడకుండా. దీనివలన బాహ్యవిషయాలనుండి కంటిని త్రిప్పివేయవలెనని తెలుపబడుతున్నది. బాహ్యవిషయాలనుండి కంటిని త్రిప్పివేసినా, కన్ను దేన్నో ఒకదానిని చూస్తూనే ఉంటుంది గనుక, యోగాభ్యాసానికి విచ్ఛేదం కలుగకుండా కన్ను చూడదగిన విషయాన్ని చూపుతున్నది- (**స్వం నాసికాగ్రం సంప్రేక్ష్య**) తన ముక్కుచివరను చూస్తూ. '**నాసికాగ్రం**' (ముక్కచివర) అని సాధారణంగా చెప్పితే, బాహ్యవిషయాల్లో ఒకటైన ఇతరుల ముక్కుచివరను చెప్పుతున్నట్టుగా చెప్పవచ్చునుగనుక, దానిని సరిదిద్దటానికి "**స్వం నాసికాగ్రం**" (తన ముక్కుచివరను) అని అంటున్నది. చెయ్యి మొదలైన ఇతర అవయవాలని గమనించవలెనని చెప్పకుండా ముక్కుచివరను చూడాలని ఎందుకు చెప్పబడుతున్నదంటే, మిగతా అవయవాలు కంటినుండి ప్రక్కకి పోయినవే గనుక, వాటిని చూడకమునుపు ఉన్న మిగతా వెన్నో వస్తువులని చూడటం కలిగి, యోగాభ్యాసానికి విఘ్నం కలగటానికి అవకాశం ఉన్నది. అందుచేత కంటితో చూడదగిన పదార్థాలలో, చాల దగ్గరగానుండి, ఇది కన్నుల మధ్యనుండి ఆభరణాలూ మొదలైనవి లేని ముక్కుచివరను చూడమని చెప్తున్నది. దేనినీ చూడకుండా కళ్ళను మూసికొంటే, నిద్ర వస్తుంది గనుక, ముక్కుచివరని చూస్తూండమన్నారు. శ్లోకంలో పదాలకు ముందువెనకలు మాఱియున్నప్పటికీ, దేనిమీదినుండి కంటిని వెనకకు త్రిప్పుకొనాలి అని మొదట్లోనూ, దేనిని చూడాలి అనేవిషయం తరువాత చెప్పటమే న్యాయంగనుక, మార్చి, భాష్యం చెప్పబడింది. లేదా, "**అనవలోకయన్**" అన్నప్పుడు శత్రుప్రత్యయం "**లక్షణహేత్వోః క్రియాయాః**" (సూ. 3-2-126) అన్న పాణినిసూత్రంప్రకారం హేతుపదార్థాన్ని గలది గనుక, దిక్ఛబ్దంచేత చూపబడిన సమస్తబాహ్యవస్తువులనీ చూడకుండా ఉండటానికి యోగారంభకాలంలో తన ముక్కుచివరను చూడాలి అని తెలుపటానికి మార్చి భాష్యం చెప్పబడినట్లు గ్రహించవలెను. "**దిశశ్చ అనవలోకయన్**" (దిక్కులనుకూడ చూడకుండుటకు) అన్నది. ప్రియకరమైన పదార్థాలను చూడకుండా ఉండటంమాత్రం సరిపోదు. ఉపయోగంలేని పదార్థాలను చూడకుండా ఉండటంమాత్రం సరిపోదు, ఉపయోగంలేని పదార్థాలను చూడటంకూడా యోగాభ్యాసవిరోధి కావచ్చునుగనుక, వాటిమీది నుండికూడా కళ్ళను తిప్పుకోవాలన్నమాట చెప్పటంకోసమే. "మనస్సులోనున్న ఆత్మనుదృష్టిలో పెట్టుకున్నప్పుడు, కన్ను ముక్కుచివరను చూడటం కుదరదు గనుక, "సంప్రేక్ష్య ఇవ" అని ఉండవలసినప్పుడు "ఇవ" శబ్దం లోపించి, "ముక్కుచివరను చూస్తున్నట్లుగా కంటినిపెట్టవలెను" అని శంకరులు భాష్యంలో చెప్పేరు. మనసు ఆత్మలో లయించినప్పుడు కన్ను బాహ్యవస్తువులని మేతమేయవచ్చుగనుక అలా చెయ్యకపోవటానికి ముక్కుచివరను చూడమన్నట్లుగా చెప్పటం ఉచితమే. ఈవిధంగా కన్నుమాత్రమేకాకుండా, మిగతా ఇంద్రియాలుకూడా గడ్డిని మేయకుండా ఉండటానికి ఇక్కడ ప్రధానేంద్రియమైన కంటిని నియంత్రించటం చెప్పబడటం ఇతరేంద్రియాలని

**మనస్సంయమ్య మచ్చిత్తో యుక్తః- అవహితో మత్పర ఆసీత- మామేవ చిన్తయన్నాసీత ॥ 13,14॥**

ఇతి సంయమస్యాభిధానాత్ । ప్రశాన్తాత్మశబ్దోఽయం యోగోపయుక్తమనస్సన్తోషపర ఇత్యభిప్రాయేణ **అత్యన్తనిర్వృతమనా** ఇత్యుక్తమ్ । **బ్రహ్మచారివ్రతే స్థితః** ఇత్యనేన బ్రహ్మచర్యాశ్రమప్రతీతిః శఙ్కరోక్తప్రక్రియయా వా బ్రహ్మచర్యగురుశుశ్రూషాభిక్షాచర్యాదిధీః స్యాదితి తద్వ్యవచ్ఛేదాయాహ **బ్రహ్మచర్య-యుక్త** ఇతి। బ్రహ్మచర్యం చ స్తనవతి పిశితపిణ్డే భోగ్యతాధీగర్భస్మరణాలోకనాలాపాదిరహితత్వమత్ర వివక్షితమ్। స్మరన్తిచ- *బ్రహ్మచర్యం యోషిత్సు భోగ్యతాబుద్ధివర్జనమ్ ఇత్యాది । తథా స్మరణం కీర్తనం కేలిః ప్రేక్షణం గుహ్యభాషణమ్ । సఙ్కల్పోఽధ్యవసాయశ్చ క్రియానిర్వృత్తిరేవ చ। ఏతన్మైథునమష్టాఙ్గం ప్రవదన్తి మనీషిణః । విపరీతం బ్రహ్మచర్యమేతదేవాష్టలక్షణమ్ (అ.పు.372-10,11) ఇతి । **యుక్త**శబ్దస్యపూర్వోత్తరప్రతిపన్నాత్మావ-

గురించికూడా చెప్పటమే. అందుచేతనే, "**ఇళైప్పినై నీక్కి - అవిద్యాదులనే అలుపును తొలగించి(నిరోధించి)**" (తిరుక్కుఱు-18) అనే పాశురంలో యోగాభ్యాసవిధిచేత ఆత్మదర్శనాన్ని చెప్పే తిరుమంగైయాళ్వారు "మొదట తెప్పలను చేర్చి అని ముక్కుచివరమీద కంటితో చూడమనిచెప్పి వెంటనే "**అళప్పిల్ ఐమ్బులన్ అడక్కి**"- అవధిలేని అయిదు ఇంద్రియాలనీ అదుపులో పెట్టి" అని ఇది ఇంద్రియాలన్నింటినీ అదుపులో పెట్టటానికి ఉపలక్షణం అని చూపించేరు. ఈవిధంగా మొదటి శ్లోకంతో శరీరాన్ని నియమించటం తెలుపబడింది.

ఇక రెండవశ్లోకంతో మనసుయొక్కనియమనం తెలుపబడుతున్నది. (**ప్రశాంతాత్మా**) చాల సంతోషించిన మనసు గలవాడై; "మనః సంయమ్య" (మనసును అదుపులోనుంచి) అని తరువాత మనస్సుని నియంత్రించటం చెప్పబోతుండటంచేత, ఇక్కడ ప్రయోగించబడే ప్రశాంతశబ్దం యోగానికి ఉపకరించే మనస్సంతోషాన్ని చెప్పుతున్నదని తీసుకోవాలి. మనసుయొక్క నియమాలను చెప్పే ప్రకరణంగనుక, ఆత్మపదం మనసుని చెప్తున్నది. "**చంచలం హి మనః**" (6-34) "**నిన్తవా నిల్లా నెఞ్జు- ఉన్నది ఉన్నట్టుగా నిలవని మనస్సు**" (పె.తి.మొ.1-1-4) అని చెప్పినట్లుమనస్సు చాలా అస్థిరమైనదిగనుక, మనసుకు కొన్ని నియమాలని విధించటంవల్ల ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించవచ్చుగనుక, (**విగతభీః**)-భయములేనివాడు అని అభయాన్నిస్తున్నారు - మనస్సుకి విధించబడే నియమాల్లో గొప్పదైన నియమంగా చెప్పబడే "నాయందు మనసుని పెట్టగలిగితే- మిగతా నియమాలుకూడా దానివలననే మనసుకి సిద్ధిస్తాయి" అని భావం. చంచలమైన మర్కటం బలిష్టమైన చింతకొమ్మని పట్టుకొనియున్నప్పుడు దానికి భయం ఎలా ఉండదో, అదేవిధంగా మనస్సనే మర్కటం నన్ను ఆశ్రయించియున్నట్లైతే, ఆపదలనుండి దూరంగా ఉంటుందిసుమా! ముందువెనుకలలో చెప్పబడే సంతోషం, బ్రహ్మచర్యవ్రతం మొదలైన నియమాలు వాటంతటవే సిద్ధిస్తాయి. కనుక మనసు స్థిరంగా ఉండకపోవటం చూసి భయపడవద్దు అని భావం. ఇక "**మాత్రా స్వస్రా దుహిత్రా వా న వివిక్తాసనో భవేత్। బలవానింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి**"(మను2-215) (తల్లి అయినా, సహోదరియైనా, కడుపున పుట్టిన కూతురైనా, ఆమెతో ఒంటరిస్థలంలో ఉండకూడదు. బలిష్టమైన ఇంద్రియసమూహం జ్ఞానినికూడా లాగివేస్తాయి) అనిచెప్పినట్లు విశ్వామిత్రుడు మొదలైన మహర్షుల మనసునికూడా లాగివేయగల స్త్రీసంబంధం ఇతడికి కలిగితే, ఆత్మావలోకనం సమూలంగా దూరమైపోతుందిగనుక , అది పనికిరాదు అని విధిస్తున్నాడు తరువాత- (**బ్రహ్మచారివ్రతే స్థితః**) బ్రహ్మచర్యవ్రతంలో స్థిరంగా ఉన్నవాడు. "**బ్రహ్మచర్యం చ -స్తనవతి పిశితపిణ్డేభోగ్యతాధీగర్భస్మరణ ఆలోకన ఆలాపాదిరహితత్వమ్॥**" (స్తనములుగల మాంసపిండమందు (స్త్రీశరీరంలో) ఇది చాలా ప్రియమైనది అనే భావనతోనున్న తలంపులు, దృక్కులు, మాటలు, మొదలైనవాటిని సమూలంగా వదలటం బ్రహ్మచర్యమగును) అని తాత్పర్యచంద్రికలో చెప్పబడింది. "**బ్రహ్మచర్యం చ యోషిత్సు భోగ్యతాబుద్ధివర్జితమ్**" (స్త్రీలవిషయంలో ప్రియమైనవారు అనే భావాన్ని వదలటమే బ్రహ్మచర్యమగును) "**స్మరణం, కీర్తనం, కేళిః, ప్రేక్షణం గుహ్యభాషణమ్। సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియానిర్వృతిరేవ చ। ఏతన్మైథునమష్టాఙ్గం ప్రవదన్తి మనీషిణః। విపరీతం బ్రహ్మచర్యం ఏతదేవ అష్టలక్షణం ॥**" (అగ్నిపు. 372-10,11) (1.స్త్రీని తలుచుకొనటం, 2.(ఆమెనిగురించిన)మాటలాడటం, 3. (ఆమెతో)హాస్యాలాడటం,, 4. (ఆమెను)కామంతో చూడటం, 5. కలిసియుండటాన్ని చెప్పటం, 6.కలియాలని సంకల్పించటం, 7.దానికి నిశ్చయం చేసుకొనటం, 8. సంయోగంచెందియుండటం అనే మైథునము(స్త్రీసంబంధం) ఎనిమిదిరకములైనవి

లోకనాభిధానాదపి తదుపయుక్తావధానవిషయత్వమత్రోచితమిత్యభిప్రాయేణ **అవహిత** ఇత్యుక్తమ్। మచ్చిత్తశబ్దో భగవతి చిత్తస్యానుప్రవేశపరః। మత్పరశబ్దస్తు తదేకచిత్తత్వపరః, తదనువృత్తిపరో వైత్యపౌనరుక్త్యమాహ-

అని కామశాస్త్రంలో నిపుణులు చెప్తారు. వీటిలో ఒక్కొక్కదానినీ దూరంచెయ్యటంతో బ్రహ్మచర్యం ఎనిమిది రకాలుగా ఉంటుంది) అని స్మృతుల్లో చెప్పినట్లుగా, ఎనిమిదివిధాలైన బ్రహ్మచర్యమూ ఇక్కడ భావించబడుతున్నది. (స్థితః) అనటంచేత, ఇందులో నిశ్చయంతో ఉండాలి అని తెలుపబడుతున్నది. అష్టాంగమైధునమనే యోగాభ్యాసంలో కొంచెం దిగేడంటే, ఆత్మావలోకనానికి ఉపయోగించే యమ,నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులనే అష్టాంగయోగాభ్యాసం సమూలంగా దూరమైపోతుంది అని భావం. దీనిచేత శాక్తశైవాదిఆగమాల్లో అష్టాంగమైధునాన్ని మోక్షానికి ఉపకరణంగా విధించటం తామసమైన మోహశాస్త్రాలైనందుననే అని తెలుపబడుతున్నది. "**బ్రహ్మచారివ్రతే**" అన్నదానికి బ్రహ్మచర్యాశ్రమాన్ని అర్థంగా చెప్పటం, శంకరులవలె- వేదపఠనం, గురుశుశ్రూష, భిక్షాటనం, మొదలైన బ్రహ్మచారియొక్క వ్రతాలను అర్థంగా చెప్పటమూ ఆత్మదర్శనప్రకరణానికి ఏమాత్రం తగవుగనుక, ఆత్మదర్శనానికి బాగా ఉపకరించే స్త్రీసంబంధరాహిత్యమే ఇక్కడ అర్థంగా చెప్పదగును. ఇక స్త్రీసంబంధాన్ని ఛేదించినా, తొలగించబడలేని పంచక్లేశముల సంచారాన్ని కూడా తొలగించవలెను అంటున్నది (**మనః సంయమ్య**) **అవిద్యా అస్మితా రాగ ద్వేష అభినివేశాః పఞ్చక్లేశాః**" అని యోగశాస్త్రంలో మనస్సుని సదాసంచారంచెయ్యటాన్ని మాన్పించి "**యతచిత్తేంద్రియః**" అని మనస్సుని విషయాలమీదపడి మేతమేయనియ్యకుండా అదుపులో పెట్టటం ఇదివరకే చెప్పుకున్నాంగనుక ఇక్కడ చెప్పబడే నియమనం ఆత్మావలోకనానికి చాలా ఆవశ్యకమైనదన్నమాట. ఈ శ్లోకాలనే పాశురంగా ప్రసాదించిన తిరుమంగై యాళ్వారు ఈ విషయాన్నే "**ఇళైప్పినై ఇయక్కమ్ నీక్కి – అవిద్యాదిపంచక్లేశాలను దగ్గరకి రాకుండా అడ్డుకొని**" (తిరుక్కుఱు-18) అని చూపేరు. ఇక తనకి ప్రాప్యమైన ఆత్మావలోకనంలోకూడా, దానికి ఉపకరించేవిధంగా బ్రహ్మచర్యాశ్రమవ్రతం మొదలైన నియమాలకంటే చాలా గురిగలవాడుగానుండాలని అంటున్నారు. (**యుక్తః**) గమనించేవారై, ముందువెనుకలు చాలా సారులు చెప్పబడే ఆత్మావలోకనాన్నే ఈ శబ్దంచేత చెప్పవలసిన ఆవశ్యకత లేదుగనుక, మనస్సుయొక్క నియమాలను చెప్పేసందర్భం గనుక, ఈ నియమాలలో కొంచెం తప్పిపోయినా, యోగనీతిలోంచి జారడం జరుగుతుంది గనుక, ఆత్మావలోకనంలోకూడా, దానికి ఉపకరించే నియమాల్లోనూ, చాలా అవధానంకలిగి యుండాలి అనిన్నీ అర్థాన్ని ఇక్కడ చెప్పుకోవాలి. "**మచ్చిత్తః, మత్పరః**" అనే పదాలు ఒకే విషయంగనుక, "**యుక్తః**", అనేవిషయాన్ని ముందుగా వదలుకోవాలి. లేదా, ఇతర నియమాల్లో కాస్తంత ముందువెనుకలుగా, ఉన్నా, నామీద మనస్సుని పెట్టి, అభినివేశంపొందటంలో గురిగలవాడైతే, మిగతా నియమాలు తమంతటతామే వస్తాయి అని చూపటానికి, ఆ రెండు పదాలకి మధ్యని **యుక్తః** అని చెప్పటమని గ్రహించాలి. ఇక చివరిగా, మనస్సుకి ఈ నియమాలన్నింటినీ కలిగించేదై శుద్ధసత్వమయమై, పరమమంగళంగనుక శుభమై, ధ్యానించదగినది గనుక, ఆశ్రయమైయున్నది గనుక శుభాశ్రయము అనబడే దివ్యమంగళవిగ్రహంలో మనస్సునుంచి, దానిమీదనే అభినివేశమును కలిగియుండవలెను అని విధించబడుతున్నది. రెండు పదాలచేత- (**మచ్చిత్తః, మత్పరః ఆసీత**) నాయందు మనసును ఉంచి, నాయందే అభినివేశముగలవాడయియుండవలెను. **మచ్చిత్తః** అని మనసుపెట్టటం, '**మత్పరః**' అని అంతిమస్మృతి కలిగేంతవరకూ ధ్యానిస్తూనే యుండటాన్ని చూపుతున్నది. "**ఇళైప్పినై**" అనే పాశురంలో "**మచ్చిత్తః**" అని "**ప్రీతిని ఆతడియందే పెట్టి** అనిన్నీ, **మత్పరః** అనేదాన్ని **కదలకుండా మననం చేసి** అనిన్నీ వివరించి యున్నారు తిరుమంగైమన్నర్. సర్వేశ్వరుడినే ఆశ్రయించకపోతే, మళ్ళీ విషయరుచి కలుగుతుందేమో అనిన్నీ, అంతిమకాలంలో ఆయనని తలుచుకొనకపోతే కైవల్యమోక్షం సిద్ధించదనిన్నీ, "**ఎల్లామ్ విట్ట ఇఱుకల్ ఇఱప్పెన్నుమ్ ఞానిక్కుమ్ అప్పయన్ ఇల్లైయేల్ శిఱుక నినైప్పతోర్ పాశముణ్డామ్, పిన్నుమ్ వీడిల్లై మఱుకలిల్ ఈశనై ప్పు[illegible]విడావిడిల్- ఆత్మవ్యతిరిక్తసకలపురుషార్థములను వదలినవాడై, ఆత్మయందే పర్యవసించినమోక్షాన్ని పురుషార్థమనిభావించియుండే జ్ఞానికికూడా స్వయంప్రయోజనరూపమైన సర్వేశ్వరుడిని ఉపాయంగా ఆశ్రయించటం**

**మామేవే**తి। యద్వా స్త్ర్యాదౌ భోగ్యచిన్తా, రాజాదౌచ మహతి పరధీర్లోకే విభక్తా,మయి తు తదుభయమిత్య-పునరుక్తిః ॥ 13,14 ॥

---

లేకపోతే, అపకృష్టమైన పురుషార్థాలను తలుచుకొనటానికి కారణమైన సంగం నశించకుండా ఉండే ఉంటుంది, అంతేకాదు, ఆత్మప్రాప్తిరూపమైన మోక్షంకూడా సిద్ధించదు. కనుక, సమస్తహేయప్రతిభటుడయిన, సమస్తకల్యాణగుణాత్మకుడూ అయిన సర్వేశ్వరుడిని ప్రాప్యంగానూ, ప్రాపకంగానూ ఆశ్రయించి, ఇతరప్రయోజనాలని ఆశించకపోతే" (తి.వా.మొ. 4-1-10) అని నమ్మాళ్వారుకూడా సాదించేరుగదా! తమకు ఆత్మదర్శనవిరోధిగాయుండే పాపాలు పోవటానికి పరిశుద్ధిని గలవాడుగా విరోధినివర్తకుడిగానూ ఈయనని విచ్ఛేదంలేకుండా, అనుసంధించేవారు కైవల్యనిష్ఠులు అనేవిషయాన్ని "పిఱవిత్తుయరఱ ఞానత్తుళ్ నిన్ఱు, తుఱవిచ్చుడర్ విళక్కమ్ తలైప్పెయ్‌వార్। అఱవనై ఆ ిప్పడై అన్దణనై మఱవియైయిన్ఱి మనత్తు వైప్పారే ॥ (జన్మవలనవచ్చే దుఃఖమును తొలగించుకొనుటకు ఆత్మావలోకనమనే జ్ఞానంలో నిష్ఠులై అన్నిఉపాధులనుంచి విడిపడినవారై(శరీరావసానంలో) తేజోరూపమైన ఆత్మయొక్క ఆవిర్భావాన్ని సాక్షాత్కరించుకొనదలిచినవారు, అనన్యప్రయోజనులతో సరిసమానంగా ప్రయోజనాంతరపరులనుకూడా అంగీకరించి వారికోరికలు తీర్చేవానిని, మనశ్శుద్ధికి కారణుడైనచక్రాన్ని ధరించినవాడిని, పరమపావనుడినీ అయిన సర్వేశ్వరుడిని ఆయనే సాధనమని భావించుటయే కావాలని ఆశ్రయించినవారుగదా!"(తి.వా.మొ. -1-7-1) అని ఆళ్వారులు సాదించటాన్ని అనుసరించి, "ఆ ిప్పడై" అని తెలుపబడిన ఆ విరోధినివర్తకత్వాన్నీ, "అన్దణనై" అని తెలుపబడిన ఆ శుద్ధిగుణాన్నీ అనుసంధించవలెను అని "మచ్చిత్తః, మత్పరః" అనిన్నీ చూపుతున్నారన్నమాట. స్త్రీవలె, ప్రియమైనవాడుగా భావించటాన్ని 'మచ్చిత్తః' అనిన్నీ, రాజు మొదలైనవారివలె పరత్వం(పెద్దగా ఉండటం, గొప్పగా ఉండటం)గలవాడుగా భావించటాన్ని మత్పరః అని చూపుతున్నట్లుగా శంకరులు భాష్యంలో చెప్పేరు. పరమాత్మయొక్క మాధుర్యంచేత, కాస్తంత అభినివేశం చెందినా, తన ఆత్మలో కాలుకూరుకుపోవటం అనే ప్రసక్తియే ఉండదు గనుక, "మచ్చిత్తః" అని మాధుర్యాన్ని అనుసంధించుకొనటం చెప్పటం కుదరదు. కనుక, వెనుక చెప్పినట్లుగా అర్థం చెప్పటమే ఉచితం. ఇక్కడ "ఆ ిప్పడై అన్దణనై" **ఆత్మానుభవవిరోధిని తొలగించటానికి పరికరమైన శ్రీసుదర్శనాన్ని చేతిలో గలవానిని. "అన్దణన్" అని గోమయంవలె శుద్ధుడు అని గ్రహించేరు. అంతే. భోగ్యతలో మనసువెళ్ళలేదు. "శుద్ధిగుణవిశిష్టుడు" అన్నట్టయింది వారు అనుసంధించటం. చెయ్యి చేతిలో శ్రీసుదర్శనం గలవాడిని. "అన్దణన్" అని గోమయంవలె శుద్ధుడు అని చెప్పుకున్నారు. అంతే. భోగ్యతనిగురించి మనసు తలుచుకొననే లేదు.** "శుద్ధిగుణవిశిష్టుడు" అని చెప్పినట్లే అయింది వారు అనుసంధించు కొనటం. అందమైన శ్రీహస్తమూ, ఆచేతిలో ఆత్మానుభవవిరోధిని తొలగించే శ్రీసుదర్శనం- అంటూ దాని భోగ్యతని చూస్తే, ఆ సౌందర్యానికీ భోగ్యతకీ వశపడిపోయి ముందుకు వెళ్ళలేనివారై తమ ప్రయోజనాలకి ఉపకరించే శుద్ధిమాత్రమే ఆశ్రయించటమా! అంటారు నంబిళ్ళైగారు. "అన్నింటినీ వదలివేసిన శ్రియఃపతి, గరుత్మంతుడి భుజములనధిరోహించి, మాలాలంకృతుడైన ఆజానుబాహువూ తనముందుకు వచ్చి నిలిచినా, కేవలం గోమూత్రం గోమయమేకావాలని భావించి, భోగ్యతని గమనించకుండా ఆయనని వదులుకోవటం ఆ భగవదుపాసనంలేనట్టే ఆత్మానుసంధానం చేసుకొనటమే సాధ్యం కాదు. తనను పూర్వావస్థలోఉన్నవాడిగా కాకుండా అతి క్షుద్రుడుగా భావించినట్లే. బంధకమైన అవిద్యాదులు శతశాఖంగా విస్తరించును. ఇంద్రియనియమనాదులుండి, తరువాత భగవదుపాసనము చేసి, కర్మక్షయాన్నికలిగించి, ఆత్మని లక్ష్యంగా చేసుకున్ననాడుకూడా, సర్వేశ్వరుడివిషయంలో అన్తిమస్మృతిని చేసుకొనిఈ శరీరాన్ని వదలాలని ప్రయత్నిస్తున్నట్లైతే, ఆ మోక్షమే లేదు. హేయప్రత్యనీకుడైన సర్వేశ్వరుడిని - లేదా కనబడకుండానున్న సమయంలో ప్రాణవియోగసమయంలో వచ్చే కలతలో అని కూడా చెప్పవచ్చు. అటువంటప్పుడు అంతిమస్మృతిలేకపోతే, ఆదిభరతుడివలె లేడిగానో మరొకటో అయియుందుడంతే. ఈవిధంగా నంబిళ్ళగారు ఈడువ్యాఖ్యానంలో వ్యాఖ్యానించటం ఇక్కడ అనుసంధేయం.

ఈవిధంగా, ఈరెండుశ్లోకాల్లోనూ, వరుసగా శరీరనియమాలూ, మనోనియమాలూ వివరించబడ్డాయి. 13,14.

**యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః।**
**శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ॥ 15**

15॥ తా॥చం.। జీవాత్మయోగప్రకరణే మచ్చిత్తో మత్పర ఇతి పరమాత్మచిన్తనం కిమర్థం విధీయత ఇత్యత్రోచ్యతే *యుఞ్జన్నేవమితి। ఏవమిత్యనువాదే ।మచ్చిత్తో మత్పర ఇత్యుక్తమచ్ఛబ్దాభిప్రేతం పరత్వాదికం వివృణ్వన్నాహ-**ఏవం మయీ**తి । పరస్మిన్ బ్రహ్మణీత్యనేన సర్వకారణత్వేన సర్వాత్మ్యాదికం వివక్షితమ్।

15. ప్రతిపదార్థం:-**యోగీ** = యోగాభ్యాసం చేసేవాడు, **ఏవం** = ఈవిధంగా **ఆత్మానం** = మనసుని **సదా** = ఎల్లప్పుడూ, **యుఞ్జన్** = (నాయందు) చేర్చి, **నియతమానసః** = (అందుచేత)స్థిరమైన మనస్సుగలవాడు **మత్సంస్థాం** = నాయందే యున్నదై, **నిర్వాణపరమాం** = శరీరమోక్షంయొక్క చివరిహద్దునయున్నటువంటి **శాన్తిమ్** = (షడూర్మ్ముల) శాంతిని **అధిగచ్ఛతి** = పొందుచున్నాడు.

వ్యా.- జీవాత్మను పొందుటకు సాధనమైన యోగాభ్యాసాన్ని వర్ణించే ప్రకరణంలో "మచ్చిత్తో మత్పరః" అని పరమాత్మచింతనము వెనుటి శ్లోకంలో ఎందుకు విధించబడిందో వివరిస్తున్నది ఈ శ్లోకం. (**యోగీ**) జీవాత్మయోగ మనే ఆత్మావలోకనాన్ని అలవాటుగా అనుష్ఠించేవాడు.(**ఏవం సదా ఆత్మానం మయి యుఞ్జన్**) ఈవిధంగా సర్వదా నామీదనే మనస్సుని పెట్టినందున. **ఏవం** అని వెనుకటి శ్లోకంలో "మచ్చిత్తో మత్పరః" అని చెప్పటాన్ని అనువదిస్తున్నది గనుక, అక్కడున్న మచ్ఛబ్దాన్ని ఇక్కడకూడా మయి అని చేర్చుకొనవలెను. అక్కడవలె ఆత్మశబ్దాన్నికూడా మనస్సుని చెప్తున్నట్టుగా గ్రహించవలెను. (**మయి**) పరమాత్మవస్తువైనవాడు, పురుషోత్తముడు మనసుకు శుభాశ్రయమైన దివ్యమంగళ విగ్రహంతో చేరియున్న నావిషయంలో మనస్సుని పెట్టగా దాని ప్రయోజనంగా మనసు వెనుకటి శ్లోకంలో చెప్పబడిన నియమాలనుపొంది చాంచల్యరాహిత్యమేనని చెప్పుతున్నది గనుక, దానికి ఉపకరించే ఇతడి మహత్వములను 'మయి' అనే శబ్దంలో అనుసంధించుకొనవలెను. అంటే, 1. స్థిరంగా ఉండలేని మనసుని స్థిరంగా నిలపటం సర్వకారణుడు సర్వాన్తర్యామీ అయిన పరమపురుషుడికే సాధ్యంగనుక, సర్వకారణత్వం, సర్వాన్తర్యామిత్వం మొదలైనవిగల పరమాత్మే ఇతడని అనుసంధించుకొనవలెను. దీనిని 'సర్వభూతస్థితం యో మాం భజతి"(6-31) (సర్వభూతములలో నుండే నన్ను ఎవరు ఉపాసింతురో) అని కృష్ణుడే చూపబోతున్నాడు. 2. ఈవిధంగా సర్వకారణుడై సర్వాంతర్యామిగా ఉండటంచేత, అన్ని వస్తువులలోనూ ఉన్న దోషాలచేత ఈయన స్పృశించబడితే ఆయనచేత ఇతడి దోషాలని తొలగించటం సాధ్యంకాదు గనుక, సర్వకారణుడై, సర్వాంతర్యామియై ఉన్నప్పటికీ, అన్ని పదార్థాలకంటెను చాలా భిన్నమైనవాడు గనుక, వాటి దోషాలు ఇతడిని స్పర్శించలేవు అని తెలుపటానికిన్నీ, బ్రహ్మరుద్రేంద్రాది దేవతలకి నాయకుడైన నారాయణుడే ఇతడని తెలుపటానికిన్నీ పురుషోత్తముడు అని ఇతడిని అనుసంధించవలెను. 3. రజస్తమస్సులు కలిసిన బ్రహ్మరుద్రాది శరీరాలకంటే అతివిలక్షణమై శుద్ధసత్త్వమైనది గనుక శుభమైయుండేదీ స్వరూపంవలెనే ధ్యానించటానికి దుస్సాధ్యం కాక, చాలా సులభమైనందువలన ఆశ్రయమైయుండి, అందుచేతనే శుభాశ్రయం అనబడే దివ్యమంగళవిగ్రహంమీద మనస్సును పెట్టితేనే ఇతడి ఆత్మావలోకనవిరోధిపాపం తొలగుతుంది గనుక, ఈ గీతలోనే "కిరీటిం గదినం చక్రిణమ్" ((11-17) ఇత్యాదిస్థలాల్లో చూపబడిన దివ్యమంగళవిగ్రహయోగాన్నికూడా ఇక్కడ అనుసంధించవలెను. పరబ్రహ్మంగా, పురుషోత్తముడిగా, ఇతడిని కైవల్యనిష్ఠులు అనుసంధిస్తారు అని "అమరర్ తొ ప్పుదువానై అనైత్తులకుక్కుమ్ పిరానై అమర మనత్తినుళ్ యోగుపుణర్న్దు అవన్దన్నోడు ఒన్ఱాక అమర త్తుణియవల్లార్కళ్ - నిత్యసూరులకు నిరతిశయభోగ్యభూతుడై, సమస్తలోకాలకీ శేషియైన సర్వేశ్వరుడిని మనస్సులో స్థిరంగాఉండేటట్లు యోగాభ్యాసంద్వారా ఆయనతో పరమసామ్యాపత్తిని పొందేటట్లు స్థిరముగానున్న అధ్యవసాయంగల భక్తినిష్ఠులు" (తి.వా.మొ.3-5-9) అన్నప్పుడు మొదటి రెండు విశేషణాలతో ఆళ్వారుకూడా చూపేరు. విరోధులను పోగొట్టే ఆయుధాలను ధరించియున్న దివ్యమంగళవిగ్రహంగలవాడుగా ఈయనను వీరు అనుసంధించుతారు అనేవిషయాన్ని "కరణప్పల్పడై ప ్ అవోడుమ్ కనలా ి అరణత్తిన్పడై ఏన్దియ ఈశఝ్ఱ ఆళాయే- మరణంతో ్ మ్ వాన్పిణి, మూప్పెన్ఱు ఇవైమాయ్‌త్తోమ్ - బాధకములైన ఉపకరణములుగలవాడై రకరకములైన శత్రుసేనలు నిశ్శేషంగా

**భా॥ ఏవం మయి పరస్మిన్ బ్రహ్మణి పురుషోత్తమే మనసః శుభాశ్రయే సదాऽऽత్మానం మనోయుఞ్జన్ నియతమానసః-నిశ్చలమానసః, మామేవ చిన్తయన్ మత్స్పర్శపవిత్రీకృతమానసతయా**

తథాత్వేపి సమస్తవైలక్షణ్యేన తద్గతదోషాసంస్పర్శో దేవతావిశేషనిష్కర్షశ్చ పురుషోత్తమశబ్దాభిప్రేతః। ఉక్తాకార-విశిష్టత్వాచ్చ మనసః శుభాశ్రయత్వమ్। ఏతేన శుభాశ్రయ ఇత్యుక్త్యా ప్రకరణాన్తరోక్తదివ్యమఙ్గళవిగ్రహవిశిష్టత్వమభిప్రేతమ్। తత్రాऽऽత్మశబ్దః ప్రకృతానువాదపరతయా మనోవిషయః। యుఞ్జన్నిత్యస్య ప్రయోజనం నియతమానసత్వం తచ్చ నిశ్చలమానసత్వమ్। తదుత్పత్తౌ హేతోరవాన్తరవ్యాపారోయమిత్యభిప్రాయేణాహ-**మత్స్పర్శే**తి । మత్సంస్థామిత్యాదిపరమప్రయోజనమ్। నిర్వాణపరమామిత్యత్ర నిర్వాణం పరమం యస్యాః సా, ఇతి సమాసే విశేషణవ్యత్యాసస్వారస్యమ్। నిర్వాణహేతుశాన్తేశ్చ నియతమానస ఇత్యనేన సిద్ధత్వాత్పునరుక్తిశ్చ

పారిపోయేటట్లు కణకణలాడుతున్న శ్రీసుదర్శనాళ్వారనే క్షేమంకరమూ, స్థిరమూ అయిన ఆయుధాన్ని ధరించిన సర్వేశ్వరుడికి శేషభూతులైయుండి శేషత్వానురూపమైన అతిశయాన్ని కలిగించుకొని ప్రేమతో కైంకర్యం చెయ్యకుండా మరణం, జన్మ, పెద్దవ్యాధి, ముసలితనం అని చెప్పబడే షడ్భావవికారాలను, నశింపజేసు కున్నాము" (తి.వా.మొ. 8-3-2), ఆ ిప్పడై అన్దణనై మఱవియైయిన్ఱి మనత్తు వైప్పారే - మనశ్శుద్ధిని కలిగించే శ్రీసుదర్శనాన్నిగలవాడై, పరమపావనభూతుడైన సర్వేశ్వరుని తమ పురుషార్థాన్ని మరిచిపోకుండా ఆయనను కేవలం శుద్ధిమాత్రానికే ఉపాయంగా భావిస్తారే!"(తి.వా.మొ. 1-7-1) అని ఆళ్వారు చూపించేరుగదా! ఇటువంటి ఆళ్వారుల శ్రీసూక్తులను మనసులో పెట్టుకొని "పరస్మిన్ బ్రహ్మణి పురుషోత్తమే మనసః శుభాశ్రయభూతే" అని భాష్యకారులు సాదించేరు అనేవిషయం గమనించదగును. ఆళ్వారుల శ్రీసూక్తులతో సర్వథానుపపత్త్యధికరణం మొదలైన స్థలాల్లో సూత్రవ్యాఖ్యానాలను ఏకీకరణంచేసేవిధంగా ఆళ్వారుల శ్రీసూక్తులతో గీతావాక్యాలను భాష్యకారులు సమన్వయం చెయ్యటం ముమ్ముందుకూడా చాలాచోట్ల చూపుతాం. (యుఞ్జన్ నియతమానసః) వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు మనసును నాయందు లగ్నంచేస్తే అందులో మనసుకి చెప్పబడిన నియమాలన్నీ సిద్ధిస్తాయి. నా స్పర్శచేతనే మనోచాంచల్యం కూడా తొలగుతుంది అని భావం. ఇక ఈవిధంగా మనస్సుయొక్క నియమాలు సిద్ధించి అది స్థిరంగా నున్న తరువాత, "అ్ తు ప్ ెనిల్ ఉ్ తు వీడుయిర్ - బాహ్యవిషయాలమీద పట్టు నశించిందంటే ఆత్మ మోక్షాన్ని పొందింది అనన్నమాటే"(తి.వా.మొ. 1-2-5), "నల్లింద్రియం ఎల్లామ్ ఈర్త్తు...శెన్నాఙ్గ ఇన్బత్తున్బఙ్గళ్ శె ు కళ్లెన్ద పశైయ ెాల్ అన్ఱే అప్పోతే వీడు - మంచి జ్ఞానంతో ఇంద్రియాలన్నీ నియమనంలో ఉంచి వాటిని జయించి, .... ఆ ఆత్మవిషయంలో పుణ్యపాపరూపమైన సుఖదుఃఖములను సమూలంగా తొలగింపజేసికొని, వాటిమీద ఉండే రుచివాసనలుకూడా పోయినట్లైతే ఆక్షణంలోనే సకలసాంసారికదోషములనుండి మోక్షం లభిస్తుంది" (తి.వా.మొ. 8-8-6)అని ఆళ్వారు సాదించినట్లు ఇతడికి లభించే కైవల్యమోక్షాన్ని చెప్పుతున్నది శ్లోకంలో ఉత్తరార్ధం. (మత్సంస్థాం శాన్తిం అధిగచ్ఛతి) నాయందులభించే శాంతిని(దోషరాహిత్యాన్ని) పొందుతాడు. ఇక్కడ చెప్పబడే శాంతి ఏమిటి అంటే - ప్రాకృతశరీరంవలన కలిగే అశనాయా(ఆకలి), పిపాసా(దాహం), శోకం, మోహం, జర(ముసలితనం), మృత్యువు(మరణం) అనే ఆరు ఊర్ములున్ను, జన్మ మొదలైన షడ్భావవికారాలను అదుపులో పెట్టటమే. "జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతంతి యే"(గీ. 7-29) (ముసలితనం, మరణం మొదలైన దోషాలు తొలగటానికి ఎవరు నన్ను ఆశ్రయించి ప్రయత్నిస్తారో) అని భగవద్గీతలోనూ, "పిఱవిత్తుయరఱ" తి.వా.మొ. 1-7-1) "మరణం తో్ మ్ వాన్‌పిణి మూప్పెన్ఱివై మాయ్‌త్తోమ్" అని ఆళ్వారులచేతను ఈ షడూర్ములు, షడ్భావవికారాలూ తొలగటం అనే మోక్షమే ఇతడు పొందేది అని చెప్పబడిందిగదా! (మత్సంస్థాం) "నాయందుండే" అని అన్నందువలన ఈ అంశంలో సర్వేశ్వరుడితో వీరు సామ్యాన్ని పొందుతున్నారు అని భావం. ఈ అధ్యాయంలోనే ముందర "యోయం సామ్యేన యోగః" (33) అని చెప్పబడటం "అవన్‌తన్నోడు ఒన్ఱాక అమరత్తుణియవల్లార్‌కళ్- ఆయనతో పరమసామ్యాపత్తిలభించేలాగ స్థిరంగా అధ్యవసాయాన్ని చేయగల భక్తినిష్ఠులు" తి.వా.మొ. 3-5-9) అని ఆళ్వారు సాదించటంఈ భావంతోనే అయియుంటుంది. దీనివలన షడ్భావవికారాలు, షడూర్ములనుండి శాంతినిపొంది

**నిశ్చలమానసః మత్సంస్థాం నిర్వాణపరమాం శాన్తిమధిగచ్ఛతి-నిర్వాణకాష్ఠారూపాం, మత్సంస్థాం-**

స్యాత్పరమశబ్దశ్చాస్వరసః। అతో నిర్వాణస్యపరమామితి సమాసః। పరమశబ్దశ్చ పరమావస్థావిషయ

భగవద్గుణానుభవాన్ని పొందటంచేత "**పరమం సామ్యముపైతి**" అని పరమసామ్యాపత్తినిపొందే భగవత్పరుడికి ఇతడికీ ఉన్న తేడా కూడా తెలుపబడుతున్నది. ఇక ఈవిధంగా షడూర్మ్యులు మొదలైనవిలేకపోవటానికి కారణం ప్రాకృతశరీరంతాలూకు ఆత్యన్తికనాశమే అని తెలుపబడుతున్నది. – (**నిర్వాణపరమాం శాన్తిం**) శరీరావసానంలో కలిగే శాంతిని పొందుతున్నాడు. వా(బా)ణశబ్దం శరీరాన్ని చెప్పే స్థూలశరీరం మాత్రం కాకుండా, సూక్ష్మశరీరంకూడా ఇతడికి తొలగుతుంది గనుక "**నిర్వాణపరమాం**" (శరీరంనశించే సమయంలో) అని అంటున్నది. "**శెడియారాక్కై అడియార్రై శేర్‌త్తు తీర్‌క్కుమ్ తిరుమాలై**– (తి.వా.మొ. 1-5-7) అని నమ్మాళ్వారుకూడా వీరికి శరీరపు ఆత్యన్తికనాశం కలుగుతున్నది అని చూపించేరు. "**అశరీరం వావ సంతం న ప్రియాప్రియే స్పృశతః**" (శరీరరహితుడిని ప్రాకృతసుఖదుఃఖాలు స్పృశించవు) అని శ్రుతిలో చెప్పినట్లు శరీరంలేనివాడికి ప్రాకృతసుఖదుఃఖాలు తొలగిపోతాయి గనుక, ఆత్మసుఖమే ప్రకాశించుతుంది గనుక, నిర్వాణశబ్దం శరీరరాహిత్యపుకార్యమైన ఆత్మానందాన్నికూడా చెప్పుతున్నదిగనుక, "**నిర్వాణపరమాం శాన్తిం**" అన్నపదానికి ఆత్మానందపు చివరిహద్దులోనుండే శాంతిని" అనే అర్థం చెప్పవలెను.

"**కుఱుకా నీళా ఇఱుతికూడా ఎనైయూ**°, **శిఱుకా పేరుకా అళవిల్ ఇన్బమ్**–స్వరూపగతమైన సంకోచవికాసాలు లేకనే నాశం అనేదికూడా లేకనే నిత్యంగనుక సర్వకాలాల్లోనూ సంకోచవికాసాలు లేని స్వభావతః పరిచ్ఛేదం లేని ఆత్మానందం" (తి.వా.మొ. 6-9-10) అని నమ్మాళ్వారుకూడా ఇది నిత్యమై అపరిచ్ఛేద్యమైన సుఖం అనే చూపించేరు. "**నిర్వాణపరమాం శాన్తిం**" అనటంచేత శరీరరాహిత్యం, దానివలననే కలిగే దోషశాంతి, ఆత్మానందపు చివరిహద్దు అయిన దశయే ఇతడికి లభించే ప్రాప్యమని తెలుపబడుతున్నది. "**నిర్వాణస్య పరమాం (కాష్ఠాం)నిర్వాణ పరమాం**" (నిర్వాణము(శరీరరహితత్వపు లేక ఆత్మానందము)యొక్క చివరిహద్దు)– అని సమాసము. పరమశబ్దం హద్దుగానున్న దశని చెప్పుతున్నది. ఈవిధంగా చెప్పకుండా, "**పరో మా యస్మాత్ సః**"(తనకంటే మీదిది లేనిది పరమం) అని పరమశబ్దానికి అర్థం చెప్పి, "**నిర్వాణం పరమం యస్యాః సా**" (తనకు మీదిది లేని (జీవాత్మ) సుఖాన్ని ఫలంగా గల శాంతి) అని బహువ్రీహిసమాసం తీసికొని, శుభాశ్రయధ్యానంచేత మనసుకు కలిగే పాపశాన్తిచేత భగవదనుభవమే ఇతడికి కలుగుతున్నది అని చెప్పదలచుకుంటే, అందులో చాలా అస్వారస్యాలు వస్తాయి– అవి ఏవి అంటే 1. పరమనిర్వాణం (పరమమైన సుఖాన్ని ఫలంగా గల) అని చెప్పవలసిరావటం. నిర్వాణపరమాం అని ఉండటంచేత విశేషణవిశేష్యాలు వ్యత్యస్తమైనవి అని చెప్పవలసివస్తుంది. 2. నిర్వాణాన్ని కలిగించే పాపశాంతి 'నియతమానసః' అనే పదంచేతనే చెప్పబడేదిగనుక మరొకసారి 'శాంతిం అధిగచ్ఛతి' (శాంతిని పొందుచున్నాడు) అని దానిని చెప్పటం పునరుక్తి (చెప్పినదాన్నే చెప్పటం) అనే దోషంరావటం. 3. ఆళ్వారులు ఇతడికి జీవాత్మానుభవంతప్ప, పరమాత్మానుభవం ఎప్పటికీ కలుగదు అని చూపినదానికి విరుద్ధంగా ఉండటం అనే దోషం. అలా ఎక్కడ చూపబడింది అంటే 1."**ఏడునిలత్తిల్ ఇడువతన్మున్నమ్ వన్దు ఒల్లైకూడుమినో**" (తిరుప్పల్లాండు4) అన్నప్పుడు సూక్ష్మశరీరంతొలగటానికి పూర్వం వీరు అనన్యప్రయోజనపరులుగాకపోతే, తరువాత ఆవిధంగా కావటానికి అవకాశంలేకుండాపోతుంది అని పెరియాళ్వార్ తెలిపేరు. 2. "**ఎ ఁవార్ విడై కొళ్వార్**– తాము కోరుకొన్న ఐశ్వర్యం లభించగానే సర్వేశ్వరుడిని వదలివేసిన ఐశ్వర్యార్థులును, తాము కోరిన కైవల్యమోక్షం చేతికందగానే సర్వేశ్వరుడిని తిరిగి చూడకుండా వదలివేసిన కైవల్యార్థులును" (ము.తి.వం26) అనే పాశురంలో ఈ కైవల్యనిష్ఠులని భగవద్విషయంనుంచి విడుదలపొందినవారుగా గ్రహించటం ద్వారా వీరికి పరమాత్మానుభవం ఎప్పటికీ ఉండదు అని చాలస్పష్టంగా చూపించేరు పొయ్‌కైయాళ్వారు. 3. "**అ౯ తు వ౯నిల్ ఉ౯ తు వీడుయిర్, అతు శె౯ ం మన్నుతిల్ అ౯ ం ఇత్తై వ౯ే** – బాహ్యవిషయసంగం నశించిందంటే ఆత్మ మోక్షాన్ని పొందిందన్నమాటే, ఆ ఆత్మప్రాప్తిమోక్షాన్ని వదలి స్థిరంగానున్న భగవద్విషయాన్ని పొందాలని భావిస్తే, ఇతరసంగాన్ని

**మయి సంస్థితాం శాన్తిమధిగచ్ఛతి ॥ 15 ॥**

ఇత్యభిప్రాయేణాహ-**నిర్వాణకాష్ఠేతి**। పరమాత్మని సంస్థితా చ శాన్తిరశనాయాదిషడూర్మిరాహిత్యరూపా । యద్వా మయి సంస్థితాం శాన్తిమిత్యేతదేవ శుభాశ్రయే స్థితిమిత్యన్తేన వివృతమ్ ॥ 15 ॥

**వదలి సర్వేశ్వరుడిని ఆశ్రయించు"** (తి.వా.మొ. 1-2-5) అని కైవల్యమోక్షాన్ని వదలి, భగవద్విషయాన్ని పొందాలని భావించినట్లైతే విషయసంగాన్ని సవాసనగా వదలి ఆత్మానుభవంలో అభినివేశాన్ని పొందక, వెంటనే పరమాత్మను ప్రాప్యంగా ఆశ్రయించాలని సాదించటంద్వారా, విషయసంగం పోయినవెంటనే భగవానుడిని ఆశ్రయించకపోతే కైవల్యమోక్షమే సిద్ధించి భగవదనుభవం కలుగకుండా పోతుంది, అని తెలిపేరు నమ్మాళ్వారు మొదటి పదిలోనే. "**కుఱుకమిగ- బాగా సంకోచించిన**" (తి.వా.మొ. 4-1-10)లో "**ఎల్లామ్‌విట్ట ఞాని- అన్నింటినీ వదలివేసిన జ్ఞాని**" అని అనటంచేత ఇతడు భగవద్విషయాన్నీ వదలివేసినవాడు అని తెలుపుతున్నారు నమ్మాళ్వారు. "**కుఱుకా నీళా ఇఱుతికూడా- స్వరూపగతమైన సంకోచవికాసములు లేకుండా, నాశంలేకుండా**"(తి.వా.మొ. 6-9-10) అనే పాశురంలో కైవల్యమోక్షం నిత్యమైనదనీ, పరిశీలిస్తే నిత్యమైన ఆ అపరిచ్ఛిన్నమైన సుఖం భగవదనుభవంతాలూకు కొంచెంసమయానికికూడా సాటిరాదు అనిన్నీ నమ్మాళ్వారు సాదించటంనుంచి కైవల్యనిష్ఠుడికి ఎప్పటికీ భగవదనుభవం ఉండదనీ స్పష్టమగుచున్నది. 4. "**వార్‌త్తై యతీపవర్- మామేకం శరణం వ్రజ- సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః** అన్న మంచిమాటని తెలిసినవారు"(తి.వా.మొ. 7-5-10) అన్న పాశురంలో కైవల్యమోక్షాన్ని "మహాదుఃఖం" అని చెప్పటంద్వారా వేరు సమయంలో భగవత్సమాశ్రయణం చెయ్యటానికి యోగ్యతగల సంసారంకంటే ఆ యోగ్యతకూడా లేని ఇది(ఈ కైవల్యమోక్షం) చాల క్షుద్రమైనదని నమ్మాళ్వారు చూపేరు. 5. "**పిఱవిత్తుయరఱ- జన్మదుఃఖమనేది నశించునట్లు**"(తి.వా.మొ. 1-7-1) "**మరణం తోˉ మ్ వాన్ పిణి మూప్పెన్నివై మాయ్‌త్తోమ్ - మరణము, జన్మము, క్రూరమైన వ్యాధి, ముసలితనము అనే షడ్భావవికారాలునూ నశించినవి**"(తి.వా.మొ. 8-3-2) అనే పాశురఖండాల్లో దుఃఖనివృత్తియే ఇతడికి ప్రయోజనం అని చూపటంద్వారా, భగవదనుభవం ఇతడికి లేదు అని తెలిపేరు నమ్మాళ్వారు. "**అతువే వీడు వీడు పేˉ ఱన్నాదనుమ్ అతు**-వెనుక చెప్పిన భగవానుడికి ప్రకారంగానున్న ఆత్మయొక్క అనుభవమే మోక్షమనేది, ఆ మోక్షలాభంవలన కలిగే ఆనందముగను" (తి.వా.మొ. 8-8-7)అనే పాశురంలో ఇతడికి ఆత్మప్రాప్తియే మోక్షం. ఆత్మానుభవమే సుఖం అని అవధారణపూర్వకంగా చెప్పటంచేతకూడా ఇతడికి భగవదనుభవం లేదని స్పష్టంగా చూపేరు నమ్మాళ్వారు. 7. "**వియన్‌మూవులకు**- గొప్పదైన మూడులోకాలనీ పాలించే త్రైలోక్యైశ్వర్యం" (తి.వా.మొ. 8-10-2) అనే పాశురంలో "**పోయ్‌త్తానే తానేయానాలుమ్**-సమస్తకర్మక్షయం కలిగి, తానే ఈశ్వరానుభవంలో అన్వయించని కేవలం తానే" - అన్నప్పుడు "తానే" అనే పదాన్ని రెండుసారులు చెప్పటంచేత, ఇతడికి ఆత్మానుభవం తప్ప మరొక పురుషార్థం అనేదేమీ లేదని నమ్మాళ్వారు చూపేరు. 8 "**యాతుమిల్లై మిక్కతనిల్ ఎన్నెన్ను కరుతి క్కాతు శెయ్‌వాన్ కూత్తై శెయ్‌తు కడైముఱై వాˉ కైయుమ్ పోమ్** -దానికిమించిన ప్రయోజనం మరేదీ లేదు అని చాలాసారులు అనుసంధించి, చెవులు పీక్కొన్నప్పటికీ, ఆశ్రయంకాస్తా తెగిపోయిన చెవులే అయి, మొదట చెప్పిన ప్రయోజనంకూడా లేకుండా పోతుంది"(తి.వా.మొ. 9-1-9) అనేపాశురంలో కేవలుడు ఆత్మానుభవసుఖంకంటే భగవదనుభవాన్ని అంతకంటె మంచిదని భావించలేదు అనిన్నీ, చెవిని పెద్దది చేసుకొనాలని వాటిని పీక్కొని తెగకోసుకొన్నవాడికథలోవలె వాడి స్థితి అవుతున్నది అనిప్రసాదించటంద్వారా ఇతడికి భగవదనుభవానికీ శబ్దాదివిషయానుభవానికి తేడా లేక, రెండూ లేకుండా అయిపోతుంది అని చూపేరు. 9. "**మిన్నురువాయ్**- మెరుపురూపంలో"(తిరునెడుం) అనే పాశురంలో "**ఇఱప్పదత్కే ఎణ్ణాతు**- అనే భాగంలో కైవల్యమోక్షంలో పరమాత్మని వదలి నిత్యంగా వేరుగాఉండటంచేత ఇది ఆత్మకి మరణంతో సమానమైనది అని తిరుమంగైయాళ్వారు తెలిపేరు. ఈవిధంగా, ఇతడికి ఎప్పటికీ భగవదనుభవంలేదు అని ఇతడు పొందే సుఖంకంటే గొప్పదైన సుఖం ఇతడికి లేదు అని తెలుపడానికే భాష్యకారులు "**నిర్వాణపరమామ్**" అన్నప్పుడు బహువ్రీహిసమాసాన్ని చెప్పకుండా, తత్పురుషసమాసంగా తీసుకున్నారనిన్నీ, పరమశబ్దానికి "**పరో మా యస్మాత్ నః**" (తనకంటే గొప్పది లేనిది పరమము) అని వ్యుత్పత్తిని చెప్పకుండా, **కాష్ఠా** అని అర్థం చెప్పేరు అనికూడా గమనించదగినది.

భా॥ ఏవమాత్మయోగమారభమాణస్య మనోనైర్మల్యహేతుభూతాం మనసో భగవతి శుభాశ్రయే స్థితిమభిధాయాన్యదపి యోగోపకరణమాహ-

నాత్యశ్నతస్తు యోగోస్తి న చైకాన్తమనశ్నతః ।
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ॥ 16

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥ 17

భా॥ అత్యశనానశనే యోగవిరోధినీ, అతివిహారావిహారౌ చ, తథాతిమాత్రస్వప్నజాగర్యే;

16,తా.చం.॥ ఉచితదేశప్రభృతి పరమాత్మచిన్తనపర్యన్తం హ్యత్ర యోగోపకరణమేవ। అతోన్యదపీత్యుక్తమ్। యోగోపకరణం యోగోపకారకమ్ । అత్యశనాదేర్యోగవిరోధిత్వం నాత్యశ్నత ఇతి శ్లోకస్యార్థః, మితాహారాదేస్తు యోగోపయుక్తత్వం యుక్తాహారేతి శ్లోకేనోచ్యత ఇతి వ్యతిరేకతోన్వయశ్చైక ఏవార్థః స్థిరీక్రియత ఇతి విభాగమభిప్రేత్యాహ- **అత్యశనే**తి। యుక్తాహారేతి శ్లోకే విహారాయాసయోరప్యుక్తత్వాత్పూర్వత్రాపి తావభిప్రేతావితి దర్శయితుమ్ -**అతివిహారావిహారావత్యాయాసానాయాసా**విత్యుక్తమ్। జాగ్రత ఇత్యత్రాప్యతిరనుషఙ్గనీయః ॥ 16

17॥తా.చం.॥ పూర్వశ్లోకోక్తాతిశబ్దప్రతియోగికత్వాద్యుక్తశబ్దో మితత్వపర ఇత్యభిప్రాయేణ-

"నానుండి సుఖముయొక్క చివరిహద్దులోని శాంతిని పొందుతున్నాడు" అనే ఉత్తరార్థంచేత, మనస్సు నిర్మలమవటానికి మనస్సుని శుభాశ్రయమైన భగవానుడిని పొందటానికి ఇదే చెప్పబడుతున్నది అనిన్నీ, తరువాతి శ్లోకానికి అవతారికలో **"ఏవం ఆత్మయోగం ఆరభమాణస్య మనోనైర్మల్యహేతుభూతాం భగవతి శుభాశ్రయే సిద్ధిమ్"** (ఈ విధంగా ఆత్మయోగాన్ని ఆరంభించేవాడికి మనస్సుయొక్క మాలిన్యాన్ని ఛేదించకారణమైన శుభాశ్రయమైన భగవానుడిని చేరినదశయే) అని భాష్యకారులు దీనినే అనువదించేరు అనే తీసుకొనవలెను అనే ఒక నిర్వాహం తాత్పర్యచంద్రికలో చూపబడింది. ఈ విధంగా శుభాశ్రయమైన సర్వేశ్వరుడియందు మనసుని పెట్టి తన ఆత్మానుభవాన్ని పొందాలని కోరేవాడికి షడూర్ములు మొదలైన దోషశాంతితో ఆత్మానుభవసుఖము అనే కైవల్యమోక్షమే సిద్ధిస్తున్నది అని నిరూపించబడింది. 15.

16,17ప్రతిపదార్థం:-**అర్జున** = ఓ అర్జునా! **అత్యశ్నతః తు** = అధికంగా తినేవాడికైతే, **యోగః** = యోగాభ్యాసము **న అస్తి** = కలుగదు. **ఏకాన్తం** = ఏకాంతముగా **అనశ్నతః చ** = తినకుండా ఉన్నవాడికి కూడ **న** = యోగాభ్యాసం కుదరదు. **అతిస్వప్నశీలస్య చ** = బాగా నిద్రపోయేవాడికి కూడా **న** = యోగాభ్యాసం కుదరదు. **జాగ్రతః చ** = (అతిగా) మేలుకొనియున్నవాడికి కూడా **నైవ** = యోగం కుదరదు. **యుక్తాహారవిహారస్య** = మితంగా ఆహారాన్నీ, సంచారాన్నీ గలవాడికి **కర్మసు** = తన వ్యాపారములలో **యుక్తచేష్టస్య** = మితమైన శ్రమలను పొందేవాడికి **యుక్తస్వప్నావబోధస్య** = మితంగా నిద్ర, జాగ్రదవస్థలు గలవాడికి **దుఃఖహా** = సమస్తదుఃఖాలనీ పోగొట్టే **యోగః** = యోగాభ్యాసం **భవతి** = కుదురుతుంది.

వ్యా.- "శుచౌ దేశే" (6-11)అని ఆరంభించి, వెనుకటి శ్లోకంవరకూ ఆత్మయోగాన్ని ఆరంభించినవాడికి ఉచితమైన దేశము, ఆసనము మొదలైన బాహ్యోపకరణాల నియమమూ, మనస్సు నిర్మలమవటానికి దానిని శుభాశ్రయమైన భగవానుడియందు నిలుపటమనే పరమాత్మచిన్తనమనే ముఖ్యమైన యోగోపకరణమున్ను చెప్పబడినవి. ఇప్పుడు యోగానికి ఉపకరణమైన (ఉపకారకమైన) మరికొన్ని నియమాలు ఈ రెండు శ్లోకాలలోనూ చూపబడుతున్నవి. అందులో చాలా ఎక్కువగా తినటమూ, అతిగా ఉపవాసం ఉండటమూ, అతిగా నిద్రపోవటమూ, మేలుకొని యుండటమూ, తిరగటం, తిరగకుండా ఉండటమూ, వ్యాపారాలు చేయటమూ, ఏవ్యాపారాలూ లేకుండా

**తథా అత్యాయాసానాయాసౌ చ। మితాహారవిహారస్య మితాయాసస్య మితస్వప్నావబోధస్య సకలదుఃఖహా**

**మితాహారే**త్యాదికముక్తమ్। శ్రూయతే హి -యద్వాత్మసంమితమన్నం తదవతి తన్న హినస్తి తద్యత్కనీయో న తదవతీతి। స్మరన్తిచ - *ఉదరస్యార్ధమన్నస్య తృతీయముదకస్య చ। వాయోః సంచరణార్థం తు చతుర్థమవశేషయేత్॥ ఇతి । అతో న్యూనాధికాదిసమస్తదోషరాహిత్యం యుక్తశబ్దేనాభిప్రేతమ్। ద్వంద్వాత్పూర్వమపి పరమివ ప్రత్యేకమన్వేతవ్యమ్ । విహారశబ్దః సంచారపరః। తన్నిద్రీపరిహారార్థవిరోదపరో వా। పారిశేష్యాదౌచిత్యాచ్చ చేష్టాశబ్దార్థోత్ర శ్రమహేతురాయాసః । దుఃఖశబ్దాసంకోచాద్యోగసామర్థ్యాచ్చ సకలేతి విశేషితమ్ । తత్ఫలితమాహ- **బన్ధనాశన** ఇతి। ఏవం విధస్య యోగో దుఃఖహా భవతీత్యన్వయే యోగస్య

ఉండటమూ, యోగానికి విరోధము అనే అర్థం మొదటి శ్లోకంలోనూ, మితంగా భుజించుట, ఉపవాసముండుట, నిద్రించుట, మేలుకొనియుండుట,విధిపూర్వకంగాసంచరించుట అవిధిపూర్వకంగాసంచరించకపోవుట, విహితక్రియను చేయుట, నిషిద్ధక్రియను చేయకపోవుట యోగమునకు ఉపకారకములు అనే అర్థం రెండవశ్లోకంలో చెప్పబడు తున్నవి గనుక ఒకే అర్థం ఈ రెండు శ్లోకాలకీ వరుసగా వ్యతిరేకంచేతనూ, అన్వయపద్ధతిలోనూ దృఢపరచ బడుతున్నదని తెలియదగును. (**అత్యశ్నతః తు యోగః నాస్తి**) చాలాఎక్కువగా తినేవాడికి యోగంలభించదు అంటే యోగాభ్యాసం కుదరదు. (**ఏకాన్తం అనశ్నతః న చ**) ఒకేవరుసగా ఉపవాసం చేస్తున్నవాడికికూడా యోగం కుదరదు. (**అతిస్వప్నశీలస్య న చ**) చాలా ఎక్కువగా నిద్రించేవాడికి కూడా, యోగాభ్యాసం కుదరదు. (**జాగ్రతో నైవ**) చాలా ఎక్కువగా మేలుకొనియున్నవాడికీ యోగం కుదరదు. స్వప్నం జీవాధీనంకానందునా, జాగ్రచ్ఛబ్దానికివ్యతిరేకమైనదిగా చెప్పబడటంచేతనూ స్వప్నశబ్దం ఇక్కడ స్వప్నాన్ని చెప్పకుండా, నిద్రనే చెప్తున్నది. అతిస్వప్నశబ్దమునకు వ్యతిరేకమైనందున జాగ్రచ్ఛబ్దానికి అతిని చేర్చి చెప్పాలి. అన్వయంచేత ఇదే అర్థాన్ని బలపరిచే తరువాతిశ్లోకంలో– యుక్తాహారశబ్దంచేత ఈ శ్లోకపూర్వార్ధం తాలూకు అర్థాన్ని, "**యుక్తస్వప్నావబోధస్య**" అని ఈ శ్లోకంతాలూకు ఉత్తరార్ధపు అర్థాన్నీ బలపరచటమే కాకుండా, "**యుక్తవిహారస్య**" అని మితంగా సంచరించటాన్నీ, **కర్మసు యుక్తచేష్టస్య**" అని మితంగా పనిచెయ్యటాన్నీ యోగానికి ఉపకారకాలుగా చెప్పటంచేత, ఈ శ్లోకంలో చాలా ఎక్కువగా సంచరించటం, సంచారం లేకపోవటం, పని చెయ్యటం, ఏవ్యాపారమూలేకుండా నిశ్చేష్టుడిగా ఉండటం యోగవిరోధులుగా చూపబడుతున్నవని గ్రహించాలి. అందువల్లనే భాష్యకారులు మొదటి శ్లోకభాష్యంలో "**అతివిహారావిహారౌ చ**' అనిన్నీ, "**తథా అత్యాయాసానాయాసౌ చ**" అనిన్ని వాటిని చేర్చేరు.

ఇక మొదటి శ్లోకంచేత ఈవిధంగా వ్యతిరేకంతో చెప్పబడి ఇదే అర్థం రెండవ శ్లోకంతో అన్వయంతో చెప్పబడుతున్నది. (**యుక్తాహారవిహారస్య యోగో భవతి**) మితమైన ఆహారాన్నీ, సంచారాన్నీ గలవాడికే యోగం చేతికి అందుతుంది అంటే సాధ్యమౌతుంది. వెనుకటి శ్లోకంలో అతిశబ్దానికి ప్రతికోటిగా ఇక్కడ ప్రయోగించబడటం చేత యుక్తశబ్దం ఇక్కడ '**మితం**' (తగినంత) అనే అర్థాన్నిచూపుతున్నది. "**యుక్తచేష్టస్య**" మొదలైనస్థలాల్లోకూడా ఈవిధంగానే చెప్పుకోవాలి. ఆహారం తిన్నవెంటనే అది అరగటానికి మితంగా సంచరించ వలెను అని చూపటానికి ఆహారశబ్దంతో విహారశబ్దం చేర్చబడి చెప్పబడటంతో ఇక్కడ విహారశబ్దం సంచారాన్ని చెప్తున్నది. ఆహారం తిన్నవెంటనే తిన్న అలసటచేత సోమరితనం వస్తుంది గనుక, దానిని తప్పించుకొనటానికి కొంచెంసేపు ఆటలాడాలని చూపటానికి విహారశబ్దం ప్రయోగించబడుతున్నది అని విహారశబ్దానికి "ఆటలాడటం" అనే అర్థం చెప్పాలి. ఎలా అర్థం చెప్పుకున్నా, ఆహారశబ్దంతో సంబంధంగలది గనుక విహారశబ్దం వెనకటి శ్లోకంలో ఉపలక్షణపద్ధతిలో చూపబడి, తరువాతి శ్లోకంలో ఆహారశబ్దంతో ద్వంద్వసమాసంగా చెప్పబడుతున్నది అని స్పష్టం. మితంగా భోజనం చేసేవాడికే క్షేమం కలుగుతుంది అనే అర్థం, "**యద్వాత్మసమ్మితం అన్నం తదవతి తన్న హినస్తి, యద్భూయో హినస్తి తత్ యత్కనీయో న తదవతి**" (ఏ ఆహారం శరీరానికి తగినట్లుగా మితంగా అమరియుంటుందో, అది ఆ శరీరాన్ని రక్షిస్తుంది. దానికి దోషం అంటదు. ఏ ఆహారం శరీరపు అవసరాలకి

**- బన్ధనాశనో యోగః సంపన్నో భవతి ॥ 16,17 ॥**

**యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।**
**నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా॥ 18**

పూర్వాసిద్ధతాభ్రమః స్యాత్తద్వ్యుదాసాయ-**సంపన్నో భవతీ**త్యుక్తమ్॥ 17 ॥

18.తా.చం.॥ ఏవం పరికరోక్తిసమనన్తరం యోగదశాం ప్రదర్శయితుం తతః పూర్వా ప్రాగుక్తైవ యోగయోగ్యదశా పరామృశ్యతే *యదా వినియతం ఇతి శ్లోకేన। ఆత్మన్యే ఇత్యేవకారవ్యవచ్ఛేద్యక్షుద్ర-

మించి యున్నదో, అది ఆ శరీరానికి చెడు చేస్తుంది, ఏ ఆహారపదార్థం శరీరావసరానికిసరిపోకుండా తక్కువైందో, అది ఆ శరీరాన్ని రక్షించదు) అని శ్రుతిలో చెప్పబడింది. కనుక, యుక్తశబ్దం శరీరావసరాలకు అధికంకాని, తక్కువకాని కాకుండా, దానికి తగినంత పరిమితిలో ఉండాలని చెప్పుతున్నది. ఇక శరీరావసరం ఎంత? అనే ప్రశ్న వస్తుంది. దానికి సమాధానం "**ఉదరస్యార్థమన్నస్య తృతీయముదకస్య తు। వాయోః సంచరణార్థం తు చతుర్థమవశేషయేత్॥**" (కడుపులో సగంభాగం ఆహారంకోసం ఏర్పడింది. మూడవవంతు నీటికోసం ఏర్పడింది, వాయుసంచారంకోసం నాలుగవభాగం కాళీగావదలవలెను) అని స్మృతిలో చెప్పబడింది. ద్వంద్వసమాసపు తరువాతనున్న పదంవలె ముందున్న పదాన్నికూడా ద్వంద్వసమాసపు ప్రతిపదంతోటీ అన్వయించటం ఉన్నది. ఆ పద్ధతిలో ఈ శ్లోకంలో యుక్తశబ్దాన్ని -ఆహార, విహార, స్వప్న, అవబోధ శబ్దాలు ఒక్కొక్కదానితో అన్వయించుకోవాలి. (**కర్మసు యుక్తచేష్టస్య**) తనకి విధించబడిన కర్మలలో మితంగా వ్యవహరించేవాడికి "**పరధర్మో భయావహః**"(3-35) (ఇతరులకు చెందిన ధర్మం భయాన్ని కలిగిస్తుంది) అన్నపద్ధతిలో ఇతరులకు చెందిన కార్యాలు దోషాన్నే కలిగిస్తాయి గనుక, "కర్మసు" అనేపదాన్ని "తనకిచెందిన కర్మలు" అని విశేషించి చెప్పవలెను. ఒక మనిషి ప్రతిరోజూ చేసే కార్యాల్లో ఆహారం, విహారం, నిద్ర, జాగ్రదవస్థ అనేవాటిని ఎత్తుకొన్న తరువాత, శ్రమని కలిగించే ఆయాసమనబడే పనులని చెయ్యటమే మిగిలియుంటుంది గనుక, చేష్టాశబ్దం పనిచెయ్యటాన్ని చూపుతున్నది. తనకి చెందినకార్యాలలో పని చెయ్యటం అధికంగానో తక్కువగానో కాకుండా మితంగా ఉండాలి అని చెప్పబడిందన్నమాట. (**యుక్తస్వప్నావబోధస్య**) మితమైన నిద్రనీ, మేలుకొనటాన్నీ చేసేవాడికి. ఇంతవరకూ చెప్పుకొన్నదానితో "పరిమితిని మించితే అమృతంకూడా విషమే అవుతుంది" "**అతిః సర్వత్ర వర్జితః**" (ఎందులోనూ అతిగా ఉండటం కూడదు) అనే శాస్త్రవచనాల అనుష్ఠానం ఇతడికి అవశ్యము అని చెప్పినట్లన్నమాట. (దుఃఖహా యోగో భవతి) ఈ సంసారంలోనున్న అన్నిదుఃఖాలనీ తొలగించే యోగం లభిస్తుంది. అసంకోచన్యాయంచేత దుఃఖశబ్దం సాంసారికమైన సమస్తదుఃఖాలనూ చూపుతున్నది. "**పిఱవిత్తుయరఱ**" (తి.వా.మొ. 1.7.1) "**మరణం తోఱ్ఱ మ్ వాన్పిణి మూప్పెన్ఱు ఇవై మాయ్త్తోమ్**- (తి.వా.మొ. 8.3.2) అని ఆళ్వారులచేతనూ, **జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే**"(7.29) (ముసలి తనము, మరణము మొదలైన దోషాలు తొలగటానికి ఎవరైతే నన్ను ఆశ్రయించి ప్రయత్నిస్తారో) అని గీతలోనూ ఇతడికి సంసారంలోనున్న సమస్తదుఃఖాలూ తొలగించ బడుతున్నవి అని చెప్పబడిందిగదా! '**దుఃఖహా యోగః**' (దుఃఖాన్ని పోగొట్టే యోగం) అనటంచేత పరమాత్మానుభవమనే మహానందం ఇతడికి లభించదని తెలుపబడుతున్నది. ఇతడు యోగం చేతికందనివాడు గనుక, "**యోగః దుఃఖహా భవతి**" (ఇటువంటివానికి యోగము దుఃఖమును తొలగించును) అని కలిపి అర్థంచెప్పకుండా, "**దుఃఖహా యోగో భవతి**" (దుఃఖాన్ని పోగొట్టే యోగం ఇతడికి కలుగుతున్నది) అని అన్వయించి అర్థం చెప్పబడింది. ఈ విధంగా ఇంతవరకూ యోగోపకరణములన్నీ వివరించబడినవి. 16, 17.

18. ప్రతిపదార్థం:-**యదా** = ఎప్పుడు **చిత్తం** = మనసు **ఆత్మని ఏవ** = ఆత్మయందే **వినియతం** = బాగా అభినివేశంగలదై **అవతిష్ఠతే**= ఆ ఆత్మలోనే స్థిరంగానున్నదో **తదా**= అప్పుడు **సర్వకామేభ్యః**= అన్ని ప్రాకృతకామములనుండీ **నిఃస్పృహః** = ఆశలుతొలగిపోయిన యోగి **యుక్తః ఇతి** = యుక్తుడు అని **ఉచ్యతే** = చెప్పబడుతాడు.

వ్యా.- ఈవిధంగా యోగానికి అవసరమైన ఉపకరణాలను చెప్పినపిదప, తరువాతిశ్లోకంలో యోగదశను

**భా॥ యదా ప్రయోజనవిషయం చిత్తమాత్మన్యేవ వినియతమ్- విశేషేణ నియతం-నిరతిశయ ప్రయోజనతయా తత్రైవ నియతం నిశ్చలమవతిష్ఠతే, తదా సర్వకామేభ్యో నిఃస్పృహస్సన్ యుక్త ఇత్యుచ్యతే- యోగార్హ ఇత్యుచ్యతే ॥ 18 ॥**

***యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।***
***యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥ 19***

**భా॥ నివాతస్థో దీపో యథా నేఙ్గతే- న చలతి, అచలస్సన్ప్రహ్మస్తిష్ఠతి; యతచిత్తస్య-నివృత్త**

ప్రయోజనాన్తరజ్ఞాపనాయ సామాన్యతః **ప్రయోజనవిషయ**మిత్యుక్తమ్। ప్రయోజనాన్తరేషు సత్సు క్వచిత్ విశేషేణ నియతత్వే కో హేతురిత్యత్రాహ- **నిరతిశయే**తి । యుక్తః ఇత్యేతావతోఽత్ర విధేయత్వాత్ నిఃస్పృహః ఇత్యస్యాప్యుద్దేశ్యకోట్యనుప్రవేశాయ-**నిఃస్పృహస్సన్ని**త్యుక్తమ్ । సర్వకామేభ్యో నిర్గతా స్పృహా యస్య స తథోక్తః సర్వకామేషు నిఃస్పృహ ఇత్యర్థః ॥ 18 ॥

19.తా.చం.॥ అథ యోగదశా లక్ష్యతే- *యథేత్యాదినా। దీపస్యాచలత్వే హేతుర్నివాతస్థత్వమ్। ఇఙ్గతే శ్చేష్టార్థత్వే వివక్షితే దీపే తదనన్వయాత్సాధారణ్యసిధ్యర్థమాహ-**నచలతీ**తి। నిశ్చలత్వే పర్వతాదినిదర్శనసద్భావేపి దీపదృష్టాన్తాభిప్రేతమర్థం దర్శయితుమాహ-**అచలస్సన్ప్రభస్తిష్ఠతీ**తి। *యతచిత్తస్యేత్యనేన చిన్తారూపవృత్తి-

చూపబోతున్నవాడై, దానికి పూర్వావస్థ, ఇదివరకే (7,8,9) చూపబడిన యోగయోగ్యదశని ఈ శ్లోకంలో మరొకసారి చెప్పుతున్నాడు. (**యదా చిత్తం ఆత్మన్యేవ వినియతం**) ప్రయోజనాన్ని ఆశించే స్వభావంగల మనసు ఎప్పుడు ఆత్మయందే విశేషంగా ప్రవర్తిస్తుందో. చింతనచేసే స్వభావంగలది చిత్తము. ఇక్కడ ఇతరప్రయోజనాల్లో ఆశనశించి, ఆత్మ అనే అతివిశేషమైనప్రయోజనంలో అభినివేశంగలదిగా చెప్పబడటంచేత, ప్రకరణానుగుణంగా, ప్రయోజనాన్ని మళ్ళీమళ్ళీతలుచుకొనే స్వభావంగలది అని అర్థం చెప్పబడింది. ఏవకారంచేత ఇతరప్రయోజనాల్లో ఈ మనసుకి ఆశ నశింపజేయబడింది అని తెలుపబడుతున్నది. (**ఆత్మన్యేవ అవతిష్ఠతే**) ఆత్మయందే స్థిరముగా నున్నదో. '**ఆత్మన్యేవ**' అనేదాన్ని మధ్యమణిన్యాయంచేత ముందువెనుకలతో కలుపుకొని అర్థం చెప్పుకోవాలి. ప్రయోజనాన్ని భావించే స్వభావంగల మనసుగనుక, క్షుద్రప్రయోజనాలయిన శబ్దాదివిషయాల్లో ఆశపడకుండా, సాటిలేని ప్రయోజనమైన ఆత్మయందే స్థిరముగా నున్నదని భావం. (**సర్వకామేభ్యః నిఃస్పృహః**) సమస్తక్షుద్ర విషయాలనుండి మళ్ళించబడిన ఆశగల యోగి. శబ్దాదివిషయాల్లో ఆశలేనివాడు అన్నమాట. "యుక్తః" అన్నదే ఇక్కడ విధించబడింది గనుక, పూర్వార్ధంలో ఏవకారంచేత తెలుపబడి, ఇక్కడ అనువదించబడుతున్నది అని గ్రహించాలి. (**తదా యుక్తః ఇత్యుచ్యతే**) అప్పుడు యుక్తుడు అని చెప్పబడుతాడు. "**యుక్త ఇత్యుచ్యతే యోగీ**" (8) అన్నప్పుడు చెప్పబడిన యోగారంభానికి అర్హతపొందిన దశలోనున్నవాడే ఇక్కడ మరొకసారి చెప్పబడుతున్నాడు అని స్పష్టమౌతున్నది. 18.

19. ప్రతిపదార్థం:-***యతచిత్తస్య*** = (శబ్దాదివిషయములనుండి)నివర్తించబడిన మనసు గలవాడై ***యోగంయుఞ్జతః*** = ఆత్మవిషయమైన యోగాభ్యాసమును చేయువాడును అయిన ***యోగినః*** = యోగియొక్క ***ఆత్మనః*** = ఆత్మస్వరూపానికి ***నివాతస్థః*** = గాలి(కదలటం)లేనిచోట నుండే ***దీపః*** = దీపము ***యథా న ఇఙ్గతే*** = ఏవిధముగా కదలకుండా ఉంటుందో, ***సా*** = ఆదశ ***ఉపమా*** = ఉపమానంగా ***స్మృతా*** = చెప్పబడుచున్నది.

వ్యా.- ఈశ్లోకంలో యోగదశ చెప్పబడుతున్నది. (**నివాతస్థః దీపః యథా న ఇఙ్గతే**) గాలి కదలనిచోట ఉండే దీపం ఏవిధంగా కదలకుండా ఉంటుందో; కదలకుండా కాంతితో వెలుగుతున్నదో అన్నమాట. వీచేగాలి ఉన్నచోట ఉంటే కదులుతూంటుంది. కదలనిగాలి ఉన్నచోటనే ఉన్నదిగనుక దీపం కదలకుండా ఉంటుంది. అదేవిధంగా యోగియొక్క మనస్సులోకూడా 'శబ్దాదివిషయాలలో ఆశ' అనే గాలి వీస్తూంటే అతడు తన ఆత్మలో

**సకలేతరమనోవృత్తేః, యోగినః– ఆత్మని యోగం యుఞ్జతః ఆత్మస్వరూపస్య సోపమా; నివాతస్థతయా**

నియమన వచనముపలక్షణమిత్యాహ-**నివృత్తే**తి। మనోమాత్రపర్యాయో వాఽత్ర చిత్తశబ్దః। **ఇతర**శబ్దేనాత్మ-విషయవృత్తిరస్తీతి సూచితమ్। అన్యథా *యుఞ్జతో యోగమిత్యేతద్వ్యాహ-న్యేతేత్యభిప్రాయేణాహ-**ఆత్మని యోగం యుఞ్జత** ఇతి । ఆత్మని విషయే సాక్షాత్కారం కుర్వత ఇత్యర్థః। *నేఙ్గతే ఇతి న శరీరస్య నిష్కమ్పత్వ ముదాహ్రియతే, *సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరమ్(13)ఇతి తస్యోక్తత్వాత్, ధ్యానదశా-సాధారణత్వేన సమాధిదశావిశేషకత్వానుపపత్తేశ్చ । నాపీన్ద్రియాణాం నిష్కమ్పత్వమ్, *యోగినః సోపమేత్యన్వ-యాయోగాత్ । నాప్యాత్మస్వరూపస్య నిశ్చలత్వమ్, అవస్థాన్తరేఽపి తత్సిద్ధేః। అతస్స్వయంప్రకాశజ్ఞానప్రభానిరస్త-సమస్తవృత్త్యన్తరపరిశుద్ధాత్మస్వరూపప్రదర్శనార్థోఽయం దృష్టాన్త ఇతి సూచయితుం *యోగినః ఇత్యుక్తేఽపి

స్థిరంగా ప్రవర్తించటం కుదరదు. ఆ ఆశ అనే గాలి కదల్చనిదశ వచ్చిన తరువాత, ప్రకాశిస్తూన్న కదలని దీపంలాగ, జ్ఞానం అనే ధర్మభూతజ్ఞానంతోకూడిన ఆత్మ ప్రకాశిస్తూంటుంది అని భావం. "**ఇగి**"ధాతువు గతి (నడచుట) అనే అర్థంగలదే అయినా, దీపానికి అది కుదరదు గనుక, 'కదలటం' అనే అర్థం తీసుకోబడింది. 'పర్వతంవలె కదలకుండా ఉన్నది' అని చెప్పకుండా, దీపంవలె కదలకుండా ఉన్నది అని చెప్పటంలో భావం ఏమిటంటే, ప్రకాశించని కొండలా కాకుండా, దీపం కదిలితే దాని కాంతికూడా కదులుతుంది. దీపం కదలకుండా ఉన్నప్పుడు, దాని కాంతికూడా కదలకుండా స్థిరంగా విచ్ఛేదంలేకుండా ప్రకాశిస్తున్నది అని భావం. (**యతచిత్తస్య**) శబ్దాదివిషయాలన్నింటినుండి అడ్డుకొనబడిన మనోవృత్తులు గలవానియొక్క. చిత్తమని చింత(తలుచుకొనటం, ఆలోచించటం) అనే వ్యాపారంగల మనసుని చెప్పటం ఇతరవ్యాపారాలకికూడా ఉపలక్షణమై, అన్ని వ్యాపారాలతో నున్న మనస్సుని చెప్పుతున్నది. లేదా, వ్యాపారం(వృత్తి)లో దృష్టిలేని మనసుని చెప్తున్నది అని చెప్పవచ్చు. తరువాత '**యోగం యుఞ్జతః**' అని ఆత్మయోగాన్ని చేస్తూన్నవాడు అని చెప్పటంచేత, '**యతచిత్తస్య**' అన్నప్పుడు మనసు ఆత్మవిషయం తప్ప ఇతరవిషయాల్లో ప్రవర్తించకుండా అడ్డుకొనబడుతున్నది అనే అర్థం చెప్పుకోవాలి. ఉపమానంలో దీపమును కదిలించే గాలియొక్క స్థానంలో, ఉపమేయంలో మనసును చలింపచేసే ఇతరవిషయాల్లో, ఆశ ఉన్నది, అని గమనించదగును. (**యోగం యుఞ్జతః**) ఆత్మవిషయంలో యోగాన్ని చేస్తున్నవానియొక్క. ఆత్మని సాక్షాత్కరించుకొన్నవానియొక్క అని అర్థం. (**యోగినః ఆత్మనః**) యోగియొక్క ఆత్మకు. '**యతచిత్తస్య యుఞ్జతః యోగినః**' అన్నప్పుడు సమానాధికరణషష్ఠి. "**యోగినః ఆత్మనః**" అన్నప్పుడు వ్యధికరణషష్ఠి. (**దీపః యథా న ఇఙ్గతే ఆత్మనః సా ఉపమా**) వెనుక చెప్పినవిధంగా, దీపం ఎలాకదలకుండా ఉన్నదో, ఆదశ ఆ ఆత్మకి ఉపమానం అయింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని "**విళక్కినై వితియిఱ్కాణ్బార్– పరమాత్మ అనే పరంజ్యోతిని శాస్త్రాల్లో చెప్పబడిన రీతిలోనే ఉపాసించేవారు**" (తిరుక్కు౹౹18) అని కైవల్యనిష్ఠుడు యోగాభ్యాసవిధిప్రకారం తనస్వరూపాన్ని దర్శించటాన్ని చెప్పేటప్పుడు తిరుమంగైయాళ్వారు ఆత్మస్వరూపాన్ని "దీపం" అనే నిర్దేశించేరు. 'దీపం కదలకుండా ఉండటం ఆత్మకి ఉపమ" అనటంచేత యోగియొక్క శరీరం కదలకుండా ఉండటాన్ని చెప్పటం కుదరదు. "**సమం కాయశిరోగ్రీవం ధారయన్ అచలం స్థిరమ్**"(6.13)అన్న శ్లోకంలోనే ఈవిషయాన్ని చెప్పటంచేత. అంతేకాదు, శరీరం కదలకుండా ఉండటం ధ్యానదశలోనే ఉండవలసిన ఒక నియమం. సమాధిదశని చెప్పే ఈ శ్లోకంలో దాన్ని చెప్పుతున్నట్లు అర్థం చెప్పటం కుదరదుగదా!. "యోగియొక్క ఆత్మకి అది ఉపమ" అని చెప్పటం కుదరదు గనుక, ఇంద్రియాలు కలవకపోవటాన్ని "న ఇఙ్గతే" అనటంచేత చెప్పబడుతున్నదని చెప్పటమూ కుదరదు. ఆత్మస్వరూపం ఎప్పుడూ కదలనిదే గనుక, సమాధిదశలో దాన్ని సూచించి చెప్పబడుతుందని తీసుకొందామన్నా అదీ కుదరదు. కనుక, తానే ప్రకాశించే కాంతితోనున్న దీపం, వీచే గాలిలేని స్థలంలో కదలకుండా ఉన్నట్లు ఇతరమనోవ్యాపారాలన్నీ తొలగిపోయిన పరిశుద్ధమైన ఆత్మ అనే దీపం తనంతటతానుగా ప్రకాశించే జ్ఞానం అనే కాంతితో దర్శనం ఇస్తున్నదని చూపటానికే "యోగినః" అని చెప్పినతరువాతకూడా 'ఆత్మనః' అని మరొకసారి చెప్పబడుతున్నది అని తెలియదగును.

నిశ్చలసప్రభదీపవన్నివృత్తసకలేతరమనోవృత్తితయా నిశ్చలో జ్ఞానప్రభ ఆత్మా తిష్ఠతీత్యర్థః॥ 19 ॥

*యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా।*
*యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥ 20*

పునరపి *ఆత్మనః ఇత్యుక్తమిత్యభిప్రాయేణ-**ఆత్మస్వరూపస్య సోపమే**త్యుక్తమ్। *యోగినః ఆత్మనః ఇతి వ్యధికరణే షష్ఠ్యౌ। నను *సోపమేత్యత్ర ఉపమాశబ్ద ఉపమితి పరో వా, దృష్టాన్తపరో వా? ఉభయథాऽపి న సంభవతి, యథేతి నిర్దిష్టప్రకారపరామర్శిత్వాదత్ర తచ్ఛబ్దస్య చ తత్సమానాధికరణత్వాత్; సప్రభస్తిష్ఠతీత్యేతచ్చ కథం దార్ష్టాన్తికే నిర్వాహ్యమ్? అయోగినామప్యాత్మస్వరూపస్య చలత్వప్రతీత్యభావాత్ కిమర్థం చ నిశ్చలత్వోపదేశ ఇత్యత్రాహ-**నివాతస్థతయే**తి। అయమభిప్రాయః-ఉపమేతి దృష్టాన్తగతం సాధర్మ్యమత్ర నిర్దిశ్యతే। తస్మాద్యథేత్యనేన సోపమేత్యస్యాన్వయ ఉపపన్నః। ప్రభాయాశ్చ ప్రతిధర్మోऽత్ర జ్ఞానమ్। ఆత్మనో నిశ్చలత్వం చాత్ర స్వప్రభాభూతజ్ఞానస్య వివిధప్రసరణనివృత్తిః। సా చ బాహ్యవిషయేషు మనోవృత్తేరేవాభావాత్ సంసారదశాయాం చ జ్ఞానస్యేన్ద్రియద్వారైవ ప్రసరణాదితి । స్మృతా-సమాధిదశాసన్దర్శిభిర్యోగిభిరితి శేషః॥19॥

20-23 తా॥చం॥ పునరపి యోగదశైవ ఆదరాతిరేకాయ నిరతిశయపురుషార్థత్వ ప్రతిపాదనేన

---

దీనిమీద ఆక్షేపాలు వస్తున్నాయి. – 'సా ఆత్మనః ఉపమా' (దీపంతాలూకు ఆ దశ ఆత్మకి ఉపమ) అన్నప్పుడు 'ఉపమా' శబ్దం ఉపమానంగా చెప్పబడే వస్తువైన దృష్టాంతాన్ని చెప్పేదిగానో, ఉపమానించటం అనే క్రియని చెప్పేదిగానో, ఎలా చెప్పుకున్నా, ఇక్కడ కుదరదు. ఎందుకంటే– దీపం ఎలా కదలకుండా ఉన్నదో, ఆ దశ' అని దీపం కదలకుండా ఉండే దశని 'సా' అనే శబ్దంతో ఎత్తుకొని, దాన్ని ఆత్మస్వరూపానికి దృష్టాంతంగా చెప్పటం కుదరదు. స్థితి, స్థితిని గల వస్తువుకి దృష్టాంతంగా చెప్పటం కుదరదుగదా! ఈ దోషాన్ని తప్పించటంకొఱకు, 'ఉపమా' అని ఉపమానించటం అనే క్రియని చెప్పుతున్నట్లు చెప్పవచ్చుకదా అనుకుంటే, దీపం కదలకుండా ఉండే స్థితి ఉపమానించటం అనే క్రియగానూ కుదరదు. అంతేకాక, కాంతితోనున్న దీపం కదలకుండా ఉండే దశ అంటే కేవలం ఆత్మస్వరూపానికి దృష్టాంతం ఎలా కాగలదు? అనే ప్రశ్న వస్తున్నది. ఇక వీటికి సమాధానం – "ఉపమ అని దృష్టాంతమైన దీపంలో ఉన్న సాదృశ్యం ఇక్కడ చెప్పబడుతున్నది. దీపం కదలకుండా ఉండే స్థితి ఆత్మస్వరూపానికి సాదృశ్యమౌతుంది– అన్నమాట. 'దీపప్రభ' స్థానంలో ఆత్మకి ధర్మభూతజ్ఞానం ఉన్నది. కనుక, ప్రభ– కాంతితోబాటు ఉన్న దీపం దానికి బాగా తగినటువంటి దృష్టాంతమౌతుంది. ఇక్కడ ఆత్మ చలించకుండా ఉండటం అంటే, ఆత్మయొక్క ధర్మభూతజ్ఞానాన్నిగురించినదే తప్ప స్వరూపాన్ని గురించినది కాదు గనుక యోగివిషయంలో 'ఆత్మ చలించకుండా ఉన్నది' అనే ఉపదేశం కుదురుతుంది. గాలి లేనిచోట, ప్రభతోనున్న దీపానికి కదలకుండా ఉండటంవలె, ఇతరమైన మనోవ్యాపారాలన్నీ తొలగిపోవటంచేత జ్ఞానంతోనున్న యోగియొక్క ఆత్మస్వరూపం కదలకుండా స్థిరంగా ఉన్నదని ఇక్కడ తాత్పర్యము. 19.

20–23–ప్రతిపదార్థం:–*యోగసేవయా* = యోగం(ఆత్మసాక్షాత్కారం) అనుష్ఠించటంలో బాగా అలవాటవటంచేత *నిరుద్ధం* = (బాహ్యవిషయాలమీదికి వెళ్ళకుండా) అడ్డుకొనబడిన *చిత్తం* = మనసు *యత్ర* = ఏ యోగం(ఆత్మసాక్షాత్కారం)లో *ఉపరమతే* = చాలా అభినివేశంతో ఉంటున్నదో, *యత్ర చ* = ఏ యోగాభ్యాసదశలో *ఆత్మనా* = మనసుచేత, *ఆత్మానం పశ్యన్* = ఆత్మను దర్శించేవాడై, *ఆత్మని ఏవ* = ఆ ఆత్మదర్శనంలోనే *తుష్యతి* = యోగియై తృప్తినిపొంది ఆనందిస్తున్నాడో *అతీంద్రియం* = ఇంద్రియాలకి అందనివాడుగ, *బుద్ధిగ్రాహ్యం* = ఆత్మబుద్ధిచేతనే తెలియదగినదిగా *యత్ తత్* = ప్రసిద్ధమైనదీ అయిన *ఆత్యన్తికం సుఖం* = దుఃఖమిశ్రముకాని ఆత్మసాక్షాత్కారసుఖాన్ని *యత్ర వేత్తి* = ఏ యోగాభ్యాసంలో అనుభవిస్తున్నాడో, *యత్ర స్థితః అయం* = ఏ యోగాభ్యాసంలోనున్న ఈ యోగి, *తత్త్వతః* = ఆ లక్షణంలోంచి *నైవ చలతి* = ఎప్పటికిని జారడో, *యం లబ్ధ్వా* = ఏ యోగాన్ని పొందినతరువాత *అపరం లాభం* = ఇతరమైన లాభాన్ని *తతః అధికం* = దానికంటె విశేషమైనదిగా

సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః॥ 21

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥ 22

తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోనిర్విణ్ణచేతసా॥ 23

న మన్యతే = (యోగమునుండి విరమించినసమయంలోకూడా యోగి) భావించుట లేదో, యస్మిన్ స్థితః = ఏ యోగంలోనున్నవాడు (దానినుండి విరమించిన దశలోకూడా) గురుణా అపి దుఃఖేన = చాలపెద్ద దుఃఖంచేతకూడా న విచాల్యతే = మనోవికారాన్ని పొందుటలేదో, తం = దానిని దుఃఖసంయోగవియోగం = దుఃఖముల సంబంధమునకు వ్యతిరేకమైనదియై, యోగసంజ్ఞితం = యోగమని పేరు పొందినదిగా, విద్యాత్ = తెలిసికొనగలవాడు సః యోగః = అటువంటి యోగము నిశ్చయేన = (వెనుక చెప్పిన) నిశ్చయంచేత అనిర్విణ్ణచేతసా = తృప్తిచెందిన మనసుగల యోగిచేత యోక్తవ్యః = చేయబడవలెను.

20-23.వ్యా:- ఈ నాలుగు శ్లోకాల్లో, యోగంలో అధికమైన పట్టుకలగటానికి, మళ్ళీ యోగదశనే సాటిలేని పురుషార్థంగా చూపి వివరించబడుతున్నది. అందులో మొదటి శ్లోకంలో, ఇతరవిషయాలనుండి పూర్తిగా విరమించిన (ఆశలేని) లక్షణమూ; ఆ ఇతరవిషయాలను ఆశించకుండా, ఆత్మదర్శనంలోనే ఇతడు తృప్తి పొందిన దశయున్నూ తెలుపబడుతున్నవి. (యోగసేవయా నిరుద్ధం చిత్తం యత్ర ఉపరమతే) యోగంలో పండిపోవటం అనే కారణంచేత, సమస్తమైన బాహ్యవిషయాలను నిరర్థకంగా అనుభవించకుండా అడ్డుకొనబడిన మనస్సు ఏ యోగంలో బాగా అభినివేశంతో ఉన్నదో. "నిరుద్ధమ్" అన్నపదానికి "గ్రహించబడినది", "నశింపజేయ బడినది" అనే అర్థాలుకూడా ఉన్నప్పటికీ, ఆ అర్థాలు ఈ ప్రకరణానికి కుదరవుగనుక, "అడ్డుకొనబడినది" అని సందర్భోచితంగానున్న అర్థం చెప్పబడుతున్నది. '**బాహ్యవిషయాలనుండి అడ్డుకొనబడిన**' అని చెప్తే, వాటిమీద ఆశతోనున్న మనస్సును అడ్డుకొనటం మాత్రం చెప్పినట్లు అవుతుంది. మున్ముందు వాటిని అనుభవించటాన్ని ఆశించకుండా అడ్డుకొనబడటంకూడా చూపటానికి "**వాటిమీద ఆశలేకుండా అడ్డుకొనబడిన**" అని అర్థం చెప్పబడింది. "యోగసేవయా నిరుద్ధం యత్ర ఉపరమతే" (యోగసేవచేత అడ్డుకొనబడిన మనసు ఎందులో అభినివేశంతో ఉన్నదో) అనిచెప్పితే, యోగంవేరు, మనసు అభినివేశంచెందేవిషయం (యత్రశబ్దంచేత చూపబడటం) వేరు అని అర్థంవస్తూండటంచేతనూ, 'యత్ర'శబ్దాలకి ప్రతిసంబంధిని చెప్పేటప్పుడు, తరువాత నాలుగవ శ్లోకంలో "తం యోగసంజ్ఞితం" (యోగం అనబడే దానిని) అని చెప్పటంచేత, యత్ర మొదలైన అన్ని యచ్ఛబ్దాలచేతనూ యోగమే చెప్పబడుతున్నదని స్పష్టమైందిగనుక ఏ యోగంలో అభినివేశాన్ని పొందుతున్నదో అని అర్థం చెప్పబడింది. "యత్ తతోర్నిత్యసమ్బన్ధః" అనే న్యాయం ప్రకారం ఈవిధంగా చెప్పవలసియుండగా, అలా చెప్పకుండా, కొన్ని యచ్ఛబ్దాలను యోగపరంగానూ, కొన్ని యత్రశబ్దాలను "యస్మిన్కాలే" అనే విరూపంగానూ శంకరులు మొదలైనవారు అర్థం చెప్పటం సందర్భోచితంగా కనబడదు. (యత్ర ఉపరమతే) ఏ యోగంలో "ఇది చాలా సుఖమైనది" అనే భావంతో అభినివేశాన్ని కలిగియుండునో. ఉపరమతే అనే పదానికి వదలివేయుట అనే అర్థం ప్రసిద్ధిచెందినా, ప్రకరణానికి విరుద్ధంగా ఉన్నది. "ఏది సిద్ధించే సమయంలో ఇతరములనుండి వెనుకకు వచ్చుచున్నదో" అనే అర్థం చెప్పటంలో "ఇతరములనుండి" అనే పదాన్ని అధ్యాహారం చేసికొనవలసి ఉంటుంది. అంతేకాక, "నిరుద్ధమ్" [(ఇతరవిషయాలమీదకు పోకుండా) అడ్డుకొనబడిన మనస్సు] అనిచెప్పటంతో బాటు పునరుక్తిదోషంకూడా వస్తున్నది. కనుక, ఉపసర్గలు ఎన్నో అర్థాలను చూపగలవుగనుక, ఉప అనే ఉపసర్గతో నున్న రమతే అనే పదానికి "చాల ఆనందిస్తున్నది" అనే ఇక్కడ అర్థం స్పష్టం. "చాల సుఖమైనది ఇది" అనే భావంతో బాగా మగ్నమై ఉన్నది అని భావం. లేదా, "ఉప-సమీపే" అని ఉపఅనే ఉపసర్గకి సమీపం అనే అర్థం ప్రసిద్ధమైనది

**భా॥ యోగసేవయా హేతునా సర్వత్ర నిరుద్ధం చిత్తం యత్ర యోగే ఉపరమతే-అతిశయిత-సుఖమిదమితి రమతే, యత్ర చ యోగే ఆత్మనా- మనసా ఆత్మానం పశ్యన్ అన్యనిరపేక్షమాత్మన్యేవ**

---

ప్రపఞ్చ్యతే-యత్రేత్యాదిభిః। *నిరుద్ధమిత్యత్ర పరిగృహీతత్వవినష్టత్వాదిభ్రమవ్యుదాసాయ-**యోగసేవయా హేతునా సర్వత్ర నిరుద్ధ**మిత్యుక్తమ్। సర్వతో నిరుద్ధమిత్యుక్తే ప్రవృత్తస్య నివారణమాత్రం ప్రతీయేత; సర్వత్రేత్యుక్తే తూత్తరోత్తరప్రవృత్త్యనుదయోఽపి సిధ్యతీతి సప్తమీనిర్దేశః। యోగసేవయా నిరుద్ధం యత్రోపరమతే ఇత్యుక్తే యోగస్య పృథగుపాదానాత్, యచ్ఛబ్దార్థస్య యోగాద్వ్యతిరేకః ప్రతీయేతేతి తద్వ్యుదాసాయ యోగసంజ్ఞితమితి వక్ష్యమాణాన్వయేన **యత్ర యోగ**ఇత్యుక్తమ్। *యత్ర యస్మిన్ కాలే ఇతి పరోక్తమయుక్తమ్, ఉపరితనయచ్ఛబ్దభిన్నార్థత్వప్రసఙ్గాత్, ప్రతినిర్దేశస్థయోగశబ్దానన్వయాచ్చేతి భావః। యత్రోపరమతే ఇత్యత్ర యతో విచ్ఛిద్యత ఇతి భ్రమాపాకరణాయాహ- **అతిశయితే**తి। యత్ర సిద్ధేన్యత ఉపరమత ఇత్యధ్యాహారేణ యోజనా న యుక్తా; తథా సతి నిరుద్ధమిత్యనేన పునరుక్తిశ్చ స్యాత్। ఉపసర్గాణాం చ నానార్థత్వాదయమేవాతి-శయితార్థ ఉపపన్నః। ఆసక్తిప్రతిపాదనద్వారా తాత్పర్యేణవాయమర్థస్సిధ్యతీతి భావః। యత్ర చైవేత్యేవకారస్య యథాక్రమాన్వయే ప్రయోజనాభావాత్, ఉచితాన్వయప్రదర్శనాయ-**ఆత్మన్యేవ తుష్యతీ**త్యుక్తమ్।

---

గనుక, "సమీపంలో వశపడుతున్నది, అనుభవిస్తున్నది, ఆశిస్తున్నది" అనే శబ్దార్థం తీసుకొని "ఇది చాలా సుఖమైనది" అనే అర్థంతో "బాగా దగ్గరగా(ఎక్కువగా) వశపడుతున్నది, మగ్నమౌతున్నది, ఆశిస్తున్నది" అనికూడా అర్థం చెప్పవచ్చు. ఈవిధంగా మొదటి శ్లోకం పూర్వార్థంచేత మనసు ఇతరవిషయాలమీదికి పోకుండా, పూర్తిగా అడ్డుకొనబడింది అని చెప్పబడుతున్నది. ఇక ఉత్తరార్ధంతో ఆ విషయాలను ఆశించకుండా, ఆత్మయందే మగ్నమైనట్లు తెలుపబడుతున్నది. (**యత్ర చ**) ఏ యోగంలో. (ఆత్మనా) (వెనుకచెప్పిన మనసుచేత) (**ఆత్మానం పశ్యన్**) తన ఆత్మస్వరూపాన్ని దర్శించుతున్నవాడై. (**ఆత్మన్యేవ తుష్యతి**) ఆ ఆత్మస్వరూపంలోనే యోగి మగ్నుడౌతున్నాడు. 'ఏవ'కారంచేతనూ, తోషశబ్దంచేతనూ, వెనుక అనుభవించిన ఇతరవిషయాలను ఆశించకుండా, వాటికంటే, శ్రేష్ఠమైన ఆత్మస్వరూపంలోనే మునిగిపోవటాన్ని చూపుతున్నది. ఈ శ్రేష్ఠతని దృష్టిలో ఉంచుకొనే "యత్ర చైవ" అన్నప్పుడు ఉన్న ఏవకారం "ఆత్మన్యేవ" అని చేర్చి అర్థం గ్రహించబడింది. "యత్ర చైవ" (ఏ యోగంలోనే) అని ఉన్నప్పుడే ఏవకారాన్ని చెప్పి అర్థం చెప్పటంలో ప్రయోజనం ఏమీ లేదుగదా! లేదా, "**ఆత్మానం పశ్యన్ తుష్యతి**" (ఆత్మను దర్శించి ఆనందిస్తున్నాడు) అనటంతో సరిపోతుంది కాని మరో మెట్టు మీదికి "**ఆత్మని**" అనే పదాన్ని ప్రయోగించటం ఇతరవిషయాలను ఆశించకనే ఆత్మయందు అభినివేశంతో ఉండటాన్ని చూపటానికే కావాలి."**ఆత్మని పరమాత్మానం పశ్యన్**" అని జీవాత్మయందు పరమాత్మను దర్శించటాన్ని చెప్పుతున్నదని కొందరు అర్థం చెప్పటం జీవాత్మప్రకరణానికి కుదరదు గనుక, అది అనాదరించదగినదే. ఈ విధంగా మొదటి శ్లోకంలో మనసు ఇతరవిషయాలమీదకి పోకుండా పూర్తిగా అడ్డుకొనబడటం, ఆ విషయాలను ఆశించకుండా, ఆత్మయందే అభినివేశాన్ని కలిగియుండటాన్నీ చెప్పటం జరిగిందన్నమాట.

ఇక రెండవ శ్లోకంతో ఆత్మస్వరూపసుఖానుభవమూ, అది స్వతస్సిద్ధంగా కలగటంచేత అడ్డుకొనబడనిదనిన్నీ చెప్పబడుతున్నది. (**అతీంద్రియం**) ఇంద్రియాలకి అందనిది. (**బుద్ధిగ్రాహ్యం**) ఆత్మబుద్ధిచేతనే తెలియబడేదీ. ఇంద్రియాలకి అందనిది అని చెప్పినందువలన ఇంద్రియాలుకాకుండా తెలిసికొనగలిగే ఆత్మబుద్ధిచేతనే తెలియదగినది అని అర్థం గ్రహించబడింది. ఆత్మసుఖవిషయంలో ఇది ఉచితంగానూ ఉన్నది. (**ఆత్యన్తికం**) మళ్ళీ దుఃఖం కలవనిది. (**యత్సుఖం తత్ యత్ర వేత్తి**) వెనుకచెప్పిన గొప్పతనములుగల ఏసుఖమును ఏ యోగాభ్యాసంలో అనుభవిస్తున్నాడో అని చేర్చుకొని అర్థం చెప్పుకోవాలి. లేదా, "**యత్తత్**" అనే పదాలని ఒకటిగా చేర్చి, "ఆవిధంగాప్రసిద్ధిపొందిన" అని అర్థం చెప్పి. ఈ ఆత్మసుఖం శాస్త్రాల్లోనూ, యోగుల అనుభవంలోనూ, ప్రసిద్ధిచెందటాన్నీ చూపుతున్నది అనికూడా చెప్పవచ్చు. ఈవిధంగా '**యత్తత్**' అనేపదాన్ని రెండువిధాలుగా చేర్చి చెప్పవచ్చు అనే విషయం తెలియని కొందరు 'యత్తత్' అనేదానిని యత్ర అని దిద్దుబాటు చేసి చెప్తున్నారు. అది ఆవశ్యకం కాదు. **వేత్తి యత్ర** అనేపదాలలో

**తుష్యతి, యత్తదతీన్ద్రియమాత్మబుద్ధ్యైకగ్రాహ్యమాత్యన్తికం సుఖమ్, యత్ర చ యోగో వేత్తి- అనుభవతి, యత్ర చ యోగే స్థితః సుఖాతిరేకేణ తత్త్వతస్తద్భావాన్న చలతి, యం యోగం లబ్ధ్వా యోగాద్విరతస్తమేవ**

**అన్యనిరపేక్ష**మిత్యవధారణతోషశబ్దాభ్యాం అర్థసిద్ధోక్తిః। యద్వా *ఆత్మానం పశ్యంస్తుష్యతీత్యేతావతైవ వివక్షితసిద్ధౌ పునరాత్మనీతి నిర్దేశః తదన్యవ్యుదాసార్థ ఇత్యభిప్రాయః। ఆత్మని పరమాత్మానమితి యోజనా తు జీవయోగవిషయత్వాదిహాసఙ్గతా। అతీన్ద్రియమిత్యుక్తత్వాత్, పరిశేషాత్, ఔచిత్యాచ్చ *బుద్ధిగ్రాహ్యమిత్యత్ర బుద్ధిం విశినష్టి-**ఆత్మబుద్ధ్యైకగ్రాహ్య**మితి। **ఆత్యన్తికం**-పునర్దుఃఖసంభేదరహితమిత్యర్థః। యదేవంవిధం సుఖం తద్యత్ర వేత్తీత్యన్వయః। యద్వా యత్తదితి పిణ్డితం ప్రసిద్ధ్యతిశయార్థం తదిత్యేవార్థః। కేచిత్తు యత్తచ్ఛబ్దాన్వయ-ప్రకారమజానన్తః *సుఖమాత్యన్తికం యత్రేతి పఠన్తి। వేత్తి యత్రేతి యత్రశబ్దః పూర్వోత్తరవాక్యసాధారణతయా మధ్యే ప్రయుక్తః వేత్తీత్యస్యాపవర్గదశానుభావ్యసుఖప్రతిసన్ధానపరత్వవ్యుదాసాయ (భో)యోగరూపాపరోక్ష్యాభి-ప్రాయేణ-**అనుభవతీ**త్యుక్తమ్। ఆత్మని తుష్యతీతి పూర్వమితరసుఖనిరపేక్షత్వపరమ్। సుఖమాత్యన్తిక-మిత్యాదికం తు స్వరూపసుఖానుభవపరమిత్యపౌనరుక్త్యమ్। **సుఖాతిరేకేణే**తి-ఉక్త ఏవాచలత్వహేతురుచిత ఇతి భావః। ప్రామాణార్థాన్న చలతీతి వా, సమ్యఙ్నచలతీతి వా నిర్వహణం మన్దమ్। యోగదశాయాం చ సుఖాతిరేకేణ స్వరసతస్తదవస్థతయైవ చిరతరావస్థానాభిధానముచితమపేక్షితం చేత్యభిప్రాయేణ తత్త్వతః ఇత్యస్య తద్భావాదితి ప్రతిపదముక్తమ్। ఇతరవిషయనిరోధనైరపేక్ష్యే యత్రేతిశ్లోకేనోక్తే। తత ఆత్మస్వరూపసుఖానుభవస్తస్య స్వరసవాహితయా దుర్విచ్ఛేదత్వం చ *సుఖమితి శ్లోకేనాభిహితే। అథ *యం లబ్ధ్వేతి శ్లోకేన యోగవిరతికాలేష్వపి తస్యైవాభిలాషపదత్త్వాద్బాహ్యసుఖాభిలాషేణ దుఃఖేన చానాస్కన్దనముచ్యత

యత్రశబ్దం మధ్యమణిన్యాయంచేత ముందువెనుకలతో అన్వయిస్తుంది. (యత్ర వేత్తి) ఏ యోగాభ్యాసంలో అనుభవిస్తున్నాడో. 'ఆ ఆత్మసుఖాన్ని ఏ యోగాభ్యాసదశలో తెలుసుకొనుచున్నాడో' అని అర్థం చెప్పటం యోగాభ్యాసదశ యొక్క శ్రేష్ఠతని చూపదు గనుక, వేత్తి అనే పదానికి అనుభవిస్తున్నాడో అని అర్థం చెప్పబడింది. 'ఆత్మని తుష్యతి' అని మొదటి శ్లోకంలోనూ, **"యత్తత్ సుఖమ్ వేత్తి"** అని ఈ రెండవ శ్లోకంలోకూడా ఆత్మానుభవం చెప్పబడినా, మొదటి శ్లోకంలో ఇతరవిషయసుఖాలని ఆశించకపోవటమే దృష్టిలో ఉన్నందువలన, ఇక్కడ స్వరూపసుఖానుభవంలో దృష్టి గనుకనూ పునరుక్తి లేదు. ఇక ఈ రెండవ శ్లోకంతాలూకు ఉత్తరార్థంలో ఈ యోగాభ్యాసదశని పొందిన తరువాత ఇతడు దానిలోంచి భ్రష్టుడుకాలేదని(జారలేదని) చెప్పబడుతున్నది. (**యత్ర స్థితశ్చ అయం తత్త్వతః నైవ చలతి**) ఏ యోగాభ్యాసదశలోనుండేటప్పుడు ఈ యోగి ఆదశలోనుండి ఎప్పుడూకూడా భ్రష్టుడు కాలేడో. "**ఉప-రమతే**" అన్నప్పుడు చెప్పినట్లుగనే ఇక్కడ "శ్రేష్ఠమైన సుఖం" అని తెలిసికొంటున్నాడు గనుక. దీనినుండి భ్రష్టుడు కాలేడు అని భావం. యోగదశలోనుండేటప్పుడు అతిశయించిన సుఖం కలుగుతున్నది గనుక, సహజంగానే ఇతడు చాలాకాలం ఆ దశని వదలుకోలేడని చెప్పవలసిరావటం ఉచితం గనుకనూ, ఈ ప్రకరణానికి అవశ్యాపేక్షితం గనుకనూ, '**తత్త్వతః**' అన్న పదానికి 'ఆ దశనుండి' అని అర్థం గ్రహించబడింది. ఈ కారణంచేతనే, "**తత్త్వతః న చలతి**" అన్న పదసముచ్చయానికి "ప్రామాణికార్థంనుండి భ్రష్టత్వం లేదు" అనిన్నీ, బాగా జారిపోవటం లేదు అనే అర్థం చెప్పటం కుదరదు. ఈవిధంగా, ఇతరవిషయాలమీదికి వెళ్ళకుండా అడ్డుకొనబడటమూ, వాటిని ఆశించక పోవటమూ, మొదటి శ్లోకంచేతనూ, ఆత్మస్వరూపసుఖానుభవమూ, సహజంగానే కలిగే అది అడ్డుకొనబడదు అనిన్నీ రెండవ శ్లోకంవలన చెప్పబడింది.

ఇక మూడవశ్లోకంతో ఈ యోగాభ్యాసంనుండి విరమించినప్పుడు కూడా, చాలా గొప్పవైన లాభనష్టాలవలననూ, ఇతడు ఆత్మసుఖంనుండి కదల్చలేదు అని చెప్పబడుతున్నది. (**యం లబ్ధ్వా**) ఏ యోగదశని పొందినతరువాత. (**అపరం లాభం తతః అధికం న మన్యతే**) దానినుండి విరమించినప్పుడు పొందే ఇతరలాభములను తెలియటానికి ప్రసక్తిలేనందువలన, ఇది యోగాభ్యాసంనుండి విరమించినపుడు కలిగే లాభాలను చెప్తున్నది అని స్పష్టం. ఈ శ్లోకం ఉత్తరార్థంలో చెప్పబడే మహాదుఃఖానికీ ఈ న్యాయం కుదురుతుంది. (**యస్మిన్ స్థితః**) ఏ యోగంలో

**కాఙ్క్షమాణో నాపరం లాభం (తతః అధికం?) మన్యతే, యస్మింశ్చ యోగే స్థితో విరతోపి గుణవత్పుత్ర-వియోగాదినా గురుణాపి దుఃఖేన న విచాల్యతే, తం దుఃఖసంయోగవియోగం-దుఃఖసంయోగ-ప్రత్యనీకాకారం యోగశబ్దాభిధేయం విద్యాత్; స ఏవంరూపో యోగ ఇత్యారమ్భదశాయాం**

ఇతి విభాగజ్ఞాపనాభిప్రాయేణ-**యోగాద్విరత** ఇత్యాదికముక్తమ్। యోగదశాయాం తు లాభాన్తరప్రతిసన్ధానమేవ నాస్తీతి భావః। *గురుణాఽపీత్యుక్తగౌరవవ్యఞ్జనాయ-**గుణవత్పుత్రవియోగాదినే**త్యుక్తమ్। *పుత్రజన్మ-విపత్తిభ్యాం న పరం సుఖదుఃఖయోరితి హ్యాహుః। **న విచాల్యతే**-యోగప్రతికూలమవసాదం న గచ్ఛతీత్యర్థః। దుఃఖసంయోగస్యవియోగస్తస్యాసంబన్ధః అభావ ఇత్యర్థః, స చ భావాన్తరమితి జ్ఞాపనాయాహ- **దుఃఖసంయోగ-ప్రత్యనీకాకార**మితి। దుఃఖసంయోగస్య వియోగో యత్రేతి వ్యధికరణబహువ్రీహౌ ఫలితోక్తిరియమ్। అథవా, వియోగశబ్దోఽత్ర వియుజ్యతే*నేనేతి కరణార్థఘఞన్తో వియోగహేతుపర ఇతి భావః। నిర్విణ్ణచేతసేతి పదచ్ఛేదే సంసారే తాపత్రయే వేత్యధ్యాహారస్స్యాత్; తత్తు సప్రయోజనే యోజనాన్తరే సంభవతి న యుక్తమ్; తస్మాదనిర్విణ్ణచేతసేతి పదచ్ఛేదః। నిశ్చయశబ్దోఽపి తేనైవ హేతుసమర్పణేనాన్వితః; న తు *యోక్తవ్య ఇత్యనేన, నిరర్థకాన్వయప్రసఙ్గాత్। అనిర్విణ్ణత్వహేతుశ్చ నిశ్చయః పూర్వోక్తనిరతిశయపురుషార్థత్వేనైవ స్యాత్; తదేత-దఖిలమభిసన్ధాయాహ-**స ఏవ**మితి। **ఏవంరూపః**-నిరతిశయపురుషార్థరూప ఇత్యర్థః *యోక్తవ్య ఇత్యుక్తత్వాత్ ఆరమ్భోపకారకత్వద్యోతనాయ **ఆరమ్భదశాయా**మిత్యుక్తమ్ । *మనసా క్లిశ్యమానస్తు సమాధానం చ

ఉన్నవాడు (**గురుణా అపి దుఃఖేన న విచాల్యతే**) (దానినుండి విరమించిన దశలోకూడా) గుణవంతుడైన పుత్రుడి మరణంవంటి చాలాపెద్ద దుఃఖంచేతకూడా, మనోవికారం పొందటం లేదో. "**పుత్రజన్మవిపత్తిభ్యాం న పరం సుఖదుఃఖయోః**" (పుత్రుడు పుట్టటంకంటే గొప్పదైన సుఖం లేదు; పుత్రుడిని పోగొట్టుకొనటంకంటె ఎక్కువదైన దుఃఖమూ లేదు) అని చెప్పబడుతున్నది గదా! ( **న విచాల్యతే**) యోగానికి ఆటంకమైన దుఃఖాన్ని పొందటం లేదు అని భావం. దీనివలన యోగదశనుండి విరమించినప్పుడుకూడా ఇతడు ఆత్మానుభవాన్నే పరమప్రాప్యంగా భావించేడు గనుక. అతిపెద్ద లాభనష్టాలుకూడా ఇతడిని ఆత్మసుఖంనుండి భ్రష్టుడుగా చెయ్యలేవు అని మూడవ శ్లోకంలో చెప్పబడిందన్నమాట.

ఇక నాలుగవ శ్లోకంతో ఆ యోగంతాలూకు అసాధారణాకారం చెప్పబడి, దానిని చెయ్యవలసిన ప్రకారం చూపబడుతున్నది. (**తమ్**) ఆ యోగాభ్యాసదశను. వెనుకటి శ్లోకాల్లోనున్న యచ్ఛబ్దములు, యత్రశబ్దములు, దీనితో అన్వయిస్తున్నవి. (**దుఃఖసంయోగవియోగం**) దుఃఖములు రావటానికి ఆటంకమైనది, **దుఃఖసంయోగస్య వియోగః-అభావః యత్ర**" (దుఖముల సంయోగము లేకపోవటం ఏదశలో కలుగుతున్నదో, ఆదశ) అని వ్యుత్పత్తి. దుఃఖసంయోగపు అభావం(లేకపోవటం) మరొక వస్తువుండటమే కావాలిగనుక, దుఃఖములసంయోగానికి ఆటంకమైనది అని ఇక్కడ భావం చెప్పబడింది. లేదా, "**వియుజ్యతే అనేన ఇతి వియోగః**" అనే వ్యుత్పత్తిచేత వియోగశబ్దం వియోగహేతువుని సూచిస్తున్నది గనుక "**దుఃఖసంయోగవియోగమ్**" అన్నది దుఃఖముల సంయోగపు నాశానికి కారణమైనది అని అర్థంవస్తున్నట్లన్నమాట. ఇది ఈ యోగానికి చెందిన అసాధారణాకారం. (**యోగసంజ్ఞితం విద్యాత్**) దీనినే యోగము అనబడుతున్నదని తెలియదగును. (**స యోగః**) ఈ విధంగా చాల శ్రేష్ఠమైన లాభమైన ఆ యోగాభ్యాసం. (**నిశ్చయతే**) "ఇది చాలశ్రేష్ఠమైన ప్రయోజనమైనది" అనే నిశ్చయంచేత. మున్ముందు యోక్తవ్యః (చేయదగినది) అని చెప్పబడిందిగనుక, యోగారంభదశలోంచే ఈ నిశ్చయం ఇతడికి ఆవశ్యకమైనది అని తెలుపబడుతున్నది. (**అనిర్విణ్ణచేతసా**) ఆనందంతోనున్న మనసుగలవానిచేత. ఇది చాలగొప్ప ఫలము అనే నిశ్చయం ఉండటంచేత ఇతడు యోగాభ్యాసం చేసేటప్పుడు చాలా ఆనందించే మనస్సుతో నున్నవాడు అని భావం. ఇటువంటి గొప్ప భావాన్ని ఇవ్వటంచేత "**నిశ్చయేన యోక్తవ్యః**" అన్న అన్వయం అనాదరించబడి, "**నిశ్చయేన అనిర్విణ్ణచేతసా**" అని చేర్చి అర్థం చెప్పబడింది. "**నిర్విణ్ణచేతసా**" అనే పదాన్ని విడదీస్తే సంసారంలో లేదా తాపత్రయాలతో (బాధపడుతున్న మనసు గలవానిచేత) అని ఒక పదాన్ని అధ్యాహారంచేసికొని అర్థం చెప్పవలసియున్నది. ఆ

**నిశ్చయేనానిర్విణ్ణచేతసా-హృష్టచేతసా యోగో యోక్తవ్యః ॥ 20-23 ॥**

**సఙ్కల్పప్రభవాన్కామాంస్త్యక్త్వా సర్వానశేషతః ।**
**మనసైవేన్ద్రియగ్రామం వినియమ్య సమన్తతః ॥ 24**

**శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।**
**ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్ ॥ 25**

**భా॥ స్పర్శజాస్సఙ్కల్పజాశ్చేతి ద్వివిధాః కామాః, స్పర్శజాః-శీతోష్ణాదయః, సఙ్కల్పజాః-**

---

కామయేత్। అనిర్వేదం మునిర్గచ్ఛన్ కుర్యాదేవాత్మనో హితమ్" (మను.6) ఇతిహ్యుచ్యతే। అతో విరక్త్యుపయుక్త నిర్వేదోఽన్యః; అయం త్వన్యాదృశ ఇతి **హృష్టచేతసే**త్యుక్తమ్ । యోక్తవ్యః-కర్తవ్య ఇత్యర్థః ॥ 20-23॥

24,25.తా॥చం.॥ అథ మమకారపరిత్యాగాదికం ప్రాగ్విప్రకీర్ణోక్తమఖిలమిదానీం సుఖగ్రహణాయేహ సౌకర్యప్రదర్శనాయ చ సంకలయ్య యోగదశాపర్యన్తతయా స్మర్యతే *సఙ్కల్పేత్యాదిభిః శ్లోకైః। *సఙ్కల్ప-ప్రభావాన్సర్వాన్ కామాంస్త్యక్త్వా ఇత్యేతావతైవ సిద్ధౌ పునః *అశేషత ఇతి పదం నిశ్శేషత్యాగానర్హాణాం విషయాణాం సూచకమ్। నచోత్తరవాక్యే తదన్వయః, గ్రామశబ్దేన పర్యాప్తత్వాత్। అతః ప్రయుక్తపదవైయర్థ్య-పరిహారాయ అశేషతశ్చ కామాంస్త్యక్త్వేతి చకారాభావేఽపి యోజ్యమ్। అపి చ సఙ్కల్పప్రభవత్వేన విశేషణమేవ

---

బాధలేకుండా "నిశ్చయేన" అనే హేతువుకి తగియుండటానికి 'అనిర్విణ్ణ చేతసా" అని పదం విడదీసి అర్థం గ్రహించబడింది. ఇక్కడ అనిర్విణ్ణశబ్దంలో 'నఞ్' - విరోధిని చెప్పటంచేత నిర్వేదానికి వ్యతిరేకమైన హర్షాన్ని (ఆనందాన్ని) గలవానిచేత అని అర్థం చెప్పుకోవాలి. **"మనసా క్లిశ్యమానస్తు సమాధానం చ కామయేత్। అనిర్వేదం మునిర్గచ్ఛన్ కుర్యాదేవ ఆత్మనో హితమ్॥"** (సంసారతాపాలచేత మనస్సులో క్లేశాన్ని పొందినవాడు మనస్సమాధానాన్ని కోరవలెను. దానికొఱకు నిర్వేదానికి వ్యతిరేకమైన హర్షాన్ని యోగియైనవాడు పొంది ఆత్మకి హితాన్ని చేయవలెను) అని అనిర్వేదశబ్దం హర్షమనే అర్థంలో ప్రయోగించ బడిందన్నమాట. సంసారంమీద వైరాగ్యం కలగటానికి ఉపకరించే నిర్వేదం యోగికి ఆవశ్యకంగనుక, ఇక్కడ అదిలేకపోవటాన్ని అనిర్విణ్ణశబ్దంచేత చెప్పబడుతున్నట్లు తీసుకొనటం సందర్భోచితంగాదు. కనుక ఇక్కడ క్లేశానికి వ్యతిరేకమైన హర్షమే అనిర్వేదశబ్దార్థమౌతుంది. (**యోగః యోక్తవ్యః**) యోగం చేయబడవలెను అన్నమాట. ఈ విధంగా ఈ నాలుగుశ్లోకాలతో యోగాభ్యాసం చాలశ్రేష్ఠమైన పురుషార్థంగా నిరూపించబడింది. 20-23.

24,25. ప్రతిపదార్థం:-**సఙ్కల్పప్రభవాన్** = తన మమకారముచేత కలుగు **సర్వాన్ కామాన్** = సమస్తమైన కోరదగిన వస్తువులను, **అశేషతః (చ) మనసా ఏవ త్యక్త్వా** = పూర్తిగా మనసుచేతనే స్వరూపత్యాగముచేసియు, **సమన్తతః** = అన్నివిషయములనుండియు **ఇంద్రియగ్రామం** = ఇంద్రియసమూహమును **వినియమ్య** = బాగుగా త్రిప్పి **శనైః శనైః** = మెల్లమెల్లగా **ధృతిగృహీతయా** = ధైర్యముతో స్థిరముగా (సంగములేనివిధముగా)నిలుపవేయబడిన **బుద్ధ్యా** = జ్ఞానముచేతనే, **ఉపరమేత్** = (ఆత్మకంటె వేరైన ఇతరవిషయములనుండి) వదలవలెను **ఆత్మసంస్థం** = ఆత్మయందేయుండునట్లు **మనః** = మనసును **కృత్వా** = నిలిపి, **కిఞ్చిదపి** = ఆత్మేతరమైన ఎట్టివిషయమును **న చిన్తయేత్** = చింతించవలదు.

వ్యా:- యోగాభ్యాసానికి ఉపకరించేవిగా ఇదివరకే అచ్చటచ్చట ప్రకటితాలైన మమకారపరిత్యాగాదుల నన్నింటిని సులభంగా తెలిసికొనటానికిన్నీ, చేయటానికి సులువైనవనిన్నీ చూపటానికని దీనితోమొదలుబెట్టి నాలుగుశ్లోకాలతో చేర్చి చెప్పి అవి యోగదశలో నశిస్తాయి అని చూపబడుతున్నది. (**సంకల్పప్రభవాన్ కామాన్ సర్వాన్ అశేషతః చ మనసైవ త్యక్త్వా**) తన అభిమానముచేత(మమకారముచేత) కలుగు అన్ని కోరదగిన వస్తువులను పూర్తిగా మనసుచేతనే వదలివేసి. ఈ లోకంలో కామాలు అనబడే కోరదగినవస్తువులు స్పర్శజాలు(స్పర్శచేత

**పుత్రక్షేత్రాదయః, తత్ర సఙ్కల్పప్రభవాః స్వరూపేణైవ త్యక్తుం శక్యాః, తాన్సర్వాన్మనసైవ తదనన్వయానుసన్ధానేన త్యక్త్వా స్పర్శజేష్వవర్జనీయేషు తన్నిమిత్తహర్షోద్వేగౌ త్యక్త్వా, సమన్తతః సర్వస్మాద్విషయాత్సర్వమింద్రియగ్రామం వినియమ్య శనైశ్శనైర్ధృతిగృహీతయా-వివేకవిషయయా బుద్ధ్యా సర్వస్మాదాత్మవ్యతిరిక్తాదుపరమ్య ఆత్మసంస్థం మనః కృత్వా న కిఞ్చిదపి చిన్తయేత్॥ 24.25॥**

---

అసఙ్కల్పప్రభవకామసూచకమిత్యభిప్రాయేణ విభజతే-**స్పర్శజా** ఇతి। మనసైవేతి పదం మధ్యస్థితత్వాదపేక్షితత్వాచ్చ కాకాక్షిన్యాయేన పూర్వోత్తరాన్వితమితి దర్శయితుం - **తాన్ సర్వాన్ మనసైవే**త్యాదికముక్తమ్। కామత్యాగకరణస్య మనసోऽవాన్తరవ్యాపారస్తదనన్వయానుసన్ధానమ్; కర్మోపాధికశరీరాన్వితా హి పుత్రాదయః, న త్వాత్మస్వరూపాన్వితా ఇత్యనుసన్ధానేనేత్యర్థః। *న ప్రహృష్యేదిత్యాదిభిః ప్రాగేవోక్తం స్మారయతి-**స్పర్శజేష్వి**త్యాదినా। సమన్తతః ఇత్యత్ర పదచ్ఛేదాదిభ్రమవ్యుదాసాయాహ-**సర్వస్మాద్విషయా**దితి। ప్రక్రాన్తాయా అశిథిలత్వరూపాయా ధృతేర్హేతుమాహ-**వివేకవిషయయే**తి। **ఉపరమ్య**- బాహ్యలాభార్థం మానసముద్యోగం వారయిత్వేత్యర్థః। ఉపరమ్యేతి వ్యాఖ్యానమఙ్గత్వద్యోతనాయ। **కిఞ్చిదపీ**తి-ఆత్మవ్యతిరిక్తమనుకూలప్రతికూలోదాసీనాం సర్వమిత్యర్థః ॥ 24,25॥

---

కలిగేవి) అనిన్నీ, సఙ్కల్పజాలు(మమకారంచేత కలిగేవి) అని రెండురకాలు. చలి, వేడి, కౌగలించుకొనటం త్రొక్కటం మొదలైనవి స్పర్శజాలు. మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః"(2-14), 'యే హి సంస్పర్శజా భోగాః"(5-22) మొదలైనచోట్ల అవి చూపబడ్డాయి. సంకల్పమనే మమకారంచేత కలిగే కామాలు (కోరదగిన వస్తువులు)ఏవంటే- భార్యాపిల్లలు, పశు,గృహ,క్షేత్రాదులు. ఈ రెండురకాల కామాల్లో సంకల్పజాలు స్వరూపత్యాగమే చేయదగినవి. వాటన్నింటినీ, ఏ మనస్సు వాటిలో మమకారం పెట్టుకుంటుందో, ఆ మనస్సుచేతనే "ఇవి కర్మచేత కలిగేవే తప్ప, మనవి కావు" అని అనుసంధానంచేసికొనటంద్వారా వదలాలి అని భావం. "సంకల్పప్రభవ కామము"అనేపదంచేత మరొకరకం కామాలైనవి స్పర్శజాలని తెలుపబడటంచేతనూ, వాటిని వదలివేయటంకూడా ఇక్కడ చెప్పవలసిన ఆవశ్యకతచేతనూ, '**అశేషతశ్చ త్యక్త్వా**" అని చ శబ్దాన్నిచేర్చి, పూర్తిగా (సవాసనగా)వదలటానికి సాధ్యంగాని స్పర్శజకామాలనికూడా తెలుపబడుతున్నదని గమనించవలెను. "న ప్రహృష్యేత్"(5-20) అనే శ్లోకంలో చెప్పినట్లుగా తొలగించటానికి సాధ్యంకానివిధంగా వచ్చిమీదపడే శీతోష్ణాదులను సవాసనగాత్రోసివేయటం కుదరకపోయినా, వాటివల్ల కలిగే సుఖదుఃఖాలను అడ్డుకొనాలని భావం. ఈ విధంగా స్పర్శజకామాలనికూడా ఇక్కడ కలుపుకొనకపోతే, "అశేషతః" అనేపదం ఇంద్రియాలనుకూడా చెప్పటంచేత, "అశేషతః" అన్నపదం వ్యర్థం అవుతుంది. "ఇంద్రియగ్రామమ్" అని అన్ని ఇంద్రియాలనీ చెప్పినందున 'అశేషతః' అనేదాన్ని ఇంద్రియశబ్దంతోకూడా అన్వయించటం కుదరదు. కనుక, చకారాన్ని చేర్చుకొని ఇక్కడ తప్పక చెప్పవలసిన స్పర్శజకామత్యాగాన్నీ అనుసంధించుకోవాలి. (**సమన్తతః ఇంద్రియగ్రామం వినియమ్య**) అన్ని క్షుద్రవిషయాలనుంచీ ఇంద్రియసమూహాన్ని నియంత్రించి. "సమం తతః" అని పదాన్ని విడదీసి అర్థం చెప్పటంలో స్వారస్యం లేదుగనుక, "**సమన్తతః**" అని ఒకే పదంగా తీసుకొని "అన్ని క్షుద్రవిషయాలనుండీ" అని అర్థం గ్రహించబడింది. (**శనైః శనైః ధృతిగృహీతయా బుద్ధ్యా ఉపరమేత్**) ఈ విషయాలు ఆత్మతో సంబంధం లేనివి అనే వివేకంచేత మెల్లమెల్లగా స్థిరమైన బుద్ధిచేత ఆత్మకంటే వేరైన ఇతరవిషయాలనుండి వెనుకకి మరల్చ వలెను. (**ధృతిగృహీతయా బుద్ధ్యా**) ధైర్యంచేత దృఢపరచబడిన జ్ఞానంచేత. "**వికారహేతౌ సతివిక్రియన్తే యేషాం న చేతాంసి త ఏవ ధీరాః**" (వికారంపొందటానికి కారణం ఉన్నప్పుడు ఎవరి మనసులు వికారం పొందవో, వారు ధీరులు) అనే పద్ధతిలో వికారమనే చలించని బుద్ధితో అన్నమాట. ఈవిధంగా చలనంలేకుండా ఉండ టానికి కారణం వెనుక చెప్పిన వివేకమే. (**ఉపరమేత్**) బాహ్యవిషయాలని పొందటానికి మనసుతో చేసే ప్రయత్నాలని కూడా వదలివేయాలి అని భావం. (**ఆత్మసంస్థం మనః కృత్వా**) ఆత్మయందు అభినివేశంకలిగియుండేటట్లు మనసును చేసి.

**యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చలమస్థిరమ్।**
**తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్ ॥ 26**

**భా॥ చలస్వభావతయాఽఽత్మన్యస్థిరం మనః యతో యతో విషయ ప్రావణ్యహేతోః బహిః**

26.తా॥చం.॥ పూర్వోక్తమేవ దుర్గ్రహత్వద్యోతనాయావధానవిధానాయ చ ప్రపఞ్చయతి- *యతోయతః ఇతి। *చఞ్చలమ్ *అస్థిరమ్ ఇత్యనయోః పౌనరుక్త్యనిరాసయోక్తం-**చలస్వభావతయాఽఽత్మన్యస్థిర** మితి। సామాన్యవిశేషవిషయత్వాతపునరుక్తిః । *చఞ్చలమ్ ఇతి స్వభావాతిరిక్తహేతునివృత్తిపరం వా। యతోయతో నిశ్చరతి-యేనయేనేన్ద్రియద్వారేణ నిశ్చరతీత్యర్థః। యద్వా యంయం విషయమభి-ముఖీకృత్యేత్యర్థః। ప్రయోజనతయా వా హేతౌ పఞ్చమీ। తద్వ్యఞ్జనాయాహ-**విషయప్రావణ్యహేతో**రితి। విషయ-

ఇతరవిషయాలనుండి విరమించగా, విరమించగా, మనసు ఆత్మమీద అభినివేశాన్ని పొందుతుందని భావం. (**న కిఞ్చిదపి చిన్తయేత్**) ఆతరువాత ఆత్మతప్ప అనుకూల,ప్రతికూల, ఉదాసీనవిషయాల్లో దేన్నీ మనసుచేతకూడా లెక్కించకుండా ఉండవలెను. 24,25.

26. ప్రతిపదార్థం:-**చఞ్చలమ్** = ఒకచోటనుండకపోవుటయే స్వభావముగా గలది **అస్థిరమ్** = (ఆత్మవిషయములో)నిశ్చయముగాఅభినివేశము పొందనిదియు అగు **మనః** = మనస్సు, **యతః యతః** = ఏయే విషయములలో అభినివేశమునుపొందుటకు కారణముగా **నిశ్చరతి** = బయటికి పోవుచున్నదో **తతః తతః** = ఆయా విషయములనుండి **ఏతత్ నియమ్య** = ఈ మనసును ప్రయత్నముతో వెనకకు త్రిప్పి **ఆత్మని ఏవ** = ఆత్మయందే **వశం నయేత్** = (ఈ ఆత్మ వాటినన్నింటికంటె విశేషమైన సుఖమైనది అను అనుసంధానముచే) వశపరచుకొనవలెను.

వ్యా.- మనసును నియమించుట చాల కఠినముగనుక, అందుకు బాగుగా లక్ష్యముగా చేసికొని ప్రయత్నించవలెను అని చూపుటకై, ఇంతకు మునుపే చెప్పబడిన మనోనియమనప్రకారమును స్పష్టముగా ఈ శ్లోకములో వివరించబడుతున్నది. (**చంచలం అస్థిరం మనః**) ఒకచోటనుండకపోవుటయే స్వభావముగా గలిగియుండుటచే ఆత్మయందు స్థిరముగా అభినివేశము చెందని మనసు. "**చంచలమ్**" "**అస్థిరమ్**" అనే రెండు పదాలున్నా స్థిరముగా నుండకపోవుటనే చెప్పును గనుక, అందువలన వచ్చు పునరుక్తి అను దోషమును రెండువిధములుగా పరిహరించవచ్చును. (1) చంచలం అనే పదం సామాన్యముగా ఏ ఒక్క విషయములోను మనసు నిలువకపోవుటను తెలుపుచున్నది. అస్థిరం అన్న పదము వెనుక చెప్పినస్వభావము కారణముగా ఇక్కడ విశేషించి ఈ మనసు ఆత్మయందు స్థిరముగా అభినివేశమును పొందక నున్నది అని చూపుతున్నది. ఇట్లా మొదటి పదం సామాన్యవిషయంగాను, రెండవపదం విశేషవిషయంగాను ఉండటంచేత పునరుక్తిదోషం లేదు. ఈ పరిహారంలో "**చంచలస్వభావతయా**" అని భాష్యంలో సాదించటానికి "అన్ని విషయాల్లోనూ చంచలంగా ఉన్నందున" అని తాత్పర్యార్థం తీసుకోవాలి. (2) ఈ విధంగా కాకుండా, స్థిరంగా ఉండకపోవటమే స్వభావంగా గలది అని చంచలస్వభావశబ్దానికి శబ్దార్థాన్నే తీసికొని, రెండవ పరిహారం చెప్పబడుతున్నది. అంటే, "చంచలం అస్థిరం" అనే పదాలు అస్థిరతే స్వభావంగా గల మనసు, అదే కారణంగా ఆత్మమీద అభినివేశంలేకుండా ఉన్నది అనిచూపిస్తోంది అన్నమాట. ఈ విధంగా రెండుమార్గాల్లోనూ పునరుక్తి పరిహారం గమనీయం. (**యతో యతో నిశ్చరతి**) ఏయే విషయాల్లో అభినివేశంకారణంగా వాటిని అనుభవించ టానికి బయటికి వెళ్ళుతున్నదో. '**యతః**' అన్నప్పుడు పంచమీవిభక్త్యర్థంలో "**తసిల్**" ప్రత్యయం వచ్చింది. విషయాలు ప్రయోజనమై మనసు బాహ్యవిషయాలమీదికి వెళ్ళటానికి కారణమవటంచేత "**హేతౌ పంచమీ**" అనే వ్యాకరణప్రయోగాన్ని అనుసరించి పంచమీవిభక్తి ప్రయోగించబడింది. లేదా, "**తసిల్**"ప్రత్యయం ద్వితీయావిభక్తి

**నిశ్చరతి, తతస్తతో యత్నేన మనో నియమ్యాత్మన్యేవ అతిశయితసుఖభావనయా వశం నయేత్॥26॥**

**ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।**
**ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥ 27**

**భా॥ ప్రశాన్తమనసమ్–ఆత్మని నిశ్చలమనసమ్, తత ఏవ హేతోర్దగ్ధాశేషకల్మషమ్, తత**

సంబంధార్థమిత్యర్థః। విషయప్రావణ్యస్య హేతోరితి వా। సమ్భవన్తి హ్యతర్కితోపనతావిషయసన్నిధాన, తత్కీర్తనాదయో విషయప్రావణ్యహేతవః। సుఖభావనయా వశీకరణం శక్యమిత్యుచ్యతే- **అతిశయిత సుఖభావనయే**తి ॥ 26 ॥

27.తా॥చం॥ ఆత్మవశీకరణోపాయః ప్రాగుక్తః, అనన్తరం చ తదేవాహ- *ప్రశాన్తమనసమ్ ఇతి శ్లోకేన। తత్ర విప్రకీర్ణావస్థితానాం పదానామన్వయక్రమమర్థం చ దర్శయతి-**ప్రశాన్తమనస**మిత్యాదినా। *యోగినమ్, అకల్మషం, శాన్తరజసం, శాన్తమనసం, బ్రహ్మభూతమేనం ఇతి హేతుకార్యభావేనాన్వయక్రమః। స్వవిషయయోగస్య స్వకల్మషనివర్తకత్వం పఞ్చగవ్యప్రాశనాదేరివ పరసఙ్కల్పాయత్తమ్। **బ్రహ్మభూత**మితి

యొక్క అర్థంలో ఏయే విషయాలగురించి మనసు బయటికి వెళ్తోందో అని అర్థం చెప్పవచ్చు. ఇలా కాకుండా "ఏయే ఇంద్రియములద్వారా బయటికి ప్రసరిస్తున్నదో" అని అర్థం చెప్పవచ్చు. ఉత్తరార్థంలో "వాటినుండి వెనుకకు త్రిప్పి ఆత్మయందు అభినివేశంపొందవలెను" అని విషయప్రతికోటియైన ఆత్మయందు మగ్నము కావలెను అని విధించబడటంచేత "ఆయా విషయములనుండి వెనక్కి మళ్ళించటం" అని చెప్పిన ముందరి అర్థంలో స్వారస్యం అధికం. ఈ భావంతో ఈ అర్థాన్ని దృష్టిలో ఉంచుకొని, మూలంలో లేని "**విషయప్రావణ్యహేతోః**" అనే పదం భాష్యకారులచేత ప్రయోగించబడింది. విషయాల్లో అభినివేశంపొందటం అనే కారణంచేతనే అని శబ్దార్థం. విషయాలతోనున్న సంబంధంతో వాటిని అనుభవించటానికి అని తాత్పర్యార్థం. విషయాల్లో మగ్నమవటానికి కారణంగా ఆశించకుండా కలిగే విషయసన్నిధి, వాటిని గురించిన ప్రసంగం మొదలైనవి కారణంగా అనే అర్థం చెప్పవచ్చు. (**తతస్తతో నియమ్య ఏతత్**) ఆయా శబ్దాదివిషయాలనుండి మనసును వెనుకకు త్రిప్పి. (**ఆత్మన్యేవ వశం నయేత్**) ఆత్మవిషయంలోనే వశపరచవలెను. ఈవిధంగా వశం చెయ్యటం సాధ్యమా? అంటే, ఈ శబ్దాదివిషయాలకంటె, ఆత్మవిషయం చాలా సుఖమైనది అనే అనుసంధానం వలన మనస్సును ఆత్మవశం చెయ్యవచ్చునని భావం. 'ఏయే ఇంద్రియాలద్వారా మనస్సు బాహ్యవిషయాలమీదికి పోతుందో వాటినుండి వెనుకకు త్రిప్పి, ఆత్మమీద ఆశకలిగించవలెను' అని అర్థం చెప్పినప్పుడు మనసుని బయటివిషయాలమీదకి పోకుండా వెనుకకు మళ్ళించి లోపలి ప్రక్కకు పోవునట్లు చేయవలెను అనే అర్థం చెప్పబడుతున్నది. 26.

27.ప్రతిపదార్థం:–**ప్రశాన్తమనసం** = (వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు) ఆత్మవిషయంలో, **అకల్మషం** = (అది కారణముగా)పాపములులేనివాడును **శాన్తరజసం** = (అది కారణముగా)రజోగుణముతొలగినవాడును, **బ్రహ్మభూతం** = (అది కారణముగా)తన స్థితిని పొందినవాడును అగు **యోగినం** = ఆత్మయోగంలో అభినివేశంగల **ఏనం** = ఇతడిని **ఉత్తమం సుఖం** = శ్రేష్ఠతమమైన ఆత్మానుభవసుఖమును **ఉపైతి హి** = వచ్చి పొందుచున్నది గదా!

వ్యా:– ఆత్మకి మనసును వశపరచటానికి ఉపాయంగా వెనుకటి శ్లోకంలో చెప్పబడినదానిని ఈ శ్లోకంలో మరొకసారి వివరిస్తున్నాడు. అందులో "**ఆత్మన్యేవ వశం నయేత్**" (మనసును ఆత్మకు వశపరచవలెను) అని వెనకటి శ్లోకంలో చెప్పబడినదానిని "ప్రశాంతమనసం"అని ఈ శ్లోకంలో మొదట ప్రస్తావించి, దానికి పూర్వాపరా లయిన దశలను "**యోగినం**", "**శాన్తరజసం**", "**బ్రహ్మభూతం**", "**అకల్మషం**" అనే పదాలతో తెలిపి, ఇతడు పొందే ఫలాన్ని తెలుపుతున్నది ఈ శ్లోకం.కార్యం కారణానికి జ్ఞాపకహేతువుగా ఉంటుందని "**ప్రశాంతమనసం...తత ఏవ హేతోర్దగ్ధాశేషకల్మషం**" అని భాష్యంలో వ్రాయబడింది. ఇక తాత్పర్యచంద్రికలో చూపినవిధం హేతు

**ఏవ శాన్తరజసం-వినష్టరజోగుణమ్, తత ఏవ బ్రహ్మభూతం-స్వస్వరూపేణావస్థితమేనం యోగినం, ఆత్మస్వరూపానుభవరూపముత్తమం సుఖముపైతి; హీతి హేతౌ; ఉత్తమసుఖస్వరూపత్వాదాత్మస్వరూపస్యేత్యర్థః ॥ 27 ॥**

*ఏవం యుఞ్జన్ సదాత్మానం యోగీ విగతకల్మషః ।*
*సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యన్తం సుఖమశ్నుతే ॥* 28

దేహాత్మభ్రమాదిప్రయుక్తక్లేశాదిదశారూపాబ్రహ్మత్వవ్యవచ్ఛేదార్థం; తదాహ-**స్వరూపేణావస్థిత**మితి। అణోరపి హి జీవస్య *స చానన్త్యాయ కల్పతే (శ్వే.5.9) ఇతి శ్రుతేర్ధర్మతో బృహత్త్వమస్త్యేవ। ఉత్తమశబ్దేనవైషయికసుఖ-వ్యవచ్ఛేదో వివక్షిత ఇతి వ్యఞ్జనాయ-**స్వరూపానుభవ**మిత్యుక్తమ్। బ్రహ్మసంస్పర్శమ్(28) ఇతి హ్యానన్తరముచ్యతే। నిరతిశయత్వాద్దుఃఖసంభేదవిరహాద్వోత్తమత్వమ్। పూర్వశ్లోకోక్తమనోవశీకరణే వా, ఏతచ్ఛ్లోకోక్త-సుఖోపాగమేవా హేతుపరో హిశబ్ద ఇత్యాహ **హీతి హేతా**వితి। హేతుస్వరూపం విశదయతి-**ఉత్తమే**తి ॥27॥

(కారణము)కార్యముల క్రమంప్రకారం పదాలనువివరిస్తున్నాం. (**యోగినం**) ఆత్మసాక్షాత్కారయోగాన్ని అభ్యసించేవానిని. ఇది మొదటి మెట్టు. (**అకల్మషం**) పాపాలు లేనివాడిని. వెనకచెప్పినట్లు యోగాభ్యాసం చెయ్యగా చెయ్యగా ఇతడి పాపాలన్నీ దఫాలు దఫాలుగా తొలగుతున్నాయని భావం. తన ఆత్మని సాక్షాత్కరించుకొంటుండటంచేత తన పాపం ఎలా తొలగుతుంది? అంటే పరిశుద్ధమైన పంచగవ్యం త్రాగితే, భగవత్సంకల్పంచేత దోషం తొలగినట్లు, పరిశుద్ధమైన ఆత్మను దర్శించటమే అలవాటైనందునకూడా భగవత్సంకల్పంచేత తన దోషం తొలగటానికి ఆక్షేపం లేదు. (**శాన్తరజసం**) రజోగుణం తొలగినవాడిని. ఇక్కడ రజోగుణాన్ని చెప్పటం తమోగుణానికికూడా ఉపలక్షణం. అందుచేత రజస్తమోగుణాలు తొలగిపోయినవాడు ఇతడు అన్నమాట. వెనక చెప్పినట్లు పాపం తొలగగా, తొలగగా, పాపంకారణంగా ఇతడు మనసుని పట్టుకొనియున్న రజస్తమోగుణాలు నశిస్తున్నాయి అని భావం. (**ప్రశాన్తమనసం**) ఆత్మమీదనే స్థిరంగా మనసుగలవాడిని. వెనక చెప్పినట్లు రజస్తమస్సులు నశించగా, నశించగా, మనసు ఆత్మలో స్థిరంగాఉన్నదన్నమాట. (**బ్రహ్మభూతం**) జ్ఞానసంకోచమనే సాంసారికదశ తొలగి జ్ఞానవికాసమనే బ్రహ్మదశని పొందినవాడిని. ఇదివరకు చెప్పినట్లు మనసు ఆత్మకి వశమై వశమై క్రమంగా ఇతడి దేహాత్మభ్రమ, దానివల్ల కలిగే క్లేశం మొదలైన జ్ఞానసంకోచాలు తొలగి, ఇతడు జ్ఞానవికాసమనే స్వస్వరూపాన్ని పొందుతున్నాడు అని భావం.

"వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। భాగో జీవః స విజ్ఞేయః స చానన్త్యాయ కల్పతే"(శ్వే. 5.9) (ధాన్యపుములుకును నూరుభాగాలు చేసి అందులో ఒకభాగాన్ని మళ్ళీ నూరుభాగాలు చేస్తే ఎంతదుంటుందో, దానికంటె చిన్నగానున్నవాడు జీవుడు అని తెలియదగును) అతడే (ముక్తిదశలో జ్ఞానవికాసం పొంది) అంతటా ఉన్నవాడౌతాడు.) అని అణువైన జీవుడు ముక్తిదశలో ధర్మభూతజ్ఞానంచేత అంతటా వ్యాపించియుండటం అనే బృహత్వాన్ని పొందుతున్నాడు అని శ్రుతిలోనే చెప్పబడిందిగదా! కనుక ఆ దశలో ఆ జీవుడిని "బ్రహ్మభూతుడు" అనటంలో దోషం లేదు. (**ఏనం**) ఈవిధంగా స్వస్వరూపప్రాప్తిని పొందిన ఈ యోగిని. (**ఉత్తమం సుఖం ఉపైతి హి**) ఆత్మస్వరూపమే ఉత్తమసుఖరూపమైఉంటుంది గనుక శ్రేష్ఠశిరోభూతమైన ఆత్మస్వరూపానుభవసుఖాన్నే పొందుతాడు అనేవిషయాన్ని తరువాతి శ్లోకంలోనే "**బ్రహ్మసంస్పర్శం సుఖం అశ్నుతే**" అని చెప్పబడుతుంది. శబ్దాది విషయసుఖాలకంటె ఎన్నోరెట్లు శ్రేష్ఠమైనది గనుక, దుఃఖమిశ్రంకాదుగనుకనూ, ఇది ఉత్తమసుఖం అనబడుతున్నది. "**కుఱుకా నీళా ఇఱుతికూడా ఎన్రైయూ**ి। **శిఱుకా పెరుకా అళవిలిన్బమ్**- స్వరూపగతమైన సంకోచవికాసాలు లేక నాశమనేదికూడా లేక నిత్యంగనుక సర్వకాలాల్లోనూ సంకోచవికాసాలులేని స్వభావతః అపరిచ్ఛిన్నమైన ఆత్మానందం"(తి.వా.మొ. 6-9-10) అని ఆ ాళ్వారుకూడా ఈ సుఖాన్ని అపరిచ్ఛిన్నమైనదని ప్రసాదించేరుగదా! (హి) అనే పదం హేత్వర్థంగలది. వెనకటి శ్లోకంలో చెప్పబడిన మనోవశీకరణానికో, ఈ శ్లోకంలో చెప్పబడిన ఉత్తమసుఖప్రాప్తికో ఆత్మస్వరూపం సుఖరూపమైనదిగనుక మనస్సుని వశీకరించుకొనటం సులభంగదా! ఆత్మానుభవంద్వారా శ్రేష్ఠమైనసుఖాన్ని పొందుతున్నాడు అనిన్నీ స్పష్టమౌతోంది. 27.

**భా॥ ఏవముక్తప్రకారేణాత్మానం యుఞ్జన్ తేనైవ విగతప్రాచీనసమస్తకల్మషో బ్రహ్మసంస్పర్శం- బ్రహ్మానుభవరూపం సుఖమత్యన్తమపరిమితం సుఖేన- అనాయాసేన సదాశ్నుతే ॥ 28 ॥**

**భా॥ అథ యోగవిపాకదశా చతుష్ప్రకారోచ్యతే-**

***సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని।***
***ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ॥ 29***

28.తా॥ చం॥. ఏవం యోగప్రభావాదావిర్భవతస్సుఖస్యాత్మానుభవరూపత్వం సాక్షాత్కారాత్పశ్చా-న్నిరతిశయత్వమనివర్తనీయత్వమనాయాససాధ్యత్వం చోచ్యతే- *ఏవం యుఞ్జన్నితి। ఏవం శబ్దేన యోగీ యుఞ్జీత ఇత్యారభ్యోక్తః ప్రకారః పరామృశ్యత ఇత్యభిప్రాయేణ- **ఉక్తప్రకారేణే**త్యుక్తమ్। సంస్పర్శశబ్దోఽనుభవ-లక్షకః, బుద్ధ్యా సహాసమ్బన్ధపరో వేత్యభిప్రాయేణ-**బ్రహ్మానుభవరూప**మిత్యుక్తమ్। ఏవం యుఞ్జన్ ఇత్యనేనైవ సర్వస్యోక్తత్వాత్తత్ర చ నియతకాలే సదాశబ్దాన్వయాయోగాత్సుఖస్య చావినాశిత్వవచనస్యాపేక్షితత్వాత్సదా-ఽశ్నుత ఇత్యన్వయః। తతశ్చాత్యన్తశబ్దోఽపి సావధికత్వరూపాన్తవృత్తిద్వారా నిరతిశయత్వపర ఇత్యభిప్రాయేణ-**అపరిమిత**మిత్యుక్తమ్। *సుఖేన సుఖమశ్నుతే ఇతి సుఖసాధనసుఖాన్తరాభావాత్సుఖేనేత్యనాయాసత్వం వివక్షితమ్॥ 28 ॥

29॥తా.చం॥ ఏవం యోగాభ్యాసవిధిః ప్రపఞ్చితః *ఆత్మలాభసుఖం యావత్తావద్ధ్యానముదాహృతం

28. ప్రతిపదార్థం:-**ఏవం** = వెనుక చెప్పినవిధముగా, ***ఆత్మానం యుఞ్జన్*** = ఆత్మయందు అభినివేశముతోనున్నవాడై ***విగతకల్మషః*** = (అందుచేత)పాపము తొలగినవాడును అగు ***యోగీ*** = ఆత్మసాక్షాత్కార నిష్ఠుడు ***బ్రహ్మసంస్పర్శం*** = ఆత్మానుభవరూపమైన ***అత్యన్తం సుఖం*** = అపరిమితమైన సుఖమును ***సుఖేన*** = సులభముగా ***సదా*** = ఎల్లప్పుడును ***అశ్నుతే*** = పొందుచున్నాడు.

వ్యా:- వెనుక చెప్పినట్లు యోగప్రభావంచేత కలిగే సుఖం ఆత్మానుభవరూపమైనది అనిన్నీ, ఆత్మ-సాక్షాత్కారానికి తరువాత అపరిమితమైనదౌతుందనీ ఆ సుఖం నాశంలేనిదనిన్నీ, అది సులభంగా పొందబడేదనిన్నీ ఈ శ్లోకంలో తెలుపబడుతున్నది. (**ఏవం**) "**యోగీ యుఞ్జీత**"(10) అని ఆరంభించి చెప్పబడినపద్ధతిలో. (**ఆత్మానం యుఞ్జన్**) ఆత్మమీద అభినివేశంపొందినవాడు. (**విగతకల్మషః యోగీ**) ఆ ఆత్మయోగంచేత అనాదిగానున్న పాపమంతా తొలగిపోయిన ఆత్మసాక్షాత్కారనిష్ఠుడు. (**బ్రహ్మసంస్పర్శం**) ఆత్మానుభవరూపమైన సంబంధాన్ని చెప్పే సంస్పర్శశబ్దం లక్షణావృత్తిచేత అనుభవాన్ని చెప్పుతున్నది. లేక, జ్ఞానంతో సంబంధాన్ని చూపడంతో అనుభవాన్ని ప్రత్యక్షంగా చూపుతున్నదనికూడా చెప్పవచ్చు. (**అత్యన్తం సుఖమ్**) అనన్తమైన సుఖమును. **అన్తం** అనే హద్దుని అతిక్రమించినది **అత్యన్తమ్**. అపరిమితమైనదైనా, ఒకప్పటికి పూర్తి అయిపోతుందా? అంటే (**సదా అశ్నుతే**) ఎప్పుడూ అనుభవిస్తూనే ఉంటాడు. ఈ సుఖం అపరిమితమైనదిగానూ, నాశంలేనిదిగానూ ఉన్నదని భావం. "**కుఱుకా నీళా ఇఱుతికూడా ఎన్నైయూ౦ శిఱుకా పెరుకా అళవిలిన్బమ్** - స్వరూపగతమైన సంకోచ వికాసాలు లేక నాశమనేదికూడా లేక నిత్యంగనుక సర్వకాలాల్లోనూ సంకోచవికాసాలులేని స్వభావతః అపరిచ్ఛిన్నమైన ఆత్మానందం"(తి.వా.మొ.6-9-10) అన్నారు ఆ ళ్వారుకూడా. "**ఏవం యుఞ్జన్**" అని వెనుకటి శ్లోకాల్లో చెప్పినట్లు నిర్దేశించబడిన సమయాల్లోనే ఇతడు యోగాభ్యాసం చేస్తున్నాడు అని చూపబడినందున, "సదా యుఞ్జన్" (ఎప్పుడూ యోగాభ్యాసం చేస్తూన్న) అని అన్వయించటం వ్యతిరేకిస్తుంది. అంతేకాక, ఈ సుఖం నాశం లేనిది అని చూపబడవలసిన ఆవశ్యకతకూడా ఉంటుంది. కనుక, శ్లోకపూర్వార్ధంలో ఉన్న '**సదా**' అనే శబ్దాన్ని ఉత్తరార్ధానికి తీసుకొనివచ్చి "**సదా అశ్నుతే**" (ఎల్లప్పుడూ అనుభవిస్తూంటాడు) అని కలిపి అర్థం చెప్పబడుతున్నది. (**సుఖేన అశ్నుతే**) సులభంగా పొందుతున్నాడు. ఆత్మసుఖానికి సాధనంగా మరోసుఖం లేదుగనుక, "**సుఖేన సుఖం అశ్నుతే**" అన్నదానికి "ఒకసుఖంవలన మరొక సుఖాన్ని పొందుతున్నాడు." అని అర్థం చెప్పబడుతున్నది. ఈవిధంగా, ఇంతవరకూ "**యోగాభ్యాసవిధిః**"(గీ.సం.10) అని యామునులచేత

**భా॥ స్వాత్మనః పరేషాం చ భూతానాం ప్రకృతివియుక్త(ऽऽత్మ)స్వరూపాణాం జ్ఞానైకాకారతయా సామ్యాద్వైషమ్యస్య చ ప్రకృతిగతత్వాద్యోగయక్తాత్మా ప్రకృతివియుక్తేష్వాత్మసు సర్వత్ర జ్ఞానైకాకారతయా సమదర్శనః, సర్వభూతస్థం స్వాత్మానం సర్వభూతాని చ స్వాత్మనీక్షతే-సర్వభూతసమానాకారం స్వాత్మానం స్వాత్మసమానాకారాణి చ సర్వభూతాని పశ్యతీత్యర్థః। ఏకస్మిన్నాత్మని దృష్టే సర్వస్యాత్మవస్తున**

---

ఇత్యాద్యుక్తఫలపర్యన్తత్వం చోక్తమ్; అథ చతుర్ధా యోగీ ప్రతిపాద్యత ఇతి చతుర్ణాం శ్లోకానామర్థమాహ-**అథేతి**। సమదర్శిత్వరూపయోగవిపాకస్య పర్వక్రమేణ తారతమ్యాచ్చతుష్ప్రకారత్వమ్। అత్ర ప్రథమదశోచ్యతే-*సర్వభూతస్థమితి శ్లోకేన। సమదర్శనత్వోపపత్తయే స్వరూపతస్సామ్యం ప్రకారవైషమ్యస్య చౌపాధికత్వం దర్శయతి-**స్వాత్మన** ఇత్యాదినా **గతత్వా**దిత్యన్తేన। భూతశబ్దోऽత్రాచిద్విశిష్టచేతనవాచకోऽపి *సత్యం భూతహితం ప్రోక్తమ్(యో.యా; వ్యా) ఇత్యాదిష్వివ చేతనాంశపరః। **యోగయుక్తాత్మా**-యోగవినియుక్తమనాః, యద్వా యోగసమధిగతాత్మస్వరూప ఇత్యర్థః। యోగయుక్తాత్మత్వం సమదర్శనత్వే హేతుః। సమదర్శనత్వస్యైవ ప్రతియోగివిశేషనిర్దేశేన ప్రపఞ్చనం **సర్వభూతస్థమ్** ఇత్యాది। ఆత్మశబ్దస్యాత్రాత్మసామాన్యవిషయత్వపరమాత్మ-విషయత్వవ్యావర్తనేన స్వపర్యాయత్వద్యోతనాయ-**స్వాత్మ**శబ్దః। నన్వన్యోన్యాధారాధేయభావః కథముపపద్యతే? కథం చాణోః స్వాత్మనస్సర్వభూతస్థత్వమ్? విప్రకీర్ణదేశావస్థితానాం చ సర్వభూతానాం కథమేకదేశస్థితో

---

చూపబడిన యోగాభ్యాసవిధి తెలుపబడింది. 28.

29.ప్రతిపదార్థం:-**యోగయుక్తాత్మా** = యోగాభ్యాసంలో అభినివేశంతోనున్న మనసు గలవాడు **సర్వత్ర** = (ప్రకృతిసంబంధములేని)అన్ని ఆత్మలయందును **సమదర్శనః** = (జ్ఞానానందాదులనే స్వరూపముగా గలవి అను) సామ్యదశను దర్శించుచున్న **సర్వభూతస్థం ఆత్మానం** = అందరు జీవులతో సమానస్వరూపముగలవానిగా తననుకూడ, **ఆత్మని చ సర్వభూతాని** = తనతో సమానమైన స్వరూపమును గలవిగా ఇతరసర్వాత్మలను **ఈక్షతే** = చూచుచున్నాడు.

వ్యా.- ఈ విధంగా యోగాభ్యాసవిధిని, "**ఆత్మలాభసుఖం యావత్ తావత్ ధ్యానముదాహృతమ్**" (ఆత్మని పొంది సుఖాన్నిపొందేంతవరకు ఆత్మప్రాప్తికాముడు (ఆత్మను)ధ్యానించవలెను) అని చెప్పినట్లు ఆ యోగాభ్యాసం ఆత్మని పొంది సుఖాన్ని పొందేంతవరకు చేయదగినది అనేవిషయాన్ని చెప్పిన తరువాత, "**యోగీ చతుర్ధా**" (గీ.సం.10) అని యామునులచే చూపబడిన నాలుగువిధాలైన యోగులను ఇకవచ్చే నాలుగు శ్లోకములతో చెప్పబడుచున్నది. ఆ నాలుగువిధములైనవారెవరు అంటే- (1) జ్ఞానానందస్వరూపంగల ఆత్మలన్నింటినీ సమమైనవిగా చూసేవారు. (2) ముక్తిదశలో అపహతపాప్మత్వాది అష్టగుణములు గలది ఆత్మగనుక ఈశ్వరుడిని, తమను సమమని చూసేవారు (3) ప్రాకృతభేదాలు తొలగినతరువాత వికసించిన జ్ఞానంగలది ఆత్మ అని, పరమాత్మకు అపృథక్సిద్ధవిశేషణంగా ఉంటుంది ఆత్మ అని, ఇతరాత్మలతో తమకున్నసామ్యాన్ని దర్శించేవారు. (4) కర్మకారణంగా వచ్చిన భార్యాబిడ్డలతో సంబంధంలేకపోవటం అనే సకలాత్మసామ్యతను దర్శించేవారు. ఈ విధంగా మున్ముందు పక్వతని పొందిన సామ్యదర్శనంగల ఈ నలుగురిలో మొదటివర్గానికి చెందినవారిని గురించి ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. (**యోగయుక్తాత్మా**) యోగంలో అభినివేశంతోఉన్న మనసుగలవాడు. ఆత్మశబ్దం మనసుని చెప్పుతున్నది. లేదా, ఆత్మస్వరూపాన్నే చెప్పేదై, యోగసమాధిదశలో ఉండే ఆత్మస్వరూపం గలవాడు అని అంటున్నదనికూడ చెప్పవచ్చును. ఈవిధంగా సమాధిదశలో ఆత్మను సాక్షాత్కరించుకొనినందువలన కలిగే ప్రయోజనాన్ని చెప్తున్నది- (**సర్వత్ర సమదర్శనః**) అని. అంటే ప్రకృతిసంబంధం లేనిదశలో అన్ని ఆత్మలు సమమనే దృష్టి గలవాడన్నమాట. తన ఆత్మ, ఇతరజీవాత్మలు ప్రకృతిసంబంధంలేనిదశలో ఒకేరకమైన జ్ఞానం ఒక్కదాన్నే స్వరూపంగా గలదని, అందుచేత అన్ని ఆత్మలూ సమానమైనవనీన్నీ, భేదాలన్నీ కర్మకారణంగా వారివారికి కలిగే ప్రకృతికార్యమైన శరీరాన్నిబట్టివచ్చినవే అనిన్నీ దర్శించటంచేత, ఇతడు అన్ని ఆత్మలనూ సమమైనవిగానే దర్శిస్తున్నవాడు అని భావం. ఇక దీనినే శ్లోకం మిగతా భాగం వివరిస్తున్నది. (**సర్వభూతస్థం**

**స్తత్సామ్యాత్సర్వమాత్మవస్తు దృష్టం భవతీత్యర్థః। సర్వత్ర సమదర్శనః ఇతి వచనాత్, యోऽయం యోగ స్త్వయా ప్రోక్తస్సామ్యేన(33) ఇత్యనుభాషణాచ్చ, నిర్దోషం హి సమం బ్రహ్మ(5.19) ఇతి వచనాచ్చ॥29॥**

స్వాత్మని స్థితిః? అతోऽయమాత్మశబ్దః పరమాత్మవిషయస్స్యాదితి; తత్రాహ-**సర్వభూతసమానాకార**మితి। నన్వసౌ స్వాత్మమాత్రానుసన్ధానరూపే యోగే ప్రవృత్తః కథం స్వగతసామ్యప్రతియోగితయా స్వప్రతియోగిక-సామ్యాశ్రయతయా చ స్వవ్యతిరిక్తాత్మవర్గమీక్షతేత్యత్రాహ-ఏకస్మిన్నితి। ఏకజాతీయేషు పదార్థేషు ఏకవ్యక్తిదర్శనే నైవ స్థాలీపులాకన్యాయాత్తజ్జాతీయం సర్వమపి తథాత్వేనానుసంహితం భవతి హీతి భావః। *సర్వభూతస్థ మిత్యాదేః సామ్యమేవ వివక్షితమితి దర్శయితుం ఏతద్గ్రన్థైకదేశం పూర్వోత్తరప్రకరణగ్రన్థం చోదాహరతి-**సర్వత్రే**తి। అయమభిప్రాయః- సర్వత్రసమదర్శనః ఇతి సర్వేషామాత్మనాం పరస్పరసామ్యదర్శనముచ్యతే; తదేవ *సర్వభూతస్థమితి ప్రపఞ్చ్యతే। అత ఏవ చ బాహ్యభూతేష్వాత్మతత్త్వస్య తస్మింశ్చ తేషాం స్థితిదర్శన-మిహాऽసఙ్గతమ్। న చేదం పరమాత్మయోగప్రకరణమ్; యేన తథావిధపరమాత్మానుసంధానముపదిశ్యేత। న చ జీవాత్మయోగోపయుక్తం పరమాత్మధ్యానమిదముచ్యతే, సమాధిదశాభేదవిషయత్వాత్। న చ జీవానాం పరమాత్మనశ్చ సామ్యమిహోచ్యతే, తస్యాపి *యో మామితి విశేషనిర్దేశయుక్తే శ్లోకద్వయే

**ఆత్మానం**) అన్ని ఆత్మలలో తానుఉన్నట్లుగను, (**సర్వభూతాని చ ఆత్మని ఈక్షతే**) అన్ని భూతాలు తనలో ఉన్నట్లు దర్శిస్తున్నాడు, అన్ని ఆత్మలూ, జ్ఞానం ఒక్కదాన్నే స్వరూపంగా గలవిగనుక తనని చూడగానే తనవంటివే అవన్నీకూడా అనిన్నీ, వారివంటివాడిగానే తానున్నాడని దర్శిస్తున్నాడని భావం. సామాన్యంగా, అచేతనశరీరంతో నున్న చేతనులని చెప్పే భూతశబ్దం "**సత్యం భూతహితం ప్రోక్తమ్**" (ఆత్మకి ఏది హితమో అదే సత్యమగును) ఇత్యాదులవలె, ఇక్కడ చేతనాంశాన్ని మాత్రం చెప్పుతున్నది. వెనుక చెప్పినట్లు భావం చెప్పకుండా, "సర్వభూతస్థం" అని ఆరంభమయే భాగానికి శబ్దార్థంమాత్రమే తీసికొంటే, అందులో చాలా కుదరనివి వస్తాయి. అవి ఏవంటే (1) తన ఆత్మలో అన్ని భూతాలూ ఉండటం, వాటిలో తాను ఉండటం పరస్పరవిరుద్ధతని చూపుతుండటంచేత కుదరదు. (2) అణువైన తన ఆత్మ అన్ని జీవాత్మలలోఉండటం అసలే కుదరదు. (3) ఎన్నెన్నో దేశాల్లోనుండే కొన్ని వేలజీవులు ఒకచోటనుండటం తన ఆత్మలో ఉండటం అసలే కుదరదు. దీనికోసమని ఇక్కడున్న ఆత్మశబ్దాన్ని పరమాత్మపరంగా చెప్పవచ్చుగదా! అని అనుకుంటే పరమాత్మ సర్వాధారుడిగా, సర్వవ్యాపిగా నున్నవాడు అనేవిషయాన్ని తెలుపటానికి ఉన్న ప్రకరణంకాదు గనుక ఆ అర్థం ఇక్కడ కుదరదు. కనుక, అన్ని జీవాత్మలతో సమానమైన ఆకారం గలవాడని తన ఆత్మని, తన ఆత్మతోబాటు సమానమైన ఆకారంగలవారుగా, అందరు జీవులనీ చూస్తున్నాడు, అనియే అర్థం చెప్పుకోవాలి. దీనిమీద మరొక ప్రశ్నవస్తోంది. అదేమనగా– ఇతడు తన ఆత్మని మాత్రము అనుసంధించటమనే యోగంలో మునిగియున్నవాడు. అటువంటివాడు తనతో సామ్యతగల వాటినిగా, తనవద్దనున్న సామ్యతకి ప్రతియోగిగా యున్నవాటినిగా మిగతా ఆత్మలని ఎలా చూడగలడు? అన్నదే ఆ ప్రశ్న. దీనికి సమాధానం –స్థాలీపులాకన్యాయంచేత ఒక మెతుకుని పట్టిచూస్తే ఆ కుండలో ఉడుకుతున్న మిగతా మెతుకులపాకాన్ని చూసినట్లే ఒక పోకలోనున్న ఒక ఉసిరికాయని చూస్తే పోకలోనున్న మిగతావన్నీ కూడా ఉసిరికాయలేనని తెలిసినట్లే, తన ఆత్మ అనే ఒక ఆత్మని దర్శించినప్పుడు మిగతా ఆత్మలని చూసినట్లేగదా అనే సమాధానం. "**సర్వభూతస్థం**" అనే సమాసంతో సకలాత్మసామ్యమే చెప్పబడుతున్నది అని నిర్బంధంగా చెప్పటానికి కారణమేమిటి? అంటే, ఈ శ్లోకం చివరన"**సర్వత్ర సమదర్శనః**" అని సామ్యమే చెప్పబడుతున్నది గనుకను, తరువాతి 33వ శ్లోకంలో అర్జునుడు దీనినిగురించి అనువదిస్తున్నపుడు "**యోऽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన**" అని సామ్యయోగమనే చెప్పటంచేతనూ, "**నిర్దోషంహి సమం బ్రహ్మ**"(5-19) మొదలైన పూర్వగీతాప్రకరణాల్లోకూడా ఆత్మసామ్యమే బలపరచబడటంచేతనూ, ఇక్కడకూడా ఆత్మసామ్యమే సర్వత్రసమదర్శనః అని చెప్పబడి మిగిలిన శ్లోకభాగంచేత దృఢపరచబడుతున్నదని గ్రహించటమే తగినది. మరే విధంగా తీసుకున్నా, కుదరకపోవటమే వస్తుంది. ఎలా అంటే – బాహ్యంగానున్న పంచభూతాలలోనూ తన ఆత్మని, ఆ పంచభూతాలనీ తన ఆత్మలోనూ దర్శించటంగా గ్రహించటం– తరువాత (**సర్వత్ర సమదర్శనః**) అని అన్నింటికంటే, సామ్యాన్నే

**యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి।**
**తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి॥ 30**

**భా॥ తతోఽపి విపాకదశాపన్నో మమ సాధర్మ్యముపాగతః, నిరఞ్జనః పరమం సామ్యముపైతి (ముం.3-1-3) ఇత్యుచ్యమానం సర్వస్యాత్మవస్తునో విధూతపుణ్యపాపస్య స్వరూపేణావస్థితస్య**

---

ప్రతిపాదయితుముచితత్వాత్; అస్య పరమాత్మవిషయత్వే *యో మామ్ ఇతి శ్లోకద్వయేన మాత్రయా పౌనరుక్త్యం చ స్యాత్। *యోఽయం యోగః ఇత్యేతదనువాదే చ సామ్యమాత్రమేవోచ్యతే, న తు పరస్పరాధారాధేయభావః। ప్రాగపి విద్యావినయ(5.18) ఇత్యాదౌ సామ్యమాత్రమేవోక్తమ్। అతోఽత్ర జీవానాం పరస్పరసామ్యమేవ వివక్షితమితి ॥ 29 ॥

30.తా॥చం॥ ఏవం దేవమనుష్యాదిప్రకృతిపరిణామవిశేషరూపభేదనిరసనేన జ్ఞానద్రవ్యతయైకరూపత్వానుసన్ధానముక్తమ్। అథ తస్యైవ దేవాదిభేదహేతుభూతపుణ్యపాపతారతమ్యవిధూననేన పరమాత్మనా పరమసామ్యానుసన్ధానముచ్యతే-*యో మామ్ ఇతి। అస్యాపి శ్లోకస్య సామ్యవిషయత్వే హేతుః ప్రాగేవోక్తః। **తతోఽపి విపాకదశాపన్నః**- ప్రథమదశాతోఽధికాం విపాకదశాం ప్రాప్త ఇత్యర్థః। జీవాత్మనాం పరమాత్మనశ్చ సాధర్మ్యం వక్ష్యమాణం స్మారయతి-**మమ సాధర్మ్య**మితి। **ఉపాగతః** బుద్ధ్యా ప్రాప్త ఇత్యర్థః। నహ్యసావిదానీం

---

దర్శించుతున్నట్లుగను చెప్పటంతో కుదరదు. ఇది పరమాత్మయోగప్రకరణంకాదు గనుకను, సమస్తజీవరాశులనీ పరమాత్మలోనూ, అన్ని జీవరాశులలోనూ పరమాత్మనీ దర్శించటం అని చెప్పటమూ కుదరదు. జీవాత్మ-యోగానికి ఉపయోగియైన పరమాత్మధ్యానాన్ని ఇక్కడ చెప్పుతున్నట్లు చెప్పవచ్చుకదా! అంటే, జీవాత్మయోగసమాధిని చెప్పేదని స్పష్టంగా తెలుస్తూండటంచేత అదీ కుదరదు. జీవులకీ, పరమాత్మకీ సామ్యాన్ని ఇక్కడ చెప్పుతున్నట్లు చెప్పవచ్చునే అంటే, "**యో మాం**" అని మాం అనే శబ్దంచేతనే తనని నేరుగా ఎత్తుకొనే రెండు శ్లోకాల్లోనూ ఆ సామ్యాన్ని చెప్తున్నట్టు గ్రహించటం ఉచితమేతప్ప, అస్మచ్ఛబ్దంలేని ఈ శ్లోకంలో దాన్ని తీసుకొనటం ఉచితంకాదు. ఆవిధంగా చెప్తున్నట్లు తీసుకొంటే, తరువాతి రెండు శ్లోకాలతో కొంతమట్టుకు పునరుక్తి వస్తుంది. అంతేకాక, తరువాత అర్జునుడు దీన్ని అనువదిస్తూన్నప్పుడు ఒకదానికొకటి ఆధారాధేయాలుగా ఉండటాన్ని చెప్పకుండా, "**యోఽయం యోగః....సామ్యేన**" అని సామ్యాన్నే చెప్పటంచేతనూ, వెనుకటి ప్రకరణంలో కూడా, "**పణ్డితాః సమదర్శినః**"(5-18), "**నిర్దోషం హి సమమ్**"(5-19) మొదలైన శ్లోకాల్లో ఆత్మసామ్యాన్నే పలుసారులు దృఢపరచటంచేతనూ జీవులకి పరస్పరసామ్యమే ఇక్కడ చెప్పబడుతున్నట్లు గ్రహించవలెను. 29

30. ప్రతిపదార్థం:-**యః** = ఎవడు, **మాం** = నన్ను **సర్వత్ర పశ్యతి** = అన్ని ఆత్మవస్తువులలో (నా లక్షణములను) చూచునో **సర్వం చ** = అన్ని ఆత్మలను **మయి** = నాయందు **పశ్యతి** = ( ఆ ఆత్మల లక్షణములను) చూచునో, **తస్య** = అతడికి **అహం** = నేను **న ప్రణశ్యామి** = కనబడకుండపోవుట లేదు. **సః చ** = అతడుకూడ **మే** = నాకు **న ప్రణశ్యతి** = కనబడకపోవుట లేదు.

వ్యా.-ప్రకృతిపరిణామమైన దేవ, మనుష్యాది రూపభేదాలు లేని స్వరూపంలో అన్ని ఆత్మలూ జ్ఞానస్వరూపాలుగా ఉన్న సామ్యం వెనకటి శ్లోకంలో చెప్పబడింది. ఇక ఈ రూపభేదాలకి కారణమైన పుణ్యపాపాలు నశించినతరువాత ముక్తిదశలో "**అపహతపాప్మా విజరో విమృత్యుః విశోకః విజిఘత్సః అపిపాసః సత్యకామః సత్యసఙ్కల్పః**" ((1) పాపములేనివాడు, (2) ముసలితనము లేనివాడు (3) మరణము లేనివాడు,(4) శోకము లేనివాడు, (5) ఆకలి లేనివాడు, (6) దప్పికలేనివాడు, (7) వ్యర్థముకాని గుణములను గలవాడు, (8) వ్యర్థముకాని సంకల్పము గలవాడు) అని శ్రుతిలో పరమసామ్యాన్ని పొందే జీవుడికి ఉంటాయని చెప్పబడిన అష్టగుణాలను కలిగియుండటం అనే దానితో సర్వేశ్వరుడినీ తమనూ సమమైనవిగా చూడటమనే రెండవ దశని ఈ శ్లోకం చెప్పుతున్నది. జీవులు తమకున్న సామ్యాన్ని మనసుతో అనుసంధించటం తప్ప ముక్తిదశలో పరమాత్మతో కలిగే పరమసామ్యాన్ని మనసుచేత అనుసంధించటం విశేషమైనదిగనుక ఈ శ్లోకంలో చెప్పే దశ వెనకటి శ్లోకంలో

**మత్సామ్యం పశ్యన్ యస్సర్వత్రాత్మ వస్తుని మాం పశ్యతి, సర్వమాత్మవస్తు చ మయి పశ్యతి, అన్యోన్య-సామ్యాదన్యతరదర్శనేన అన్యతరదపీదృశమితి పశ్యతి; తస్య స్వాత్మస్వరూపం పశ్యతోఽహం తత్సామ్యాన్న**

ముక్తః। పుణ్యపాపవిధూననేన సామ్యప్రతిపాదనాయ *నిరఞ్జనః ఇతి శ్రుతిరుపాత్తా। *తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి (ము.3-1-3) ఇతి హి సా; యో మాం పశ్యతీత్యనువాదః తత్సిద్ధౌ హి భవతి; సా కుత ఇతి శఙ్కాయాం సామ్యం తావదుపాత్తశ్రుత్యాదిసిద్ధమ్। తదనుసన్ధానం చ విహితమ్; తతశ్చ తదనువాదోఽప్యుపపన్న ఇతి జ్ఞాపనాయ **మత్సామ్యం పశ్యన్ యస్సర్వత్రాత్మవస్తుని మాం పశ్యతీ**త్యవాన్తరవచనవ్యక్తిభేదో దర్శితః। పరమాత్మనః సర్వవ్యాపితయా సర్వేషాం పరమాత్మనిష్ఠతయా చ ప్రతీతిర్హ్యత్ర స్వరసతో జాయతే; తచ్చాత్ర ప్రకరణాదివశాదనుచితమ్। తతశ్చ సామ్యదర్శనమేవ వివక్షితమితి వాచ్యమ్; తదప్యయుక్తమ్, స్వాత్మానుసన్ధానస్వరూపయోగవిపాకే పరమాత్మనోఽన్యేషాం చ స్ఫురణాభావాదితి పూర్వవచ్ఛఙ్కాయామాహ-**అన్యోన్యే**తి। **అన్యతరదర్శనేనాన్యతరదపీ**తి-ఏకవ్యక్తిదర్శనేన వ్యక్త్యన్తరమపీత్యర్థః। *తస్యాహమిత్యాదౌ న తావత్ప్రధ్వంసనిషేధః క్రియతే, నిత్యతయా బహుప్రమాణప్రతిపాదితయోర్జీవేశ్వరయోరిదానీమనిత్యత్వశఙ్కాభావాత్, తస్య *న ప్రణశ్యామీత్యాదిపరస్పరప్రతియోగినిర్దేశానుపపత్తేశ్చ । న హి కిఞ్చిదపి వస్తు కిఞ్చిత్ప్రత్యనష్టం కిఞ్చిత్ప్రతి చ నష్టం భవతి। అతోఽసావదర్శనవిషయ ఏవాత్ర నాశశబ్దః।

చెప్పబడినవాడికంటే పక్వతకలిగినవాడికే కలుగుతుంది. పుణ్యపాపాలు తొలగినతరువాత, గుణాష్టకావిర్భావం అనే పరమసామ్యం కలుగుతున్నది అని "తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి" (ముం.3-1-3) (అప్పుడు ఉపాసకుడు పుణ్యపాపములను వదలి, దోషములేనివాడై, గొప్పదైన(అంతకుమించిన గొప్పదనము లేని)సామ్యమును పొందుచున్నాడు) అని శ్రుతిలో చెప్పబడింది. ఇది ఈ ప్రకరణంలో చెప్పబడే కైవల్యంపొందేవాడికీ, ఇక ముందు చెప్పబోయే పరమాత్మను పొందేవాడికీ సమం అని ఈ శ్లోకంనుండి తెలుస్తున్నది. (యో మాం సర్వత్ర పశ్యతి) ఎవడు ఈవిధంగా పుణ్యపాపాలన్నీ తొలగిపోయినతరువాత నాతో ముక్తిదశలో పరమసామ్యతని పొందటంతో నన్ను అన్ని ఆత్మలలోనూ చూస్తాడో, (సర్వం చ మయి పశ్యతి) అన్ని ఆత్మలనీ నాలో (వారి లక్షణాలనిబట్టి) చూస్తాడో; ఇక్కడకూడా పరమాత్మ సర్వాధారుడుగను, సర్వవ్యాపిగానూ ఉన్నవాడు అనేవిషయాన్ని తెలుపటానికి ఈ ప్రకరణం ఏర్పడలేదు గనుకనూ, ముందువెనుకల ప్రకరణాల్లో "సమదర్శనః" "సామ్యేన యోగః" అని సామ్యమే దృఢపరచబడటం చేతనూ, పరమాత్మయొక్క సర్వాధారత్వాదులను అనుసంధించుకొనటంగా తీసుకొనకుండా, సామ్యాన్ని అనుసంధించుకొనేదిగా అర్థం చెప్పుకోవాలి. తన ఆత్మని మాత్రం అనుసంధించే యోగంలో మగ్నమైన ఇతడికి సామ్యతతో మిగతా జీవాత్మస్వరూపాలుకూడా దర్శించటం అయింది అని వెనకటి శ్లోకంలో చెప్పినపద్ధతిలో రాబోయే సామ్యతని అనుసంధించటంతో పరమాత్మస్వరూపం కూడా కనబడినట్లైనదని ఇక్కడ చెప్పటంలో దోషం లేదు. "పరమం సామ్యముపైతి" అని శ్రుతిలో ఈ సామ్యానుసంధానం విధించబడినదే. అదే ఇక్కడ "యో మాం పశ్యతి" అని అనువదించబడుతున్నది అని గమనించదగును. ఈ విధంగా, "పరమాత్మతో ఇతర జీవులు ముక్తిదశలో పరమసామ్యాన్ని పొందుతున్నందున తన ఆత్మని దర్శించినవాడికి పరమాత్మ, ఇతర జీవులు కనబడేవారుగనే ఉంటారు" అని శ్లోకంతాలూకు పూర్వార్ధం నుంచి అర్థం స్పష్టమౌతోంది. ఇక అన్వయంతో చెప్పబడిన దీన్నే వ్యతిరేకపద్ధతిలో దృఢపరుస్తున్నది శ్లోకపు ఉత్తరార్ధం. (తస్య అహం న ప్రణశ్యామి) అతడికి నేను దర్శనమును ఇవ్వకుండా పోను. అంటే తన ఆత్మస్వరూపాన్ని సాక్షాత్కరించుకొన్నవాడికి "ముక్తిదశలో నాతో సామ్యమున్నవాడు పరమాత్మ" అనే అనుసంధిస్తున్నాడు గనుక, అతడికి నేనే సాక్షాత్కరించకపోవటానికి అవకాశమే ఉండదు అని భావన. (స చ మే న ప్రణశ్యతి) అతడుకూడా నాకు కనబడకపోవటం అనేది ఉండదు. అంటే, ముక్తిదశలో నాతో సామ్యాన్ని అనుసంధిస్తూ, తన ఆత్మని నాతో సమమైనదిగా దర్శించేవాడుకూడ నా స్వరూపాన్ని తాను సాక్షాత్కరించుకొన్నప్పుడు అందులో అంతర్భవించి ఉంటాడు గనుక, అతడు నాకు కనబడకుండా ఉండటం అనేది ఉండదు అని భావం. ఈవిధంగా అర్థం చెప్పకుండా, "అతడికి నేను లేకపోవటం అనేది లేదు, అతడు నాకు లేకపోవటం అనేది లేదు" అని అర్థం చెప్తే,

**ప్రణశ్యామి- నాదర్శనముపయామి; మమాపి మాం పశ్యతో మత్సామ్యాత్ స్వాత్మానం మత్సమ మవలోకయన్ స నాదర్శనముపయాతి ॥ 30 ॥**

**భా॥ తతోపి విపాకదశామాహ-**

**సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః।**
**సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ॥ 31**

ణశఘాతోశ్చ అదర్శనార్థత్వం ధాతుపాఠపఠితమ్। తతశ్చ న ప్రణశ్యామీతి కోఽర్థః; నాదర్శనముపయామీతి, తదేతద్దర్శయతి-**తస్యేత్యా**దినా। తాదృశత్వానుసన్ధానస్యాభావో నిషిధ్యత ఇతి భావః। స చ మే న ప్రణశ్యతీత్యేతద్దృష్టాన్తార్థం, సామ్యస్య సర్వజ్ఞబుద్ధివిషయతయా ప్రామాణికత్వార్థం, పూర్వవచ్ఛఙ్కాపరిహారార్థం చేత్యభిప్రాయేణాహ- **మమాపీ**తి। సర్వసాక్షాత్కారిణోఽపి మమ స్వరూపానుసన్ధానాంశేఽపి తత్సామ్యాత్తత్స్వరూపమప్యనుసంహితం భవతీహేత్యర్థః। స ఇత్యనేన తదవస్థస్య ముక్తప్రాయత్వం వివక్షితమితి వ్యఞ్జయితుమాహ-మత్సామ్యాత్స్వాత్మానం మత్సమమవలోకయన్నితి ॥ 30 ॥

31॥తా.చం॥:- తృతీయాం విపాకదశామాహేత్యాహ-**తత** ఇతి।అకర్మవశ్యత్వాకారేణేశ్వరసామ్యదర్శనం పూర్వశ్లోకోక్తమ్, సర్వభూతస్థితమిత్యనేన తు కర్మస్వరూపావిద్యావేష్టనవిధురత్వాదసఙ్కుచిత-

అందులో ఈ క్రింద చెప్పిన కుదరకపోవటాలు వస్తాయి- (1) నిత్యులు అని ఎన్నో ప్రమాణాలనుండి సిద్ధించే జీవేశ్వరులకి ఇప్పుడు అనిత్యత్వశంక వచ్చే అవకాశం లేదుగనుక,“ నేను నశించటం లేదు, అతడు నశించటం లేదు” అని అనిత్యత్వాన్ని తొలగించవలసిన అవసరమే రాదు, లేదు. (2) అంతే కాక, ఒక అర్థం ఒకరికి నాశాన్నీ, మరొకరికి నాశరాహిత్యాన్ని చెప్పటం ఎక్కడా చూడలేదు గనుక, “నాకు అతడు లేకుండా ఉండడు, అతనికి నేను లేకుండా ఉండను” అనే ప్రయోగంకూడా అర్థం లేనిదే, కుదరనిదే. కనుక “**ణశ అదర్శనే**” అనే ధాతుపాఠాన్ననుసరించి “దర్శనంలేకుండాపోదు”అని అర్థంచెప్పటమే తగియున్నది. పరమాత్మతో సామ్యానుసంధానం ఇతడికి క్షణకాలంకూడా విచ్ఛేదంలేకుండా నడుస్తూంటుందని దృఢపరచటానికని పూర్వార్ధంలో అన్వయపద్ధతిలో చెప్పబడిన అర్థమే ఉత్తరార్ధంలో వ్యతిరేకపద్ధతిలో చెప్పబడుతున్నది. అతడికి నేను దర్శనమివ్వకపోవటం అనేది ఉండదు అని చెప్పితేనే ఇది సిద్ధిస్తుందిగదా! “నాకు అతడుకూడా కనబడకుండా పోవటం ఉండదు” అని చివరి పాదంలో చెప్పటం ఎందుకు? అంటే, (1) సర్వజ్ఞుడనైన నాకు అతడు కనబడకుండా పోవటం అన్నది ఎలా ఉండదో, అదేవిధంగా నేనుకూడా అతడికి దర్శనం ఇవ్వకపోవటం అనేది ఉండదు అని దృష్టాంతంకోసం చెప్పినట్టుకావాలి. (2) అతడు అనుసంధించే సామ్యాన్ని సర్వజ్ఞుడైన తానుకూడా దర్శించటాన్ని చూపటం ద్వారా అది ప్రామాణికమైనది అని స్థాపించటానికి చెప్పినది కావచ్చు. (3) వెనుకటి శ్లోకంలోవలెనే సామ్యవిషయంలో ఆశంకవస్తే, జీవేశ్వరసామ్యమే ఇక్కడ చెప్పబడుతున్నది అని స్పష్టంగా చూపటానికే చెప్పినది కావచ్చును. ఈ విధంగా, “అన్నింటినీ, సాక్షాత్కరించే నాకున్నూ, నా స్వరూపాన్ని అనుసంధించేటప్పుడు నాతో సమంగా ఉండటంతో అతడి స్వరూపంకూడా అనుసంధించబడినదిగదా” అని చివరి పాదంతాలూకు తాత్పర్యం. ఇట్లా, ఈ శ్లోకంనుండి ఈ అధికారి ముక్తప్రాయుడు (ముక్తిదశకి దగ్గరగావచ్చియున్నాడు) అని తెలుస్తున్నది. 30.

31.ప్రతిపదార్థం:-**సర్వభూతస్థితం మాం** = (యోగదశలో వెనుకచెప్పిన సామ్యతతో) సమస్తజీవులలోనుండే నన్ను **యః** = ఎవడు **ఏకత్వం ఆస్థితః** = (జ్ఞానసంకోచం లేకపోవటం అనే) ఏకత్వాన్ని అనుసంధించుచు **భజతి** = దర్శిస్తున్నాడో, **సః యోగీ** = ఆ యోగి **సర్వథా వర్తమానః అపి** =(యోగంనుండి లేచివచ్చిన దశలో) ఎలా ఉన్నప్పటికిని **మయి వర్తతే** = నాతో సామ్యమును అనుసంధించువానిగా జీవించును.

వ్యా. కర్మ తొలగిపోయిన ముక్తిదశలో ఈశ్వరుడితో వచ్చే సామ్యాన్ని చూస్తాడు అని వెనుకటి శ్లోకంలో చెప్పబడింది. ఈ శ్లోకంలో ఆ దశలో వికాసాన్ని పొందిన జ్ఞానంగలవారుఅనే భావంతో, ఈశ్వరుడితో, అతడిని

**భా॥ యోగదశాయాం సర్వభూతస్థితం మామసఙ్కుచితజ్ఞానైకాకారతయా ఏకత్వమవస్థితః ప్రాకృతభేదపరిత్యాగేన సుదృఢం యో భజతే, స యోగీ వ్యుత్థానకాలేఽపి యథాతథా వర్తమానః**

జ్ఞానాకారతయా సామ్యానుసన్ధానమ్, తత్సంస్కారప్రభావేన వ్యుత్థానకాలేఽపి స్వరసతస్తథావిధానుసన్ధానానువృత్తిశ్చేత్యేతదుచ్యతే। *యో భజతి స సర్వథా వర్తమానోఽపీత్యనేన కాలభేదస్సిద్ధః, న చ సమాధిదశాయామేవ యథాతథా వర్తమానత్వముపపద్యతే। సర్వభూతస్థితేన పరమాత్మనైకత్వానుసన్ధానం నామ స్వస్యాపి సర్వభూతస్థితత్వేన తదేకప్రకారత్వానుసన్ధానమ్। తచ్చాణోరాత్మనస్స్వరూపేణ న సంభవతి । ధర్మతశ్చ పరిశుద్ధాత్మనో వ్యాప్తిః *వాలాగ్రేత్యారభ్య *సచానన్త్యాయ కల్పతే (శ్వే.5.9) ఇతి శ్రుతిసిద్ధా। **సూత్రం** చ *ప్రదీపవదావేశస్తథా హి దర్శయతి (4-4-15) ఇతి । అతోఽత్రాపి తథైవ సామ్యం వివక్షితమితి దర్శయితుమ్-**అసఙ్కుచితజ్ఞానైకాకారతయైకత్వమాస్థిత** ఇత్యుక్తమ్ । **ప్రాకృతభేదపరిత్యాగేనే**తి; కర్మోపాధికప్రకృతివిశేష-

వదలియుండలేని ప్రకారమైయుండటం అనే స్థితితో, ఇతరాత్మలతో తమకి ఉన్న సామ్యాన్ని దర్శించటం అనే మూడవ దశ వివరించబడుతున్నది. ఈశ్వరప్రకారమైయుండటాన్ని అనుసంధానంచేయటమే గనుక ఇది వెనుకటి శ్లోకంలో అనుసంధానమే కాకుండా ఒక విశేషతని గలదని స్పష్టం. ఈ విధంగా ఇంకా మున్ముందు పరిపక్వదశని పొందటంచేత యోగాన్నివదలినా, యోగసంస్కారమాహాత్మ్యంచేత సామ్యానుసంధానం ఇంకా ముందుకు తీసుకొని వెళ్ళబడుతున్నదని చెప్పబడుతోంది. **(సర్వభూతస్థితం మాం యః భజతి)**సర్వభూతాలలో ఉండే నావంటివాడినిగా తనను ఎవరు దర్శిస్తున్నారో. ఇది ఎక్కడ ఎలా పూర్తి అవుతుంది అంటే, (**ఏకత్వం ఆస్థితః**) ముక్తిదశలో నావలె తానుకూడా జ్ఞానసంకోచంలేనివాడై సర్వభూతములలోనూ ఉండటం అనే ఏకత్వాన్ని అనుసంధించటంద్వారా దర్శిస్తున్నాడన్నమాట. సర్వభూతములలోనూ ఉండే పరమాత్మని తన ఆత్మలో దర్శించటం అంటే – తన ఆత్మ కూడా ప్రాకృతభేదాలు తొలగిపోయినతరువాత ముక్తిదశలో పరమాత్మవలె అన్ని భూతాలలోనూ ఉంటున్నాడనేదాన్ని దర్శిస్తున్నాడన్నమాట. కాని అణువైన జీవాత్మ విభువైన పరమాత్మవలె స్వరూపంతో అన్నిభూతాల్లోనూ ఉండటం కుదరదే. కాని, “వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। భాగో జీవః స విజ్ఞేయః స చానన్త్యాయ కల్పతే॥”(శ్వే. 5-9) (ధాన్యపుములుకుని నూరుభాగాలు చేసి అందులో ఒకభాగాన్ని మళ్ళీ నూరు భాగాలు చేస్తే వచ్చిన భాగాల్లో ఒకటి ఎంత ఉంటుందో అంతే ప్రమాణం గలది ఆత్మ అని తెలియవలెను. అతడు ముక్తిదశలో జ్ఞానముచేత అంతటను వ్యాపించుచున్నాడు) అని చెప్పినట్లుగా, ముక్తిదశలో ధర్మభూతజ్ఞానంతో అంతటా వ్యాపిస్తాడు అని అతడినికూడా అన్ని భూతాల్లోనూ ఉన్నవాడిగా చెప్పవచ్చు. “ప్రదీపవదావేశః తథా హి దర్శయతి” (బ్ర.సూ. 4-4-15) [దీపం (కాంతిచేత గది అంతా ఎలా వ్యాపించుతుందో) వలె (జీవుడుకూడా జ్ఞానంచేత) వ్యాపిస్తాడు. శ్రుతికూడా ఈవిధంగానే చెప్పుతున్నదిగదా]. అని దీన్నే బ్రహ్మసూత్రాల్లో చెప్పబడి దృఢపరచబడుతున్నది. కనుక, కర్మం కారణంగా వచ్చిన శరీరసంబంధంచేత కలిగే జ్ఞానతారతమ్యాలనే భేదం ముక్తిదశలో తొలగినపిదప, పరమాత్మతో కలగబోయే ఈ ఏకత్వాన్ని అనుసంధానంద్వారా తన ఆత్మలో పరమాత్మను దర్శిస్తాడు అని భావం. పరమాత్మకీ, జీవుడికీ స్వరూపైక్యం చెందటం అన్ని ప్రమాణాలకీ విరుద్ధంగనుక, ఇక్కడ “ఏకత్వం” అంటే ‘సామ్యం’ అనే అర్థంచెప్పుకోవాలి. తరువాత ఈ యోగాన్ని అనువదించే అర్జునుడు “సామ్యేన యోగః”(33) అని చెప్పటంకూడా దీన్నే బలపరుస్తున్నది. ఈ కైవల్యనిష్ఠులనే ఆళ్వారుకూడా “అమరర్ తొ ప్పుదువాన్ఱై అన్ఱైత్తులకుక్కుమ్ పిరాన్ఱై అమరమనత్తినుళ్ యోగు పుణర్న్దు అవన్దన్నోడొన్దాక అమరత్తుణియవల్లార్కళ్ – నిత్యసూరులకు నిరతిశయభోగ్యభూతుడై సమస్తలోకాలకీ శేషియైన సర్వేశ్వరుని స్థిరముగా మనసులో యోగాభ్యాసముతో చేరి, పరమసామ్యాపత్తిపొందునట్లు స్థిరముగానున్న అధ్యవసాయమును చేయగల భక్తులు” (తి.వా.మొ. 3-5-9) అని చెప్పియున్నారు. ఇచ్చట ఈడు వ్యాఖ్యానములో “ఒన్దాక” అనుపదము – ఒకటిగా భావించుటకంటె, సమానమని తలంచుట అను అర్థమును చూపునా? అన్నచో, ‘సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః’(గీ. 31) అని ఏకత్వాన్ని చెప్పి, దానిని వివరించినప్పుడు ‘యోఽయం యోగ స త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన’(గీ. 33) అని సామ్యాన్ని చెప్పటం అయిందికదా!”

**స్వాత్మానం సర్వభూతానిచ పశ్యన్ మయి వర్తతే-మామేవ పశ్యతి-స్వాత్మని సర్వభూతేషు చ సర్వదా మత్సామ్యమేవ పశ్యతీత్యర్థః॥ 31 ॥**

**భా॥ తతోపి కాష్ఠామాహ-**

**ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోర్జున।**
**సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః॥ 32**

సంసర్గకృతజ్ఞానతారతమ్యరూపభేదపరిత్యాగేనేత్యర్థః। అనేనైకత్వోక్తేస్స్వరూపభేదనిరాసార్థత్వం పరిహృతమ్। సర్వాత్మనాం బ్రహ్మాపృథక్సిద్ధత్వవివక్షయాప్యేకత్వోక్తిశ్చ ఘటతే। ఆస్థితశబ్దస్య తాత్పర్యార్థః-**సుదృఢ**మితి। తతశ్చ వ్యుత్థానకాలేఽపి తథావిధానుసన్ధానప్రవాహహేతుభూతసంస్కారప్రాబల్యం సూచితమ్। మాం భజతి మత్సమాత్మావలోకనమపి హి మద్భజనమిత్యభిప్రాయః। *సర్వథేత్యస్య లౌకికక్రియావ్యాపృతోపీత్యభిప్రాయః। *మయి వర్తతే ఇత్యస్య పరమాత్మని స్థితిర్నార్థః, తస్య యోగ్యయోగిసాధారణత్వాత్. అతో వృత్తిరత్ర బుద్ధివృత్తిరిత్యభిప్రాయేణాహ-మామేవ పశ్యతీతి। జీవదర్శనమాత్రేణ కథం పరమాత్మదర్శనమిత్యత్రాహ-**స్వాత్మనీ**తి। వ్యుత్థానకాలే స్వాత్మసాక్షాత్కారాభావేఽపి విశదపరోక్షానుసన్ధానే పరేషామపి తథాత్వసిద్ధేః ఫలితతోక్తిః ॥ 31 ॥

అని వ్యాఖ్యానం చెయ్యటం ఇక్కడ అనుసంధేయం. 'ఏకత్వం'అని జీవులందరూపరమాత్మకి అపృథక్సిద్ధవిశేషణాలుగా ఉంటాయని చెప్పబడటంతో జీవులందరికీ ఉన్న పరమాత్మను వదిలి ఉండలేకపోవటం అనే సామ్యాన్నికూడా చెప్పబడిందని తీసుకొనవలెను. కనుక, ఈ అధికారి – ముక్తిదశలో తాను జ్ఞానవికాసాన్ని పొంది, అంతటావ్యాపించట మనే పరమాత్మసామ్యాన్నీ, పరమాత్మతో వదలిఉండలేకపోవటం అనే సర్వజీవసామ్యాన్నీ అనుసంధించేవాడు అని చెప్పటం జరిగిందన్నమాట. (**ఏకత్వం ఆస్థితః భజతి**) ఈ ఏకత్వంలో స్థిరంగా ఉండినవాడై తన ఆత్మని అనుసంధించుతున్నవాడు అన్నమాట. (**మాం భజతి**) నాతో సమమైన ఆత్మను అనుసంధించటం నన్ను అనుసంధించు కోవటమే అవుతుందని భావం. ఇక ఇటువంటి పరిపక్వదశని పొందినవాడు యోగాన్ని వదలివేసినప్పుడుకూడా యోగసంస్కారమహత్వంచేత ఇతడికి ఈసామ్యానుసంధానం దానంతటదే నడుస్తూంటుంది అంటుంది ఉత్తరార్ధం. (**సః యోగీ సర్వదా వర్తమానోపి**) ఆ యోగియైనవాడు ఎలా ఉన్నా, "**యః ఏకత్వం భజతి సః సర్వథా వర్తమానోపి**" (ఎవడు సామ్యాన్ని అనుసంధిస్తూంటాడో, అతడు ఎలా ఉన్నప్పటికీ) అనటంచేత పూర్వార్ధంలో చెప్పిన దశకికూడా ఉత్తరార్ధంలో చెప్పిన దశకి కాలభేదం సిద్ధిస్తున్నది. "**యో భజతి**" అన్నప్పుడు చెప్పబడిన యోగదశలో ఎలా కావాలనుకుంటే అలా ఉండటం కుదరదుగనుక, ఉత్తరార్ధంలో యోగాన్ని వదలిలేచినతరువాతకూడా ఎలా ఉన్నప్పటికీ ఈ సామ్యానుసంధానం ఉంటూనే ఉంటుంది అని చెప్పినట్లు భావించటమే ఉచితంగా ఉంటుంది. '**ఏకత్వమాస్థితః**" అని ఈ సామ్యానుసంధానంలో ఇతడు మగ్నుడై యున్నాడు అనటంచేత, యోగాన్ని వదలిలేచినతరువాతకూడా, ఈ అనుసంధానం నడుస్తూనే ఉంటుందనటంలో దోషం లేదు. "**సర్వథా వర్తమానః**" అన్నదానికి "శాస్త్రాల్లో నిషిద్ధమైన పద్ధతిలో ఉంటున్నప్పటికీ" అని అర్థం చెప్తే, అలానడుచుకొనే ఇతడికి చేతికందిన యోగదశకాస్తా నశించిపోతుంది. కనుక, దేహధారణాదులకి ఉపకరణమైన లౌకికక్రియలలో ఇతడు మునిగియున్నప్పటికీ, అనే అర్థం చెప్పాలి. (**స యోగీ మయి వర్తతే**) ఆ యోగి నాతోటే జీవిస్తాడు, పరమాత్మలో ఉంటాడు అన్నది యోగికీ, ఇతరజీవులకీ తుల్యమే గనుక ఇక్కడ దాన్ని చెప్పకుండా, తన బుద్ధిచేత ఇతడు పరమాత్మయందు జీవిస్తాడు అని చెప్పినట్లే గ్రహించాలి. "**నన్నే దర్శిస్తాడు**" అన్నమాట. 'తనలోను, మిగతా ఇతరజీవుల్లోనూ నాతో వెనుకచెప్పిన సామ్యాన్నే దర్శిస్తాడు అని భావం. యోగాన్ని వదలివేసిలేచినతరువాత తన ఆత్మనే ఇతడుసాక్షాత్కరించుకొనడుగదా, అలాంటప్పుడు పరమాత్మ-సామ్యాన్నో జీవసామ్యాన్నో ఎలా ఇతడు దర్శించటం సంభవం? అంటే, కొంచెంముందు యోగదశలో నున్నప్పుడు దర్శించినది ఇప్పుడుకూడా ఉంటూనే ఉంటుందని చెప్పుతున్నట్లు తాత్పర్యాన్ని గ్రహించవలెను. 31.

**భా॥ స్వాత్మనశ్చాన్యేషాం చాత్మనామసంకుచితజ్ఞానైకాకారతయౌపమ్యేన స్వాత్మని చాన్యేషు చ సర్వత్ర వర్తమానం పుత్రజన్మాదిరూపం సుఖం తన్మరణాదిరూపం చ దుఃఖమసంబన్ధసామ్యాత్సమం యః పశ్యతి, పరపుత్రజన్మమరణాదిసమం స్వపుత్రజన్మమరణాదికం యః పశ్యతీత్యర్థః। స యోగీ పరమో మతః- యోగకాష్ఠాం గతో మతః॥ 32 ॥**

**అర్జున ఉవాచ-**

32.తా॥చం.॥ ప్రబలదుఃఖహేత్వాగమేఽపి నిర్వికారత్వాపాదికాం యోగవిపాకకాష్ఠాభూతాం కర్మజ్ఞానతారతమ్యప్రయుక్తసుఖదుఃఖతారతమ్యనివృత్త్యనుసన్ధానరూపాం చతుర్థీం దశామాహేత్యాహ-**తతోఽపి కాష్ఠామాహే**తి। ఆత్మౌపమ్యేన ఇత్యస్య న పశ్యతినాఽన్వయః, సమమిత్యనేన పౌనరుక్త్యప్రసఙ్గాత్। అతస్సర్వత్రా-త్మౌపమ్యేనేత్యన్వయః। ఉపమాశబ్దస్తుల్యవచనః। తస్య భావ ఔపమ్యమ్। సర్వేషామాత్మనాం పూర్వోక్తేన దేహ-విలక్షణత్వాదిసామ్యేనేత్యర్థః । *సర్వత్ర ఇత్యేతదేవ కాకాక్షిన్యాయేన *సమం పశ్యతి ఇత్యత్రాప్యన్వితమ్। సర్వేషామత్యన్తవిషమతయా ఉపలభ్యమానసుఖదుఃఖాన్వయసామ్యభ్రమవ్యుదాసేన వ్యతిరేకసామ్యానుసన్ధానం దర్శయతి-**అసంబన్ధసామ్యా**దితి। పరేష్వసంబంధానుసన్ధానస్య నిష్ప్రయోజనత్వాదిహాభిప్రేతమాహ-**పరే**తి। పరపుత్రజన్మాదేస్స్వాత్మని స్వపుత్రజన్మాదేశ్చ పరేషు యథా న సంబన్ధః, తథా స్వాత్మన్యపీత్యుక్తం భవతి। పరమశబ్దాభిప్రేతమాహ-**యోగకాష్ఠాం గతో మత** ఇతి । జీవాత్మయోగకాష్ఠేయమ్, పరమాత్మయోగస్య పరస్తాద్వక్ష్యమాణత్వాత్ ॥ 32 ॥

32. ప్రతిపదార్థం:-**అర్జున** = అర్జునా! **సర్వత్ర** =అంతటను **ఆత్మౌపమ్యేన** = ఆత్మలు వెనుకచెప్పిన సామ్యమును గలవిగాయున్నందున **సర్వత్ర**= తనకి, ఇతరులకి ఉన్న **సుఖం వా** = (పుత్రజన్మము మొదలగు)సుఖమును **యది వా దుఃఖం** =(పిల్లవాడు చనిపోవటం మొదలైన)దుఃఖాన్నీ, **యః**= ఎవడు **సమం** = సమముగా, **పశ్యతి** = చూచు చున్నాడో, **సః యోగీ** = అట్టియోగియైనవాడు **పరమః మతః** = అందరికంటెను శ్రేష్ఠుడని భావించబడుతున్నాడు.

వ్యా.- నాలుగువిధములైన జీవాత్మయోగదశలలో శ్రేష్ఠతమమైన దశను చెప్పుతున్నది ఈ శ్లోకము. మహా దుఃఖమునకు కారణమైన అనర్థము వచ్చినను, దానిచే వికారముచెందకుండుటకు ఉపకరించునదిగా "పూర్వకర్మమందు ఎక్కువతక్కువలవలనను, దానిచే కలుగు జ్ఞానసంకోచవికాసములవలన సుఖదుఃఖములలో ఎక్కువతక్కువలు ఏర్పడుచున్నవి, వాటిచే వికారము పొందకూడదు" అని అనుసంధించి ఇతరుల సుఖదుఃఖములవలెనే తన సుఖదుఃఖములకును సంబంధములేని దశగనుక ఇది శ్రేష్ఠమైన దశయగుచున్నది. (**సర్వత్ర ఆత్మౌపమ్యేన**) తన ఆత్మయందును ఇతరుల ఆత్మలయందును ఆత్మస్వరూపములు దేహవిలక్షణములై జ్ఞానానందమయములై ముక్తిదశలో ధర్మభూతజ్ఞానవికాసమును పొందినదై ఈవిధముగా ఒకేవిధముగానున్నదిగనుక. పైగా, "సమం పశ్యతి" అని సమముగా దర్శించుటను చెప్పుటచే, "**ఆత్మౌపమ్యేన పశ్యతి**' అని చూపి అర్థమును చెప్పినచో, పునరుక్తిదోషము సంభవించును గనుక, '**సర్వత్ర ఆత్మౌపమ్యేన**" అని కలిపి అర్థము చెప్పబడినది. ఉపమాశబ్దము సమము అను అర్థము గలది. దాని లక్షణము ఔపమ్యము. అన్ని ఆత్మలును వెనుకచెప్పిన సామ్యముగలవిగనుక అని అర్థము. సర్వత్ర అను పదము కాకాక్షిన్యాయముచేత క్రిందను, మీదను అన్వయించును. (**సర్వత్ర సుఖం వా యదివా దుఃఖం సమం పశ్యతి**) తనయందును, ఇతరులయందును కలుగు పుత్రజన్మ మొదలైనవాటిచేత కలుగు సుఖమును, పుత్రమరణాదులచేత కలుగు దుఃఖమును ఆత్మతో సంబంధమువలన సమముగా దర్శించుచున్నాడో. అత్యన్తము భేదముగల వీటిని సమముగా దర్శించుటయేమనగా, ఇతరులకు పుత్రజన్మముచేతను, పుత్రమరణముచేతను తనలోను; తనకి పుత్రసంతానంవలనను, పుత్రమరణంవలనను ఇతరులకిసుఖదుఃఖాలు ఎలాగ కలగటం లేదో, అలాగనే తనకి పుత్రుడు జన్మించటం, మరణించటం మొదలైనవాటివలన వెనక చెప్పినఅనుసంధానంద్వారా సుఖదుఃఖాలు కలగకుండా ఉన్న స్థితిని పొందినవాడు ఇతడు అని భావం. (**స యోగీ పరమో మతః**) ఆ యోగియే నలుగురిలోనూ శ్రేష్ఠమైనవాడు అని ఆత్మయోగాన్ని తెలిసినవారిచేత భావించబడుతున్నాడు. పరమాత్మయోగాన్ని ముమ్ముందు చెప్పబోతున్నాడు

**యోఽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన ।**
**ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్స్థితిం స్థిరామ్॥ 33**
**చఞ్చలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।**
**తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥ 34**

**భా॥ యోఽయం దేవమనుష్యాదిభేదేన, జీవేశ్వరభేదేన చాత్యన్తభిన్నతయైతావన్తం కాలమనుభూతేషుసర్వేష్వాత్మసు జ్ఞానైకాకారతయా పరస్పరసామ్యేన అకర్మవశ్యతయా చేశ్వరసామ్యేన చ**

---

33,34.తా॥చం॥.- ఏవం జ్ఞానైకాకారతయా నిర్దోషతయా బ్రహ్మతద్గుణసంబంధేన చ సామ్యం శ్లోకచతుష్టయేనోక్తమ్ । అత్ర శ్లోకద్వయేన సామ్యానుసన్ధానోక్తిః, తృతీయచతుర్థశ్లోకాభ్యాం తు దృఢతర-దృఢతమసామ్యానుసన్ధానఫలపర్వద్వయోక్తిరిత్యేకే। యోగాభ్యాసవిధిశ్చతుర్ధా యోగీచోక్తః। అథ ప్రాగుక్తమేవ యోగసాధనం విశదం జ్ఞాతుం పునరర్జున ఉవాచ *యోఽయమితి। **దేవే**త్యారభ్య **అనుభూతేష్వి**త్యన్త-మనాద్యుపచితసుదృఢవిపరీతవాసనయా సామ్యానుసన్ధానస్యాశక్యత్వప్రదర్శనార్థమ్। పరస్పరవైషమ్యమ్ **దేవమనుష్యాదిభేదేనే**తి । **జీవేశ్వరభేదేన**-కర్మవశ్యత్వాకర్మవశ్యత్వాదిభేదేనేత్యర్థః। **అత్యన్తభిన్నతయే**తి;

---

గనుక ఇక్కడ చెప్పబడే ఆత్మయోగులలో ఇతడు తలమానికమైనవాడు అనే గ్రహించాలి. పరమయోగులైన వ్యాసవసిష్ఠాదులుకూడా పుత్రవియోగాదులచేత వికారం చెందినవారే గనుక, ఆ వికారం పొందని ఇతడిని యోగులలో శ్రేష్ఠుడని చెప్పటానికి అడ్డులేదుగదా! (**అర్జున**) అర్జునుడు (తెల్లనివాడు) అని పేరు పొందిన నువ్వు బంధులాభమరణాల్లో సుఖదుఃఖాలనే కశ్మలం లేకుండా స్వచ్ఛమైన తెల్లని మనసుగలవాడివి కావద్దా? అని భావం. 32.

33,34.ప్రతిపదార్థం:-**మధుసూదన కృష్ణ** = మధువనే రాక్షసుడిని నశింపజేసిన కృష్ణా! **యః అయం సామ్యేన యోగః** = ఏ సమదర్శనరూపమైన ఈ యోగం **త్వయా** = నీచే **ప్రోక్తః** = ఉపదేశించబడిందో, **ఏతస్య స్థిరాం స్థితిం** = ఈయోగం స్థిరంగా ఉండటం **చఞ్చలత్వాత్** = మనస్సు స్థిరంగా ఉండకపోవటం అనే కారణంచేత **న పశ్యామి** = నేను చూడలేదు. **హి** = ఎందుచేతనంటే, **మనః** = మనస్సనేది, **చఞ్చలం** = (సహజంగా)స్థిరంగా ఉండనిదనిన్నీ, **బలవత్** = బలంకలిగినదనిన్నీ (అందుచేతనే) **ప్రమాథి** = కలచివేసేదిగా **దృఢం** = (విపరీత విషయాల్లోకి లాగుకుపోవటంలో) దృఢమైనదిగానున్నది. **తస్య నిగ్రహం** = దానిని నిగ్రహించటం- కట్టుబాటు చెయ్యటం **వాయోః ఇవ** = బలమైన వర్షపుగాలిని కట్టుబాటుచెయ్యటంవంటి **సుదుష్కరం** = చాలా అసాధ్యమని **అహం మన్యే** = నేను భావిస్తున్నాను.

వ్యా.- ఈ విధంగా ఆత్మయోగికి చెందిన నాలుగుస్థితులని చెప్పే వెనుకటి నాలుగు శ్లోకాల్లోనూ, జ్ఞానమే స్వరూపంగా ఉండటాన్నిబట్టి; దోషరాహిత్యాన్నిబట్టి; బ్రహ్మంతో అపృథక్సిద్ధసంబంధం, దాని గుణమైన జ్ఞానవికాసాన్నీ ముక్తిదశలో తాను పొందటాన్నిబట్టిన్ని; ఇతర ప్రాకృతులతో సంబంధంలేకపోవటాన్నిబట్టిన్నీ, బ్రహ్మంతోనూ, ఇతరజీవులతోనూ ఉన్న సామ్యానుసంధానం చెప్పబడింది. ఈ నాలుగుశ్లోకాల్లోనూ మొదటి రెండు శ్లోకాలతోనే సామ్యానుసంధానం చెప్పబడుతున్నదని తరువాతి రెండు శ్లోకాలవల్ల ఆ అనుసంధానం దృఢతరంగానూ, దృఢతమంగానూ ముదరటానికి తగినట్లుగా తరువాతి రెండు ఫలదశలు చెప్పబడుతున్నవని కొందరు ఆచార్యులు నిర్వహించేరు. ఈ విధంగా ఈ అధ్యాయంలో ఇంతవరకూ యోగాభ్యాసవిధి పక్వమవటానికి తగినట్లుగా నాలుగురకాలైన యోగులు చెప్పబడ్డారు. ఇక వెనుకటి అధ్యాయాల్లో చెప్పబడిన యోగసాధనాలైన అభ్యాసం, వైరాగ్యం మొదలైనవాటిని స్పష్టంగా తెలుసుకొనటానికి మరొకసారి అర్జునుడు ప్రశ్నిస్తున్నాడు ఈ రెండు శ్లోకాల్లోనూ. అందులో మొదటి శ్లోకంలో ప్రశ్నని సంగ్రహంగా చెప్పి రెండవదానితో దాన్ని వివరించు తున్నాడు. (**యోఽయం సామ్యేన యోగః**) పరమాత్మతో, ఇతరజీవాత్మలతో సామ్యానుసంధానరూపమైన ఈ యోగం ఏదైతే (**త్వయా ప్రోక్తః**) నీచేత ఉపదేశించబడిందో. సహజంగా సర్వజ్ఞుడైన నీకే దీన్ని అనుసంధించటానికీ,

**సర్వత్ర సమదర్శనరూపో యోగస్త్వయా ప్రోక్తః, ఏతస్య యోగస్య స్థిరాం స్థితిం న పశ్యామి, మనసశ్చఞ్చలత్వాత్ । తథా హ్యనవరతాభ్యస్తవిషయేష్వపి స్వత ఏవ చఞ్చలం పురుషేణైకత్రావ-స్థాపయితుమశక్యం మనః పురుషం బలాత్ప్రమథ్య దృఢమన్యత్ర చరతి, తస్య స్వాభ్యస్తవిషయేష్వపి**

---

నహ్యత్ర ఖణ్డముణ్డాదివత్ భేదకధర్మమాత్రమ్, కిన్తు విరుద్ధస్వభావత్వమేవ హి దృశ్యత ఇతి భావః। **ఏతావన్తం కాలమి**తి కాలాధ్వనోరత్యన్తసంయోగే ద్వితీయా (అష్టా.2.3.5) । **అకర్మవశ్యతయా చేశ్వరసామ్యేనే**తి **చ**స్సామ్యద్వయ సముచ్చయార్థః। అకర్మవశ్యతయా చేశ్వరసామ్యేన చేతి కశ్చిత్పాఠః । తదా పూర్వశ్చకార ఈశ్వరసామ్యేऽపి జ్ఞానైకాకారత్వసంగ్రహార్థః। ద్వితీయస్తు పూర్వవత్। జ్ఞానపురుషార్థవైషమ్యయోః కర్మవైషమ్య-ఫలత్వాత్ అకర్మవశ్యతయేత్యనేనైవ తయోరపి నివృత్తిసంగ్రహః ఫలిత ఇతి తయోరనుపాదానమ్। **త్వయా ప్రోక్తః**- స్వతస్సర్వజ్ఞేన త్వయైవ హ్యేతదనుసన్ధాతుం ప్రవక్తుం చ శక్యమితి భావః । *అహం న పశ్యామి ఇతి అనాదిభేదానుసన్ధానవానజితచిత్తశ్చాహం నపశ్యామీతి భావః। **స్థిరాం స్థితిం**- చిరానువృత్తిమిత్యర్థః। *మధు-సూదన- రజస్తమోభయప్రబలవిరోధినిరసనశీలస్త్వమేవ మనోనిగ్రహోపాయముపదిశేతి భావః। *చఞ్చలం హి మనః ఇత్యుత్తరవాక్యానుసన్ధానేన మనస ఇత్యధ్యాహృతతత్ । హీతి నిపాతస్య యాదవప్రకాశోక్తాద-చిద్విశేషణార్థత్వాదపి స్ఫుటముచితం చాత్ర హేత్వర్థత్వమాహ-**తథా హీ**తి। హేతుభూతం చఞ్చలత్వం

---

చెప్పటానికీ సాధ్యం అవుతుంది తప్ప అజ్ఞులమైన మాచేత అనుసంధించటానికికూడా సాధ్యంకాదు అని భావం. (**ఏతస్య**) ఈ సామ్యానుసంధానయోగంతాలూకు. (**స్థిరాం స్థితిం న పశ్యామి**) స్థిరమైన స్థితి నాకు కనబడుట లేదు. అంటే ఈ యోగం స్థిరంగా ఉండేదిలాగ కనబడటం లేదు అన్నమాట. వైషమ్యంతో నిండియున్న ఈ లోకంలో సామ్యానుసంధానం ఎలా కుదురుతుంది? దేవతలు, మనుష్యులు, తిర్యక్కులు, స్థావరాలు అనే నాలుగురకాలైన శరీరభేదాలనూ, దానివలన జ్ఞానశక్త్యాదులలో లెక్కలేనన్ని భేదాలున్నటువంటి జీవులు. జీవులని, ఈశ్వరుడినీ తీసుకున్నట్లైతే, జీవులు కర్మవశ్యులుగను, దానివలన అజ్ఞులుగను అశక్తులుగను ఉన్నారు. ఈశ్వరుడు అకర్మవశ్యుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడును. ఇలా చీకటివెలుగులవలె పూర్తిగా భేదమైనవిగా అనాదినుంచీ అనుభవించబడుతున్న ఈ తత్త్వాలకి సామ్యాన్ని అనుసంధానం చెయ్యమని చెప్తున్నావు. జ్ఞానస్వరూపులైన సర్వజీవులతో, ఈశ్వరుడితో ముక్తిదశలో కర్మవశ్యులు కానివారని, అందుచేత జ్ఞానంలోనూ, పొందే ప్రయోజనమైన మహానందంలోనూ ఎక్కువతక్కువలు లేకపోవటంతో ఈశ్వరుడితో తనకి సామ్యాన్ని అనుసంధించుకో అని చెప్తున్నావు. వైషమ్యం అనాదికాలంనుంచీ అలవాటు పడిపోయింది. ఇక సామ్యమంటావా– శాస్త్రంచేతనే తెలిసికొనదగినదైంది. అలాంటప్పుడు ఈ యోగం నాకు స్థిరంగా ఉండటం ఎలా సాధ్యమౌతుంది? అని భావం. మనస్సుని నియంత్రించటంద్వారా ఈ యోగాన్ని స్థిరపరుచుకొనవచ్చుగదా అని కృష్ణుడు చెప్తున్నట్లుగా భావించి అర్జునుడు చెప్తున్నాడు– (**చఞ్చలత్వాత్**) వివరణమైన తరువాతివాక్యంలో మనస్సునే చంచలమని చెప్పటంచేత "మనస్సు స్థిరంగా ఉండనిదిగనుక" అని ఇక్కడకూడా అర్థం చెప్పుకోవాలి. (**మధుసూదన**) మధుకైటభులను నశింపజేసినట్లు నా మనసులోనున్న రజస్తమోగుణాలను నశింపజేయగల నువ్వే నా మనస్సును కట్టుబాటులో పెట్టటానికి తగిన ఉపాయాన్నికూడా ఉపదేశించవలెను అని భావం. ఇట్లా, అనాదికాలంగా భేదానుసంధానమే చేస్తూ, స్థిరంగాలేని మనసుగలవాడిని గనుక నా మనస్సులో సామ్యానుసంధానయోగం స్థిరంగా ఉండదు. స్థిరంగా ఉండటానికి నువ్వే మార్గాన్ని చెప్పవలెను అని మొదటి శ్లోకంలో చెప్పటం అయిందన్నమాట.

ఇక మొదటి శ్లోకంతో ప్రశ్నించబడిన ప్రశ్న రెండో శ్లోకంలో వివరించబడుతున్నది. (**హి**) ఎలాగంటే. **హి** అనేపదానికి ప్రసిద్ధి అనే అర్థంతో చంచలంగా ప్రసిద్ధియైన మనస్సు అని మనస్సుకి విశేషణంగా చేయబడింది యాదవప్రకాశులచేత. అలా కాకుండా దానికి హేత్వర్థంతో వెనుకటి శ్లోకంలో చెప్పిన అర్థానికి ఈ శ్లోకంతో హేతువు వివరించబడుతున్నది అని చెప్పటం ఉచితమని శ్లోకాల కూర్పుని బట్టి స్పష్టమౌతున్నది. (**చఞ్చలం మనః**) తాను ఎల్లప్పుడూ అనుభవానికి అలవాటుపడిన శబ్దాదివిషయాల్లో సహజంగానే స్థిరంగా ఉండనిది

**ఇఞ్చలస్వభావస్య మనసస్తద్విపరీతాకారాత్మని స్థాపయితుం నిగ్రహం ప్రతికూలగతేర్మహావాతస్య వ్యజనాదినేవ సుదుష్కరమహం మన్యే । మనోనిగ్రహోపాయో వక్తవ్య ఇత్యభిప్రాయః॥ 33,34 ॥**

---

సంప్రతిపన్నస్థలే ప్రదర్శనీయమ్। అతశ్చలస్వభావత్వమత్ర చఞ్చలశబ్దార్థ ఇతి దర్శయితుమ్-**అనవరతే-**త్యాదికమ్। చఞ్చలత్వఫలమాహ- పురుషేణేతి । *ప్రమాథి-ప్రమథనశీలమ్। **ప్రమథ్య**-వ్యాకులీకృత్యేత్యర్థః। బలవచ్ఛబ్దః ప్రమథనక్రియావిశేషణం వా, బలవత్త్వాత్ప్రమాథీతి హేతుపరో వేత్యభిప్రాయేణ **బలాత్ప్రమథ్యే-**త్యుక్తమ్। వైపరీత్యే దార్ఢ్యమిత్యాహ-**దృఢమన్యత్రే**తి। తస్య ఇతి పరామర్శాభిప్రేతమాహ-**స్వాభ్యస్తే**తి। **తద్విపరీతాకార** ఇతి; అనభ్యస్తపూర్వ ఇత్యర్థః। స్థాపయితుం-స్థాపనార్థమ్। దార్ష్టాన్తికే మనసి ప్రదర్శితస్య

---

మనస్సు. ఆ విషయాల్లోనే ఏ ఒక్కదానిలోనూ స్థిరంగా ఉండనిది, ఒకదాంట్లోంచి మరొకదానిలోకి గెంతులువేసే మనస్సుని తనకి అలవాటులేని ఆత్మమీద స్థిరంగా నిలపటం ఎవడికైనా సాధ్యమా? అని భావం. దీన్నే "**నిన్ఱవా నిల్లా నెఞ్జినైయుడైయేన్ – స్థిరంగా నిలవని చంచలమైన మనసుగలవాడిని**" (పె.తి.మొ.1-1-4), "**ఉళ్ళమో ఒన్ఱిన్ నిల్లాతు – మనస్సంటావా ఒకదానిలో నిలవదు**" (తిరుక్కుఱు.9) అని తిరుమంగైయాళ్వారుకూడా సాదించేరు. (**బలవత్**) బలం గలది. ఇతడు ఆత్మవైపు లాగుతూంటే, ఈ మనస్సు తనకి అలవాటైన శబ్దాదివిషయాల మీదికి లాగితే. వీడికంటే బలమైన ఈ మనస్సు జయిస్తుందేతప్ప ఇతడు జయించలేడుగదా! అని భావం. (**ప్రమాథి**) కలతపెట్టటం. వెనుక చెప్పినట్లు బలిష్ఠమైనదిగనుక, ఇతడిని విషయాలవైపు లాగుకొనిపోయి కలత చెందిస్తుంది ఈ మనస్సు అని భావం. "**బలవత్**" అని హేతువునీ, "**ప్రమాథి**" అని కార్యాన్నీ చెప్తున్నది. లేదా, బలవచ్ఛబ్దం ప్రమథనక్రియావిశేషణంగా కావచ్చు. బలాత్కరించి కలతచెందిస్తుంది అని భావం. (**దృఢమ్**) బాహ్యవిషయాల్లోకి వెళ్ళటం నిశ్చయంగా గలది. ఒక పూవునివదలి, మరొకపూవుమీదికి ఎగిరి వెళ్తూండే తుమ్మెదవలె, శబ్దాదివిషయాల్లో చంచలస్వభావమైయున్నప్పటికీ, "**యాతానుమ్ పఱ్ఱి నీఙ్గుమ్ విరతమ్ – ఏదో ఒకవిధంగా పరమాత్మను వదలి దూరంగా పోయే దోషం**"(తిరువి.95) అన్నట్లుగా ఆత్మని వదలి, ఏదో ఒక బాహ్యవిషయాన్నిగురించి పోవటంలో నిశ్చయంగలది అని భావం. ఆత్మవిషయంకంటే గొప్పభగవద్విషయపు రుచి తెలిసిన తరువాతకూడా, అనాదివాసనచేత దానిలోకూడా స్థిరంగా నిలవక, "**ఉన్నైయుమ్ వఞ్జిక్కుమ్ కళ్ళమనమ్ – సర్వజ్ఞుడవైన నిన్నుకూడా వంచించే దొంగమనసు**" (తి.వా.మొ.5-1-3) అని అన్నట్లుగా, భగవానుడియందు అభినివేశం చెందినట్లే నటించి, ఆయననుకూడా వంచించి బాహ్యవిషయాలను మేయటానికి నిశ్చయంగలదిగదా ఈ మనస్సు! "**విణ్ణులార్ పెరుమాఱ్కడిమై శెయ్వారైయుమ్ శెఱుమ్ ఐమ్బులన్ – పరమపదవాసులైయుండికూడా, సర్వాధికుడవైన నీకు కైంకర్యం చేస్తూండే వైనతేయాదులనుకూడ తమ స్థానమైన ఈ భూలోకంలో మీదపడిబాధించగల ఈ పంచేంద్రియాలూ, వీటిని జయించటానికి తగిన బలం లేని నేను వాటికి దొరకటం**" (తి.వా.మొ.7-1-6), "**బలవానింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి**" (మిక్కిలి బలిష్ఠములైన ఇంద్రియసమూహం జ్ఞానులైనవారినికూడా శబ్దాదివిషయాలవైపు లాగివేయును) (మను.2-215) అని చెప్పినట్లుగా ఎంతజ్ఞానవంతులనైనా సరే శబ్దాదివిషయాల్లోకి ఈడ్చివేసే పంచేంద్రియాలను దాసులనుగా గల మనస్సనే బలిష్ఠమైన వేటగాడితో యుద్ధంచేసి జయించటం సాధ్యంకాని కార్యంగదా! (**తస్య**) ఈ విధంగా, అలవాటు పడిపోయిన విషయాలలోకూడా సహజంగా స్థిరంగా ఉండని బాహ్యవిషయాలో ఏదైనా ఒకదానిని గురించి ప్రత్యగ్విషయాన్ని వదలి తొలగిపోవటమే వ్రతంగా గల ఆ మనస్సుయొక్క. (**నిగ్రహం**) నియమనాన్ని. అలవాటుకాని ఆత్మవిషయంలో స్థిరంగా ఉంచటంకోసం ఆ మనస్సుని నియమించటం అన్నమాట. (**వాయోరివ సుదుష్కరం అహం మన్యే**) (వాయువువలె) చంచలమై, బలిష్ఠమై, కలతచెందించేదీ, అన్నివస్తువులనీ తానుపోయే మార్గంలోనే నడిపించే నిశ్చయంగలదీ అయిన పెనుగాలి, వీచటం మొదలైనవాటిచేత తనను నియమించటాన్ని అడ్డుకున్నట్లుగా, ఈ మనస్సును నియమించటంకూడా చేయటానికి అసాధ్యమైనదిగా తలుస్తాను. దార్ష్టాంతికమైన మనసుకి చెప్పబడిన చంచలత్వం మొదలైన లక్షణాలను దృష్టాంతమైన వాయువుకికూడా చెప్పవలెనుగనుక, వాయుశబ్దానికి పెనుగాలి అని అర్థం చెప్పుకోవాలి.

**శ్రీ భగవానువాచ--**

**అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్।**
**అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥ 35**

**అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః।**
**వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః॥ 36**

**భా॥ చలస్వభావతయా మనో దుర్నిగ్రహమేవేత్యత్ర న సంశయః, తథాఽప్యాత్మనో గుణాకరత్వాభ్యాసజనితాభిముఖ్యేనాత్మవ్యతిరిక్తేషు దోషాకరత్వదర్శనజనితవైతృష్ణ్యేన చ కథఞ్చిద్గృహ్యతే;**

---

చఞ్చలత్వాదేః దృష్టాన్తే వివక్షితత్వప్రదర్శనాయ ప్రతికూలేత్యాదికముక్తమ్। మనోనిగ్రహోపాయదుర్బలత్వ-జ్ఞాపనాయ వాయోర్మన్దైర్నిగ్రహాసంభావనార్థం చ వ్యజనాదినేవేత్యుక్తమ్। ఏవం దుష్కరత్వవచనం న ప్రతిక్షేపార్థం కిన్తూపాయపరిప్రశ్నార్థమిత్యాహ-మన ఇతి॥ 33, 34 ॥

35,36.తా॥చం॥- అథార్జునేన కణ్ఠోక్తమనువదన్ బుభుత్సితముపాయం శ్లోకద్వయేనాహ

---

ఇంతబలమైన మనస్సుని చిన్న ఎముకల గూడైన ఇతడు కట్టుబాటుచెయ్యప్రయత్నించటమే పెనుగాలిని విసనకఱ్ఱతో అడ్డుకొనటంవంటిదని భావం. (కృష్ణ) "కృషామి మేదినీం పార్థ" అన్నట్లు ప్రాణులను ఉజ్జీవింపచేయటానికి అనాదికాలంగా కృషి చేసేవాడు కృష్ణుడు. "పత్తియు వన్ ప మ్ పునత్తు - భక్తి కలగటానికి తానే ప్రయత్నించేవాడియొక్క సంసారమనే అనాదియైన క్షేత్రంలో" (నాన్ముకన్.తి.వం.23) అని చెప్పినట్లు జీవులవిషయంలో భక్తిఅనే పంటని పెంచటానికి అనాదికాలం నుంచీ కృషి చేసే నువ్వు ఈ మనస్సుని కట్టుబాటుచేస్తే కట్టుబాటు చెయ్యవచ్చును తప్ప నావంటి అశక్తుడికి దీనిని నియంత్రించటం సాధ్యంకాదు అని భావం.

"ఒన్ఱు శొల్లి ఒరుత్తినిల్ నిఱ్కిలాత ఓరైవర్ వన్ కయవరై
ఎన్ఱు యాన్ వెల్కిఱ్పన్ ఉన్ తిరువరుళిల్లైయేల్"

(ఒకవిషయాన్నివెతికి ఇయ్యి అని చెప్పి, దానిని పొంది అనుభవించేంతవరకూ ఒకేవిధంగా నిలవకుండా ఉండే దేనికదే ప్రత్యేకమైన పంచేంద్రియాలనే బలిష్ఠులైన ఇంద్రియాలను, నేను, నీ కటాక్షము లేనిచో, వాటిని ఎప్పుడైనను గెలవగలనా?(తి.వా.మొ.7-1-7) అన్న ఆళ్వారులవలె అతడి పాదాలనే కదలలేకుండా ఆశ్రయిస్తాను. ఇట్లా ఈ రెండు శ్లోకాలతో, మనస్సును కట్టుబాటుచేయటం అరుదైనదని చూపి, దానిని నియంత్రించే ఉపాయాన్ని నువ్వే చెప్పవలెను అని తెలిపి నిలిచేడు అర్జునుడు. 33,34.

35,36.ప్రతిపదార్థం:-**మహాబాహో** = విశాలమైన భుజములుగలవాడా! **కౌన్తేయ** = కుంతీపుత్రా! **చలం మనః** = స్థిరతలేని మనసు **దుర్నిగ్రహం** = కట్టుబాటులోనుంచుటకు అరుదైనది(చాల కష్టసాధ్యమైనది) **అసంశయం** = సందేహము లేదు. **తు** = అయినను **అభ్యాసేన** = (ఆత్మగుణాలలో) అలవాటైనందునను **వైరాగ్యేణ** = (ఇతర విషయాలలో దోషమును చూపి) వైరాగ్యమును కలిగించుటచేతను, **గృహ్యతే** = (ఒకవిధముగా) మనసు కట్టుబాటులో నుంచబడుతున్నది **అసంయతాత్మనా** = మనసునునియంత్రించలేనివానిచేత **యోగః** = (సమదర్శన) యోగము **దుష్ప్రాపః** = పొందుట అరుదైనది **ఇతి** = అనియే **మే మతిః** = నా నిశ్చయము. **తు** = కాని **ఉపాయతః** = (వెనుక చెప్పిన) కర్మయోగమనెడి ఉపాయముచేత **వశ్యాత్మనా** = మనసును నియంత్రించువాడై **యతతా** = యోగాభ్యాసమును చేయువానిచేత **(యోగః** = ఈ సమదర్శనయోగము) **అవాప్తుం శక్యతే** = పొందుటకు సులభమగును.

వ్యా:- అర్జునుడు అడిగిన ప్రశ్ననే అనువదిస్తూ, అతడు తెలిసికొనగోరిన మనోనియంత్రణంగురించి ఈ రెండు శ్లోకాలతో కృష్ణుడు చెప్పుతున్నాడు. (**చలమ్ మనః దుర్నిగ్రహం అసంశయం**) స్థిరముగా ఉండని

**అసంయతాత్మనా-అజితమనసా మహతాఽపి బలేన యోగో దుష్ప్రాప ఏవ; ఉపాయతస్తు వశ్యాత్మనా-పూర్వోక్తేన మదారాధనరూపేణాన్తర్గతజ్ఞానేన కర్మణా జితమనసా యతమానేనాయమేవ సమదర్శనరూపో**

---

భగవాన్। తత్ర *దుర్నిగ్రహం *చలమ్ ఇతి పదద్వయమర్జునోక్తప్రతిజ్ఞాహేత్వనువాదరూపమాహ- **చలస్వభావతయే**తి। అసంశయమిత్యేతత్సత్యమితివదర్ధాదఙ్గీకారపరమ్। తుశబ్దాభిప్రేతం విశేషం దర్శయతి- **తథాఽపీ**తి। అనుకూలతయాఽభ్యాసో హి తత్ర ప్రావణ్యహేతుస్స్యాదిత్యభ్యాసవిశేషం తత్ఫలంచ వ్యనక్తి- **ఆత్మన** ఇతి। నిత్యత్వజ్ఞానత్వానన్దత్వాకర్మవశ్యత్వామలత్వాదయోఽత్ర గుణాః। కథఞ్చిదిత్యవధానార్థమ్। ఏవం మనసో గ్రహణోపాయ ఉక్తః; తతశ్చ *ఏతస్యాహం న పశ్యామి(33) ఇత్యుక్తమర్థం విషయవిశేషే వ్యవస్థాపయతి- *అసంయత ఇతి శ్లోకేన। మనోనిగ్రహప్రకరణత్వాత్ అసంయతవశ్యశబ్దసమభివ్యాహారసామర్థ్యాచ్చాత్ర ఆత్మశబ్దో మనోవిషయః। మహాబాహుసంబుద్ధిసూచితమాహ-**మహతాఽపి బలేనే**తి। *ఉపాయేన తు యచ్ఛక్యం న తచ్ఛక్యం పరాక్రమైరితి భావః। *మే మతిః ఇత్యనేన నిస్సన్దేహత్వం వివక్షితమిత్యాహ-**దుష్ప్రాప ఏవే**తి। **ఉపాయతస్తు వశ్యాత్మనే**తి వ్యాఖ్యేయాన్వయప్రదర్శనమ్। తద్వ్యాఖ్యానం-పూర్వేత్యాది। ఉక్తలక్షణం

---

మనసును కట్టుబాటులో ఉంచటం చాల కష్టమని చెప్పటానికి సందేహం లేదు. మనసుకి చాంచల్యమే సహజగుణం. కనుక దానిని కట్టుబాటులో ఉంచటం చాల కష్టమైనది అని నువ్వు చెప్పినది సాధారణంగా నిజమే అని భావం. '**అసంశయం**' (సందేహం లేదు) అన్నది. '**సత్యం**' అనికూడా అర్థాంగీకారాన్ని చూపుతుంది. (**తు**) అయినా. సాధారణంగా నువ్వు చెప్పినది నిజమే కాని, ఒక విశేషంకూడా ఉన్నది అని చూపుతున్నది తు అనే శబ్దం. (**అభ్యాసేన వైరాగ్యేణ చ**) ఆత్మ మంచిగుణాలు ఎన్నో నిండుగాగలది అని మళ్ళీ మళ్ళీ అనుసంధించటంద్వారా మనసుని ఆత్మయందు అభినివేశంపొందేటట్లు చెయ్యటంచేతనూ, ఆత్మకంటే వేరైన శబ్దాదివిషయాల్లో దోషాన్ని చూపి, వాటిమీద వైరాగ్యాన్ని పెంచటంద్వారా, అనాదిగా అలవాటైపోయిన శబ్దాదివిషయాల్లో ఇతడికి కలిగియున్న అభినివేశం తొలగటానికి వాటిలోనున్న అల్పత్వం, అస్థిరత్వం మొదలైన దోషాలని మరలమరల చూపి, వాటిమీద విరక్తిని పెంచాలి. ఇతడికి అలవాటే లేని ఆత్మమీద అభినివేశాన్ని కలిగించటానికి ఆత్మలోనున్న నిత్యత, జ్ఞానస్వరూపత, జ్ఞాతృత్వం, ఆనందరూపత, (ముక్తిదశలో)కర్మవశంకానిదిగా ఉండటం, దోషరాహిత్యం మొదలైన సుగుణాలని మళ్ళీ మళ్ళీ చూపి దానిమీద అభినివేశాన్ని కలిగించాలి అని భావం. (**గృహ్యతే**) వెనుక చెప్పిన అభ్యాసవైరాగ్యాలతో మనసు ఒకవిధంగా కట్టుబాటు చెయ్యబడుతున్నది. గురిచూసి అభ్యాసవైరాగ్యాలని అలవాటు చేసి, సహజంగా అస్థిరమైనదీ, ఏదో ఒక బాహ్యవిషయాన్ని పట్టుకొని, ఆత్మని వదిలివేసేదీ, అయిన మనస్సు ఆ బాహ్యవిషయాలమీది అభినివేశాన్ని వదలి, ఆత్మమీదనే స్థిరంగా నిలుస్తుంది అని భావం. ఇట్లు మొదటి శ్లోకంతో స్థిరంగా ఉండని మనసుని ఆత్మమీదికి వెళ్ళేటట్లు చేసే ఉపాయం చెప్పబడింది. ఇక "**ఏతస్యాహం స్థిరాం స్థితిం న పశ్యామి**"(33) అని చెప్పినది మనసుని నియంత్రించనివాడి విషయానికే చెందినదని రెండవ శ్లోకంలో చూపుతున్నాడు. (**అసంయతాత్మనా యోగః దుష్ప్రాప ఇతి మే మతిః**) కట్టుబాటుకు లొంగని మనసుగలవాడిచేత వెనుకచెప్పిన సమదర్శనయోగం పొందబడటానికి సాధ్యంకాదనే నా సిద్ధాంతం, ఈ ప్రకరణం మనసుని నియంత్రించటంగురించినది గనుక, "**అసంయతాత్మనా**" అనిన్నీ "**వశ్యాత్మనా**" అనిన్నీ వరుసగా ఆత్మని నియంత్రించకపోవటం, నియంత్రించటం గురించి ఈ శ్లోకపు రెండు భాగాల్లోనూ చెప్పబడటంచేతనూ నియంత్రించబడదగినది మనసే తప్ప జీవాత్మకాకపోవటంచేతనూ ఇక్కడ ఆత్మ అనబడేది మనసే కావాలి అని స్పష్టం. వెనకటి శ్లోకంలో అర్జునుడిని 'మహాబాహో'(విశాలమైన బాహువులు గలవాడా) అని సంబోధించటం దీనితో చేర్చి, అనుసంధించినప్పుడు, "ఎంత భుజబలమున్నా, మనోబలం లేనివాడివలన యోగాన్ని పొందటం సాధ్యం కాదు" అని చెప్పబడిందన్నమాట. "**ఉపాయేన తు యచ్ఛక్యం న తచ్ఛక్యం పరాక్రమైః**" [(బుద్ధిబలంచేత నిర్ణయించబడే) ఉపాయంచేత దేనిని సాధించవచ్చో, దానిని పరాక్రమాలవలన (దేహబలంచేత) సాధించటం సాధ్యంకాదు] అన్నది ఇక్కడ అనుసంధించదగును. "మే మతిః" అని (సర్వజ్ఞుడనైన) నా సిద్ధాంతం అని అనటంచేత

**యోగోऽవాప్తుం శక్యః ॥ 35,36॥**

**భా॥ అథ నేహాభిక్రమనాశోస్తి ఇత్యాదావేవ శ్రుతం యోగమాహాత్మ్యం యథావచ్ఛ్రోతుమర్జునః పృచ్ఛతి, అన్తర్గతాత్మజ్ఞానతయా యోగశిరస్కతయా చ హి కర్మయోగస్య మాహాత్మ్యం తత్రోదితం, తచ్చ యోగమాహాత్మ్యమేవ।**

**అర్జున ఉవాచ-**

***అయతిశ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః।***
***అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి॥ 37***

***కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి।***
***అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి॥ 38***

***ఏతం మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః।***
***త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే॥ 39***

**భా॥ శ్రద్ధయా యోగే ప్రవృత్తో దృఢతరాభ్యాసరూపయతనవైకల్యేన యోగసంసిద్ధిమప్రాప్య**

---

కర్మమాత్రం మనోనిగ్రహోపాయః; అభ్యాసవైరాగ్యే తు తస్యైవాఙ్గతయోక్తే ఇతి భావః। యతమానేన- యోగమభ్యస్యతేత్యర్థః॥ 35,36॥

37-39॥తా.చం॥ ఏవం ప్రాగుక్తమేవ యోగసాధనం యథావచ్ఛ్రుతమ్; అథ ప్రాగుక్తమేవ

---

ఇందులో సందేహం లేదు అని చూపబడుతున్నది. (**ఉపాయతస్తు వశ్యాత్మనా**) నాకు ఆరాధనమై ఉన్నదీ, జ్ఞానాన్ని భాగంగా గల కర్మయోగమనే వెనుకచెప్పిన కర్మయోగమే మనసుని నియంత్రించటానికి ప్రత్యక్షమైన ఉపాయమనిన్నీ, మొదటి శ్లోకంలో చెప్పబడిన అభ్యాసవైరాగ్యాలు ఆ కర్మయోగానికి అంగాలుగనుక మనస్సుని నియంత్రించటంలో ఉపకరిస్తాయనిన్నీ తెలుపబడుతున్నది. అసంయతాత్మనా, వశ్యాత్మనా అనే రెండున్నూ బహుబ్రీహిసమాసాలు. కట్టుబడని మనసుగలవానిచేత, వశపడిన మనసుగలవానిచేత అని అర్థాలుగలవి. కర్మధారయసమాసంతో "కట్టుబడనిమనసుచేత, వశములోనున్న మనసుచేత' అని అర్థం చెప్పేరు వాదికేసరి జీయరువారు. "వశ్యాత్మనా" అనే పదంతో వెనుకటి శ్లోకంలోనున్న "కౌన్తేయ" శబ్దాన్ని చేర్చి "**విపదః సన్తు నః శశ్వత్**" [కృష్ణా, (నిన్ను మేం తలుచుకొనేటట్లు) ఆపదలు మాకు ఎల్లప్పుడూ కలుగుతూండాలి] అని ప్రార్థించేటట్లు మనసుని కట్టుబాటు చేసుకొనిన కుంతియొక్క కుమారుడైన నువ్వు, ఆమెవలె మనస్సుని కట్టుబాటుచేసినవాడుగా కావాలి అని భావం. (**యతతా**) యోగాభ్యాసం చేసేవానిచేత (**యోగః అవాప్తుం శక్యః**) వెనుక చెప్పిన సమదర్శనయోగం పొందటం సులభం. ఇట్లా, అభ్యాసవైరాగ్యాలతో కర్మయోగాన్ని చేసి మనసుని కట్టుబాటుచెయ్యనివాడికే యోగం స్థిరంగా ఉండదుకాని దాన్ని చేసి మనసుని నియంత్రించినవాడికి యోగం సులభమైనదే అవుతుందని చెప్పబడింది. 35,36.

37-39. ప్రతిపదార్థం:-***కృష్ణ*** = హే కృష్ణా! ***మహాబాహో*** = విశాలమైన భుజములు గలవాడా! ***శ్రద్ధయా*** = శ్రద్ధతో ***ఉపేతః*** = యోగమును ఆరంభించినవాడై, ***అయతిః*** = (నిశ్చయమైన యోగాభ్యాసమనెడి)ప్రయత్నము లేనివాడు (దానివలననే) ***యోగసంసిద్ధిం అప్రాప్య*** = యోగము పూర్తికాకపోయినప్పుడు ***యోగాత్ చలిత మానసః*** = ఆ యోగమునుండిభ్రష్టమైన మనసుగలవాడు ***కాం గతిం*** = (భోగమోక్షనరకములలో) ఏ గతిని ***గచ్ఛతి*** = పొందును? ***బ్రహ్మణః పథి విమూఢః*** = బ్రహ్మప్రాప్తికి ఉపాయమైన యోగమందు దారితప్పినవాడై ***అప్రతిష్ఠః*** = (స్వర్గాదిఫలసాధనములలో) స్థిరతలేనివాడై (ఈ విధముగా) ***ఉభయవిభ్రష్టః*** = భోగమోక్షగతులు రెండింటినుండియు భ్రష్టుడై ***ఛిన్నాభ్రం ఇవ*** = చెదరిపోయిన మేఘమువలె ***కచ్చిత్ న నశ్యతి*** = నశించకుండయుండునా? (లేక నశించియే పోవునా?) ***కృష్ణ*** = ఓ కృష్ణా! ***మే*** = నాయొక్క ***ఏతం సంశయం*** = ఈ సంశయమును ***అశేషతః*** =

**యోగాచ్చలితమానసః కాం గతిం గచ్ఛతి? ఉభయవిభ్రష్టోఽయం ఛిన్నాభ్రమివ కచ్చిన్న నశ్యతి?**

యోగమాహాత్మ్యం శ్రోతవ్యం సర్వప్రకారాన్వితం ప్రపఞ్చేన శ్రోతుం పృచ్ఛతీత్యాహ- అథేతి। యోగమాహాత్మ్య శబ్దేన సంగ్రహశ్లోకస్థయోగసిద్ధిశబ్దో వ్యాఖ్యాతః। సిద్ధికారణం హి మాహాత్మ్యమ్; సిద్ధిశ్చాత్ర శిథిలస్యాపి యోగస్య చిరతరమనేకపుణ్యలోకావాప్తిః, పునర్యోగయోగ్యయోగికులసంభవః, తద్ద్వారా పునర్యోగపౌష్కల్యమ్, తతశ్చాపవర్గ ఇత్యేవంరూపా। ఏషా చ సిద్ధిః అనితరసాధారణేన మాహాత్మ్యేన। నను *నేహాభిక్రమనాశోఽస్తి(2-40) ఇత్యాదౌ కర్మయోగస్య మాహాత్మ్యముక్తమ్; అత్ర తు తత్ఫలభూతస్యాత్మావలోకనరూపయోగస్య; అతః కథం శ్రుతమిత్యుక్తమ్? తత్రాహ-**అన్తర్గతే**తి। తతః కిమిత్యత్రాహ-**తచ్చే**తి। యోగాఙ్కురభూతాత్మజ్ఞానగర్భతయా పుష్కలయోగస్వరూపసాధనతయా చ హి కర్మయోగస్య మాహాత్మ్యం తత్రోదితమ్, తతశ్చ యోగోపాధికే తదఙ్గభూతకర్మయోగమాహాత్మ్యేఽభిహితే అఙ్గిభూతయోగమాహాత్మ్యమేవోక్తం భవతీతి భావః। *అయతిరిత్యాదిపదానామర్థౌచిత్యాత్క్రమభేదేనాన్వయో దర్శితః। తత్ర ప్రవృత్తస్య హి తతశ్చలితత్వం వాచ్యమ్, నతు తత్ర శ్రద్ధోపేతమాత్రస్యేతి; అతశ్శ్రద్ధయా తత్కార్యలక్షణేత్యభిప్రాయేణ-**యోగే ప్రవృత్త** ఇత్యుక్తమ్। ఉపేతశబ్ద ఏవ వా అత్ర శ్రద్ధాకృతయోగాధిగమపర ఇత్యభిప్రాయః ।**యోగసంసిద్ధి**మప్రాప్య-యోగసిద్ధేః పూర్వమేవేత్యర్థః। యోగాచ్చలితమానసః-పుష్కలయోగం కర్తుమననుగుణచిత్త ఇత్యర్థః। **కామ్**- కామభోగమోక్షనిరయేషు కతమామిత్యర్థః। *కాం గతిం గచ్ఛతీతి సామాన్యనిర్దిష్టమేవ *కచ్చిదిత్యాదినా

పూర్తిగా **ఛేత్తుం అర్హసి** = తీర్చవలెను **అస్య సంశయస్య ఛేత్తా** = ఈ సందేహమును తీర్చగలవానిగా **త్వదన్యః** = నీవు తప్ప వేరొకడు **న హి ఉపపద్యతే** = తగినవాడుగా లేదుగదా! (అర్హతను పొందియుండలేదుగదా!)

వ్యా:- ఈ విధముగా ఇదివరకే సంగ్రహంగా చెప్పబడిన యోగసాధనమైన అభ్యాసము, వైరాగ్యము మొదలైనవి యథావస్థితముగా వివరించబడినవి. ఇక ఇదివరకే "**నేహాఽభిక్రమనాశోఽస్తి**" (2.40) మొదలైనస్థలములలో చెప్పబడిన యోగమాహాత్మ్యమును అన్నివిధములుగను వివరముగా వినుటకు అర్జునుడు ఈ మూడు శ్లోకములలో ప్రశ్నించు చున్నాడు. "**నేహాఽభిక్రమ**"(2-40) మొదలైన స్థలములలో కర్మయోగముయొక్క మాహాత్మ్యముగదా చెప్పబడినది! ఇచ్చట దాని ఫలమైన యోగము అనబడు ఆత్మసాక్షాత్కారముయొక్క మహత్త్వమే చెప్పబడుతున్నది. కనుక, అక్కడ చెప్పినది ఇక్కడ వివరించబడుతున్నది అని ఎట్లు చెప్పగలం? అంటే, ఆత్మసాక్షాత్కార ఆరంభదశ అయిన ఆత్మజ్ఞానంతో, పరిపూర్ణమైన ఆత్మసాక్షాత్కారమనే యోగానికి సాధనంగానున్న కర్మయోగానికిగదా అక్కడ గొప్పతనం చెప్పబడింది. అంగమైన ఆ కర్మయోగంతాలూకు మాహాత్మ్యం చెప్పటమంటే అంగియైన యోగంతాలూకు (ఆత్మసాక్షాత్కారం తాలూకు) మాహాత్మ్యాన్ని చెప్పటమే అవుతుంది గదా! కనుక అక్కడ సంగ్రహంగా చెప్పబడిన యోగమాహాత్మ్యంఇక్కడ వివరించబడుతున్నదన్నమాట. "**యోగసిద్ధిః షష్ఠ ఉచ్యతే**" అని ఈ అధ్యాయాన్ని సంగ్రహించే గీతార్థసంగ్రహశ్లోకంలో చెప్పబడినదే ఇక్కడ యోగమాహాత్మ్యశబ్దంచేత గీతా భాష్యంలో వివరించబడుతున్నది. సిద్ధికి కారణమైనదే మాహాత్మ్యం. యోగసిద్ధి అంటే, యోగం అడ్డుకొనబడినప్పటికీ దీర్ఘకాలం ఎన్నో పుణ్యలోకాలని పొందటం, మళ్ళీ యోగాన్ని నడిపించటానికి తగిన యోగులకులంలో పుట్టటం, దానిద్వారా మరల ఆరంభించబడిన యోగంసంపూర్తిని చెందటం, దానినుండి ఆత్మప్రాప్తి అనే మోక్షం కలగటమే. దీనికే చెందిన మాహాత్మ్యంచేతనే ఇటువంటి సిద్ధి కలుగుతున్నది. కనుక మాహాత్మ్యశబ్దంచేత భాష్యకారులు సిద్ధిశబ్దాన్ని వివరిస్తున్నారు అని గమనించదగును. (**శ్రద్ధయా ఉపేతః**) శ్రద్ధచేత యోగాన్ని ఆరంభించినవాడు. యోగాన్ని ఆరంభించినవాడికే అందులోనుండి జారటం సాధ్యం. కేవలం శ్రద్ధమాత్రమే ఉండి, యోగాన్ని ఆరంభించనివాడు అందులోంచి జారిపోలేదుగదా! కనుక శ్రద్ధాశబ్దంచేత దాని కార్యమైన యోగప్రయత్నం లక్షణద్వారా చెప్పబడుతున్నది అని గ్రహించవలెను. లేదా, '**ఉపేత**' శబ్దంచేత శ్రద్ధవలన కలిగే యోగారంభదశని పొందటాన్ని చెప్పినట్లుగాకూడ చెప్పవచ్చును. (**అయతిః**) వెనుక చెప్పిన నిశ్చయమైన యోగాభ్యాసమనే ప్రయత్నం లేనివాడు. (**యోగసంసిద్ధిం అప్రాప్య**) అదే కారణంగా యోగం పూర్తికాకపోయినప్పుడు (**యోగాత్ చలితమానసః**) యోగంలోంచి జారిపోయినమనసు గలవాడు. పరిపూర్ణయోగాన్ని చెయ్యటంలో సరియైన

**యథా మేఘశకలః పూర్వస్మాద్భ్రుహతో మేఘాచ్ఛిన్నః పరం బృహన్తం మేఘమప్రాప్య మధ్యే వినష్టో భవతి, తథైవ కచ్చిన్న నశ్యతి? కథముభయవిభ్రష్టతా? అప్రతిష్ఠో విమూఢో బ్రహ్మణః పథీతి, యథావస్థితం స్వర్గాదిసాధనభూతం కర్మ ఫలాభిసన్ధిరహితస్యాస్య పురుషస్య స్వఫలసాధనత్వేన ప్రతిష్ఠా**

---

వివృతమ్। దృష్టాన్తేనోభయభ్రష్టత్వప్రకారం దర్శయతి-**యథే**తి। ఉభయభ్రష్టతావివరణరూపత్వాత్ *విమూఢో బ్రహ్మణః పథీత్యేకస్యాభిధానాచ్చ పారిశేష్యాదప్రతిష్ఠపదం సాంసారికఫలసాధనకర్మభ్రంశాభిప్రాయమిత్యాహ-**యథావస్థిత**మితి। కర్మస్వరూపానుష్ఠానప్రయాజాదౌ న కిఞ్చిన్న్యూనమ్, అభిసన్ధివైషమ్యాత్తు నిష్ఫలం సంవృత్త-మిత్యభిప్రాయః। విమూఢో బ్రహ్మణః పథీతి బ్రహ్మపథేఽజ్ఞానం న వివక్షితమ్; జ్ఞాత్వోపక్రమ్య నివృత్తిం ప్రతి పృచ్ఛ్యమానత్వాత్। అతో విమోహకార్యయోగనివృత్తిరత్ర విమూఢశబ్దేన లక్ష్యత ఇత్యభిప్రాయేణ **ప్రక్రాన్త** ఇత్యాది **ప్రచ్యుత** ఇత్యన్తముక్తమ్। **బ్రహ్మణః పథి**- బ్రహ్మప్రాప్త్యుపాయభూతే యోగ ఇత్యర్థః। *ఏతం మే సంశయమితి నిర్దిశ్యమానస్య సంశయస్యార్థసిద్ధం శిరోన్తరమాహ-**కిమయం నశ్యత్యేవే**తి । అర్హసి-సర్వజ్ఞత్వ కారుణికత్వప్రియసఖత్వాదియుక్తస్త్వం యోగ్యోఽసీత్యర్థః। కృష్ణశబ్దేన త్వచ్ఛబ్దేన చాభిప్రేతమాహ-**స్వత** ఇతి।

---

సమయానికి గట్టి ప్రయత్నం లేని మనసు గలవాడు అని భావం. (**కాం గతిం గచ్ఛతి**) భోగం, మోక్షం, నరకం అనబడే మూడురకాలైన ఫలాల్లో ఏ ఫలాన్ని పొందుతాడు? 37

‘ఏ గతిని పొందుతాడు?’ అన్న వెనుకటి శ్లోకంలో సామాన్యంగా అడిగినదాన్నే రెండో శ్లోకంలో ప్రత్యేకించి అడుగుతున్నాడు అర్జునుడు. (**ఉభయవిభ్రష్టః**) భోగమోక్షగతులు రెండింటిలో నుండి జారినవాడు. (**ఛిన్నాభ్రం ఇవ కశ్చిత్ న నశ్యతి**) చెదిరిన మేఘంవలె నశించకుండా ఉంటాడా? “**ఏతం మే సంశయం**” అని తరువాతి శ్లోకంలో దీన్నే సందేహంగా చెప్పటంచేత, లేక నశించేపోతాడా అనే సంశయంతాలూకు వేరురూపంలోనున్నదాన్ని కలుపుకొన వచ్చు. మొదట ఒక పెద్ద మేఘంనుండి విడిపోయిన ఒక మేఘపుతునక మరొక పెద్ద మేఘాన్ని చేరకుండా, మధ్యని ఎలా నశించిపోతుందో, అదేవిధంగా ఇతడు నశించిపోకుండా ఉంటాడా? లేక నశించిపోతాడా? అని అడుగుతున్నా దన్నమాట. భోగమోక్షగతులు రెండింటినుండీ, ఇతడు ఎలా చ్యుతుడు-భ్రష్టుడు, జారిపోయినవాడు అవుతాడు? అనేవిషయం శ్లోకపు ఉత్తరార్థం వివరిస్తున్నది. (**అప్రతిష్ఠః**) జ్యోతిష్టోమాది కర్మలకు ఫలంగా వేదంలో చెప్పబడే స్వర్గాదులలో ఆశపెట్టుకొనకనే ఇతడు ఈ కర్మలను అనుష్ఠిస్తున్నాడు గనుక ఆ కర్మలు స్వర్గాదిఫలాలతో ఇతడిని ఆపివేయటంద్వారా ఇతడికి అడ్డుగోడలు కావటంలేదు అన్నమాట. భోగమోక్షగతులు రెండింటినుండి చ్యుతుడిగా కావటాన్ని వివరించే ఉత్తరార్ధంలో, మున్ముందు “**విమూఢో బ్రహ్మణః పథి**” అని మోక్షఫలసాధనంనుండి చ్యుతుడుకావటాన్ని చెప్పటంచేత, మిగిలిన సాంసారికభోగసాధనంనుంచికూడా చ్యుతుడుకావటాన్నే “అప్రతిష్ఠ”పదం చెప్పవలెను. (**బ్రహ్మణః పథి విమూఢః**) ఆరంభించిన మోక్షసాధనంనుండి జ్ఞానసంకోచంవలన జారినవాడు. మోక్షసాధనాన్ని తెలిసికొని, దానిని ఆరంభించి అందులోంచి వెనుకకు వచ్చినవాడిని గురించే ఇందులో చెప్పబడుతున్నది గనుక, **విమూఢో బ్రహ్మణః పథి** అన్నప్పుడు విమూఢశబ్దం మోక్షసాధనంలో అసలేమీ తెలియకపోవటాన్ని చెప్పటంలేదు. దాన్ని మున్ముందుకి నడిపించటంలో జ్ఞానం తక్కువవటంచేత ఆ యోగంనుండి వెనుకకురావటాన్నిలక్షణావృత్తిచేత చెప్పబడుతున్నది. (**బ్రహ్మణః పథి**) బ్రహ్మశబ్దంచేత చెప్పబడే ఆత్మని పొందించే ఉపాయమైన యోగమనబడే ఆత్మసాక్షాత్కారంనుండి. **విమూఢః** ఆరంభించి నడిపించటానికి కావలసిన జ్ఞానం లేకపోవటంచేత చ్యుతుడైనవాడు అన్నమాట. ఈ విధంగా భోగమోక్షగతులు రెండింటినుండి జారిన ఇతడు వెనుక చెప్పిన మేఘశకలంవలె చెదిరిపోతాడా? లేక చెదరకుండా ఉంటాడా? అని శ్లోకతాత్పర్యం. (**కృష్ణ మహాబాహో**) **కృషిర్భూవాచకః శబ్దో ణశ్చ నిర్వృతివాచకః। విష్ణు స్తద్భావయోగాచ్చ కృష్ణ ఇత్యభిధీయతే**” [కృషిశబ్దం భూమిని చెప్పి సాంసారికమైన భోగాలన్నింటినీ చూపుతున్నది. ‘ణ’కారం మోక్షానందాన్ని చూపుతున్నది. ఈ భోగమోక్షాలు రెండింటినీ తన వశంలో గలవాడుగనుక విష్ణువు కృష్ణుడు అనబడుతున్నాడు] అని చెప్పినట్లు భోగమోక్షనాథుడై చేతనులను ఈ రెండింటిలో దేనిలోనైనా పెట్టగల మహాబలమున్న విశాలమైనభుజములు గలవాడవైన నువ్వు ఇతడిని చెదరగొడతావా? చెదరగొట్టవా? అని అర్థం

**న భవతీత్యప్రతిష్ఠః, ప్రక్రాన్తే బ్రహ్మణః పథి విమూఢః తస్మాత్పథః ప్రచ్యుతః, అతః ఉభయవిభ్రష్టతయా కిమయం నశ్యత్యేవ? ఉత న నశ్యతి? తమేనం సంశయమశేషితశ్ఛేత్తుమర్హసి, స్వతః ప్రత్యక్షేణ యుగపత్ సర్వం సదా పశ్యతస్త్వత్తోऽన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥ 37-39॥**

**శ్రీభగవానువాచ-**

**పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।**
**న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ॥ 40**

**భా॥ శ్రద్ధయా యోగే ప్రక్రాన్తస్య తస్మాత్ప్రచ్యుతస్య ఇహ చాముత్ర చ వినాశో నవిద్యతే-**

---

కరణాధీనమ్, అవిశదానుమానాదిప్రాయమ్, క్రమభావి, కతిపయవిషయమ్, కాదాచిత్కమపి హి త్వదన్యేషాం జ్ఞానమితి భావః। ఏతేన *యో వేత్తి యుగపత్సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః। తం ప్రణమ్య హరిం శాస్త్రం న్యాయతత్త్వం ప్రచక్ష్మహే॥ ఇతి తు భగవన్నాథమునిమిశ్రాణాం వచనమనుసంహితమ్। **న హ్యుపపద్యత** ఇతి యుక్తివిరోధాభిప్రాయః॥ 37-39॥

---

అన్నమాట. 38

ఇక మూడవ శ్లోకంలో తన ఈ సందేహాన్ని తొలగించగలవాడు సర్వజ్ఞుడైన కృష్ణుడే అని చెప్పి, ఈ సందేహాన్ని తీర్చేటట్లు అతడిని ప్రార్థిస్తున్నాడు- (మే ఏతం సంశయం) నా ఈ సందేహాన్ని. (అశేషతః ఛేత్తుమర్హసి) మిగులులేకుండా అంటే పూర్తిగా తీర్చటానికి - సర్వజ్ఞుడూ, పరమకృపాళుడూ నాకు ప్రియమైన స్నేహితుడూ అయిన నువ్వే తగినవాడవు. (అస్య సంశయస్య ఛేత్తా త్వదన్యః న హి ఉపపద్యతే) ఈ సందేహాన్ని పోగొట్టగలవాడుగా నువ్వు తప్ప మరొకడు లేడుగదా. (కృష్ణ) కృష్ణుడు అనే నీ ప్రత్యేకమైన పేరే నువ్వొక్కడివే దీనికి తగినవాడివని చూపుతున్నదే! "కృషామి ఏదినీం పార్థ....కృష్ణో వర్ణశ్చ మే యస్మాత్ తేన కృష్ణోऽహమర్జున॥" [ కుంతీపుత్రుడైన అర్జునా! ఈలోకాన్ని నేను కృషి(వ్యవసాయం)చేస్తున్నాను. నా వర్ణంకూడా కృష్ణవర్ణమై(నలుపు రంగై)యున్నది. అందుచేత నేను కృష్ణుడినైనాను ]. "ఏకైవ పఞ్చధా భూతా ప్రధానా విగ్రహాత్మికా। సర్వశక్తిసమేతాపి పురుషో నియతీరిమాః॥ న జహాతి స్వభావోత్థకారుణ్యేన సమాశ్రితః। పరమేష్ఠీ పుమాన్ విశ్వో నివృత్తః సర్వ ఏవ చ। పఞ్చైతాః శక్తయః ప్రోక్తాః పరస్య పరమాత్మనః॥" (శ్రీవిష్ణుతత్త్వం) [నిత్యవిభూతిద్రవ్యం ఒక్కటే అన్ని శక్తులతోకూడినదిగా, ముఖ్యమైన అయిదువిధాలైన శక్తులై పరమపురుషుడి విగ్రహమైంది. తనకి సహజమైన కరుణతో పరమపురుషుడు ఈ విగ్రహనియతులైన వీటిని వదలడు. పరమేష్ఠి, పుమాన్ విశ్వః నివృత్తః సర్వః అనే ఈ అయిదే పరమవస్తువైన ఆ పరమాత్మయొక్క ఇటువంటి అయిదుశక్తులుగా చెప్పబడుతున్నవి] అనిచెప్పబడినట్లు జీవులవిషయంలో భక్తిఅనే పంటని పెంచటానికి అనాదిగా కృషి చేయటంచేతనూ పంచశక్తిమయమైన అప్రాకృతదివ్యమంగళవిగ్రహంగల వాడుగనుకనూ కృష్ణుడని చెప్పబడే నువ్వే "యో వేత్తి యుగపత్ సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః" (న్యాయతత్త్వం) [ఎవడు సమస్తవస్తువులను ఏకకాలంలో ప్రత్యక్షంగా ఎల్లప్పుడూ సహజంగానే చూస్తున్నాడో] అని స్తుతించదగిన జ్ఞానం గలవాడుగనుక ఈ సందేహాన్ని తీర్చగలిగినవాడు అన్నమాట. నీజ్ఞానం తప్ప మిగతావారి జ్ఞానం ఇంద్రియాలను అపేక్షించేది, స్పష్టత లేనిది, అనుమానాదులతో సాధారణంగా ఉన్నదిన్నీ. కాలక్రమంలో కలిగేదీ, కొన్నివిషయాలని గురించినదీ, కొన్ని సమయాల్లోమాత్రమే కలిగేదిగానూ ఉన్నది. నీ జ్ఞానం దేనినీ ఆశించకుండా సహజమైనదిగా ఉన్నది, ప్రత్యక్షంగా చాలస్పష్టమైనదీ, వెంటనే కలిగేదీ, అన్నింటినీ విషయీకరించేదీ, ఎప్పుడూ ప్రకాశించేదిగానూ ఉన్నది. కనుక నువ్వుతప్ప వేరేదియు ఈ సందేహాన్ని తొలగించగలదికాదు అనిన్నీ నువ్వే ఈ సందేహాన్ని తీర్చగలిగినవాడివనీ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు అని భావం. 39

40. ప్రతిపదార్థం:-పార్థ = కుంతీపుత్రా! తస్య = యోగమును ఆరంభించి, దానినుండి చ్యుతుడైన(జారిన) మనుష్యునికి ఇహ = ప్రాకృతభోగాలలోనో అముత్ర = మోక్షానుభవంలోనో వినాశః = (కోరినది లభించకపోవుట, కోరనిది పొందుట అను) వినాశము నైవ విద్యతే = ఎప్పటికిని కలుగదు. తాత = తండ్రీ! కల్యాణకృత్ కశ్చిత్

**ప్రాకృతస్వర్గాదిభోగానుభవే బ్రహ్మానుభవే చ అభిలషితానవాప్తిరూపః, ప్రత్యవాయాఖ్యానిష్టావాప్తిరూపశ్చ**

40.తా॥చం॥. అథోభయపురుషార్థాన్వయముఖేన ఉభయవిభ్రష్టతాం పరిహరతి-*పార్థ ఇతి। తస్యేత్యనేన పరామృష్టమాకారద్వయమాహ-**శ్రద్ధయే**తి। ఇహాముత్రశబ్దయోర్భూలోకస్వర్గలోకాదిపరత్వం పరిహృత్యాత్ర వివక్షితమాహ-**ప్రాకృతే**తి। యథా ముముక్షోః పుణ్యమపి పాపకోటౌ నిక్షిప్యతే, తథా తస్య స్వర్గాదికమపీహశబ్దనిర్దేశార్హం ప్రకరణసఙ్గతం చేతి భావః। వినాశశబ్దః *ప్రత్యవాయో న విద్యతే(2.40) ఇతి ప్రాగుక్తమప్యత్ర సర్వం సంగృహ్ణాతీత్యాహ-**ప్రత్యవాయాఖ్యే**తి। కల్యాణశబ్దస్యాత్ర ప్రస్తుతవిశేషపర్యవసాన వ్యఞ్జనాయాహ-**నిరతిశయే**తి। గచ్ఛతీత్యనవచ్ఛిన్నవర్తమాననిర్దేశాత్-**కాలత్రయేఽపీ**త్యుక్తమ్। అనేకకాలోపచితానన్తపుణ్యసాధ్యత్వేన ప్రాగపి దుష్కృతాభావః, ఇదానీంచ నిరతిశయకల్యాణరూపయోగప్రవృత్తిః, పరస్తాదపి పుణ్యలోకావాప్తియోగసిద్ధ్యపవర్గప్రభృతిరితి కాలత్రయేపి దుర్గత్య(సంభ)భావః। దుర్గతిః-

= మంచి కార్యమైన ఆత్మసాక్షాత్కారమును చేయువాడు **దుర్గతిం** = కోరని గతిని **న హి గచ్ఛతి** = పొందదుగదా!

వ్యా:- యోగభ్రష్టుడికి అతడు కోరే ప్రాకృతానుభవాలూ, అప్రాకృతానుభవాలూ అన్నీ క్రమంగా లభిస్తాయి అని చెప్పటంద్వారా ఇతడికి రెండూ లభించకపోవటం అనేది ఉంటుందా అన్న ప్రశ్నకి సమాధానం ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. (**తాత పార్థ**) తండ్రీ! కుంతీ పుత్రా! 'తాత' (తండ్రీ!) అని సంబోధించటంద్వారా ప్రేమనీ, 'పార్థ' అని సంబోధించటంద్వారా ఆప్రేమకి కారణమైన సంబంధాన్నీ చూపి, తాను చెప్పే అర్థంలో "లభించనిదాన్ని చెప్పటం, ఎక్కువగాచేసి చెప్పటం, మొదలైన దోషాలు లేవు అని తెలుపబడుతున్నది. (**తస్య**) శ్రద్ధతో యోగాన్ని ఆరంభించి, దానినుండి జారిపోయినవాడికి (మధ్యలో మానివేసినవాడికి). (**ఇహ అముత్ర**) అతడు జీవించే ఈ ప్రాకృతలోకంలోనూ, అతడికి అనంతస్థిరఫలములను ఇయ్యగల అప్రాకృతలోకంలోనూ. ముముక్షువుకి పుణ్యపాపాలనే తేడా లేకుండా, రెండూ వదలుకొనవలసినవే అయి, పాపశబ్దంచేత చెప్పబడినట్లే, పుణ్యఫలమైన స్వర్గాదులూ, 'ఇహ' శబ్దంచేత చెప్పబడే ఈ జన్మఫలంగా చెప్పబడటమే ఇక్కడ తగినదన్నమాట. (**వినాశః నైవ విద్యతే**) ప్రాకృతలోకంలో లభించే స్వర్గం మొదలైన వాటి అనుభవంలోగాని, అప్రాకృతలోకంలో లభించే ఆత్మ, పరమాత్మల అనుభవంలోగాని తాను కోరుకొన్నది లభించకపోవటం, కోరని ప్రత్యవాయం మొదలైన అనుభవాలని పొందటం అనే వినాశాలలో ఏదీ అతడికి ఉండవు. నిత్యమని ఇదివరకే నిరూపించబడిన ఆత్మవస్తువుకి స్వరూపనాశాన్ని నిషేధించటం అనే ప్రసక్తి లేదు గనుకనూ, కలిగే తీరే శరీరనాశాన్ని లేదనటం సాధ్యంగాదుగనుకనూ, "**నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే**"(2-40) ఇత్యాదిస్థలాల్లో చెప్పబడిన ఇష్టప్రాప్తీ, అనిష్టనివృత్తీ లేకపోవటమే ఇక్కడ 'వినాశం' అనబడుతున్నదని గ్రహించాలి. ఇక, "దివిటీతో చూపించి, అతడు నరకాది ఇష్టంలేని ఫలాలను, జన్మాంతరంలో పొంది నశించిపోవటానికి అవకాశం ఉన్నదా?" అనే అర్జునుడి సందేహానికి ఉత్తరార్ధంలో పరిహారం చెప్పటంద్వారా పూర్వార్ధం బలపరచబడుతున్నది- (**కల్యాణకృత్ కశ్చిత్ దుర్గతిం నహి గచ్ఛతి**) చాల గొప్పవైన మంచికార్యమైన యోగాన్ని చేసినవాడు ఎవడూ, భూతభవిష్యద్వర్తమానాల లోనూ, తనకి ఇష్టంలేని గతిని పొందడుగదా! ఇతడు సామాన్యమైన ఒక మంచి కార్యాన్ని చేయటం ఆరంభించి, అందులోనుండి జారిపోతే(మధ్యలో మానివేస్తే), దివిటీతో చూపించబడిన (ప్రత్యేకంగా ఎత్తి చూపించబడిన) అక్కర్లేని నరకాదులను జన్మాంతరాల్లో పొందటానికి అవకాశం ఉన్నది. కాని ఇతడుమాత్రం చాల గొప్పకార్యమైన యోగం అనబడే ఆత్మసాక్షాత్కారాన్ని పొందటానికి కార్యాన్ని ఆరంభించి. ఆ యోగాభ్యాసానికి అలవాటు పడిపోయినవాడు. చేసినంతమట్టుకు వైరాగ్యం మొదలైనవాటిని సంపాదించుకున్న వాడు. కనుక ఆ యోగంనుండి నిశ్చయలోపంవలన మధ్యలో మానివేసినా, కలిగిన వైరాగ్యాదులు ఏదో ఒక దుర్భాగ్యంచేత నశించినా, జన్మాంతరంలోకూడా దుర్గతులైన నరకాదులకో, లేక మరేవో ఇష్టంలేని గతులకో పోయే అవకాశమే లేదుగదా అని భావం. ఈ యోగాన్ని చెప్పటానికి ప్రయోగించిన విశేషమైన కల్యాణశబ్దం ఈ యోగంచాలగొప్పదీ మంచిదీ అయిన కార్యం అని చెప్పుతున్నది. దుర్గతిశబ్దం "**కాం గతిం**" అన్నప్పుడు అర్జునుడిచేత తలచబడిన

**వినాశో నవిద్యత ఇత్యర్థః; న హి నిరతిశయకల్యాణరూపయోగకృత్కశ్చిత్కాలత్రయేపి దుర్గతిం గచ్ఛతి ॥40**

**భా॥ కథమయం భవిష్యతీత్యాహ-**

***ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః।***
***శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥ 41***

**భా॥ యజ్జాతీయభోగాభికాఙ్క్షయా యోగాత్ప్రచ్యుతోఽయమతిపుణ్యకృతాం ప్రాప్యాన్ లోకాన్**

నిరయోనిష్టమాత్రం వా। హిర్త్వేతౌ, ప్రసిద్ధౌ వా। న హి యోగే ప్రక్రాన్తస్య కస్యచిత్క్వచిత్కాలే దుర్గతిప్రాప్తిః కుతశ్చిత్ప్రమాణాత్సిద్ధేతి భావః॥ 40 ॥

41.తా॥చం॥ ఉభయభ్రష్టతాపరిహారాయోక్తముభయాన్వయం ప్రపఞ్చయతి- *ప్రాప్యేత్యాదినా *పరాంగతిమిత్యన్తేన। యోగభ్రంశహేతుం పుణ్యకృల్లోకప్రాప్తికృతాతిశయితప్రాకృతపురుషార్థయోగే కర్మాఖ్య-సాధనరహితత్వేఽపి యోగమాహాత్మ్యస్యైవ యోగారమ్భయోగ్యకులోద్భవహేతుత్వం చ ప్రదర్శయతి-

భోగమోక్షనరకాల్లో నరకగతినిగాని, లేదా, ఇతడు ఇష్టపడని సమస్తమైన గతులనీ చెప్తున్నది. '**న గచ్ఛతి**' (పోవటం లేదు) అని వర్తమానప్రయోగం చెయ్యటం మూడుకాలాల్లోనూ ఇతడికి దుర్గతి లేదు అని చూపుతున్నది. చాలాకాలం ప్రయత్నించి సంపాదించబడిన లెక్కలేనన్ని పుణ్యాలు చేసినవాడికే యోగప్రయత్నం వస్తుందిగను భూతకాలంలో ఇతడికి దుర్గతి లేకపోయెనని సిద్ధం. ఇప్పుడు చాల గొప్పదీ మంచిదీ అయిన కార్యమైన యోగంలో ప్రయత్నించేదుగనుక వర్తమానంలో దుర్గతిని పొందే అవకాశం లేదు. భవిష్యత్తులోకూడా పుణ్యలోకావాప్తి, మంచివంశంలో జన్మించటం, యోగం అనుష్ఠించటం, మోక్షమే సిద్ధించటం, ఇకపైరాబోయే శ్లోకాల్లో అతడికి లభిస్తాయని నిరూపించబడుతున్నది గనుక దుర్గతికి అవకాశంలేదు అని భావం. "హి"శబ్దం- పూర్వార్ధంలో చెప్పబడిన వినాశంలేకపోవటానికి ఉత్తరార్ధం హేతువుని చూపుతున్నది అని తెలుపబడుతున్నది. లేదా, ఉత్తరార్ధంలో చెప్పబడిన అర్థం ప్రసిద్ధమైనది అని చెప్పటానికీ కావచ్చు. యోగాన్ని ఆరంభించినవాడెవడైనా ఎప్పటికైనా దుర్గతిని పొందుతాడు అని ఏ ప్రమాణంచెప్పుతున్నట్లు లేదు అని భావం. 40.

41. ప్రతిపదార్థం:-***యోగభ్రష్టః*** = యోగాన్ని ఆరంభించి దానినుండి జారినవాడు(యోగమాహాత్మ్యంచేతనే) ***పుణ్యకృతాం లోకాన్ ప్రాప్య*** = గొప్ప పుణ్యం చేసినవారు పొందే లోకాలను పొంది, ***శాశ్వతీః సమాః*** = (అచ్చటనున్న భోగములలో తృప్తికలిగేంతవరకూ) చాలకాలము ***ఉషిత్వా*** = ఆ లోకాల్లో జీవించి ***శుచీనాం*** = పరిశుద్ధులును, ***శ్రీమతాం***= మంచిగుణముల సంపదనిండుగానున్నవారి ***మహతి గేహే*** = గొప్ప గృహాలలో ***అభిజాయతే*** = జన్మిస్తాడు.

వ్యా.- రెండురకాలైన యోగభ్రష్టులకు జన్మాంతరాలలో ఏమి అవుతుందో రెండు శ్లోకాల్లో వివరించటం ద్వారా, వారికి భోగమోక్షాల్లో రెండూ కాలక్రమంలో కలుగుతాయి అని వెనుకటి శ్లోకంలో చెప్పినదానిని వివరిస్తున్నారు. యోగభ్రష్టులలో రెండు రకాలేమిటి అంటే- (1)యోగాన్ని ఆరంభించగనే అందులోనుంచి విరమించుకొన్నవాడు, (2) చాలాకాలం యోగాభ్యాసం చేసినతరువాత అందులోనుంచి చ్యుతుడైనవాడు. అందులో ఈ శ్లోకంలో యోగాన్ని ఆరంభించినవెంటనే అందులోంచి విరమించుకొనినవాడికి ఏమిటి జరుగుతుంది అనేవిషయాన్ని వర్ణిస్తున్నాడు. యోగాన్ని చాలకాలం చేసినతరువాత దానినుండి విరమించుకొనినవాడికి ఏమి జరుగుతుందో తరువాతి శ్లోకంలో వివరించబడుతుంది. ఈ విధంగా విడదీసి చెప్పటానికి కారణం ఏమిటంటే, (1) ఈ శ్లోకంలో పూర్వార్ధంలో ఇతడు పలుపుణ్యలోకాల్లో చాలకాలం అనుభవిస్తూంటాడని చెప్పటంచేత యోగం ఆరంభించి, కొంచెంకాలంలోనే వైరాగ్యం పొందకుండనే ఉన్నందువలన ఆ పుణ్యలోకాల్లో అనుభవాన్ని ఆశించగోరి, దానివలన యోగానికి ఆటంకం కలిగినవాడు ఇతడు అని స్పష్టమౌతోంది. (2) ఈవిధంగా చాలాకాలంతరువాత పరిశుద్ధి, మంచి గుణసంపత్తి కలిగినవారి వంశంలో జన్మిస్తాడని తరువాతి శ్లోకంలో చెప్పటంచేత చాలాకాలం యోగాన్ని చేస్తూ చిన్నచిన్నకారణాలవలన దానినుండి భ్రష్టుడైనవాడు తరువాతి శ్లోకంలో చెప్పబడినవాడు అని స్పష్టమౌతుంది. (***పుణ్యకృతాం లోకాన్ ప్రాప్య***) ఎటువంటి భోగాలను పొందాలని

**ప్రాప్య తజ్జాతీయానతికల్యాణాన్ భోగాన్ యోగమాహాత్మ్యాదేవ భుఞ్జానో యావత్తద్భోగతృణావసానం శాశ్వతీస్సమాస్తత్రోషిత్వా తస్మిన్ భోగే వితృష్ణః శుచీనాం శ్రీమతాం యోగోపక్రమయోగ్యానాం కులే యోగోపక్రమే భ్రష్టో యోగమాహాత్మ్యాజ్జాయతే ॥ 41 ॥**

**యజ్జాతీయే**తి। సర్వేషాం మాత్రయా పుణ్యకృత్త్వసద్భావేఽపి కేషుచిత్పుణ్యకృచ్ఛబ్దప్రయోగస్తేషామతిశయిత పుణ్యకృత్త్వనిబన్ధన ఇత్యాహ-**అతిపుణ్యకృతా**మితి । తజ్జాతీయత్వేఽపి తతోఽతిశయితత్వాయ **అతికల్యాణాని**త్యుక్తమ్। దృశ్యతే హ్యేకజాతీయేష్వపి రూపరసగన్ధాదిషు భూలోకేఽపి తారతమ్యమ్ । ఏవం దివ్యాదివ్యభేదః । యది పురాకృతైః పుణ్యైః పుణ్యలోకావాప్తిః; పాపైరపి పురాకృతైః పాపలోకప్రాప్తిస్స్యాదిత్యత్రాహ- **యోగమాహాత్మ్యాదేవే**తి । ధర్మార్థసంపాదితద్రవ్యస్య భోగార్థవినియోగవదితి భావః। నహ్యసౌ పుణ్యక్షయాదివ యోగమాహాత్మ్యక్షయాన్నివర్తతే, తస్యాక్షయత్వాదితి దర్శయితుం-**యావ**దిత్యాదికముక్తమ్ । విషమవిపాక-సమయకర్మమూలసత్త్వోన్మేషకృతవివేకోదయవశాన్నిరన్తరభోగప్రకర్షాదివశాచ్చ వైతృష్ణ్యసంభవస్సౌభరిప్రభృతి-వృత్తాన్తేషు భావ్యః । శుచిత్వం శ్రీమత్త్వం చ అదృష్టద్వారా దృష్టద్వారా చ యోగోపకారకమిత్యాహ- **యోగోపక్రమ యోగ్యానా**మితి । యోగభ్రష్టస్య స్వాన్వయాద్యోగోపక్రమానుగుణస్వభావనామిత్యర్థః । అథ వా యోగినామేవ కులే ఇతి ఇతోఽప్యతిశయితజన్మనో వక్ష్యమాణత్వాత్ *శుచీనాం ఇత్యాదివిశేషణసామర్థ్యాచ్చ యోగోపక్రమే భ్రష్ట ఇత్యుక్తమ్॥ 41 ॥

కోరుకొనటంచేత ఇతడు యోగాన్ని ఆరంభించగానే దానినుండి విరమించుకున్నాడో, పుణ్యశాలులుపొందే లోకాల్లో అటువంటి భోగాలని ఇతడు పొంది. దీనివలన ఇతడు యోగంనుండి విరమించుకొనటానికి కారణంకూడా తెలుపబడినట్లైంది. లోకంలో అందరూ కొంతమట్టుకు పుణ్యం చేసినవారైనా, కొంతమంది పుణ్యశాలులు అనటం ఎక్కువ పుణ్యం చేసినటువంటివారినిబట్టి. ఎక్కువ పుణ్యం చేసినవాళ్ళచేత పొందబడదగిన లోకాలను– అటువంటి పుణ్యం చేయకపోయినా, వాటిని ఆశించటమే కారణంగా యోగమాహాత్మ్యంచేత, ఇతడు పొందుతున్నాడన్నమాట. ఈవిధంగా పుణాత్ములు పొందే లోకాలని పొందటమేకాకుండా, ఆయా లోకాల్లో వారికంటే విశేషమైన భోగాలను యోగమాహాత్మ్యంవలననే పొందటంకూడా అవుతున్నదన్నమాట. (**శాశ్వతీః సమాః ఉషిత్వా**) దీర్ఘకాలంఆయా లోకాల్లో గడిపి. పుణ్యకర్మలను చేసి, దాని ఫలంగా ఆయా లోకాలని పొందినవాడైతే, "**క్షీణేపుణ్యే మర్త్యలోకం విశన్తి**" (పుణ్యానుభవం పూర్తికాగానే, ఈ మనుష్యలోకానికి తిరిగి వస్తారు) అని చెప్పినట్లుగా, ఇతడు పుణ్యలోకాల్లో ఉండే కాలం పరిమితమయే ఉంటుంది. ఉన్నప్పుడు అనుభవించే అనుభవాలుకూడా పుణ్యంతాలూకు పరిమితిని బట్టి అంతంతమాత్రంగానే ఉంటాయి. ఈ యోగభ్రష్టుడుమాత్రం ఆశించటమే కారణంగా నశించని యోగమాహాత్మ్యంచేత ఆలోకాలని పొందినవాడుగనుక, ఆశతీరేంతవరకూ చాలాకాలం ఆ లోకాల్లో ఉంటాడనిన్నీ, అలా ఉన్నప్పుడు ఆ పుణ్యాత్ములకంటే చాలాగొప్ప భోగాలను అక్కడ అనుభవిస్తాడు అనిన్నీ తెలుపబడుతున్నది. దీనివలన జ్యోతిష్టోమాది కర్మలను వాటి ఫలములైన స్వర్గాది లోకాలను కోరకుండానే ఇతడు చెయ్యటంచేత, ఇతడు ఆ భోగాలను పొందకుండా పోతాడేమో అనే అర్జునుడి సందేహానికి సమాధానం చెప్పబడినట్లైంది. పుణ్యలోకసాధనాలను ఇతడు అనుష్ఠించకపోయినా, యోగమాహాత్మ్యమే ఇతడు కోరిన సమస్తపుణ్యలోకానుభవాలనీ ఆశతీరేంతవరకూ ఇతడికి కల్పించుతున్నదని భావం. అంతటితో ఆగకుండా, విరక్తిపొందదగిన ఆ ప్రాకృతభోగాల్లో విరక్తినీ, పక్వమైన పుణ్యకర్మవలన కలిగే సత్త్వగుణఆధిక్యతచేత కలిగే వివేకాన్ని కలిగించటంద్వారాను, చాలకాలం భోగాలని అనుభవించటంద్వారానూ సౌభరి మొదలైనవారికివలె మరొకసాధనాన్ని ఆశించకుండా తానే కలిగించి ఆ తరువాతకూడా పూర్వపాపఫలమైన లోకాలనువేటినీ ఇతడు పొందకుండాచేసి, మోక్షసాధనమైన యోగాన్ని మరల ఆరంభించదగిన వంశంలో ఇతడు జన్మించేటట్లు చేస్తుంది ఈ యోగమాహాత్మ్యం అని ఉత్తరార్థం అంటున్నది. (**యోగభ్రష్టః**) వెనుకచెప్పినట్లుగా, యోగాన్ని ఆరంభించగనే దానినుండి విరమించుకొనినవాడు (**శుచీనాం**) ఆత్మేతర శబ్దాదివిషయాల్లో అభినివేశంలేకుండా చేసే పరిశుద్ధిగలవారు, (**శ్రీమతాం**) తమతో సంబంధంగలవారికీ

అథవా యోగినామేవ కులే మహతి (భవతి) ధీమతామ్।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్॥ 42.

**భా॥ పరిపక్వయోగశ్చలితశ్చేత్, యోగినాం ధీమతాం యోగం కుర్వతాం స్వయమేవ యోగోపదేశక్షమాణాం మహతాం కులే భవతి; తదేతదుభయవిధంయోగయోగానాం యోగినాం చ**

42.తా॥చం॥ *అథవేతి వ్యవస్థితవికల్పార్థమ్, అతిశయితజన్మనిర్దేశోఽతిశయితహేతుసాకాంక్ష ఇతి దర్శయితుం **పరిపక్వయోగశ్చలితశ్చేది**త్యుక్తమ్। *యోగినాం కులే ఇతి కస్యచిద్యోగినస్సన్తానే ప్రసూతిర్నోచ్యతే తావన్మాత్రస్యాత్యన్తయోగోపకారకత్వాభావాత్, కిం తూపదేశార్హత్వాయ యోగినాం సతామేవ పుత్రాదిత్వేన జాయత ఇతి దర్శయితుం యోగం కుర్వతామితి వర్తమాననిర్దేశః। *శుచీనాం శ్రీమతామిత్యన్యస్మాదుపదేష్టు ర్యోగాధిగమం ప్రత్యానుగుణ్యమాత్రముక్తమ్; ఇహ తు *ధీమతామితి వచనాత్తేషామేవోపదేష్టృత్వయోగ్యతా ఉచ్యత ఇత్యాహ-**స్వయమేవే**తి। *పశుర్మనుష్య పక్షీ వా యే చ వైష్ణవసంశ్రయాః (భార.), *తవదాస్యసుఖైక-సఙ్గినాం (స్తో.55) ఇత్యాదిప్రతిపాదితవైభవయుక్తైర్మహత్త్వమ్। పూర్వశ్లోకస్థగేహశబ్దతుల్యార్థత్వాదత్రాపి కులశబ్దో గృహవాచీ। **ఏతదుభయవిధ**మితి-సాధారణస్యేదృశమిత్యనువాదస్య ఉభయాన్వయిత్వమేవ హ్యుచితమితి భావః। ప్రకృతిమాత్రదర్శిజనవిషయేణ లోకశబ్దేనం ముముక్షువ్యతిరిక్తవివక్షామాహ- **ప్రాకృతానా**మితి।

యోగారంభం చేయించగల గుణసంపదగలవారైన పెద్దల (గేహే) గృహంలో (అభిజాయతే) యోగమాహాత్మ్యంచేతనే జన్మిస్తాడు అన్నంతపరివృద్ధిగలవారై గుణసంపత్తి నిండుగానున్నవారి గృహంలో జన్మ- యోగభ్రష్టుడికి అదృష్టమనే పుణ్యాన్ని కలిగించటం, ప్రత్యక్షంగా ఆత్మయందు అభినివేశాన్ని కలిగించటం, భ్రష్టమైన యోగాన్ని ఇతడు తిరిగి నడిపించటాన్నీ, యోగమాహాత్మ్యం చేస్తుంది అని భావం. 41.

42.ప్రతిపదార్థం:-*అథవా* = లేక, *ధీమతాం* = మహాజ్ఞానులైన *యోగినాం ఏవ* = యోగులున్నదే అయిన *మహతి కులే* = గొప్ప కులంలో *(అభిజాయతే* = పుట్టుచున్నాడు) *ఈదృశం యత్ జన్మ ఏతత్* = (వెనుకటి శ్లోకములోను,ఈ శ్లోకములోను చెప్పబడిన) రెండువిధములైన ఈ పుట్టుకయు *లోకే* = ఈ లోకంలో *దుర్లభతాం హి* = (జనులకు) అతిదుర్లభమైనది గదా!

వ్యా. యోగం పరిపక్వమైనతరువాత దానినుండి భ్రష్టుడైనవాడు పొందేగొప్పతనాన్ని ఈ శ్లోకం చెప్పుతున్నది. (అథవా) వ్యవస్థితమైన వికల్పమై. యోగంముదిరినతరువాత దాన్నుంచి జారిపోయినవాడికి కలిగేది ఏమిటో చెప్పుతున్నది. వెనుకశ్లోకంలో చెప్పబడినవాడికంటే శ్రేష్టమైన జన్మ ఇతడికి చెప్పబడింది గనుక, ఇతడు యోగం ప్రారంభించగనే చ్యుతుడైనవానికంటే, అధికమైన అర్హతని పొందిఉండాలి. కనుక యోగం ముదిరినతరువాత జారినవాడిగా ఉండాలి అని భావం. (యోగినాం ఏవ మహతి కులే) "అభిజాయతే" అన్న క్రియాపదాన్ని వెనుకటి శ్లోకంలోంచి అధ్యాహరించుకోవాలి. గొప్పయోగులకులంలో జన్మిస్తున్నాడు. "**కులే భవతి**" అని పాఠం అయినప్పుడు వెనకటి శ్లోకంలోంచి క్రియని తెచ్చుకోవలసిన అవసరం లేదు. (యోగినాం ఏవ మహతి కులే)వెనకటి శ్లోకంలో చెప్పబడిన వాడు యోగాన్ని ముందుకు తీసుకొనివెళ్ళగల అవకాశమున్న కులంలో పుడుతాడు. ఇతడు పరంపర పరంపరగా యోగాభ్యాసం చేస్తూవస్తున్న వారి కులంలోనే పుడుతున్నాడు. వెనకటి శ్లోకంలో 'గేహే' అని, ఈ శ్లోకంలో 'కులే' అన్న పదాలకి ఒకటే అర్థం. నిష్ఠాగరిష్ఠుల వంశంలోనూ మంచివారి కుటుంబంలోనూ పుట్టినవారే ఇద్దరూకూడా. ముందరివాడి కులంలో యోగాన్ని ముందుకి నడిపించగల అవకాశాలున్నవే తప్ప, అతడి తండ్రి మొదలైనవారు ప్రత్యక్షంగా యోగాన్ని ఉపదేశించదగిన యోగులుకారు. ఈ శ్లోకంలో "ధీమతాం యోగినాం కులే"(మంచి జ్ఞానంగల యోగుల కులంలో) అని చెప్పబడినందున ఇతడి తండ్రితాతలు యోగాన్ని అనుష్ఠించినవారై, దాన్ని ఉపదేశించటానికి అర్హతపొందినవారైయుండిరి అని స్పష్టం. ఈవిధంగా శ్రేష్ఠతని పొందిన కులంగనుక "మహతి కులే" అని మూలంలోనూ, మహతాం కులే అని భాష్యంలోనూ

**కుల జన్మ, లోకే ప్రాకృతానాం దుర్లభతరమ్; ఏతత్తు యోగమాహాత్మ్యకృతమ్॥ 42 ॥**

*తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్ ।*
*యతతే చ తతో భూయః సంసిద్ధౌ కురునన్దన ॥* 43
*పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః ।* 43*

**భా॥ తత్ర జన్మని తమేవ పౌర్వదైహికం యోగవిషయం బుద్ధిసంయోగం లభతే। తతస్సుప్త-ప్రబుద్ధవద్భూయస్సంసిద్ధౌ యతతే । యథా నాన్తరాయహతో భవతి; తథా యతతే। తేన పూర్వాభ్యాసేన-**

దుర్లభతరం కథం లభ్యేతేత్యత్రేదృశశబ్దాభిప్రేతమాహ-**ఏతత్త్వితి** ॥ 42 ॥

43,43*।తా.చం॥ తతః కిమాయాతమపవర్గస్య, పూర్వదేహారబ్ధస్య యోగస్య శిథిలత్వాత్; యోగికులజన్మమాత్రస్య చ మోక్షహేతుత్వాభావాదిత్యత్రోత్తరం తత్ర తమితి। తత్రశబ్దస్య సప్తమీసామ్యాద్గేహ-విషయత్వభ్రమవ్యుదాసాయ పూర్వోక్తవాక్యార్థేనాన్వయమాహ- **తత్ర జన్మనీ**త్యాదీతి । తత్పూర్వదేహే సంసార-హేతుబుద్ధేరపి సద్భావాత్తద్వ్యవచ్ఛేదాయ తమిత్యుక్తమిత్యాహ- **యోగవిషయ**మితి । తతః బుద్ధిసంయోగా-దిత్యర్థః। జన్మాన్తరే సమస్తసంస్కారతిరోధానస్య దృశ్యమానత్వాత్కథమిదముపపద్యత ఇతి శఙ్కాయాం పుణ్యకృతాం తథావిధసంస్కారభ్రంశో నాస్తీతి ప్రదర్శనాయ **సుప్తప్రబుద్ధవది**తి దృష్టాన్త ఉక్తః। సంసిద్ధౌ ఇత్యత్రోపర్తాభిప్రేతమాహ-**యథే**తి। తేనేత్యస్యార్థో **యోగవిషయేణే**తి। తేనైవ ఇత్యవధారణఫలితమాహ

చెప్పబడింది. "పశుర్మనుష్యః పక్షీ వా యే చ వైష్ణవసంశ్రయాః" (వైష్ణవుడిని ఆశ్రయించిన పశువు, మనుష్యుడు, పక్షి అనే ఏవి అయినా మంచిగతినిపొందుతారు), "తవ దాస్యసుఖైకసఙ్గినాం భవనేష్వస్త్వపి కీటజన్మ మే"(స్తో. 55) (నీయొక్క శేషత్వమనే సుఖం ఒక్కదానిలోనే సంగముగలవారి గృహాల్లో దాసుడికి కీటజన్మమైనా సరే కలుగవలెను) మొదలైనవాటిలో చెప్పబడినటువంటి గొప్పతనంగల కులం అని భావన. (ఈదృశం యత్ జన్మ ఏతత్) వెనుకటి శ్లోకంలో చెప్పబడిన యోగయోగ్యకులంలో జన్మించటము, ఈ శ్లోకంలో చెప్పబడిన యోగికులజన్మము అనే ఈ రెండు (లోకే దుర్లభతరం హి) "కనబడితే అదే గొప్ప" అనిపించే ఈలోకంలోనున్న ప్రాకృతులకు లభించటమే చాల కష్టంగదా! ఇటువంటి దుర్లభమైన జన్మ ఈ ఇద్దరికీ యోగమాహాత్మ్యంవలన లభిస్తున్నది అని భావం. 42.

43,43 ప్రతిపదార్థం:-*తత్ర* = ఆ జన్మలో *పౌర్వదైహికం* = పూర్వజన్మలో కలిగిన *తం బుద్ధిసంయోగం* = (యోగవిషయమైన) ఆ బుద్ధిసంయోగమును(కలిగియుండుటను) *లభతే* = పొందుచున్నాడు. *కురునందన* = ఓ కురువంశజుడా! *తతః* = ఆ పిదప *భూయః* = తిరిగి(మరల) *సంసిద్ధౌ* = యోగము బాగుగా పూర్తిచేయుటకు *యతతే* = ప్రయత్నమును చేయుచున్నాడు. *తేన పూర్వాభ్యాసేన ఏవ* = పూర్వజన్మలో కలిగిన ఆ యోగాభ్యాసముచేతనే *సః*= అతడు *అవశః అపి*= తన వశమును పోగొట్టుకొనినవాడిగనే *హ్రియతే*= (యోగములోనికే) లాగుకొనబడుచున్నాడు.

వ్యా. – సత్పురుషుల లేక యోగుల వంశంలో పుట్టినమాత్రముననే అతడికి ఆత్మప్రాప్తి అనే మోక్షం లభిస్తుందా? పూర్వజన్మలోనే ఆత్మప్రాప్తిసాధనమైన యోగం అడ్డుకొనబడిందిగదా! అనే ప్రశ్నకి సమాధానం చెప్పబడుతున్నది. (తత్ర) ఆ జన్మలో. దూరంలోనున్న "కులే" లేక "గేహే" అనేపదాలతో తరువాతి "జన్మ యత్ ఈదృశం" అన్నప్పుడు ఉన్న 'జన్మ' అనేపదాన్ని తత్ర శబ్దం చెప్తుందని భావించటం ఉచితం. (పౌర్వదైహికం తం బుద్ధిసంయోగం లభతే) పూర్వజన్మలో అడ్డుకొనబడిన ఆ యోగవిషయమైన బుద్ధిని కలిగియుండటం పొందుతున్నాడు. పూర్వజన్మలో యోగాన్ని అడ్డుకొన్న బుద్ధి ఉన్నప్పటికీ, యోగమాహాత్మ్యం ఆ బుద్ధిని తిరిగి తలెత్తకుండాచేసి, అడ్డుకొనబడిన ఆ యోగవిషయకమైన బుద్ధిసంయోగాన్నే(బుద్ధిని కలిగియుండటాన్నే)మరొకసారి కలిగిస్తున్నది అని భావం. (తతః) ఆ బుద్ధిసంయోగంవలన (భూయః సంసిద్ధౌ యతతే చ) నిద్రపోయినవాడు తెలివిరాగానే వెనుటి కార్యాన్ని ముందుకు నడిపించినట్లే, తిరిగి, యోగాన్ని పూర్తిచెయ్యటానికి ప్రయత్నంకూడా చేస్తున్నాడు. పూర్వజన్మలో ఉన్న సంస్కారాలు ఈ జన్మలో నశించి పోయినట్లు కనబడినప్పటికీ, చాల గొప్ప పుణ్యకార్యమైన యోగాన్ని చేసినవాడికి ఆ సంస్కారం ఎప్పటికీ నశించదు. నిద్రపోయినవాడికి పూర్వసంస్కారం నశించనట్లే అని భావన. **'సిద్ధౌ యతతే'** అనకుండా, **'సంసిద్ధౌ యతతే'** అనటంచేత

**పూర్వేణ యోగవిషయేణాభ్యాసేన సః యోగభ్రష్టో హ్యవశోఽపి యోగ ఏవ హ్రియతే । ప్రసిద్ధం హ్యేతద్యోగమాహాత్మ్యమిత్యర్థః ॥ 43, *44.**

**జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥ 44**

**భా॥ అప్రవృత్తియోగో యోగే జిజ్ఞాసురపి తతశ్చలితమానసః పునరపి తామేవ జిజ్ఞాసాం**

---

**-యోగ ఏవ హ్రియత** ఇతి। హిశబ్దార్థమాహ- **ప్రసిద్ధమి**తి। ప్రసిద్ధిశ్చాదిభరతవిదురభీష్మాదివృత్తాన్తేషు ద్రష్టవ్యా। పార్థకురునన్దనశబ్దాభ్యాముభయకులశుద్ధ్యాదిసూచకాభ్యామర్జునస్యాపి శుచీనాం శ్రీమతామిత్యాద్యన్వయ స్సూచితః॥

*44.తా.చం॥ *జిజ్ఞాసుః ఇత్యాదిప్రకరణవశాద్వాసనాయా విచ్ఛిన్న(ఘటక)త్వప్రదర్శనార్థమిత్యాహ- **అప్రవృత్తే**తి। *జిజ్ఞాసురపి ఇతి సన్నన్తాపిశబ్దయోస్సామర్థ్యాత్-**అప్రవృత్తయోగ** ఇత్యుక్తమ్। యద్యపి *న లోకావ్యయనిష్ఠాఖలర్థతృనామ్(అష్టా.2.3.69) ఇతి కర్మణి షష్ఠీనిషేధః; తథాఽప్యత్ర సమ్బన్ధసామాన్యవివక్షయా *యోగస్య ఇతి షష్ఠీ। యోగినశ్చలితస్య యోగః, ప్రక్రాన్తయోగస్య చలితస్య తత్ప్రక్రమః, యోగమారురుక్షో-శ్చలితస్యారురుక్షేతి తత్తదవస్థానురూపం ప్రతిసమాధానమితి భావః। **కర్మయోగాదికం**-కర్మయోగజ్ఞానయోగా-విత్యర్థః। యద్వా కర్మయోగ ఉపక్రమో యస్యాత్మసాక్షాత్కారరూపస్య యోగస్య స తథోక్తః। బ్రహ్మశబ్దోఽత్ర

---

పూర్వజన్మలోవలె ఆటంకపరచకుండా పూర్తిచేసేటట్లు బాగా ప్రయత్నిస్తాడు అని తెలుపబడుతున్నది. "**భూయః సంసిద్ధా**" అని అధికమైన సిద్ధిని చూపుతున్నదని చెప్పవచ్చు. (**తేన పూర్వాభ్యాసేన ఏవ**) పూర్వజన్మలోనున్న ఆ యోగాభ్యాసంచేతనే, (**సః**) ఆ యోగభ్రష్టుడు (**అవశోపి హ్రియతే**) తన వశంలో లేకనే ఆ యోగంలోకి లాగబడుతున్నాడు. "పూర్వజన్మలో నున్న ఆ యోగాభ్యాసంచేతనే లాగబడుతున్నాడు" అనటంచేత, యోగములోనికే లాగబడుతున్నాడు అని సిద్ధిస్తున్నది. (**హి**) ఈ యోగమాహాత్మ్యం ప్రసిద్ధమైనది గదా! జడభరతులు, విదురులు, భీష్ములవారు మొదలైనవారి చరిత్రలలో ఇదిప్రసిద్ధంగదా అనిభావం. ఈ శ్లోకంలోఉన్న **కురునందన**(కురువంశంలో జన్మించినవాడా) అన్న శబ్దంచేతను, ఈ ప్రకరణారంభంలోని "**పార్థ**" (పృథ అనబడే కుంతియొక్క కుమారా!) అనే శబ్దంచేతనూ తండ్రిగారి వలెను తల్లిగారివలెను పరమపరిశుద్ధులై గుణశ్రేష్ఠసంపత్తి బాగాఉన్నటువంటివారివంశంలో జన్మించిననువ్వు ఆగి-పోయిన యోగాన్ని తిరిగిముందుకు నడిపించటానికి బాగా తగియున్నవాడవు అనే భావం చూపబడుతున్నది. 43, *44

*44 ప్రతిపదార్థం:-**యోగస్య జిజ్ఞాసుః అపి** = యోగమును తెలిసికొని అనుష్ఠించగోరువాడును (అందులోనుండి చ్యుతుడైన పిదపకూడ యోగమాహాత్మ్యముచేతనే వెనుక చెప్పిన పద్ధతిలో ఆ యోగమును పూర్తిచేసి) **శబ్దబ్రహ్మ అతివర్తతే** = శబ్దబ్రహ్మమనబడే ప్రకృతిని దాటియుండును.

వ్యా. యోగాన్ని ఆరంభించిగానే చ్యుతుడైనవాడును, యోగము ముదిరినతరువాత చ్యుతుడైనవాడును, మరుజన్మలో ఆ యోగముయొక్క పూర్తిని పొందుతున్నారనుట సరియే, యోగాన్ని అనుష్ఠించగోరి దానిని ఆరంభించకనే ఆ కోరికనుండి చ్యుతుడైనవాడుకూడ, దానిని ఆరంభించగోరిన మాహాత్మ్యముచేతనే తరువాతి జన్మలో వెనుక చెప్పిన రీతిలో యోగాన్ని పూర్తిచేసి ప్రకృతిసంబంధాన్ని ఛేదించుకొంటున్నాడు. యోగమాహాత్మ్యం ఇటువంటిది అని అంటున్నారు ఈ శ్లోకభాగంలో. (**యోగస్య జిజ్ఞాసురపి**) యోగాన్ని తెలిసికొని, అనుష్ఠించాలని కోరినవాడుకూడా జ్ఞానంమాత్రం ప్రయోజనం లేనిది గనుక, అనుష్ఠించటానికి తెలుసుకోగోరిన వాడున్నూ అని భావం. "**అపి**"శబ్దంచేత వెనుకటి శ్లోకంలో చెప్పబడినవాడు తక్కువవాడు అని తెలుపబడుతోంది. "**జిజ్ఞాసుః**" (తెలిసికొని అనుష్ఠించాలని అనుకున్నవాడు) అని ఇతడిని చెప్పకపోవటంచేత, ఇతడికి యోగాన్ని అనుష్ఠించాలని కోరిక ఉన్నదే తప్ప ఇంకా ఇతడు యోగాన్నిఆరంభించలేదు అని స్పష్టమౌతున్నది. ఈ విధంగా అనుష్ఠించాలని కోరినదశలో ఉన్నప్పుడే వెనకటి అధికారివలె ఇతడుకూడా తనదశలోంచి జారిపోయినాడు అని గ్రహించాలి. (**యోగస్య జిజ్ఞాసుః**) "**న లోకావ్యయనిష్ఠా ఖలర్థతృనాం**"(అష్టా. 2. 3. 69) (లాదేశం, ఉప్రత్యయం, ఉకప్రత్యయం, అవ్యయం, నిష్ఠాప్రత్యయం, ఖలర్థప్రత్యయం, తృన్ ప్రత్యయం అనేవి చివరనగల పదాల ప్రయోగాల్లో (వాటితోబాటు

**ప్రాప్య కర్మయోగాదికం యోగమనుష్ఠాయ శబ్దబ్రహ్మాతివర్తతే। శబ్దబ్రహ్మ-దేవమనుష్యపృథివ్యన్తరిక్ష-**

న పరబ్రహ్మవిషయః, తస్యావర్తనీయత్వానుపపత్తేః, *శబ్దబ్రహ్మ ఇతి విశేషణాయోగాచ్చ । అత ఏవ న జీవవిషయః। నాపి వేదవిషయః, తస్యాప్యతివర్తనీయత్వానిరూపణాత్। నాపి లక్షణయా వేదప్రతిపాద్యకర్మవిషయః; తత్ఫలవిషయో వా, తత్రాపి వేదే బ్రహ్మశబ్దస్య గౌణః ప్రయోగః, తస్య పరస్తాల్లక్షణా, ఉపనిషదంశాత్సఙ్కోచ ఇతి బహుదోషప్రసఙ్గాత్। నాపి శబ్దజన్యం జ్ఞానమాత్రం శబ్దబ్రహ్మ, యోగం జిజ్ఞాసోస్తదతివృత్తేర్విరుద్ధత్వాత్। *స్వాధ్యాయాద్యోగమాసీత యోగాత్స్వాధ్యాయమామనేత్ (వి.పు.6.6.2) ఇత్యాది ప్రకోపప్రసఙ్గాచ్చ। యోగమారురుక్షుః పురుషశ్శబ్దశ్రవణజనితజ్ఞానమాత్రవతః పురుషాదధికః *బ్రాహ్మణేషు చ విద్వాంసో విద్వత్సు కృతబుద్ధయః। కృతబుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవాదినః ॥ (మను.1.97) ఇతివదితి చేత్, తదపి న; అధ్యాహారాద్యాపాతాత్, అప్రస్తుతాభిధానప్రసఙ్గాత్, పూర్వోత్తరవాక్యానన్వయాచ్చ। అతః ప్రకృతావపి బ్రహ్మశబ్ద ప్రయోగస్యాత్రాపి ప్రాచుర్యాదతివర్తనీయత్వౌచిత్యాచ్చ బ్రహ్మశబ్దోఽత్ర ప్రకృతివిషయః। తస్యా ఏవ

సంబంధించిన పదాలకి కర్మార్థంలో షష్ఠీవిభక్తి రాదు) అనే పాణినిసూత్రం ప్రకారం '**ఉ**'ప్రత్యయాంతమైన **జిజ్ఞాసు**పదంతో కలిసినప్పుడు, యోగపదానికి షష్ఠీవిభక్తి రాకపోయినా, సామాన్యంగా ఏ సంబంధాన్నైనా చెప్పే సంబంధసామాన్యార్థమున్న షష్ఠీవిభక్తి వస్తుందని గ్రహించాలి. పైగా, ఈ అధికారికి "**శబ్దబ్రహ్మాతివర్తతే**" అని ప్రకృతిమండలాన్ని దాటటం అనే పరమఫలం చెప్పబడటంచేత దానికిముందర లభించవలసిన వెనకచూపబడిన అవాంతరఫలాలుకూడా ఇతడికి తరువాతి జన్మలో లభిస్తాయని ఇక్కడ చెప్పబడినట్లు గ్రహించాలి. అవేమంటే- (1) చ్యుతమైన కోరిక మరల కలుగటం. (2)దానివలన కర్మయోగాన్నీ, జ్ఞానయోగాన్నీ, అనుష్ఠించటం, (3) అదే కారణంగా యోగమనబడే ఆత్మసాక్షాత్కారాన్ని అనుష్ఠించటం. యోగం బాగా ముదిరిన తరువాత చ్యుతుడైన వాడికి వదలివేసినదగ్గరనుండే యోగమూ, యోగం ఆరంభించగానే వదలివేసినవాడికి యోగారంభమూ, యోగానుష్ఠానం చెయ్యాలనే కోరికా తరువాతి జన్మలో మొదట కలుగుతున్నది అనే తేడా గమనీయం. (**శబ్దబ్రహ్మ అతివర్తతే**) శబ్దబ్రహ్మం అనబడే ప్రకృతిని దాటుతున్నాడు. దేవతలు, మనుష్యులు, భూమి, అంతరిక్షము, స్వర్గం మొదలైన శబ్దాలచేత చెప్పదగినదీ, పెద్దదీ అయినబ్రహ్మం అనబడుతున్న ప్రకృతి తత్త్వం ఇక్కడ "శబ్దబ్రహ్మ" అనబడుతున్నది. మరొకరకంగా అర్థం చెప్పటంలో ఔచిత్యం లేదు. ఎందుకంటే, పరబ్రహ్మాన్నో, జీవుడినో, వేదాన్నో ఇతడు దాటటం అనేది కుదరదు కనుక వాటిని ఇక్కడ శబ్దబ్రహ్మం అని చెప్పటం కుదరనే కుదరదు. 'శబ్దబ్రహ్మ" అని వేదంలో చెప్పబడుతున్నదనే శాంకరభాష్యార్థంకూడా ఇక్కడ కుదరదు. ఈ అర్థంలో బ్రహ్మశబ్దానికి వేదవిషయంలో అముఖ్యమైన అర్థంతో, దాన్లోకూడా పూర్వభాగాన్ని మాత్రం చెప్తున్నట్టుగా తీసికొని ఆ తరువాత లక్షణనికూడా చెప్పవలసివస్తుందిగదా! శబ్దంచేత కలిగే జ్ఞానంకూడా ఇక్కడ శబ్దబ్రహ్మం అని చెప్పటానికీ లేదు. యోగాన్ని తెలిసికొని అనుష్ఠించదలచినవాడికి ఆ జ్ఞానాన్ని దాటటం అంటే వ్యతిరేకిస్తున్నదనేగదా! "**స్వాధ్యాయాత్ యోగమామనేత్**" (వి.పు. 6. 6. 2) (వేదాన్ని అర్థంతో తెలిసికొని యోగం చేయవలెను; యోగం చేసేటప్పుడు ఎక్కడికక్కడే వేదాన్ని అర్థంతో అనుసంధించవలెను) అని వేదార్థజ్ఞానంతో యోగాన్ని చేయవలెను అని చెప్పటంతో కూడా విరోధిస్తుంది. ఇక ఈ క్రిందివిధంగా ఒక పూర్వపక్షం వస్తున్నది. -శబ్దబ్రహ్మమని వేదశబ్దంతాలూకు అర్థాన్నిగురించిన జ్ఞానంమాత్రం గల పురుషుడిని చెప్తున్నట్టుగా తీసికొని యోగాన్ని అనుష్ఠించగోరుతున్నవాడు శబ్దబ్రహ్మమనబడే ఈ పురుషుడికంటె శ్రేష్ఠుడు అని ఇక్కడ చెప్పబడుతున్నది. "**బ్రాహ్మణేషు చ విద్వాంసః విద్వత్సు కృతబుద్ధయః। కృతబుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవాదినః॥**'(1-97) (బ్రాహ్మణుల్లో విద్వాంసులు శ్రేష్ఠులు, విద్వాంసులలో, మంచి విషయాన్ని చేయవలెను అనే నిశ్చయంగలవారు శ్రేష్ఠులు, వీరిలో ఆ కార్యాన్ని చేసి పూర్తిచేసినవారు శ్రేష్ఠులు.) అని మనుస్మృతిలో చెప్పబడిన రీతిలో ఈ అర్థాన్ని ఎందుకు తీసుకొనకూడదు? అన్నదే ఈ పూర్వపక్షం. ఈ పూర్వపక్షంలో ఎన్నో దోషాలున్నాయి. అవేమంటే- (1) వేదాన్ని చెప్పే శబ్దబ్రహ్మపదం లక్షణావృత్తిచేత, దానివలనకలిగే జ్ఞానాన్నిచెప్పి, ఆ జ్ఞానంగలపురుషుడిని చూపటానికి పురుషశబ్దాన్ని అధ్యాహరించు

**స్వర్గాదిశబ్దాభిలాపయోగ్యం బ్రహ్మ ప్రకృతిః। ప్రకృతిబన్ధాద్విముక్తో దేవమనుష్యాదిశబ్దాభిలాపానర్హం జ్ఞానానన్దైకతానమాత్మానం ప్రాప్నోతీత్యర్థః ॥ 44.**

***ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।***
***అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్॥ 45***

**భా॥ యత ఏవం యోగమాహాత్మ్యమ్, తతోనేకజన్మార్జితపుణ్యసఞ్చయైః సంశుద్ధకిల్బిషైః**

భోగ్యభోగోపకరణభోగస్థానాఖ్యపరిణామప్రదర్శనాయ శబ్దబ్రహ్మేతి వ్యపదేశః । సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వా (పు) ఇత్యాదిశ్రుతేః విభక్తరూపా హి ప్రకృతిర్దేవాదిశబ్దాభిలప్యా। తదేతమఖిలమభిప్రేత్య **దేవమనుష్యేత్యాదిక**ముక్తమ్। ప్రకృత్యతివర్తనశబ్దార్థం ఫలితం చ దర్శయతి-**ప్రకృతిబన్ధా**దితి। **దేవమనుష్యే**త్యాదినా *పుమాన్న దేవో న నరః (వి.పు.2.13.98) ఇత్యాదికం స్మారితమ్। **జ్ఞానానన్దైకతాన**మిత్యనేన చ *జ్ఞానానన్దమయస్త్వాత్మా శేషో హి పరమాత్మనః (పాఞ్చ) ఇత్యాదికమ్ ॥ 44 ॥

45.తా॥చం.॥ తదేవ యోగభ్రష్టస్యపునస్సంసిద్ధౌ యత్నపర్యన్తముక్తమ్। అథ తత ఏవ తస్యాత్మప్రాప్తి-లక్షణపరమపురుషార్థయోగోఽభిధీయతే- *ప్రయత్నాత్ ఇతి। *తతః ఇతి పదం యథాస్థానాన్వయే ప్రయోజనాభావాత్ప్రకృతహేతుపరమాహ-**యత** ఇతి। అనేకజన్మసంసిద్ధః-అనేకైర్జన్మభిస్సమ్యగ్యోగయోగ్యో

కొనాలి. (2) ఈ ప్రకరణంలో ఇటువంటి పురుషుని గురించిన విషయమూ లేదు. (3) ఈ విధంగా తీసికొంటే, ముందువెనకలనున్న వాక్యాలు సందర్భోచితమైనఅర్థం లేనివే అవుతాయి. కనుక ఈ పూర్వపక్షం కుదరదు. ఈ విధంగా, శబ్దబ్రహ్మపదానికి మరొకఅర్థం ఏదీ కుదరనప్పుడు బ్రహ్మశబ్దంచేత ఇతరశాస్త్రాలలోవలె గీతలోకూడా చాలాచోట్ల చెప్పబడుతున్నదీ, ఆత్మని పొందేవాడిచేత దాటవలసినది అయిన ప్రకృతియే, ఇక్కడ బ్రహ్మశబ్దంచేత చెప్పబడుతున్నదని అర్థం చెప్పుకోవటమే తగినది. భోగ్యంగానూ, భోగోపకరణంగానూ, భోగస్థానంగానూ మూలప్రకృతి వ్యాపించి యున్నందు వలన దానిని బ్రహ్మమ్ (పెద్దది) అని ప్రకరణోచితంగా ఉన్నది. “సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వా అభివదన్” (పు.సూ.) (మహాజ్ఞానియైన పరమపురుషుడు ప్రకృతినుండి అన్ని రూపములను సృష్టించి వాటికి నామాలని కల్పించి, ఆ పేరులను ఉచ్చరిస్తూ యున్నాడు.) అని చెప్పినట్లుగా ప్రకృతే అనేక తత్త్వాలుగా విడిపోయి, దేవతలు మొదలైనశబ్దాలచేత చెప్పబడుతున్నది గనుక దానిని శబ్దబ్రహ్మం అనటమూ తగియున్నది.

**“పుమాన్ న దేవో న నరో న పశుర్న చ పాదపః । శరీరాకృతిభేదాస్తు భూపతే కర్మయోనయః॥”** (వి.పు.2-13-98) ( రాజా! ఆత్మ అనునది దేవుడో, మనుష్యుడో, తిర్యక్కో, స్థావరమో కాలేదు. ఈ దేవత్వం మొదలైనవి కర్మకారణంగా కలిగే వేరువేరు శరీరపు ఏర్పాటులను చెప్పేవే) అని శ్రీ విష్ణుపురాణంలో కూడా ఈ అర్థమే చెప్పబడింది గదా! ఇట్లు (**శబ్దబ్రహ్మ అతివర్తతే**) అనటంచేత యోగాన్ని అనుష్ఠించగోరే ఈ అధికారికూడా వెనక చెప్పబడిన రెండురకాలైన అధికారులవలె క్రమముగా ప్రకృతిమండలమును దాటటం అనే పరమఫలాన్ని పొందుతున్నాడు అని చెప్పినట్లు అయినది. ప్రకృతిసంబంధంచేత కలిగిన సంసారబంధంలోనుండి ఈ విధంగా విడివడినవాడై, “**నాహం దేవో న మర్త్యో వా న తిర్యక్ స్థావరోపి వా। జ్ఞానానందమయస్త్వాత్మా శేషో హి పరమాత్మనః॥**” (నేను దేవుడనో, మనుష్యుడనో, తిర్యక్కో స్థావరమో కాదు. జ్ఞానానందస్వరూపుడనై, పరమాత్మకు శేషభూతుడైయున్నవాడను గదా!) అని చెప్పినట్లు దేవమనుష్యాది శబ్దములచేత చెప్పదగనివాడై జ్ఞానానందములను స్వరూపముగాగల తన ఆత్మను పొందుచున్నాడు అని భావము. 44.

45. ప్రతిపదార్థం:- ***తతః*** = కనుక, ***సంశుద్ధకిల్బిషః*** = పాపము తొలగినవాడై, ***అనేకజన్మసంసిద్ధః*** = ఎన్నో జన్మలలో(సంపాదించిన పుణ్యాధిక్యతచేత) యోగాన్ని బాగా పూర్తిచేయదగిన అర్హతని పొంది, ***ప్రయత్నాత్*** = (ఇంద్రియనియమనం మొదలైనవాటిలో) బాగా ప్రయత్నంచేసి ***యతమానః తు*** = (యోగంలో) ప్రయత్నం

**సంసిద్ధిస్సఞ్జాతః ప్రయత్నాద్యతమానస్తు యోగీ చలితోఽపి పునః పరాం గతిం యాత్యేవ ॥45 ॥**

**భా॥ అతిశయితపురుషార్థనిష్ఠతయా యోగినస్సర్వస్మాదాధిక్యమాహ-**

***తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।***
***కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥*** ***46***

**భా॥ కేవలతపోభిర్యః పురుషార్థస్సాధ్యతే, ఆత్మజ్ఞానవ్యతిరిక్తైర్జ్ఞానైశ్చ యః, యశ్చ**

---

జాత ఇత్యర్థః। తత్ర హేతుః-సంశుద్ధకిల్బిషత్వమ్। ప్రయత్నాద్యతమానస్తు ఇన్ద్రియనియమనాదిప్రయత్నేన యోగే యతమానః ఇత్యపునరుక్తిః। అథవాఽధికం యతమాన ఇత్యర్థః। తు శబ్దద్యోతితం పూర్వోక్తిం వ్యఞ్జయితుం **చలితో**ఽపీత్యుక్తమ్। చలితోఽపి పునరితి వా తతశ్శబ్దవ్యాఖ్యా। *పరాం గతిమితి యోగ ఏవ వా తత్సాధ్యాత్మ-ప్రాప్త్యాదిర్వోచ్యతే ॥ 45 ॥

46.తా॥చం॥ ఏవంవిధం యోగస్య మాహాత్మ్యం తవఃప్రభృతిషు న కస్యచిదప్యస్తి; అతస్తపస్వి-ప్రభృతిభ్యో యోగీ సమధిక ఇతి యోగం యోగినం చ ప్రశంసన్ జీవాత్మయోగోపదేశముపసంహరతీత్యభి-ప్రాయేణాహ- **అతిశయితే**తి। యోగినోఽపి తపోజ్ఞానకర్మణాం సద్భావాత్తద్వ్యవచ్ఛేదాయ కేవలాదిశబ్దః। **ఆత్మజ్ఞానవ్యతిరిక్తైర్జ్ఞానై**రితి-సన్తి హి తత్తద్యోగశాస్త్రోక్తాని ఔపనిషదాని చ దేవతాన్తరచంద్రసూర్యాది-

---

చేస్తూన్న ***యోగీ*** = యోగాభ్యాసనిష్ఠుడు(పూర్వజన్మలో చ్యుతుడైనప్పటికీ) ***పరాం గతిం యాతి*** = (మరియొక జన్మలో) ఇంతకంటే మంచిదైనగతిని (ఆత్మప్రాప్తిని) పొందటమే చేస్తున్నాడు.

వ్యా.- యోగభ్రష్టుడికి మరొకసారి యోగం లభించటానికి ప్రయత్నం జరుగుతున్నది అని వెనకటి శ్లోకంలో చెప్పబడింది. ఆ ప్రయత్నం ఆత్మప్రాప్తి అనే ఉత్తమమైన పురుషార్థాన్నికూడా అతడికి కలిగిస్తుంది అని ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. (**తతః**) యోగాన్నిఅనుష్ఠించాలి అని కోరుకొని, దానినుంచి భ్రష్టుడైనవానికి కూడ, కాలక్రమంలో వెనక చెప్పినట్లు పరమఫలంవరకూ లభించేటట్లు యోగమాహాత్మ్యం ఉన్నది గనుక. చివరి పాదంలో ఉన్న **తతః** అనే పదాన్ని అక్కడే ఉంచి, “తరువాత” అని అర్థంచెప్పటంలో స్వారస్యం లేదుగనుక, వెనకటి శ్లోకంలో చెప్పినదాన్నే కారణంగా చూపుతున్నదని అర్థం ఇక్కడ తగియుంటుంది. లేదా, **తతః** అన్న పదాన్ని ఉన్నచోటనే ఉంచి, యోగంలోంచి భ్రష్టుడైనవాడుకూడా తరువాతిజన్మలో మంచి గతిని పొందుతాడు అని చెప్పుతున్నట్లు కూడా అర్థం చెప్పవచ్చు. (**సంశుద్ధకిల్బిషః**) వెనక చెప్పుకున్నటువంటి యోగమాహాత్మ్యంచేత యోగాన్ని తిరిగి ఆరంభించటానికి ఆటంకంగానున్న పాపం తొలగిపోయింది గనుక. (**అనేకజన్మసంసిద్ధః**) ఎన్నో జన్మలలో సంపాదించిన పుణ్యంతాలూకు ఆధిక్యత చేత ఆత్మసాక్షాత్కారాన్ని చక్కగా పూర్తిచేయగలవాడై. (**ప్రయత్నాత్ యతమానః యోగీ తు**) ఇంద్రియాలను నియంత్రించటం మొదలైనవాటిలో ప్రయత్నంతో ఆత్మసాక్షాత్కారానికి ప్రయత్నమనే యోగాభ్యాసం చేస్తూన్నవాడైతే. ఈవిధంగా **ప్రయత్నాత్, యతమానః** అనే పదాల్లో చెప్పబడే ప్రయత్నాలు వేరువేరు విషయాలనుగురించినవి గనుక, పునరుక్తి లేదు. **తు** అనే పదం ఈ అధికారికి ఈ జన్మలో కలిగే విశిష్టతని చెప్పుతున్నది. (**పరాం గతిం యాతి**) పూర్వజన్మలో యోగప్రయత్నంలోంచి జారిపోయినా, ఈ జన్మలో వెను చెప్పుకున్నట్లు క్రమంగా యోగం పూర్తిచేసి. ఉత్తమగతి అయిన ఆత్మని పొందుతాడు. ఇక్కడ ‘**పరా గతి**’ అని ఆత్మసాక్షాత్కారం అనే యోగమో, దానివలన కలిగే ఆత్మప్రాప్తి మొదలైనవే చెప్పబడుతున్నాయి. 45.

46.ప్రతిపదార్థం:- ***యోగీ*** = యోగియైనవాడు ***తపస్విభ్యః అధికః(మతః)*** = కేవలము తపస్సును చేసేవారికంటెను అధికుడని ***(యోగీ*** = యోగియైనవాడు ***) జ్ఞానిభ్యః అపి*** = (ఆత్మజ్ఞానంకంటే వేరైన) జ్ఞానులకంటెను ***అధికఃమతః*** = ఆధిక్యమును పొందినవానిగ చెప్పబడుతున్నాడు. ***యోగీ*** = యోగియైనవాడు ***కర్మిభ్యః చ*** = కేవల కర్మను చేసేవారికంటెను ***అధికః (మతః)*** = ఆధిక్యమును పొందినవానిగ భావించబడును. ***అర్జున*** = ఓ అర్జునా! ***తస్మాత్*** = అందుచేత ***(త్వం*** =నీవు ***) యోగీ భవ*** = యోగివి కావలెను.

**కేవలైరశ్వమేధాదిభిః కర్మభిః, తేభ్యస్సర్వేభ్యోఽధికపురుషార్థసాధనత్వాద్యోగస్య, తపస్విభ్యో జ్ఞానిభ్యః కర్మిభ్యశ్చాధికో యోగీ; తస్మాద్యోగీ భవార్జున॥ 46.**

**భా॥ తదేవం పరవిద్యాఙ్గభూతం ప్రజాపతివాక్యోదితం ప్రత్యగాత్మదర్శనముక్తమ్; అథ పరవిద్యాం ప్రస్తౌతి-**

> **యోగినామపి సర్వేషాం మద్గతేనాన్తరాత్మనా।**
> **శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥ 47**

గ్రహణేంద్రియాదివిషయాణి జ్ఞానాని । తపశ్శబ్దార్థాత్కర్మశబ్దార్థస్య వైషమ్యం దర్శయితుమ్ అశ్వమేధాద్యుపాదానమ్। తపఃప్రభృతీనాం యోగస్య చ ఫలద్వారా తాతమ్యమిహ వివక్షితమితి దర్శయితుం పురుషార్థాభిధానమ్ ॥ 46 ॥

47॥తా.చం,॥ ఏవం సర్వస్మాదాధిక్యే జీవాత్మయోగినః ప్రతిపాదితే తతః పరమపురుషార్థో నాస్తీతి శ్రోతా చరితార్థబుద్ధిస్స్యాదితి శఙ్కమానో భూమవిద్యాయామివ స్వయమేవ తతోఽప్యతిశయితపురుషార్థసాధకం

వ్యా. కేవల తపస్సు, అచిత్తత్త్వజ్ఞానం, కేవలకర్మం అనే వాటికి ఇక్కడ యోగానికి చెప్పబడిన మాహాత్మ్యం లేదు గనుక, లోకంలో ఉత్తములుగా కనబడే కేవలతపస్వులు, అచిత్తత్త్వజ్ఞానులు, కేవలకర్మానుష్ఠానపరులు అనే వారికి యోగికి లభించేటువంటి ప్రయోజనాలు లభించవు. కనుక యోగియైనవాడు ఈ చెప్పబడినవారందరి కంటెను శ్రేష్ఠుడు అని చూపించి జీవాత్మయోగాన్నిగురించి ఉపదేశాన్ని ఈ శ్లోకంతో పూర్తిచేస్తున్నాడు. (**యోగీ తపస్విభ్యః అధికః మతః**) యోగియైనవాడు కేవలతపస్సు చేసేవారికంటె గొప్పవాడు అని భావించబడుతున్నాడు. "**ఊణ్వాడ... వాడ త్తవమ్ శెయ్య వేణ్డా- మాంసం ఎండిపోయి వరుగు అయేటట్లు తాము ఇంకా ఇంకా నశించిపోయేటట్లు తపస్సు చెయ్యవద్దు**" (పెరియ.తి.మొ.3-2-1) అని చెప్పబడిన కాయక్లేశరూపకర్మమే ఇక్కడ 'తపస్' అనబడుతున్నది. ముముక్షువైన యోగికి ఫలేచ్ఛలేని తపస్సు ఉంటుంది గనుక, ఆ గొప్పదనం లేని కేవలతపస్సుగలవారు అని తీసుకోవాలి. గొప్పవైన జ్ఞానకర్మలు యోగికి ఉంటాయి గనుక, మున్ముందు జ్ఞానులు, కర్ములు అనేవారి విషయంలోకూడా ఇదే రీతిలో అర్థం చెప్పుకోవాలి. (**యోగీ జ్ఞానిభ్యోపి అధికః మతః**) యోగియైనవాడు అచేతనతత్త్వమును ఆశ్రయించి నిలిచే జ్ఞానంగలవారికంటె అధికుడుగా భావించబడుతున్నాడు. తరువాతి శ్లోకంలో ఈశ్వరతత్త్వజ్ఞుడు ఈ యోగికంటె మీదివాడని చెప్పబడబోతున్నాడు గనుకనూ, ఇతడే ఆత్మజ్ఞానంగలవాడుగనుకనూ, ఇక్కడ జ్ఞానులు అనబడేవారు మిగతా అచిత్తత్త్వాన్ని గురించిన జ్ఞానంగలవారే కావలెను. ఆయా యోగశాస్త్రాల్లోనూ, ఉపనిషత్తుల్లోనూ భూమవిద్య మొదలైనచోట్లలో, దేవతాంతరాలనుగురించి, చంద్రసూర్యులు మొదలైనవాటి గ్రహణాలగురించి, ఇంద్రియాలను గురించి, చెప్పబడే జ్ఞానాలు అచిత్త్వాన్నిబట్టి యుండే ఐశ్వర్యభోగాలను, వాటిసాధనాలను తెలుపుతున్నాయిగదా! (**యోగీ కర్మిభ్యశ్చ అధికో మతః**) యోగియైన వాడు అశ్వమేధం మొదలైన కేవలకర్మలను అనుష్ఠించేవారికంటె గొప్పవాడని భావించబడుతున్నాడు. "**తపస్**" అనే కాయక్లేశమూ, "**కర్మ**" అనబడే అశ్వమేధాదులను చెప్పటంచేత పునరుక్తి లేదు. ముముక్షువైన యోగికూడా అశ్వమేధం మొదలైన కర్మలను ఫలాపేక్షలేకుండా చేస్తున్నాడు గనుక కర్మిశబ్దంచేత ఫలాపేక్షతో కేవలకర్మని అనుష్ఠించేవారిని చెప్తున్నట్లుగనే చెప్పాలి. (**అధికో మతః**) అచిత్తత్త్వపరిణామమైన ఐశ్వర్యపురుషార్థాలనే సాధించి ఇచ్చే కేవలతపస్, అచిత్తత్త్వజ్ఞాన కేవలకర్మలనేవాటిని సాధనంగా గలవారికంటెను చిత్తత్త్వమైన ఆత్మయొక్క అనుభవాన్నిసాధించే యోగాన్ని సాధనంగాగల యోగి గొప్పవాడని భావం. (**తస్మాత్ యోగీ భవ**) ఈ కారణం చేత నువ్వు యోగిగా కావలెను. (**అర్జున**) **అర్జునః**(తెల్లనివాడు) అని పేరుపొందిన నువ్వు సాత్త్వికుడవై, తెల్లని మనస్సుగల యోగిగా కావద్దా? అని భావం. 46.

47. ప్రతిపదార్థం:-**యోగినాం** = వెనుక చెప్పిన యోగులకంటెను **అపి సర్వేషాం** = తపస్వులు మొదలైన అందరికంటెను **మద్గతేన అన్తరాత్మనా** = నాయందు అభినివేశముగల మనసుచేత **శ్రద్ధావాన్** = (నన్ను పొందుటకు)

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే**
**యోగాభ్యాసయోగో నామ షష్ఠోధ్యాయః ॥6 ॥**

**భా॥ *యోగినామితి పఞ్చమ్యర్థే షష్ఠీ। *సర్వభూతస్థమాత్మానమ్(29) ఇత్యాదినా చతుర్విధా యోగినః ప్రతిపాదితాః తేష్వన్తర్గతత్వాద్వక్ష్యమాణస్య యోగినో న నిర్ధారణే షష్ఠీ సంభవతి। *అపి**
తదఙ్గినం స్వవిషయభక్తియోగం మధ్యమషట్కేన ప్రతిపాదయితుం స్వయమేవ ప్రస్తౌతీత్యాహ-**తదేవ**మితి। ఉక్తైః ప్రమాణతర్కైరుపపాదితప్రకారేణేత్యర్థః । సఙ్గత్యర్థం ప్రథమషట్కస్య మధ్యమషట్కస్య శేషత్వమాహ-**పరవిద్యాఙ్గభూత**మితి। తత్ర ప్రమాణద్యోతనమ్-ప్రజాపతివాక్యోదితమితి। ప్రాగేవేదం ప్రపఞ్చితమ్। ఏతేన పరిశుద్ధప్రత్యగాత్మదర్శనమాత్రస్య పరమయోగ్యత్వాదికం వదన్తోన్తిమయుగవేదాన్తిప్రభృతయో నిరస్తాః। **పరవిద్యాం**-పరాం విద్యామిత్యర్థః; *అథపరా యయా తదక్షరమధిగమ్యతే (ముం.1-1-5)ఇత్యాదివత్ । యద్వా పరమాత్మనో విద్యామిత్యర్థః। **ప్రస్తౌతి**-ప్రస్తావమాత్రమిదమ్; ప్రపఞ్చో హ్యనన్తరం భవిష్యతీతి భావః। *తపస్విభ్యోధికః ఇత్యాదిప్రకరణాదత్రాపి *యోగిభ్యః ఇత్యర్థోభిప్రేత ఇతి మన్వాన ఆహ-**యోగినా**మితి। **పఞ్చమ్యర్థే షష్ఠీ**తి-సంబంధసామాన్యషష్ఠ్యాస్సంబంధవిశేషే వివక్షావశాత్పర్యవసానమితి భావః। నన్వేవం కిమర్థం పరిక్లిశ్యతే, నిర్ధారణే షష్ఠ్యత్ర సంభవతి। తథా హి-ప్రాగుక్తేషు చతుర్షు యోగిషు *సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః (30)ఇతి యోగీ కశ్చిదుక్తః, అత్రాపి *శ్రద్ధావాన్ భజతే యో మామితి స ఏవ

తొందర గలవాడు ***యః మాం భజతే*** = ఎవడు నన్ను ఉపాసించునో ***సః*** = అతడు ***యక్తతమః*** = చాల ఉన్నతమైన వాడని ***మే మతః*** = నాచేత భావించబడును.

వ్యా:- ఈ విధంగా తపస్సులు మొదలైనవారందరికంటెను జీవాత్మయోగియొక్క శ్రేష్ఠత చెప్పబడినపుడు 'ఇతడు పొందే ఈ ఆత్మప్రాప్తికంటెను గొప్పదైన ఫలము లేదు' అని భావించి అర్జునుడు దీనితోనే తృప్తిపొందునా? అని అనుకొని, క్రమక్రమంగా మున్ముందు శ్రేష్ఠఫలసాధనాలు ఉపదేశించబడిన భూమవిద్యలోవలె- వెనుక చెప్పిన ఆత్మప్రాప్తికంటె శ్రేష్ఠమైన పరమాత్మప్రాప్తిని వివరించటానికి, ఆ ఆత్మసాక్షాత్కారాన్ని అంగంగాగల తనవిషయమైన భక్తియోగాన్ని మధ్యమషట్కంలో ఉపదేశించటానికి, తానే దానిని ఈ శ్లోకంలో పొగుడుతున్నాడు. మూడవ అధ్యాయారంభంలో చెప్పబడిన పద్ధతిలోనే మూడవ అధ్యాయంతో ప్రారంభించి ఇంతవరకూ పరవిద్యోపాసనకి అంగంగా ఉన్న "య ఆత్మాపహతపాప్మా" (ఛాం.8-7-1) అని ఆరంభమయే ప్రజాపతివాక్యంలో చెప్పబడే జీవాత్మదర్శనం వివరించబడిందిగదా! దానిని అంగంగాగల పరమాత్మోపాసనాన్ని తరువాతి మధ్యమషట్కంలో వివరించాలని అనుకొని, ఈ శ్లోకంలో ప్రస్తావిస్తున్నాడు అన్నమాట. (యోగినాం) "తపస్విభ్యః అధికః" అన్న వెనకటి శ్లోకంలోవలెనే ఇక్కడకూడా "యోగిభ్యః యుక్తతమః" అని పంచమీవిభక్తి తాలూకు అర్థమే తగియుంటుంది గనుక, "వెనుకచెప్పబడిన యోగులకంటెను" అనే అర్థం వస్తున్నది. "సంబంధసామాన్యే షష్ఠీ" అనే వ్యాకరణసూత్రానుసారంగా ఏ సంబంధాన్నైనా చెప్పగల షష్ఠీవిభక్తి, ఇక్కడ పంచమీవిభక్తితాలూకు అర్థాన్నే చెప్తున్నదని గ్రహించాలి. ఇక ఇక్కడ పూర్వపక్షం ఇలా ఉన్నది – 'నిర్ధారణే షష్ఠీ' అనే వ్యాకరణసూత్రా-నుసారంగా "యోగులలో నన్ను ఉపాసించే యోగి అందరికంటె గొప్పవాడు" అని అర్థం చెప్పినప్పుడు పంచమీవిభక్త్యర్థంలో షష్ఠీవిభక్తి చెప్పబడిందని బాధితార్థాన్ని తీసుకోవాలనే ఆవశ్యకత ఏమీ లేదే! 29వ శ్లోకంనుంచి నాలుగు రకాలైన యోగులను చెప్పటంలో 31వ శ్లోకంలో "సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః" అన్న పూర్వార్థంలో "మాం భజతి" అని తనని ఉపాసించేవాడుగా ఒక యోగిని చెప్పేడు కృష్ణుడు. ఈ శ్లోకంలో "శ్రద్ధావాన్ భజతే యో మాం" అని తనని ఉపాసించేవాడుగా చెప్పబడినవాడు అతడే అని "వెనుకచెప్పిన నాలుగురకాలయోగుల్లో ఇతడు శ్రేష్ఠమైనవాడు" అని అతడిని చెప్పి యుండవచ్చునుగదా! "యుక్తతమః" అన్న 'తమ'ప్రత్యయం యోగుల్లో కొంతమంది యుక్తులుగను, మరికొంతమంది యుక్తతరులుగను, ఈ యోగి యుక్తతముడుగను ఉండటాన్ని చూపించటంచేత, "నిర్ధారణే షష్ఠీ" అన్నదే ఇక్కడ తగియుంటుందిగదా! కనుక

**సర్వేషామితి సర్వశబ్దనిర్దిష్టాస్తపస్విప్రభృతయః । తత్రాప్యుక్తేన న్యాయేన పఞ్చమ్యర్థో గ్రహీతవ్యః। యోగిభ్యః, అపి సర్వేభ్యః వక్ష్యమాణో యోగీ యుక్తతమః। తదపేక్షయా అవరత్వేతపస్విప్రభృతీనాం**

ప్రత్యభిజ్ఞాయతే; అతస్తనిర్ధారణే(న) *యుక్తతమః ఇతి ప్రశంసాఽత్ర క్రియతే। *యుక్తతమః ఇత్యత్ర ప్రత్యయశ్చ నిర్ధారణార్థత్వసూచకః; తస్మాన్నాసౌ పఞ్చమ్యర్థే షష్ఠీతి; తత్రాహ-**సర్వభూతస్థ**మితి । ఏతేన పూర్వశ్లోకే యోగీత్యేకవచననిర్దేశేఽప్యత్ర బహువచనేనానువాదస్య విషయోఽపి దర్శితః; తతః కిమిత్యత్రాహ-**తేష్వి**తి। అయమభిప్రాయః-పరమాత్మోపాసకో హి యోగీమధ్యమషట్కేన వక్ష్యతే; తస్య చ ప్రస్తావోఽత్ర క్రియతే; న చాసౌ ప్రాగుక్తః; సర్వభూతస్థితం యో మామిత్యాదేశ్చ సామ్యానుసన్ధానవిషయత్వం ప్రాగేవ ప్రతిపాదితమ్; తతో న తస్యాత్ర ప్రత్యభిజ్ఞా; కించ *ఆత్మౌపమ్యేన(32)ఇతి శ్లోకే *సర్వభూతస్థిత మిత్యాద్యుక్తయోగినోఽపి పరతరో యోగీ ప్రాగుక్తః; తతశ్చ *సర్వభూతస్థితమ్ ఇత్యాదినోక్తయోగినోఽత్ర సర్వస్మాదాధిక్యప్రతిపాదనే పూర్వేణ విరోధః స్యాత్; అతోఽత్ర యోగినస్తేష్వన్యతమత్వాయోగాన్న నిర్ధారణే షష్ఠీయమ్; తదిదముక్తమ్-**తేష్వనన్తర్గతత్వా**దితి। నను పూర్వోక్తాన్వక్ష్యమాణం చ యోగినం సామాన్యేన సంగృహ్య తేష్వన్యతమస్య వక్ష్యమాణస్య నిర్ధారణం కిం న స్యాత్? మైవమ్; ప్రతిపన్నేషు కేషుచిత్ప్రతిపన్న

పంచమీవిభక్త్యర్థంలో షష్ఠీవిభక్తిని ప్రయోగించటం సరికాదు. - దీనికి పరిహారం - వెనుటి శ్లోకంలో యోగీ అని ప్రథమావిభక్తిలో చెప్పబడినవాడినే ఇక్కడ "యోగినాం" అని బహువచనంలో అనువదించబడుతున్నది. దీనికి కారణమేమంటే, "సర్వభూతస్థమాత్మానం" అని 29వ శ్లోకంలో ఆరంభించి నాలుగు శ్లోకాలతో చెప్పబడిన నాలుగురకాలైన యోగులూ ఇక్కడ అనువదించబడటంచేతనే "యోగినాం" అని బహువచనంతో చెప్పబడింది. పరమాత్మని ఉపాసించే యోగి మధ్యమషట్కంలోనే వివరించబడబోతున్నాడు. ఈ శ్లోకంలో అతడు ప్రస్తావించబడు తున్నాడు. ఇంతకుముందు ఏ శ్లోకంలోనూ అతడిని గురించి చెప్పలేదు. "సర్వభూతస్థితం యో మాం" అని 31వ శ్లోకంలో ఏకత్వమాస్థితః అని ఉన్నందువలన, పరమాత్మకీ, ఆత్మలకీ సామ్యాన్ని అనుసంధించే యోగియే చెప్పబడుతున్నాడని ఆ శ్లోకంలో వివరంగా నిరూపించబడింది. అక్కడ పరమాత్మని ఉపాసించేవాడు చెప్పబడుతున్నాడని అనుకోవటానికి అవకాశమే లేదు. అలా అనుకొన్నట్లైతే, తరువాతి "ఆత్మౌపమ్యేన" అన్న 32వ శ్లోకంలో "స యోగీ, పరమో మతః" అని చెప్పినందువలన, పరమాత్మోపాసకునికంటే వేరైన ఈ యోగి అని ఈ శ్లోకంలో చెప్పబడినవాడు, శ్రేష్ఠుడు అని వస్తుంది. "యోగినామపి సర్వేషాం - యుక్తతమో మతః" అని ఇక్కడ చెప్పటంచేత, 32వ శ్లోకంలో చెప్పబడినవాడికంటె పరమాత్మోపాసకుడు గొప్పవాడు అని వస్తున్నది. ఈవిధంగా ముందువెనుకలకి విరుద్ధత ఉన్నందువలన 31వ శ్లోకంలో చెప్పబడినవాడు పరమాత్మసామ్యానుసంధానం చేసే జీవాత్మయోగే అని స్పష్టమౌతున్నది. ఈవిధంగా "యోగినాం" అన్నప్పుడు పరమాత్మయోగిని చేర్చటం కుదరదు గనుక జీవాత్మయోగులు నాలుగురకాలవారికంటెను పరమాత్మయోగి ఎక్కువైనవాడు అని పంచమీవిభక్త్యర్థంలో షష్ఠీవిభక్తి ప్రయోగించబడిందని గ్రహించాలేతప్ప, అందరుయోగులలో పరమాత్మయోగి గొప్పవాడు అనే నిర్ధారణేషష్ఠి కుదరదు. ఇక మరొక ఆక్షేపం - అదేమంటే, వెనక చెప్పబడిన నలుగురు జీవాత్మయోగులనీ మధ్యమషట్కంలో చెప్పబడబోయే పరమాత్మయోగినీ కలిపి యోగినాం అని చెప్పుకొని వాళ్ళలో పరమాత్మయోగి గొప్పవాడు అని చెప్పుతున్నట్లు చెప్పచ్చుగదా! అని. దీనికి పరిహారం - ఇదివరకే తెలిసినవారిలో ఒకడినే నిర్ధారణం చెయ్యవచ్చును. పరమాత్మయోగిని అర్జునుడికి ఇంతవరకూ తెలుపబడలేదు. అతడినికూడా చేర్చుకొని 'యోగినాం' అని అనువదించి నిర్ధారణ చెయ్యటం అసలే కుదరదు. కనుక ఇప్పటిదాకా తెలిసిన జీవాత్మయోగులకంటె ఇక చెప్పబడబోయే పరమాత్మయోగి చాలాగొప్పవాడు అని ఈ శ్లోకంలో ప్రస్తావించ బడుతున్నట్లే తీసుకోవాలి. ఇట్లు ఈ విధంగా పంచమీవిభక్తి తాలూకు అర్థమే కుదురుతుంది గనుక 'నిర్ధారణేషష్ఠి"ని తీసికొని యోగులలో అని అర్థం చెప్పకూడదు. (అపి సర్వేషాం) "తపస్విభ్యః" అన్న శ్లోకంలో చెప్పబడిన తపస్వులు, జ్ఞానులు, కర్ములు అనే అందరికంటే. "సర్వేషాం యోగినాం అపి"(అందరుయోగులకంటేను అని సర్వేషాం, యోగినాం అనే రెండు పదాలూ ఒకే అధికారిని చెప్తున్నవని అనుకుంటే, సర్వపదం అవశ్యాపేక్షితం

**యోగినాం చ న కశ్చిద్విశేష ఇత్యర్థః; మేర్వపేక్షయా సర్షపాణామివ। యద్యపి సర్షపేష్వన్యోన్యన్యూనా-ధికభావో విద్యతే; తథాఽపి మేర్వపేక్షయా అవరత్వనిర్దేశస్సమానః । మత్ప్రియత్వాతిరేకేణానన్యధారణ-స్వభావతయా మద్గతేనాన్తరాత్మనా- మనసా, శ్రద్ధావాన్- అత్యర్థమత్ప్రియత్వేన క్షణమాత్రవిశ్లేషా-**

---

ఏవ హి కశ్చిన్నిర్ధార్యః, అన్యథాఽతిశయవిధానార్థమనువాదాయోగాత్। న చ వక్ష్యమాణో యోగీ శ్రోతురర్జునస్య ఇతఃపూర్వం ప్రతిపన్నః। ఇదమపి **వక్ష్యమాణస్యేతి** పదేన సూచితమ్। అతః ప్రాగుక్తేభ్యో యోగిభ్యోఽధికస్య వక్ష్యమాణస్య యోగినః ప్రస్తావ ఏవాయం భవితుమర్హతి? తతశ్చ పఞ్చమ్యర్థత్వే వివక్షణీయే నిర్ధారణే షష్ఠీ సంభవతీతి। *యోగినామపి సర్వేషామితి సామానాధికరణ్యేనయోజనాయామపిశబ్దస్య మన్దప్రయోజనత్వం స్యాత్, యోగినాం హి ప్రశంసా తదా సూచితా స్యాత్, సా చ ప్రాగేవ ప్రతిపన్నత్వాదత్ర న సూచనమపేక్షతే। సముద్రాదపి విపులోఽయమిత్యాదివ్యవహారేష్వివ విపరీతప్రతీతిశ్చ స్యాత్; అపిశబ్దస్య సముచ్చయార్థత్వం ప్రసిద్ధిప్రకర్షవదత్రాపి సంభవదపరిత్యాజ్యమ్; *యోగినామపీత్యనేనైవ గతార్థత్వేన సర్వశబ్దశ్చ నాత్యన్తఆపేక్షితః; యది చాపేస్సముచ్చయార్థత్వం, సర్వశబ్దస్య చ సముచ్చేతవ్యార్థాన్తరపరత్వం సంభవతి, తతస్తదేవోపాదాతు

---

కాకపోతుంది. 'అపి'శబ్దంకూడా స్వరసమైన అర్థం లేనిదే అవుతుంది. యోగులకి ప్రాధాన్యాన్ని అపిశబ్దంచేత చూపబడుతోందనవచ్చుకాని, వెనకటి శ్లోకంలోనే చెప్పబడిన ఆ ప్రాధాన్యాన్ని మరొకసారి ఇక్కడ తెలుపవలసిన ఆవశ్యకత లేదు. అంతేకాదు, పరమాత్మయోగికి ప్రాధాన్యాన్ని చెప్పవలసిన ఈ శ్లోకంలో జీవాత్మయోగికి ప్రాధాన్యాన్ని చెప్పటం వ్యతిరేకమే అవుతుంది. 'అపి'శబ్దానికి సముచ్చయార్థమే చాలా ప్రసిద్ధం. ఇక్కడ ఆ అర్థమే గ్రహించదగినది గనుక దాన్ని వదలివేయటం సరికాదు. కనుక 'అపి'శబ్దం సముచ్చయార్థంగానే తీసికొని సర్వశబ్దంచేత వెనుకటి శ్లోకంలో చెప్పబడిన తపస్వి మొదలైనవాళ్ళని చెప్పి, వారినీ జీవాత్మయోగులతో సముచ్చయిస్తున్నది అని గ్రహించటమే సరైనది. "సర్వేషాం యోగినాం" అని జీవాత్మయోగులని చెప్పి తపస్వులు మొదలైనవారిని ఉపలక్షణపద్ధతిలో చూపుతున్నదనటం కంటె సర్వేషాం అని వారిని శాబ్దంగానే చెప్పుతున్నదని గ్రహించటం శ్రేష్ఠం. జీవాత్మయోగులకంటె తక్కువవారిని కూడా కలుపుకొని అందరికంటే పరమాత్మయోగి శ్రేష్ఠమైనవాడు అనటంలో అర్థం ఏమిటంటే- తపస్వులు మొదలైనవారికీ, జీవాత్మయోగులకీ తేడా ఉన్నప్పటికీ, పరమాత్మయోగికి సాటిచెప్పేటప్పుడు తపస్వులవలె జీవాత్మయోగులుకూడా చాలా తక్కువవారే అని చెప్పటంకోసమేవాళ్ళనికూడా కలుపుకొనటం. "యోగినాం" అన్నప్పుడు చెప్పిన న్యాయంప్రకారం తపస్వులు మొదలైనవారిలో పరమాత్మయోగి చేర్చబడలేదు. అతడిని వారితో చేర్చటమూ కుదరదన్నది ఈ ప్రకరణంనుండి సిద్ధిస్తుంది గనుక, "అపి సర్వేషాం అన్నప్పుడుకూడా "సర్వేభ్యః అపి" (తపస్వులు మొదలైన అందరికంటే) అని పంచమీవిభక్త్యర్థమే తీసుకోవాలి. ఇట్లు 'వెనుక చెప్పిన నాలుగురకాల జీవాత్మయోగులకంటెను తపస్వులు మొదలైన అందరికంటెను ఇక చెప్పబడబోయే పరమాత్మయోగి యుక్తతముడు (చాల యోగ్యమైనవాడు) అని చెప్పబడింది. (యుక్తతమః) చాల గొప్పవాడు. లేక, వారివారికి చెందిన (తగిన) ఉపాయం గల (జీవాత్మ)యోగులు, తపస్వి మొదలైనవారు అనేవారికంటె చాలాచాలా గొప్పదైన ఉపాయం గలవాడు అని అర్థం చెప్పవచ్చు. లేదా, చాలా బాగా తగిన అర్హత పొందినవాడు అని అర్థం చెప్పవచ్చును. "తమప్"ప్రత్యయం లోకంలోనున్న మిగతావారికంటె శ్రేష్ఠమైన ఉపాయంగల తపస్వి మొదలైనవారు యుక్తులు అనిన్నీ వారికంటే గొప్ప ఉపాయంగల జీవాత్మయోగులు యుక్తతరులు అనిన్నీ, వారికంటెకూడ గొప్పదైన ఉపాయంగల ఈ పరమాత్మోపాసకుడు యుక్తతముడు అనిన్నీ చూపుతున్నది. తపస్విమొదలైనవారనిగాని జీవాత్మయోగులనిగాని తేడా లేకుండా వారందరూ పరమాత్మయోగికంటె తక్కువవారే అని అర్థం. ఆవాలమధ్యని చిన్న ఆవగింజ అని, పెద్ద ఆవగింజ అనిగాని భేదం ఉన్నప్పటికీ మేరుపర్వతానికి సాటి చెప్పినప్పుడు అవన్నీ చిన్నవే అని వ్యవహరించబడే విషయంలో భేదంలేకపోయినట్లే తపస్వి మొదలైనవారి కంటే జీవాత్మయోగులు శ్రేష్ఠమైనవాళ్ళే అయినా, పరమాత్మయోగికంటె తక్కువవారే అని చెప్పుకొనే విషయంలో అందరూ సమానమైనవారే అని భావం. (మద్గతేన అన్తరాత్మనా) నాయందే అభినివేశముతోనున్న మనసుచేత. (మద్గతేన) నన్నే అత్యంతము ప్రియమైనవానిగా కలిగియుండటంచేత

**ఽసహతయా మత్ప్రాప్తిప్రవృత్తౌ త్వరావాన్ యో మాం భజతే, మాం-విచిత్రానన్తభోగ్యభోక్తృవర్గ భోగోప-**

ముచితమ్; సంభవన్తిచాత్ర సర్వశబ్దార్థతయా తపస్విప్రభృతయః ప్రసక్తాః; తే చ నయోగిశబ్దేన సంగృహీతాః ముఖ్యే సంభవతి చ తేన తల్లక్షణా న యుక్తా। యోగిభ్యో న్యూనానామపి తేషాముపాదానం దృష్టాన్తార్థతయా ఽత్యన్తోచితమేవ। యోగినాం తపస్విప్రభృతీనాంచ సముచ్చయేఽవరత్వసామ్యప్రతిపాదనౌపయికత్వాదత్యన్త అపేక్షితః। తదేతత్సర్వమభిప్రయన్నాహ-అపి సర్వేషామితి। **ఉక్తేన న్యాయేనే**తి। ప్రకరణవశాత్తేష్వనన్తర్గతత్వాత్ అన్తర్భావయితు మశక్యత్వాచ్చేతి భావః। తపస్వ్యాదిసంగ్రహాభిప్రాయం వక్తుం ఫలితమన్వయమాహ-**యోగిభ్య** ఇతి। **యుక్తతమ** ఇతి । అధిక ఇత్యర్థః। యద్వా యోగినాం తపస్విప్రభృతీనాం చ యథాస్వముపాయ-యుక్తత్వాత్తేభ్యస్సర్వేభ్యోఽయమతిశయితోపాయయుక్త ఇత్యర్థః। అథవా, యోగ్యతమ ఇత్యర్థః। ఏతదఖిల మభిప్రేత్య *శ్రేష్ఠతమ ఇతి వక్ష్యతి। యోగిభ్యోఽపిన్యూనతమాస్తపస్విప్రభృతయః కిమర్థమత్రసంగృహ్యన్త ఇత్యత్ర దృష్టాన్తార్థతాం విశదయతి **తదపేక్షయే**తి। లౌకికోదాహరణేన ద్రఢయతి-**మేర్వపేక్షయే**తి। నన్వవరత్వే న కశ్చిద్విశేష ఇత్యయుక్తమ్? తథా సతి తపస్విప్రభృతీనాం యోగినాం చాత్యసమత్వప్రసఙ్గాత్; అస్తి చ విశేషో మేర్వపేక్షయాఽపి సర్షపాణాం మాత్రయా న్యూనాధికభావేనావరత్వావరత్వరూపః। తత్రాహ-**యద్యపీ**తి। నేదానీం మిథస్తారతమ్యం నిషిధ్యతే; కిన్తు మిథస్తారతమ్యవతామప్యత్యన్తాతిశయితాపేక్షయా న్యూనత్వమాత్రమవిశిష్టమ్; తావతైవ చావరత్వవ్యవహారోప్యవిశిష్టో జాయత ఇతి భావః। **మత్ప్రియత్వాతిరేకేణే**తి। అహం ప్రియః ప్రీతివిషయో యస్య స మత్ప్రియః, తస్యభావస్తత్త్వం-భక్త్యతిరేకేణేత్యర్థః। అనన్యధారణస్వభావతయేతి- స్వాభిమత-భోగ్యమేవ హి ధారకమితి భావః। బాహ్యేన్ద్రియశరీరాద్యపేక్షయాఽత్ర మనసోన్తరాత్మశబ్దవాచ్యత్వం। భక్తికాష్ఠాదశాయాంశ్రద్ధాశబ్దస్యేచ్ఛాదిమాత్రవిషయత్వమనుచితమ్; అత ఇచ్ఛాకార్యత్వరావిషయతామిచ్ఛాయాః చ త్వరాహేతుం తీవ్రదశాపత్తిం దర్శయతి-అత్యర్థేత్యాదినా। భజనీయతయా నిర్దిష్టస్య శ్రుతిస్మృత్యాదిశతైః,

మరివేరైన ఏ పదార్థముచేతనూ ధరించి యుండలేని స్వభావముగలవాడు గనుక, నామీదనే శిరోభూతమైన భక్తిగల మనసు అన్నమాట. (**అంతరాత్మనా**) లోపలనే ఉండే మనసుచేత. బాహ్యేంద్రియాలు, శరీరం మొదలైనవాటికంటెను మనస్సు అంతరంగమై ఉండటంతో ఇక్కడ మనస్సు అంతరాత్మ అనబడుతున్నది. (**శ్రద్ధావాన్**)నామీదనే అంతులేనిప్రీతి ఉన్నందున, ఒకక్షణంసమయం కూడా నన్ను వదలి ఉండలేనివాడు గనుక నన్ను పొందటానికి ప్రయత్నంచెయ్యటంలో త్వరగలవాడు. భక్తితాలూకు కాష్ఠలో ఉన్న ఇతడివిషయంలో శ్రద్ధాశబ్దం, ఇష్టం మొదలైనవాటిని మాత్రం చెప్పటం ఉచితంగాదు. కనుక, అది ఇక్కడ ఇష్టంవల్ల కలిగే త్వరని చెప్పుతున్నది. (**యః మాం భజతే**) ఎవడు నావిషయంలో భక్తి కలిగియుంటాడో. ఇక్కడ నూటికి పైగా శ్రుతిస్మృతివాక్యాల్లోనూ, ఇక రాబోయే రెండవ, మూడవ షట్కాల్లోనూ చెప్పబడేవై భక్తిని కలిగి ఉండటానికి (ఉపాసనం చెయ్యటానికి)తప్పక కావలసినవి. ఆయనమీద భక్తిని కలిగించే పరమపురుషుడిలో స్థిరంగానుండే వెనక చెప్పుకున్న కల్యాణగుణాలను "**మాం**" అనే శబ్దానికి అర్థంగా అనుసంధించాలి. అవికూడా సర్వేశ్వరుడి పరత్వాన్నిచూపించే గుణాలనిన్నీ, సౌలభ్యాన్ని చూపించేవనిన్నీ రెండురకాలు. మేరువు మొదలైనవాటివలె కేవలం పరత్వమూ, గడ్డిపోచ మొదలైనవాటివలె కేవలం సౌలభ్యమూ ఉంటే అందులో విశేషమేమీలేదు గనుక, రెండూ కలిసి ఉండటం పరమాత్మకి గొప్పతనాన్ని కలిగిస్తున్నది. వాటిలో పరత్వాన్ని చూపించే గుణాలేవి అంటే

(1) జగత్కారణత్వం. "**సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్**" (ఛాం. 6-2-1) "**బ్రహ్మవా ఇదమగ్ర ఆసీత్ ఏకమేవ**"(బృహ. 3-4-11), "**ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్**"(ఐతరేయ. 1-1-1), అనే కారణవాక్యాల్లో ఉన్న సత్, బ్రహ్మ, ఆత్మ అనే సామాన్యశబ్దాలకి "**ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానః**" (మహోప. 1-1) అనే వాక్యంలో నున్న నారాయణశబ్దంచేత చెప్పబడిన పరమపురుషుడిలో పర్యవసించటం అనే సామాన్యవిశేష న్యాయంచేత సిద్ధిస్తున్నది. "**యతో వా ఇమాని భూతాని జాయన్తే**" (తై. భృ. 1) అని ఆరంభమయే వాక్యాన్ని విషయవాక్యంగా గల "**జన్మాద్యస్య యతః**" (బ్ర. సూ. 1-1-2) అనే సూత్రంలో నిరూపించబడిన తెలియదగిన

**కరణభోగస్థానపరిపూర్ణనిఖిలజగదుదయవిభవలయలీలం, అస్పృష్టాశేషదోషానవధికాతిశయజ్ఞానబల-**

వక్ష్యమాణషట్కద్వయేన చోక్తానుపాసనోపయుక్తాకారాన్మామిత్యనేన వివక్షితాన్ దర్శయతి-**విచిత్రే**త్యాదినా **ఆప్యాయయన్త**మిత్యన్తేన। తత్రాపి వాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావమిత్యన్తాని విశేషణాని పరత్వోపాయికాని। తతః పరాణి తు సౌలభ్యోపయికానీతి వివేకః। తదుభయాభిధానం చ అతిసులభస్య తృణాదేః, అతిదుర్లభస్య మేర్వాదేశ్చాన్యతరవైకల్యేనానుపాదేయత్వాత్। కారణవాక్యస్థానాం సద్బ్రహ్మాత్మాదిసామాన్యశబ్దానామనన్యథాసిద్ధ-విశేషోపస్థాపకనారాయణపదార్థపర్యవసానమభిప్రయన్ *జన్మాద్యస్య యతః(1-1-2) ఇతి సూత్రనిరూపితార్థేన *యతో వా ఇమాని(భృ) ఇత్యాదివాక్యేన ప్రతిపాదితం జిజ్ఞాస్యస్య బ్రహ్మణో లతక్షణం దర్శయిష్యమాణ-జగత్కారణత్వవైశ్వరూప్యాదివైభవే ధ్వజయసారథౌ దర్శయతి **విచిత్రే**తి। కారణత్వముఖేన లీలావిభూతియోగః ప్రతిపాదితః అథ కారణత్వశఙ్కితదోషవత్త్వగుణవైకల్యశఙ్కానివృత్త్యర్థం శోధకవాక్యాదిసిద్ధముభయలిఙ్గత్వం దర్శయతి -**అస్పృష్టే**తి । అస్పృష్టాశేషదోషేత్యస్య గుణవిశేషణత్వే దోషసామానాధికరణ్యాభావో వివక్షితః; గుణివిశేషణత్వే దోషాత్యన్తాభావః। అథ శుభాశ్రయాప్రాకృతవిగ్రహవిశిష్టత్వప్రతిపాదనముఖేన దివ్యాభరణా-

బ్రహ్మంతాలూకు లక్షణమైయుండేది ఈ జగత్కారణత్వం. ఈ కారణత్వంచేత లీలావిభూతియోగం చెప్పబడుతున్నది. లీలావిభూతి అంటే – విచిత్రమూ, అనంతమూ భోగ్యములూ అయిన మధురమైన పదార్థాలు, భోక్తలైన సంసారిజీవులు, ఈభోక్తలు ఆ భోగ్యాలను అనుభవించటానికి అంగములైన దేహేంద్రియాలనే భోగోపకరణాలు, ఆ అనుభవానికి తగిన స్థానాలైన భోగస్థానాలు అనే సమస్తమూ నిండిన ఈ లోకం లీలావిభూతి అనబడుతున్నది. ఈ లోకంతాలూకు సృష్టిస్థితిసంహారాలను లీలగా గలవాడు జగత్కారణభూతుడైన నారాయణుడు.

(2) ఉభయలింగత్వం లేక ఉభయలింగవిశిష్టత్వం. ఉభయలింగములంటే అఖిలహేయప్రత్యనీకత్వమూ, (అన్ని దోషాలకీ ఎదిరై ఉండటం) సమస్తకల్యాణగుణైకతానత్వమూ (అన్ని మంచిగుణాలకీ స్థానమైయుండటం) అన్నమాట. "యతో వా ఇమాని" అని ఆరంభమయే వాక్యంచేత చెప్పబడిన జగత్కారణత్వం– ఉపాదానకారణత్వం అనిన్నీ, నిమిత్తకారణత్వం అనిన్నీ రెండురకాలు. కుండకి ఉపాదానకారణమైన మట్టికి వికారంచెందటం అనే దోషంఉన్నట్లు, లోకానికి ఉపాదానకారణమైన బ్రహ్మానికికూడా దోషముంటుందా అనిన్నీ; కుండ,చట్టి, బాన, మొదలైనవాటికి నిమిత్తకారణమైన కుమ్మరివాడికివలె లోకానికి నిమిత్తకారణమైన బ్రహ్మానికి గుణాల లోటు ఉన్నదా అనిన్నీ కలిగే శంకలను "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" (తై.ఆ.1), "ఆనందో బ్రహ్మ" (తై. భృ.6) అనే శోధకాదివాక్యాలు బ్రహ్మాన్ని – ఉభయలింగములతో నున్నది– అనిచూపటంద్వారా తొలగిస్తున్నాయి. ఈ అర్థాన్నే శ్రీ పరాశరమహర్షి శ్రీవిష్ణుపురాణంలో

"జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతః। భగవచ్ఛబ్ద వాచ్యాని వినా హేయైర్గుణాదిభిః॥"(వి.పు.6.5.79)

(జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్ అనబడే ఆరు గుణాలు, హేయగుణరాహిత్యం, కలిసి "భగవన్" అనబడే శబ్దానికి అర్థం) అని అనుసంధించేరు. 'భగవ' అనే భాగంచేత అనాయాసంగా గొప్పవైన జ్ఞానానందములను కలిగియుండటమూ, 'అన్' అనే భాగంచేత దోషరాహిత్యమూ చెప్పబడుతున్నాయి. ఈవిధంగా ఉభయలింగములనూ కలిగియుండటాన్ని చూపేరు. జ్ఞానాది ఈ ఆరుగుణాలను, జ్ఞానం, బలం, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజస్ అనే వరుసలో గీతాభాష్యకారులు ప్రసాదించటానికి తాత్పర్యమేమిటంటే, ఈ ఆరుగుణాల్లో జ్ఞానబలాలు సంకర్షణుడికీ, ఐశ్వర్యవీర్యములు ప్రద్యుమ్నుడికీ, శక్తితేజస్సులు అనిరుద్ధుడికీ ప్రధానంగా అమరియుండటంచేత ఈ క్రమంలో భాష్యకారులు ప్రసాదించేరని గమనించదగును.

బలం, వీర్యం, తథా తేజః ఇత్యేతత్తు గుణత్రయం। శ్రమాద్యవద్యాభావాఖ్యం జ్ఞానాదేరుపసర్జనమ్॥"

(బలం, వీర్యం, తేజస్ అనే మూడుగుణాలూ, జ్ఞానశంకితమైన శ్రమమూ, ఐశ్వర్యశంకితమైన వికారమూ, శక్తిశంకితమైన సహకారిసాపేక్షత్వమనే దోషాలు ఇతడికిలేవని వరుసగా చూపటంద్వారా జ్ఞాన, ఐశ్వర్య, శక్తులకు

**ఐశ్వర్యవీర్యశక్తితేజః ప్రభృత్యసఙ్ఖ్యేయకల్యాణగుణగణనిధిం, స్వాభిమతానురూపైకరూపాచిన్త్యదివ్యాద్భుత నిత్యనిరవద్యనిరతిశయౌజ్జ్వల్యసౌన్దర్యసౌకుమార్యలావణ్యయౌవనాద్యనన్తగుణనిధిదివ్యరూపం,**

---

యుధమహిషీపరిజనస్థానాదియోగముపలక్షయన్ నిత్యవిభూతియోగం సూచయతి **స్వాభిమతే**తి। ఏవముభయ-విభూతియోగాదుభయలిఙ్గత్వాచ్చ ఫలితే కేవలపరత్వే వాఙ్మనసాపరిచ్ఛేద్యతయోపాసనాయోగ్యత్వ మపి సూచయితుం పరత్వాతిశయమాహ-**వాఙ్మనసే**తి । స్వరూపమీశ్వరత్వాదికమ్; ఆనన్దత్వాదికం వా। స్వభావస్తు

---

ఉపసర్జనములై (అంగములు లేక అవయవములు అయి) ఉన్నాయి.) అనే భగవచ్ఛాస్త్రవచనాన్ని అనుసరించి జ్ఞానం తరువాత బలాన్నీ, ఐశ్వర్యం తరువాత వీర్యాన్నీ, శక్తికి తరువాత తేజస్సునీ గీతాభాష్యకారులు నిర్దేశించేరని గమనించదగును. లోకంలో సామాన్యమానవుడు నిద్ర మొదలైన అవస్థలలో తన విభూతిని తాను తెలిసికొనలేడు. తెలిసుకొన్నప్పుడుకూడా, దాన్ని నిలుపుకొనలేడు. తెలుసుకొని, ఆ విషయాన్ని ధారణలో ఉంచుకొన్నప్పటికీ వాటిని ఎప్పుడూ నియమించుకొనలేనివాడుగా ఉంటాడు. అటువంటి శక్తికలిగినప్పుడుకూడా, ధారణ,నియమనాల చేత లోటుని పొందుతాడు. లోటులేకపోయినా, వాటి సత్త, స్థితులకి కారణం కాలేడు. అలా కారణమైనప్పుడుకూడా, సహాయాన్ని ఆశిస్తాడు. ఈ లోటులు ఏవీ లేనివాడు సర్వేశ్వరుడని - జ్ఞానం (అన్నింటిని అన్ని సమయాల్లోనూ యథావస్థితంగా తెలిసికొనటం), బలం(తెలిసినవాటిని శ్రమలేశంకూడా లేకుండా ధరించటం), ఐశ్వర్యం (సమస్తాన్నీ నియమించేవాడు కావటం), వీర్యం (నియమించేటప్పుడు వికారం(మార్పు) పొందకపోవటం), శక్తి (సత్తా,స్థితి,మొదలైన సమస్తాన్నీ నిర్వహించే దృఢత్వం), తేజస్ (సహాయాన్ని ఆశించకపోవటం) అనే ఈ షడ్గుణాలూ చూపుతున్నవి. ఈ గుణాలు ఏ దోషమూ లేకుండా, అంతులేని గొప్పతనంతో సర్వేశ్వరుడిలో ప్రకాశిస్తున్నవి.

(3) నిత్యవిభూతియోగం. శుభాశ్రయం అనబడే అప్రాకృతదివ్యమంగళ విగ్రహమూ, దివ్యాభరణములూ, దివ్యాయుధాలూ, దివ్యమహిషులు, నిత్యసూరులు, ముక్తాత్మలు అనే పరిజనాలూ, నిత్యవిభూతియైన పరమపద సామ్రాజ్యమూ అనే వీటితో నున్నవాడు పరమాత్మ అన్నది సకలశాస్త్రసిద్ధం. దివ్యమంగళవిగ్రహాన్ని చూపటంద్వారా, భాష్యకారులు ఈ దివ్యవిభూతిగలిగియుండటం అనే పరత్వగుణాన్ని బహిర్గతం చేస్తున్నారు. అందులో ఉపాసకుడికి శుభాశ్రయంగా ఉండే ప్రాధాన్యాన్ని వదలి, దివ్యమంగళవిగ్రహంతో మిగతావాటిని ఉపలక్షిస్తున్నారు. ఈ విగ్రహం ఎటువంటిది అంటే, (1) స్వాభిమతమైనది. అంటే "ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః" (వి.పు. 6. 5. 84) [ ఇచ్ఛ చేతనే ధరించిన ఇష్టమైన గొప్ప దేహంగలవాడు] అని చెప్పినట్లు దివ్యాత్మస్వరూపంకంటెను సర్వేశ్వరుడికీ, ఆయన దాసులకీ ఇష్టమై ఉంటుంది. (2) స్వానురూపమై ఉంటుంది. అంటే - భగవత్స్వరూపానుభవాన్ని కప్పివేయకుండా, దానినివృద్ధిచేసేదిగా ఉంటుంది. (3) ఏకరూపమై ఉంటుంది. అంటే, "సదైకరూపరూపాయ" వి.పు. 1-2-1) "మలరాతు కువియాతు - వికసించటంగాని, సంకోచించటంగాని లేనిది" అని తిరువాయ్మొఴి (3-1-8) చెప్పినట్లుగా కర్మానుగుణమైన షడ్భావవికారరహితమై ఉంటుంది.(4) అచింత్యమై యుంటుంది. అంటే ఇతరపదార్థాలతో పోల్చిచెప్పటానికి ఊహించటానికికూడా సాధ్యంకానిదిగా ఉంటుంది (5) దివ్యమై యుంటుంది. అంటే ఉపమాన రహితమైయుంటుంది. (6) అద్భుతమై ఉంటుంది. అంటే "**ఎప్పొఴుతుమ్ నాళ్తిఙ్గళ్ ఆణ్డూఴి యూఴి తొఱుమ్, అప్పొఴుతైక్కప్పొఴుతు ఎన్నారావముతమే**- ఎల్లప్పుడూ, రోజులు, మాసాలు, సంవత్సరాలు, ప్రతీదానిలోనూ, ఎప్పటికప్పుడు నా అతృప్త్యమృతమా!"- అని చెప్పినట్లుగా దీర్ఘమైన యుగాలపాటు అనుభవించినా ప్రతిక్షణమూ అపూర్వమై ఉంటుంది. (7) నిత్యనిరవద్యమై ఉంటుంది. అంటే ఎల్లప్పటికీ దోషరహితమై ఉంటుంది. దోషం అంటే తనకోసమే ఉండటం అనే స్వార్థం. ఈ దివ్యవిగ్రహం "భక్తానాం త్వం ప్రకాశసే" (జితంతే) అని చెప్పినట్లుగా "ఎల్లప్పుడూ భక్తులకొఱకే" అనే ఎల్లప్పటికీ ఒకేవిధంగా తనకోసంకాకుండా ఉండటం. (8) నిరతిశయమైన (హద్దులేని) ఔజ్జ్వల్యం (కాంతి), సౌందర్యం(అవయవశోభ), సౌగంధ్యం(సువాసన) సౌకుమార్యం (మృదుత్వం) లావణ్యం (లవణంవలె అంతటా ఒకేవిధంగా వ్యాపించియున్న సముదాయశోభ), యౌవనం మొదలైన గుణాలు. ఎఱ్ఱతామరల వంటి విశాలమైన నేత్రములు. ఎఱ్ఱని పెదిమలు, ఎఱ్ఱతామరలవంటి పాదాలు, పొడవైన విశాలమైన భుజములు, సన్నని నడుము, అందమైన పొడవైన మొగ్గవంటి ముక్కు, లోతుగానున్న నాభిప్రదేశం, కాటుకవలె నల్లగా సువాసనతో

**వాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావం, అపారకారుణ్యసౌశీల్యవాత్సల్యౌదార్యమహోదధిం, అనాలోచిత-విశేషాశేషలోకశరణ్యం, ప్రణతార్తిహరం, ఆశ్రితవాత్సల్యైకజలధిం, అఖిలమనుజనయనవిషయతాం**

నిరూపితస్వరూపవిశేషకా ధర్మాః। ఉక్తం పరత్వమేవ స్వరూపం, వక్ష్యమాణం సౌలభ్యం తు స్వభావ ఇత్యేకే। అవతారసౌలభ్యహేతూనాహ-అపారేత్యాదినా- ప్రత్యేకమేషాం మహోదధిం స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః(9.32), అభయం సర్వభూతేభ్యః(రా.యు.18.35), సర్వలోకశరణ్యాయ(18.25), యది వా రావణ స్స్వయం(18.36) ఇత్యాదిభిస్సిద్ధం దర్శయతి-**అనాలోచితే**తి। విశేషాః- జాతిగుణవృత్తవిశేషాదిరూపాః। ఉక్తాః కారుణ్యాదిగుణాః ఏవంవిధశరణ్యత్వే హేతవః। శరణ్యశబ్దేనాభిగమనీయత్వముక్తమ్; తత్ఫలభూతవిరోధి- నిరసనశీలతామాహ-**ప్రణతార్తిహర**మితి। సర్వసాధారణతయా గుణాన్తరైస్సహనిర్దిష్టమపి వాత్సల్యగుణం భూయోఽపి

నున్న కేశములు మొదలైన అవయవాలతో ఉంటుంది. (9) దివ్యమైయుండటం అంటే "**ఆతియఞ్జోతియురువై అఙ్గువైత్తిఙ్గు పిఱన్ద వేదముతల్వనై** - ప్రధానమూ, అప్రాకృతమూ అయిన దివ్యమైన తేజస్సుగల విగ్రహాన్ని పరమపదంలో ఉన్నక్షణంలోనే ఈ భూలోకంలో ఇక్కడకూడా ఉంటూ అవతరించిన వేదప్రతిపాద్యతా వైలక్షణ్యముగల ప్రధానమైనవాడిని (తి.వా.మొ.3-5-5) అని చెప్పినట్లు పరమపదంలో నున్న విగ్రహమే అయి ఉండటం. ఇట్లు ఉభయవిభూతులను గలవాడై, ఉభయలింగములు గలవాడు పరమాత్మ అని నిశ్చయించబడినది.

(4) పరత్వాతిశయం. వెనకచెప్పిన ఉభయవిభూతి, ఉభయలింగయోగములచేత సర్వేశ్వరుడికి పరత్వం సిద్ధిస్తున్నది. ఇంతటితో ఆగకుండా, ఆతడి స్వరూపమూ, స్వభావమూ, అవాఙ్మానసగోచరం అని పరత్వాతిశయమూ, ఉపాసనకి అంగంగా అనుసంధించబడవలెను. స్వరూపం అంటే, సత్యత్వము, జ్ఞానత్వము, అనంతత్వము, ఆనందత్వము, అమలత్వము, శ్రియఃపతిత్వము మొదలైన స్వరూపనిరూపకధర్మాలు. స్వభావమంటే – జ్ఞానశక్త్యాది నిరూపితస్వరూపవిశేషణాలు. పరత్వం స్వరూపమనీ సౌలభ్యం స్వభావమనీ కొందరు చెప్తారు. "**ఆత్మానం నాతివర్తేథాః**" అన్న శ్రీరామాయణశ్లోకవ్యాఖ్యానావసరంలో ఆశ్రితపారతంత్ర్యాన్ని స్వరూపంగా భట్టరువారు నిర్వహించేరు. ఇట్లు ఇంతవరకూ పరత్వానికి అంగమైన కల్యాణగుణాలు వివరించబడ్డాయి. ఇక సౌలభ్యానికి అంగములైన కల్యాణగుణాలు వివరించబడుతున్నవి. –

(1) అంతులేని కరుణ, సౌశీల్యం, వాత్సల్యం ఔదార్యం అనే వాటికి సముద్రమైనవాడు సర్వేశ్వరుడు, కరుణ అంటే ఇతరుల దుఃఖాన్ని చూసి సహించలేకపోవటం. ఇది హద్దులేకుండా ఉండటం అంటే, "**యదివా రావణ స్స్వయం**" (రా.యు. 18.34) అని చెప్పినట్లు శత్రువులైన రావణాదులవిషయంలోకూడా నడుస్తుంది. సౌశీల్యం అనబడే దేమిటంటే "గొప్పవాడైన సర్వేశ్వరుడు అల్పులైనవారితో కలసేటప్పుడు, 'ఇతడు మనతో కలిసినవాడు' అని వారికి సందేహంలేకుండా కలిసిపోయేటట్లు ఉండటం." దీనికి – ఈ కలవటానికి హద్దులు లేకుండా ఉండటమంటే– దేవమనుష్యాది ఉత్కృష్టమైన అవతారాల్లోమాత్రం కాకుండా, మత్స్యకూర్మాది తిర్యక్స్థావరజన్మలను స్వీకరించినప్పుడు కూడా సజాతీయమైన తిర్యక్స్థావరాలతోబాటు మమేకంగా తేడా తెలియకుండా కలియటం. వాత్సల్యమంటే, "**శెయ్‌త కుఁ మ్ నఁ మాకవే కొళ్ ఞాలనాతనే**- జగత్తుకు శేషియైనవాడా! అతిక్షుద్రుడనైన నేను చేసిన తప్పును గుణముగనే గ్రహించుమా!" (తిరుచ్చంద-111), "**కున్ఱనైయ కుఁ మ్ శెయిలుమ్ గుణఙ్గొళ్లుమ్**- పర్వతంవంటి మహా పాపాలను చేసినను వాటిని లెక్కచెయ్యకుండా సర్వేశ్వరుడు గుణములనే స్వీకరించేవాడు (ము.తిరు.అం.41) అనిన్నీ చెప్పినట్లు దాసులపైనుండే స్నేహంచేత వారికున్న దోషాలనుకూడా గుణంగానే తీసుకొనటం అనే దోషభోగ్యత్వం. దీనికి హద్దు లేకపోవటం అంటే ఆశ్రితులతోనే ఆగిపోకుండా, "**రిపూణామపి వత్సలః**" అనిచెప్పినట్లు శత్రువుల విషయంలోకూడా ఒక ప్రవాహంగా ఉండటం. క్షమయొక్క అంతిమస్థానమైన వాత్సల్యాన్ని చెప్పియుండటంచేత క్షమకూడా చెప్పబడినట్లే అయింది. ఔదార్యమంటే– ఆశ్రితుల ఇష్టములను తనప్రయోజనములుగా భావించటం. దీనికి హద్దులేకపోవటం. **ఉన్నడియార్‌క్కు ఎన్ శెయ్‌వనెన్ఱే ఇరుత్తి**- నీమీద ప్రేమగలవారికి ఏ ఉపకారం చెయ్యవలెను అని ఆలోచిస్తూనే ఉంటావు. –అని పెరియతిరువం. 53లోనూ, "**ఋణం ప్రవృద్ధమివ మే హృదయాన్నాపసర్పతి** – అప్పుకి వడ్డీ పెరిగిపోతున్నట్లు నా మనసును వదలటం లేదు" అని మహాభారతం ఉద్యోగ పర్వంలోనూ చెప్పినట్లుగా

**గతం, అజహత్స్వభావం, వసుదేవగృహేవతీర్ణం, అనవధికాతిశయతేజసా నిఖిలం జగద్భాసయన్తం,**

విశేషసంబంధానుసంధానాయ విశేషితోఽవతారేషు కార్యకరత్వజ్ఞాపనాయ, సాపరాధానామభీతయే, జ్ఞానాదిరహితదశాయామపి స్వయమేవ రక్షక ఇతి ప్రదర్శనాయ తత్రప్రతిబంధకభూత పరమాత్మవైముఖ్య నివృత్తయే చ పృథగనుసన్దత్తే- **ఆశ్రితవాత్సల్యైకజలధి**మితి। ఉక్తకారుణ్యాదిగుణగణఫలితం ప్రకృతావతార-స్యావతారాన్తరఆద్వైలక్షణ్యమాహ-**అఖిలే**తి। *అజోఽపిసన్నవ్యయాత్మా(4.6) ఇత్యాదినా పూర్వోక్తం స్మారయతి- **అజహ**దితి। అవతారవిశేషమాశ్రితో హి మామిత్యాహేత్యభిప్రాయేణాహ- **వసుదేవే**తి। తేజఃకాన్తిరూపావతార-విగ్రహగుణవిశేషాభ్యామవతారదశాయామేవ పరత్వసౌలభ్యవ్యఞ్జకాభ్యాం ఉపాసకచిత్తాకర్షణమభిప్రేత్యాహ- **అనవధికే**తి। అత్రాపి భాస్వరత్వం తేజః; తత ఏవానభిభవనీయత్వమపి సిద్ధమ్। కాన్తిస్తు రామణీయకమ్, లావణ్యాపరపర్యాయచన్ద్రికాకల్పా ప్రభా వా। అత ఏవ హి **ఆప్యాయయన్త**మిత్యుక్తమ్। ఏతేన

తనమీద ప్రేమగల ఆశ్రితులకు చేయవలసినది అంతాచేసినా, అయ్యో నేనేమీ చెయ్యలేకపోయానే అని ఎల్లప్పుడూ మనసులోఉండటం. ఈ గుణాలన్నింటికీ సముద్రుడై ఉండటం అంటే- వీటికి ఏకైకమైన స్థానంగా ఉండటం.

2. జాతి, గుణం, నడువడి, విద్య మొదలైన వాటిని లెక్కచెయ్యకుండా, అందరికీ శరణ్యుడుగా ఉండేవాడు సర్వేశ్వరుడు. వెనుక చెప్పబడిన కారుణ్యం మొదలైనవాటిచేత కలిగేది ఈ శరణ్యత్వం.

3. ప్రణతార్తిహరుడుగానున్నవాడు సర్వేశ్వరుడు. అంటే తన ఆశ్రితుల విరోధులను నిరసించటమే స్వభావంగా గలవాడు అన్నమాట. వెనక చెప్పబడిన శరణ్యపదం సర్వేశ్వరుడు తన ఆశ్రితులకి ఆశ్రయించదగినవాడు అని చూపుతుంది. ఆవిధంగా ఆశ్రయించినవారికి విరోధులను తొలగించటం అనే ఫలాన్ని ఇచ్చేవాడు అని చూపుతున్నది ప్రణతార్తిహరశబ్దం.

4. ఆశ్రితవాత్సల్యజలధిగానున్నవాడు సర్వేశ్వరుడు. అంటే, ఇతరములైన సమస్తగుణాలనీ ఒకఎత్తు అయితే, వాత్సల్యగుణం ఒక్కటీ అంతెత్తుగా గలవాడు సర్వేశ్వరుడు. ఇతరగుణాలతో కలిపి వాత్సల్యగుణం వెనుక చెప్పబడినా, మళ్ళీ వాత్సల్యాన్ని చెప్పటంలో తాత్పర్యమేమంటే, వాత్సల్యగుణం విశేషంగా ప్రకాశించే భర్తృభార్యాసంబంధం, మాతృపుత్రసంబంధం మొదలైన విశేషసంబంధాలు జీవులకి పరమాత్మతో ఉన్నదని తెలుపటానికిన్నీ, అవతారకాలాల్లోనే వాత్సల్యగుణం విశేషంగా ఉపయోగపడిందని తెలుపటానికిన్నీ, తప్పులు చేసిన సంసారులకి భయాన్ని తొలగించటానికి ఉపకరించే ముఖ్యగుణం ఇదే అని వివరించటానికీ, మనకి జ్ఞానం మొదలైన సద్గుణాలు లేని ప్రళయాదిదశల్లోనూ ఈ వాత్సల్యగుణంచేత ఆయనే రక్షకుడవుతున్నాడని చూపటానికీ,, అతడు చేసే రక్షణకి అడ్డుగానుండి, జీవుడు సర్వేశ్వరుడిమీద చూపే వైముఖ్యాన్ని ఈ గుణానుసంధానమే తొలగిస్తుంది గనుకనూ ఈ గుణం తిరిగి ప్రత్యేకంగా అనుసంధించబడుతున్నది.

5. **అఖిలమనుజనయనవిషయతాంగతుడైయున్నవాడు** సర్వేశ్వరుడు. అంటే "మనిశర్ పిఱవియిల్ తోన్ఱి కణ్కాణవన్దు- మనుష్యుల కంటికి కనబడేలా మనుష్యుడుగా జన్మించి" అని తి.వా.మొ,3-10-6లో చెప్పినట్లుగా అందరు మనుష్యులూ తమ ప్రాకృతచక్షువులతో స్వామిని దర్శించగలిగేటట్లుగా అవతరించేడన్నమాట. వెనక చెప్పబడిన కారుణ్యాదిగుణగణములవలన వచ్చే, ప్రాకృతమైన కృష్ణావతారానికి మిగతా అవతారాలకంటే గొప్పతనాన్ని చూపేదిగా ఉన్నది ఇది.

6. అజహత్స్వభావుడైయున్నవాడు సర్వేశ్వరుడు. "అజోఽపి సన్ అవ్యయాత్మా భూతానాం ఈశ్వరోఽపి సన్" 4-6) అని చెప్పినట్లు అవతారకాలంలోనే తన గొప్పతనాలలో ఏదీ లోటులేకుండా అవతరించియున్నవాడు అన్నమాట.

7. వసుదేవగృహంలో అవతరించినవాడు సర్వేశ్వరుడు "మాం" అనే శబ్దం ఆ పదాన్ని ఉచ్చరించేవాడిని చూపించేదిగనుక, ఇక్కడ వసుదేవుడి కుమారుడుగా అవతరించిన కృష్ణుడిని చూపుతున్నది.

8. అనంతమైన మహత్త్వంగల తేజస్సుచేత లోకాన్నంతటినీ ప్రకాశింపజేసేవాడు సర్వేశ్వరుడు.

9. తన కాంతిచేత లోకాన్నంతటినీ పోషింపచేసేవాడు సర్వేశ్వరుడు. సౌలభ్యాన్ని చూపేవిగ్రహగుణవిశేషములు. ఇవి ఉపాసకుడి మనసును తనవైపు ఆకర్షించేవిగా కూడా ఉన్నాయి. "కతిర్పోల్ ముకత్తాన్" అని తిరుప్పావైలో చెప్పినట్లుగా శత్రువులు సర్వేశ్వరుడిని దగ్గరకి చేరలేనంతగా చాల శ్రేష్ఠమైన తేజస్సు. అదే సమయంలో ఆశ్రితులకి

**ఆత్మకాన్త్యా విశ్వమాప్యాయన్తం, భజతే-సేవతే, ఉపాస్త ఇత్యర్థః। స మే యుక్తతమో మతః- స సర్వేభ్యశ్శ్రేష్ఠతమః ఇతి సర్వం సర్వదా యథావస్థితం స్వత ఏవ సాక్షాత్కుర్వన్ అహం మన్యే॥ 47 ॥**

**॥ ఇతి శ్రీమద్భగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే షష్ఠోఽధ్యాయః ॥ 6 ॥**

*విశ్వమాప్యాయయన్ కాన్త్యా(సా.సం.2.70) ఇత్యాదికం స్మారితమ్। *భజతే ఇత్యస్య వివక్షితం వక్తుం ధాతుపాఠపఠితమర్థం తావద్దర్శయతి-**సేవత** ఇతి। *సేవా భక్తిరుపాస్తిః ఇతి నైఘణ్టుకప్రసిద్ధిమాశ్రిత్య వివక్షితే శ్రుతిప్రసిద్ధే స్థాపయతి-**ఉపాస్త** ఇత్యర్థ ఇతి। *యోగినామపి సర్వేషామిత్యుక్తవర్గద్వయంసఙ్కలయ్య **సర్వేభ్య** ఇత్యుక్తమ్। *మేమతః ఇత్యత్రాస్మచ్ఛబ్దాభిప్రేతమాహ-**సర్వ**మిత్యాదినా। అత్రాపి యో వేత్తి యుగపత్సర్వం ఇత్యాదికమనుసంహితమ్॥ 47 ॥

॥ ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచంద్రికాయాం షష్ఠోఽధ్యాయః ॥ 6 ॥

చల్లగా ఉండే "మతియంబోల్ ముకత్తాన్" అని అదే తిరుప్పావైలో చెప్పినట్లు ఆశ్రితపోటకమైన లావణ్యమే ఆ కాంతి అనబడుతున్నది.

అనౌపమ్యేన వపుషా హ్యమూర్తో మూర్తతామ్ గతః। విశ్వమాప్యాయన్ కాన్త్యా పూర్ణేందుయుతతుల్యయా॥

(సాత్వతసంహిత2.70)

(రూపములేని సర్వేశ్వరుడు రూపముతోనున్నవాడై, సాటిలేని తన రూపంచేత పదివేలమంది చంద్రులతో సమానమైన కాంతిచేత లోకాన్ని పోషిస్తూ వేంచేసియున్నాడు అని సాత్వతసంహిత2-70వ శ్లోకంలో చెప్పబడిన వచనం ఇక్కడ అనుసంధేయం. (యః మాం భజతే) ఇటువంటి నన్ను ఎవడు సేవిస్తాడో. అంటే ఉపాసిస్తాడో అన్నమాట. "భజ-సేవాయాం" అనే ధాతువువలన వచ్చే సేవిస్తున్నాడు అనే అర్థం "సేవా భక్తిరుపాస్తి" అన్న నిఘంటువుప్రకారం "ఉపాసించుచున్నాడు" అని అర్థం స్పష్టమైంది. ఇట్లా "ఉపాసీత" అని శ్రుతివిహితమైన ఉపాసనమే ఇక్కడ "భజతే" అని అనువదించబడుతున్నదని స్పష్టం. (సః యుక్తతమో మే మతః) అతడు మిగతా అందరు యోగులకంటెను మీదివాడని నా సిద్ధాంతం. (మే మతః) "యో వేత్తి యుగపత్ సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః - ఎవడు సమస్తమును ఒకే సమయములో ఎల్లప్పుడూ తానే ప్రత్యక్షంగా చూచుచున్నాడో" అని న్యాయతత్త్వంలో చెప్పబడినట్లుగా సమస్తాన్నీ ఒకేసమయంలో ప్రత్యక్షంగా చూచే నాయొక్క సిద్ధాంతంగనుక ఇందులో నువ్వు విశ్వసించటానికి అడ్డులేదు అని భావం. ఇట్లు ఈ శ్లోకంచేత మధ్యమషట్కంలో వివరించబడబోయే భక్తియోగనిష్ఠుడి మహాత్మ్యాన్ని చూపేడు. 47.

ఇట్లా, యోగాభ్యాస యోగమని పేరుపొందిన ఈ ఆరవ అధ్యాయంలో యోగాభ్యాసవిధి అనే ఆత్మసాక్షాత్కారాన్ని పక్వంచేసుకొనే ప్రకారం అనే అర్థం ప్రధానంగా చూపబడింది. ఆత్మసాక్షాత్కారం చేసుకొనే యోగులు నాలుగురకాలుగా ఉంటారు అనే అర్థమూ, ఆ ఆత్మసాక్షాత్కారానికి అభ్యాసం(చింతన), వైరాగ్యం, మొదలైనవి సాధనములై యున్నాయి అనే అర్థమూ, ప్రారంభించిన యోగం మధ్యలో అడ్డుకొనబడినప్పటికీ, సమూలంగా నశించిపోకుండా, కాలక్రమంలో సిద్ధిని పొందుతుందనే అర్థమూ, వెనుక చెప్పి ప్రధానమైన అర్థానికి అంగములుగా చూపబడ్డాయి. ఇకపైన ఉన్న మధ్యమషట్కంలో చెప్పబడబోయే భక్తియోగానికి అవతారికగా భక్తియోగమాహాత్మ్యమనే అర్థమూ చివరి శ్లోకంలో చూపబడింది.

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసాచార్య రామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో ఆరవ అధ్యాయం సంపూర్ణమైనది.

## ప్రథమషట్కము సంపూర్ణము.

# గీతాశ్లోకార్థసంగ్రహం
## ఆరవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1-6 | ఆత్మసాక్షాత్కారమనేయోగానికి జ్ఞానం ఇమిడియున్న కర్మయోగమే కారణం అనే విషయాన్ని నిశ్చయించటానికి ఆ కర్మయోగాన్ని వివరించటం. |
| 7-9 | యోగాభ్యాసవిధియొక్క(యోగమనే ఆత్మసాక్షాత్కారాన్ని పక్వపరచే పద్ధతియొక్క) ఆరంభదశ. |
| 10-28 | యోగాభ్యాసవిధిని వివరించటం. |
| 10-12. | బాహ్యోపకరణ నియమము. |
| 13-14. | అంతరంగోపకరణాగమైన శరీరం, మనస్సుల నియమములు |
| 15. | శుభాశ్రయమైన భగవద్విగ్రహాన్ని తలుచుకొంటూండటం యోగోపకరణాల్లో ముఖ్యమైనది. |
| 16-17. | మరికొన్ని నియమాలు. |
| 18. | యోగయోగ్యదశ. |
| 19. | యోగదశను చూపించటం. |
| 20-23. | యోగాభ్యాసం చాల గొప్ప పురుషార్థం. |
| 24-27. | యోగాభ్యాసానికి అంగాలైన మమకారపరిత్యాగాదులు. |
| 28. | ఆత్మసాక్షాత్కారమనేయోగంతాలూకు ఫలం. |
| 29-32. | నాలువిధాలైన యోగులు |
| 33-34. | యోగసాధనమైన అభ్యాసం(ఆత్మచింతనం), వైరాగ్యం మొదలైనవాటిని స్పష్టంగా తెలుసుకొనటానికి అర్జునుడి ప్రశ్న. |
| 35-36. | వెనుకటి ప్రశ్నకు కృష్ణుడి సమాధానం(యోగసాధనం) |
| 37-39 | యోగమాహాత్మ్యాన్ని తెలుసుకొనటానికి 'యోగభ్రష్టుడికి భోగమోక్షాలు రెండున్నూ లభించవా?' అని అర్జునుడి ప్రశ్న. |
| 40-45. | యోగభ్రష్టుడికి కాలక్రమంలో రెండున్నూ లభిస్తాయి అని కృష్ణుడి బదులు(యోగమాహాత్మ్యం). |
| 46. | తపస్సులు మొదలైనవారికంటె జీవాత్మయోగియొక్క గొప్పతనం. |
| 47. | తపస్సులు మొదలైనవారు, జీవాత్మయోగి అనే అందరికంటెను పరమాత్మోపాసకుడి శ్రేష్ఠత (భక్తియోగమాహాత్మ్యం). |

గీతాశ్లోకార్థసంగ్రహంలో మొదటిషట్కం సంపూర్ణమైనది.